
సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం
వెల: ₹ 7.00
సంపుటి: 17
సంచిక: 264
ఆదివారం
15-12-2024
SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'ప్రభుత్వ పథకాలు మరింత వేగంగా మారుమూల పల్లెలకు వెళ్లాలి'








CMR ANNIVERSARY FESTIVE Celebrations
CMR SHOPPING MALL
The joy of life
SPOT GIFTS
CMR వార్షికోత్సవ మరియు పండగ సంబరాల్లో అందరూ అదృష్టవంతులే !
శారీస్
₹149 ₹199 ₹249 ₹299 ₹349 ₹399 ₹444 ₹449
₹499 ₹499 ₹499 ₹555 ₹599 ₹666 ₹699 ₹799
₹799 ₹899 ₹899 ₹999 ₹1099 ₹1199 ₹1199 ₹1299
₹1499 ₹1799 ₹1999 ₹2199 ₹2399 ₹2699 ₹2999 ₹2999
ఉమెన్స్ వేర్
₹99 ₹149 ₹199 ₹199 ₹249 ₹299 ₹399 ₹499 ₹499 ₹499
₹599 ₹599 ₹699 ₹699 ₹799 ₹799 ₹999 ₹999 ₹1199 ₹1499
కిడ్స్ వేర్
₹179 ₹249 ₹249
₹249 ₹249 ₹249
₹249 ₹249 ₹349
₹349 ₹349 ₹399
₹399 ₹449 ₹499
₹599 ₹599 ₹999
*Conditions Apply
మెన్స్ వేర్
₹249 ₹299 ₹299 ₹399 ₹499
₹599 ₹1199 ₹1299 ₹1399 ₹1499
mufti alternative clothing
BUY 2 GET 1
spykar
GET ₹1000 OFF On purchase of 7999*
ARROW
U.S. POLO ASSN. SINCE 1890
GET ₹2000 OFF On purchase of 12999*
LINEN CLUB
GET ₹2000 OFF On purchase of 10999*
GET ₹1000 OFF On purchase of 6999*
parx
GET ₹500 OFF On purchase of 4999*
GET ₹1000 OFF On purchase of 6999*
KILLER this is us
GET ₹500 OFF On purchase of 3999*
GET A BAG @ ₹99 On purchase of 5999*
Levi's
GET ₹1000 OFF On purchase of 6999*
GET ₹2000 OFF On purchase of 11999*
INDIAN TERRAIN
GET ₹1000 OFF On purchase of 9999*
GET ₹750 OFF On purchase of 7499*
COOL COLORS CASUALS
TWILLS
OXEMBERG
WHITE HOUSE
otto
UPTO 40% OFF*
ఎం.జి.రోడ్, విజయవాడ 91333 87124 బస్టాండ్ ఎదురుగా, మచిలీపట్నం 9533315353 నెహ్రూ చౌక్ సెంటర్, గుడివాడ 9177006936

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM



'గ్రామాల్లో సంపద పెరగాలి. పెరిగిన సంపద గ్రామీణ ప్రజలకే చెందాలి'

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 17 | సంచిక: 264

SUNDAY Special ఆదివారం 15-12-2024

SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'మారతాను' అనుకుంటే.. మారథాన్ గెలిచినట్టే

జీవనశైలిని మార్చుకోవాలన్న ఆలోచనతో ఫాస్టెస్ట్ మారథాన్ రన్నర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు కవితారెడ్డి. 50 ఏళ్ల వయసులో ఆరు ప్రపంచ మారథాన్‌లు పూర్తి చేసి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

- వివరాలు 11లో



13.2 ఓవర్లతో సరి

భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడో టెస్టు మ్యాచ్ తొలి రోజు ఆట వర్షం కారణంగా దాదాపుగా తుడిచిపెట్టుకుపోయింది. ఆట రద్దయ్యే సమయానికి ఆస్ట్రేలియా వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేసింది.

- వివరాలు 12లో



రేపే లోక్‌సభకు జమిలి బిల్లు

ఒకే దేశం–ఒకే ఎన్నిక విధానానికి సంబంధించిన బిల్లును కేంద్ర ప్రభుత్వం సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది.


వివరాలు 6లో ▸



రైతులపైకి టియర్ గ్యాస్

మద్దతు ధర సహా పలు డిమాండ్లపై రైతులు చేస్తున్న ఆందోళనతో పంజాబ్–హరియాణా సరిహద్దు మళ్లీ రణరంగంగా మారింది.

వివరాలు 6లో ▸



ఐసీయూలో అద్వానీ

బీజేపీ కురువృద్ధ నేత, మాజీ ఉప ప్రధాని అద్వానీ ఆరోగ్యం విషమించడంతో ఢిల్లీలోని అపోలో ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు.

వివరాలు 6లో ▸



విజిల్ బ్లోయర్ మృతి

ఓపెన్ ఏఐపై డేటా చౌర్యం ఆరోపణలు చేసిన మాజీ ఉద్యోగి సుచిర్ బాలాజీ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు.

వివరాలు 6లో ▸

బాబు సర్కార్ బరితెగింపు

సాగు నీటి సంఘాల ఎన్నికల్లో టీడీపీ నేతల అరాచకం

తమ వాళ్లు తప్ప ఇతరులెవరూ పోటీ చేయకూడదని హుకుం

తాము చెప్పిన వాళ్లే ఎన్నికయ్యేలా చూడాలని అధికారులకు ఆదేశం

- వారి ఆదేశాలు తూచా తప్పకుండా పాటించిన అధికార గణం
- బలవంతపు ఏకగ్రీవాలు.. పచ్చ నేతలే ఎన్నికైనట్లు ప్రకటనలు
- అక్కడక్కడ పోటీ చేసిన వారికి వేధింపులు.. నామినేషన్ పత్రాల చింపివేత
- ఓటర్లను లోపలికి అనుమతించకుండా దౌర్జన్యం
- ఇదేంటని ప్రశ్నించిన వారిపై పోలీసుల ప్రతాపం
- సర్కారు దమన కాండకు నిరసనగా ఈ ఎన్నికలను ముందే బహిష్కరించిన వైఎస్సార్‌సీపీ

10లో



కాళ్లు పట్టుకున్నా కనికరించ లేదు

విజయనగరం జిల్లా ఎల్.కోట మండలం కల్లెంపూడి గ్రామంలోని శ్రీముకికృష్ణం రాజు చెరువు ఆయకట్టు సంఘం ఎన్నికను శనివారం నిర్వహించారు. కూటమి మిత్రుత్వంలో భాగంగా ఇక్కడ ఉన్న ఆరు డైరెక్టర్లలో ఒకటి బీజేపీకి కేటాయించారు. దీంతో ఆయకట్టుకు చెందిన గొలజాం బీజేపీ నాయకుడు కోన మోహన్‌రావు నామినేషన్ వేసేందుకు కల్లెంపూడి ఎంపీపీ స్కూల్ పోలింగ్ కేంద్రానికి వెళ్లారు. ఆయనను నామినేషన్ వేయకుండా స్థానిక టీడీపీ నాయకులు అడ్డుకున్నారు. లోపలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తే కుర్చీలను పైకి విసిరారు. తన నామినేషన్ స్వీకరించాలని ఆయన డీఈఈ పి.శ్రీచరణ్ కాళ్లు పట్టుకుని వేడుకున్నా టీడీపీ నాయకుల ఒత్తిడితో పట్టించుకోలేదు. మిగిలిన ఐదు డైరెక్టర్లకు టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించి వెను వెంటనే చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను నిర్వహించారు.

నెహ్రూ, గాంధీ కుటుంబ పాలనలో...

రాజ్యాంగానికి గాయం

కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ధ్వజం

ఇప్పటికీ పదేపదే గాయపరుస్తోంది

- ఎమర్జెన్సీ మచ్చ ఎన్నటికీ చెరిగిపోదు
- రాజ్యాంగంపై చర్చకు బదులిస్తూ నిప్పులు
- రాజ్యాంగ బలోపేతమే తమ లక్ష్యమన్న ప్రధాని



న్యూఢిల్లీ: కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభ సాక్షిగా మరోసారి నిప్పులు చెరిగారు. ''గాంధీ–నెహ్రూ కుటుంబం 50 ఏళ్లపాటు రాజ్యాంగం రక్తాన్ని కళ్లజూసింది. ఇప్పటికీ ఆ ఆనవాయితీని కాంగ్రెస్ కొనసాగిస్తూనే ఉంది. రాజ్యాంగ స్ఫూర్తిని పదేపదే గాయపరుస్తూనే ఉంది'' అంటూ ధ్వజమెత్తారు. రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లోక్‌సభలో రెండు రోజుల పాటు జరిగిన ప్రత్యేక చర్చకు మోదీ శనివారం సమాధానమిచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ గత ప్రభుత్వాల తీరుపై మండిపడ్డారు. ''అవి దేశ వైవిధ్యానికి గొడ్డలిపెట్టు వంటి విషపు విత్తనాలు నాటాయి. దేశ ఐక్యతనే దెబ్బతీశాయి. ముఖ్యంగా రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడానికి నెహ్రూ–గాంధీ కుటుంబం చేయని ప్రయత్నమంటూ లేదు. ప్రతి స్థాయిలోనూ రాజ్యాంగాన్ని ఆ కుటుంబం సవాలు చేసింది. అందుకే 55 ఏళ్లు అధికారం వెలగబెట్టిన నెహ్రూ–కుటుంబాన్ని ఓడించి ఇంటిబాట పట్టించాం'' అని చెప్పారు. రాజ్యాంగాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందని ప్రధాని అన్నారు. ''2014 నుంచి మా నిర్ణయాలు, విధానాలన్నీ ఆ దిశగానే సాగుతున్నాయి. రాజ్యాంగం నిర్దేశించిన బాటలో నడుస్తున్నాం. దేశ శక్తి సామర్థ్యాలను, ఐక్యతను పెంపొందించాలన్నదే మా ఆశయం'' అని చెప్పారు.

రాజ్యాంగాన్ని ఇష్టారాజ్యంగా మార్చేశారు

రాజ్యాంగాన్ని దెబ్బకొట్టడానికి నెహ్రూ–గాంధీ కుటుంబం ఎన్నో కుట్రలు చేసిందని మోదీ ఆరోపించారు. ''నెహ్రూ, ఇందిర, రాజీవ్ గాంధీ ప్రధానులుగా రాజ్యాంగాన్ని దెబ్బతీయాలని చూశారు. భావ ప్రకటన స్వేచ్ఛకు సంకెళ్లు వేసేలా రాజ్యాంగాన్ని నెహ్రూ

మిగతా 6వ పేజీలో ▶

మనుస్మృతి మద్దతుదారులు — బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌పై రాహుల్ విమర్శ 6లో

న్యూస్‌రీల్

ప్రభుత్వ బడుల్లో ఆయాల ఆకలి కేకలు



ప్రభుత్వ స్కూళ్లలో సేవలందిస్తున్న 52 వేల మంది ఆయాలను చంద్రబాబు ప్రభుత్వం అష్టకష్టాల పాలు చేస్తోంది. రూ.6 వేల వేతనాన్ని కూడా గత ఐదు నెలలుగా ఇవ్వకుండా వారి కుటుంబాలను ఆర్థికంగా దెబ్బతీస్తోంది. జూన్ నుంచి నెలకు రూ.31.38 కోట్ల చొప్పున రూ.157 కోట్ల బకాయిలు పెట్టింది.

వివరాలు 10లో ▸

శ్రీకాళహస్తిలో రిసార్ట్ కూల్చివేతకు కుట్ర



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుల ఆస్తులే లక్ష్యంగా విధ్వంసానికి తెగబడుతున్నారు. మాజీ ఎమ్మెల్యే చెంచురెడ్డి అల్లుడు శేఖర్‌రెడ్డి 2017లో టీడీపీ హయాంలో నిర్మించిన రివర్‌వ్యూ రిసార్ట్‌ను.. నేడు అక్రమం అంటూ ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చేందుకు సిద్ధమయ్యారు

వివరాలు 13లో ▸



ఆయుష్మాన్ భారత్ – పీఎం జన ఆరోగ్య యోజన కింద దేశంలోని 70 ఏళ్లకు పైబడిన వృద్ధులందరికీ ఏటా రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం అందించడానికి ఇటీవల కేంద్రం నిర్ణయించింది. దేశంలోని 4.5 కోట్ల కుటుంబాల్లో సుమారు 6 కోట్ల మంది ఇలాంటి వృద్ధులు ఉన్నారని కేంద్రం అంచనా.

70 ఏళ్లు పైబడిన వృద్ధులు (లక్షల్లో..)

ఉత్తరప్రదేశ్	89.06
మహారాష్ట్ర	66.26
తమిళనాడు	43.19
బీహార్	39.42
మధ్యప్రదేశ్	34.73
కర్ణాటక	33.40
రాజస్థాన్	31.45
గుజరాత్	28.53
కేరళ	26.84
ఆంధ్రప్రదేశ్	25.94

ఆధారం: కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ

శ్రీతేజను పరామర్శిస్తా..

జైలు నుంచి విడుదలైన అనంతరం అల్లు అర్జున్ వెల్లడి

- తొక్కిసలాట ఘటన దురదృష్టకరం.. అనుకోకుండా జరిగింది
- 20 ఏళ్లుగా సంధ్య థియేటర్‌లో సినిమాలు చూస్తున్నా.. ఎన్నడూ ఇలాంటి ఘటనలు జరగలేదు
- చట్టాన్ని గౌరవిస్తా.. ఎవరూ ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి


14లో



జమిలి వచ్చినా 2029లోనే ఎన్నికలు

ఇప్పటికే జమిలికి మేం మద్దతిచ్చాం: సీఎం చంద్రబాబు

దేశవ్యాప్తంగా జమిలి అమల్లోకి వచ్చినా ఎన్నికలు జరిగేది మాత్రం 2029లోనే అని సీఎం చంద్రబాబు అన్నారు. ఒక దేశం– ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే తమ మద్దతు ప్రకటించామంటూ మీడియాతో ఇష్టాగోష్ఠిలో చెప్పారు. స్వర్ణాంధ్ర–విజన్ 2047 డాక్యుమెంట్ ఒక రోజు పెట్టి వదిలేసేది కాదన్నారు. దానిని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. ప్రతిచోటా చర్చ జరగాలన్నారు. - వివరాలు 3లో



NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Venco CHICKEN

సూచించిన నేటి గుడ్లు & చికెన్ విజయవాడ జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹ 84

ఫారం దగ్గర లైవ్ బర్డ్ 104 | రిటైల్ లైవ్ బర్డ్ 126 | స్కిన్‌తో 183 | స్కిన్‌లెస్ 208

Conditions Apply



.. తర్వాత ప్రధాని అభ్యర్థిగా ప్రకటించమంటారేమోనని..!

విద్యార్థుల గుండెల్లో..

మోగుతున్న ట్రంప్ 'బెల్స్'




- అమెరికాకు మన విద్యార్థుల పరుగులు.. వచ్చే నెల 20న అధ్యక్ష బాధ్యతలు స్వీకరించనున్న ట్రంప్
- ఇమ్మిగ్రేషన్ నిబంధనలు కఠినతరం కావొచ్చనే ఆందోళన
- రద్దీతో పెరిగిన విమాన చార్జీలు
- సరైన విద్యా సంస్థలను ఎంచుకుని, తప్పుడు సర్టిఫికెట్లు లేకుంటే ఆందోళన అక్కర్లేదంటున్న నిపుణులు

13లో

యూజీసీ సిఫార్సులు

ఆచరణ సాధ్యమేనా?



- డిగ్రీ, పీజీలో ఏటా రెండుసార్లు ప్రవేశాలకు ప్రతిపాదన
- రెండున్నరేళ్ల వ్యవధిలోనే బ్యాచిలర్ డిగ్రీ.. స్కిల్ కోర్సులు అందించేలా మార్గదర్శకాలు
- అకడమిక్ నేపథ్యం ఏదైనా.. నచ్చిన కోర్సులో చేరే అవకాశం
- యూజీసీ సిఫార్సులపై నిపుణుల్లో భిన్నాభిప్రాయాలు

14లో




A quality product from
PAN BAHAR
PAN BAHAR
ది హెరిటేజ్ ఇలాచి
విజయానికి గుర్తింపు
NEW PACK
PAN BAHAR PRODUCTS (P) LTD.
PAN BAHAR
THE HERITAGE
ELAICHI
TOLL FREE NO.: 1800 257 2258
www.panbahar.in

నెలకు రూ.20 వేల లోపు ఆదాయం ఉంటే నిరుపేదలు

రూ.20 వేల నుంచి రూ.40 వేలుంటే దిగువ మధ్య తరగతి

రూ.40వేల నుంచి రూ.లక్ష వరకు ఆదాయం ఉంటే మధ్య తరగతి

రూ.లక్ష పైబడితే ఎగువ మధ్య తరగతి

వరల్డ్ బ్యాంక్ వెల్లడి



నిరు పేదలు, మధ్య తరగతి ప్రజలు అంటే ఎవరు? నెలవారీ ఆదాయం ఎంతుంటే మధ్య తరగతి? మధ్య తరగతిలో ఎన్ని వర్గాలు? నిరు పేదల ఆదాయమెంత? వీటిపై ప్రపంచ బ్యాంకు స్పష్టతనిచ్చింది. ప్రపంచ దేశాల్లో మార్కెట్ ఆధారిత ఆర్థిక వ్యవస్థలను అధ్యయనం చేసే ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ (ఓఈసీడీ)తో కలిసి ప్రపంచ బ్యాంక్ అధ్యయనం చేసింది. ప్రజాస్వామ్య దేశాలలో ప్రభుత్వాల స్థిరమైన ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడానికి, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పర్చేందుకు ఓఈసీడీ 37 దేశాలతో కలిసి పనిచేస్తోంది. ప్రపంచ బ్యాంకు, ఓఈసీడీ కలిసి ప్రజల జీవన ప్రమాణాలపై అధ్యయనం చేశాయి. మారుతున్న సామాజిక, ఆర్థిక స్థితిగతులను అనుసరించి జరిపిన ఈ అధ్యయనం నివేదికను ప్రపంచ బ్యాంకు విడుదల చేసింది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రజల జీవన ప్రమాణాలు గతంతో పోలిస్తే మెరుగుపడుతున్నట్టుగా ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. ప్రజల ఆదాయ ప్రమాణాలు పెరిగినట్టు ప్రకటించింది. ఈ అధ్యయనంలో అల్పాదాయ, మధ్య తరగతి ప్రజల ఆర్థిక స్థితిగతులపై లోతైన పరిశీలన జరిపింది. ముఖ్యంగా మధ్య తరగతి ప్రజల ఆర్థిక స్థితిగతులను బట్టి మూడు వర్గాలుగా విభజించింది. ఇక నుంచి నెలకు రూ.40 వేల నుంచి రూ.లక్ష లోపు ఆదాయం ఆర్జించే వారిని మధ్య తరగతిగా పరిగణించాలని ప్రపంచ బ్యాంకు వెల్లడించింది. రూ.లక్ష కు పైబడి ఆదాయం ఆర్జించే వారిని ఎగువ మధ్యతరగతి వర్గీయులుగా పరిగణించాలని పేర్కొంది. రూ.20 వేల నుంచి రూ.40 వేల లోపు ఆర్జించే వారిని దిగువ మధ్య తరగతిగా గుర్తించాలని ప్రకటించింది. ఇక రూ.20 వేల లోపు ఆదాయం ఉన్న వారిని నిరుపేద వర్గానికి చెందిన వారిగా పరిగణించాలని పేర్కొంది.

- సాక్షి, అమరావతి

గతంలోకంటే మెరుగైన ఆర్థిక పరిస్థితి



గతంలో నెలకు రూ.20 వేల నుంచి రూ.40 వేల లోపు ఉన్న వారిని మధ్య తరగతిగా, రూ.40 వేల నుంచి రూ.60 వేల లోపు ఉన్న వారిని ఎగువ మధ్యతరగతిగా, రూ.10 వేల నుంచి రూ.20 వేల లోపు ఉన్న వారిని దిగువ మధ్యతరగతిగా పరిగణించే వారు. రూ.10 వేలకు తక్కువగా ఆర్జించే వారిని నిరుపేదలు, అల్పాదాయ వర్గాలుగా గుర్తించే వారు. ప్రపంచ బ్యాంకు తాజా అధ్యయనం ప్రకారం అల్పాదాయ, మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి, ఎగువ మధ్యతరగతి ప్రజల జీవన ప్రమాణాలు గతంతో పోలిస్తే కొంత మెరుగు పడినట్టు తేలింది.

జాతీయ తలసరి ఆదాయాన్ని బట్టి అంచనా..

జాతీయ తలసరి ఆదాయంతో పోలిస్తే 75 శాతం నుంచి 200 శాతం ఆదాయం ఆర్జిస్తున్న వారిని మధ్య తరగతి ప్రజలుగా, 200 శాతం కంటే ఎక్కువ ఆర్జించే వారిని ఉన్నత వర్గాలుగా, 75% కంటే తక్కువ ఆదాయం ఆర్జించే వారిని అల్పాదాయ వర్గాలుగా ప్రపంచ బ్యాంకు విభజించింది. 75 శాతం నుంచి 50 శాతం ఆదాయం పొందే వారిని నిరుపేదలే అయినప్పటికీ, తక్కువ ఆదాయం (నాన్-పూర్ లోయర్ ఇన్‌కమ్) ఆర్జించే వర్గాలుగా పేర్కొంది. 50 శాతంకంటే తక్కువ ఆర్జించే వారిని మాత్రం నిరుపేదలుగా అభివర్ణించాలని పేర్కొంది. అదే విధంగా స్థూల జాతీయ ఆదాయం సగటున రూ.97,192 (1145 డాలర్లు) ఆర్జన కలిగిన దేశాలను తక్కువ ఆదాయ దేశాలుగా, రూ.3,82,917 (1146-4515 డాలర్లు) ఆర్జన కలిగిన దేశాలను దిగువ మధ్య ఆదాయ దేశాలుగా, రూ.11,87,764 (4516-14వేల డాలర్లు) ఆర్జించే దేశాలను ఉన్నత మధ్య ఆదాయ దేశాలుగా అభివర్ణించింది. భారత దేశం దిగువ మధ్య ఆదాయ ఆర్జన కలిగిన దేశాల జాబితాలో ఉంది.

వైఎస్ జగన్ పుట్టిన రోజున సేవా కార్యక్రమాలు

పార్టీ శ్రేణులకు వైఎస్సార్‌సీపీ పిలుపు

సాక్షి, అమరావతి: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈనెల 21న రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్థాయిల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వైఎస్సార్‌సీపీ నిర్ణయించింది. ఈ మేరకు పార్టీ శ్రేణులకు వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం శనివారం పిలుపునిచ్చింది. ఆరోజు కార్యక్రమంలో అందరూ మమేకం కావాలని కోరింది. వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులంతా కలిసి వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించాలని.. ఈ మేరకు ఎమ్మెల్యేలు, పార్టీ కో-ఆర్డినేటర్లు సమన్వయం చేసుకోవాలని సూచించింది.





రోడ్లకు నష్టం

వరదలు, కొండ చరియలు విరిగిపడటం వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల జననష్టంతో పాటు ఆస్తి నష్టం కూడా జరుగుతుంది. అందులో వ్యక్తుల ఆస్తులతో పాటు సమాజ ఆస్తి అయిన ప్రభుత్వ భవనాలు, రోడ్లు కూడా ధ్వంసమవుతుంటాయి. అలా గత 5 ఏళ్లలో జాతీయ రహదారులకు అపార నష్టం సంభవించింది. 25,180 కిలోమీటర్ల జాతీయ రహదారులు ధ్వంసమయ్యాయి. వీటి పునర్నిర్మాణానికి, మరమ్మతులకు కేంద్రం రూ.26,895 కోట్లు ఖర్చు చేసింది. అంటే సగటున కిలోమీటరుకు రూ.కోటి కన్నా ఎక్కువ ఖర్చు చేయాల్సి వచ్చింది.

	ధ్వంసమైన రోడ్ల పొడవు (కి.మీ.)	వ్యయం (రూ.కోట్లలో)
2019-20	6,188	3,011
2020-21	4,919	5,948
2021-22	6,105	5,135
2022-23	5,250	6,278
2023-24	2,718	6,523

ఆధారం: కేంద్ర రవాణా, రహదారుల శాఖ

జమిలి వచ్చినా 2029లోనే ఎన్నికలు

సీఎం చంద్రబాబు ఇష్టాగోష్ఠి

సాక్షి, అమరావతి/గుడ్లవల్లేరు: దేశవ్యాప్తంగా జమిలి అమల్లోకి వచ్చినా ఎన్నికలు జరిగేది మాత్రం 2029లోనే అని సీఎం చంద్రబాబు అన్నారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయానికి వచ్చిన ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఒక దేశం- ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే తమ మద్దతు ప్రకటించామని చెప్పారు. రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం కొనసాగుతోందన్నారు. వైఎస్సార్‌సీపీ మాత్రం తమ పబ్బం గడుపుకోవడానికి ఏదిపడితే అది మాట్లాడుతోందని ఆరోపించారు. వైఎస్సార్‌సీపీ నేతలు ప్రజల్లో ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయారన్నారు. స్వర్ణాంధ్ర-విజన్ 2047 డాక్యుమెంట్ ఒక రోజు పెట్టి వదిలేసేది కాదని, దానిని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, యూనివర్సిటీలు, కళాశాలలు, పాఠశాలలతోపాటు ప్రతిచోటా చర్చ జరగాలన్నారు. విజన్-2020 సాకారమైన తీరు నేటి తరం తెలుసుకోవాలన్నారు. 2047లోనూ ఇదే పునరావృతం అవుతుందన్నారు. సాగునీటి సంఘాలు, సహకార, ఇతర అన్ని రకాల ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈసారి కలెక్టర్ల సదస్సులో ఎన్నో మార్పులు తీసుకొస్తామని, సుదీర్ఘ సమీక్షలకు తావులేకుండా ప్రశ్న-సమాధానాల రూపంలో నిర్వహిస్తామని చెప్పారు. ముందుగానే కలెక్టర్లు, ఎస్పీలకు చర్చకు సంబంధించిన అంశాలు పంపి సమాధానాలు కోరుతామని తెలిపారు. ఆస్పత్రిలో చేరిన బీజేపీ నేత అద్వానీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు చంద్రబాబు చెప్పారు. కాగా, మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో ఆ పార్టీ సభ్యత్వ నమోదుపై ఆయన సమీక్ష నిర్వహించారు. టీడీపీ సభ్యత్వం 73 లక్షలకు చేరుకుంటుందని చెప్పారు.



ఆలయంలో పూజలు చేస్తున్న సీఎం చంద్రబాబు

దోకిపర్రు వేంకటేశ్వరుని సన్నిధిలో సీఎం

కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం దోకిపర్రు శ్రీ భూసమేత శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థాన బ్రహ్మోత్సవాలకు శనివారం సీఎం చంద్రబాబు హాజరయ్యారు. ఆయనకు మంగళ వాయిద్యాలు, పండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వెంకటకృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు స్వాగతం పలికారు. అంతరాలయంలో ఆయన పేరిట వేద పండితులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత స్వామివార్లకు బాబు పట్టు వస్త్రాలను సమర్పించారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు/ లీజు/ అద్దెకు కావలెను

సంప్రదించండి
92464 94949

ప్రముఖ వాణిజ్య సంస్థ నకు పొట్టిపాడు టోల్ గేట్ దగ్గరలో NH ఫేసింగ్ తో సుమారు 5 ఎకరాల స్థలం కావలెను.

మరియు

పాత ఆటోనగర్‌లో సుమారు ఎకరం యాభై సెంట్లు (1.50) స్థలంలో షెడ్ నిర్మించి ఉన్నా లేదా గోడౌన్ ఉన్నా లేదా ఖాళీ స్థలం ఉన్నా కావలెను.

విద్యుత్ చార్జీల పెంపు దారుణం



విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ విశాఖ మహిళలు ఆందోళనకు దిగారు. శనివారం మధురవాడలో కొమ్మాది జంక్షన్ సమీపంలో కరెంటు బిల్లులు ప్రదర్శించి, దహనం చేశారు. వారు మాట్లాడుతూ కూటమి నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు భిన్నంగా అనేక రూపాల్లో కరెంటు చార్జీలు పెంచడం సరికాదన్నారు. డిస్కంల ద్వారా ట్రూ అప్ చార్జీలు, ఎఫ్‌పీపీసీఏ పేరుతో ప్రజలపై భారాలు వేయడం ఆపకపోతే భవిష్యత్‌లో ప్రజలు తిరగబడడం ఖాయమని హెచ్చరించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఐటీయూ, ఐద్వా నాయకులు తదితరులు పాల్గొన్నారు. - మధురవాడ (భీమిలి)

లోక్ అదాలత్‌లో 84,928 కేసుల పరిష్కారం

సాక్షి, అమరావతి: జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్‌లో 84,928 కేసులు పరిష్కరించి, రూ.53.27 కోట్ల పరిహారం అందజేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల న్యాయస్థానాల్లో 374 లోక్ అదాలత్ బెంచ్‌లు నిర్వహించారు. హైకోర్టులోనూ లోక్ అదాలత్ జరిగింది. న్యాయమూర్తులు జస్టిస్ కుంచం మహేశ్వరరావు, జస్టిస్ తూటా చంద్ర ధనశేఖర్ బెంచ్‌లను నిర్వహించారు. వీరు మొత్తం 215 కేసులను పరిష్కరించి.. రూ.3.69 కోట్లు పరిహారంగా అందించినట్లు న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి బబిత తెలిపారు.

జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

జర్నలిస్టుల నిరసన ర్యాలీ



తిరుపతిలో జర్నలిస్టుల నిరసన ర్యాలీ

తిరుపతి కల్చరల్: పులివెందుల నియోజకవర్గం వేముల మండల కేంద్రంలో జర్నలిస్టులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలు జర్నలిస్టు, ఫొటో జర్నలిస్టు సంఘాల నేతలు డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడిని వ్యతిరేకిస్తూ తిరుపతి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో తిరుపతిలో శనివారం నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఆర్.మురళీకృష్ణ, కార్యదర్శి పి.బాలచంద్ర, ఏపీడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎం.ప్రసాద్, కార్యదర్శి పి.నరేంద్ర, ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కోలా లక్ష్మీపతి, ఏపీ ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.గిరిబాబు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

నేడు అల్పపీడనం!

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడే అవకాశాలు



తమిళనాడులోని నెల్లై వీధుల్లో వరద ఉధృతి

సాక్షి, విశాఖపట్నం/సాక్షి, చెన్నై: అండమాన్ సముద్రంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఆగ్నేయ బంగాళాఖాతంలో ఆదివారం అల్పపీడనం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఇది పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ తీవ్ర అల్పపీడనంగా బలపడే సూచనలు ఉన్నాయని వెల్లడించారు. అనంతరం తమిళనాడు ప్రాంతంలో తీరం దాటే అవకాశం ఉందని తెలిపారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్, యానాంలో ఈశాన్య, తూర్పు గాలులు వీస్తుండటంతో చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. అల్పపీడన ప్రభావంతో కోసాంధ్ర జిల్లాల్లో ఈ నెల 17 తరువాత అక్కడక్కడా మోస్తరు వానలు పడే సూచనలున్నాయని తెలిపారు.

తమిళనాడులో భారీ వర్షాలు

తమిళనాడులో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తూత్తుకుడి, తిరునల్వేలి, తెన్‌కాశి జిల్లాలను వర్షం ముంచెత్తడంలో జనజీవనం స్తంభించింది. ఈశాన్య రుతుపవనాల సీజన్‌లో తమిళనాడులో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రెండు రోజుల క్రితం బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం తీరాన్ని తాకినప్పటి నుంచి తూత్తుకుడి, తిరునల్వేలి, తెన్‌కాశి జిల్లాలో వర్షాలు ముంచెత్తుతున్నాయి. లక్షలకు పైగా క్యూసెక్కుల నీరు తామర భరణి నదిలో ప్రవహిస్తుండటంతో తీరగ్రామాల ప్రజల్లో ఆందోళన ఉధృతమైంది. విరుదునగర్ జిల్లా శివకాశీ సమీపంలోని ప్రమాదవశాత్తూ నీటి గుంటలో పడి రాజేశ్వరి (32), ఆమె కుమారుడు దర్శన్ (5) మరణించారు.

బకాయిలు విడుదల చేయండి

ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ

ప్రకాశం నగర్: ప్రభుత్వం నుంచి రావలసిన రూ.25 వేల కోట్ల బకాయిల చెల్లింపునకు ప్రణాళికను ప్రవేశపెట్టాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం రాజమహేంద్రవరం జేకే గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన ఈ మేరకు డిమాండ్ చేశారు. స్వయంగా సీఎం చంద్రబాబు ఈ మేరకు అసెంబ్లీలో ప్రకటించారని, రెండు డీఏలు సైతం విడుదల చేయాల్సి ఉందని ఆయన అన్నారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో సూర్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను ప్రణాళిక బద్ధంగా చెల్లించాలని, 2023 జూలై నుంచి వేతన సవరణ చేయాల్సి ఉందన్నారు. ఉద్యోగులకు ఐఆర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం అందుకు అనుగుణంగా వేతన సవరణ సంఘం ఏర్పాటు చేయాలన్నారు. ఇందుకు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తిని వేతన సవరణ సంఘం అధ్యక్షుడిగా నియమించాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ కుమార్, జిల్లా అధ్యక్షుడు వర్మ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సూర్యనారాయణ





జ్ఞానములేనివారు దేవుని విస్మరించి నాశనమగుదురు.
బుద్ధిహీనులు క్షేమము కలిగినదని మైమరచి నిర్మూలమగుదురు.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం,
దక్షిణాయనం, హేమంత ఋతువు,
మార్గశిర మాసం, **తిథి:** పౌర్ణమి ప.2.36 వరకు
తదుపరి బ.పాడ్యమి, **నక్షత్రం:** మృగశిర
రా.3.26 వరకు, తదుపరి ఆరుద్ర,
వర్జ్యం: ఉ.9.42 నుండి 11.15 వరకు,
దుర్ముహూర్తం: సా.3.55 నుండి 4.41 వరకు,
అమృతఘడియలు: సా.6.58 నుండి 8.32 వరకు.

సూర్యోదయం : 6.22
సూర్యాస్తమయం : 5.24
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

మమతా బెనర్జీ (సీఎం)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

ప్రజాస్వామ్యం కొన్నిసార్లు నిరంకుశత్వంతో పోరాడవలసి వస్తుంది. అప్పుడేం చేయాలి? పోరాడాలి. పోరాడేందుకు ఒక్కరైనా ముందుకు రావాలి. ఆ ఒక్కరు ఎవరన్నది... నిర్ణయంతో తేలేది కాదు. నిశ్చయంతో జరిగేది.

"నేనొస్తాను..." అన్నాను. "సీఎంగా ఉంటూనే, 'ఇండియా' కూటమినీ నడిపిస్తాను" అన్నాను.

నేను ఆ మాట అన్నప్పుడు... "కూటమిని నడిపించటానికే కదా మల్లికార్జున్ ఖర్గే కూటమికి చైర్మన్‌గా ఉన్నారు. కూటమిని కవాతు చేయించటానికే కదా లోక్‌సభలో రాహుల్, రాజ్యసభలో ఖర్గే కూటమి నాయకులుగా ఉన్నారు..." అని కూటమిలోని సభ్యులెవరూ అనలేదు!

"ఎస్, మీరు రావాలి మమతాజీ..." అన్నారు శరద్ పవార్.

"మీరొస్తే 2025లో గెలుపు మనదే..." అన్నారు లాలూ ప్రసాద్.

"మీరు రావటమే మంచిది మేడమ్..." అని అఖిలేశ్ యాదవ్.

వారికి ధన్యవాదాలు. కృతజ్ఞతలు కూడా!

కూటమిలో మహామహులు ఉన్నారు. ప్రకాశ్ కారత్, అరవింద్ కేజ్రీవాల్, ఎం.కె. స్టాలిన్, ఉద్ధవ్ ఠాక్రే, హేమంత్ సోరేన్,



ఫరూఖ్ అబ్దుల్లా, డి.రాజా, మెహబూబా ముఫ్తీ... వారిలో ఏ ఒక్కరూ... "కూటమికి నేను నాయకత్వం వహిస్తాను..." అని ముందుకు వచ్చినా నేను వారికి అడ్డుపడేది. వారితో నేను పోటీకి దిగేది ఏముంటుంది?

అంతా ఒక్కటై ప్రజాస్వామ్యాన్ని కాపాడేం దుకు కూటమిగా ఏర్పడినవాళ్లం ఒకరిని ఒకరం ఎందుకు వెనక్కు లాగుతాం?!

కానీ, రాహుల్ అలా అనుకున్నట్లు లేరు! "దిగువ స్థాయి లీడర్‌ల మాటల్ని పట్టించుకోకండి. కూటమిలోని సమస్యల్ని పరిష్కరించే సత్తా కాంగ్రెస్‌కు ఉంది..." అంటున్నారు.

నన్ను 'దిగువ స్థాయి' లీడర్ అన్నందుకు నాకేం పట్టింపు లేదు. నా రాజకీయ జీవితంలో ఇలాంటి మాటల్ని ఎన్ని వినలేదు! ముఖ్యమంత్రిని అయినంత మాత్రాన నేనేమీ 'వెరీ ఇంపార్టెంట్ పర్సన్' అయిపోను. నిజానికి, నేనొక 'లెస్ ఇంపార్టెంట్ పర్సన్' అని చెప్పుకోవటమే నాకు ఇష్టం.

'కూటమిలోని సమస్యల్ని పరిష్కరించే సత్తా కాంగ్రెస్‌కు ఉంది...' అని రాహుల్ అనడంలో తప్పేమీ లేదు. అయితే ఇప్పుడు పరిష్కరించవలసింది కూటమి లోపలి సమస్యలనా? లేక, కూటమి బయట ఉన్న సమస్యనా? బయటి సమస్య వల్లనే కదా, లోపలి సమస్యలు బయటికి వస్తున్నది!

బీజేపీని ఓడించటానికి కూటమిగా ఒకటై పోరాడాక కూడా 2023లో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవలేకపోయింది. 2024లో హరియాణా, జమ్మూకశ్మీర్, మహారాష్ట్రలలో విజయం సాధించలేకపోయింది. దీనిని కదా కాంగ్రెస్ పరిష్కరించవలసింది!

నాయకుల్ని నాయకులు గౌరవించకపోయినా, పార్టీలను పార్టీలు గౌరవించాలి. రాహుల్ నన్ను దిగువ స్థాయి లీడర్ అని అనటం, తృణమూల్ కాంగ్రెస్‌ను దిగువస్థాయి పార్టీ అని అనటమే! తృణమూల్ కూడా ఒకప్పటి కాంగ్రెస్సే అనే సంగతి ఆయనకు గుర్తు లేకుండా ఉంటుందా?

కూటమిని నేను నడిపిస్తాను అని నేను అంటున్నది... ఖర్గేజీ నడిపించలేక పోతున్నారనో, రాహుల్ పరుగెత్తలేక పోతున్నారనో కాదు. కూటమి భాగస్వామిగా మోదీజీని దించే బాధ్యత నాకు మాత్రం లేదా... అని.

"కూటమిని లీడ్ చేస్తాను" అని నేను అనగానే, అస్సాం బీజేపీ ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వ శర్మ నాకు శ్రేయోభిలాషిగా మారిపోయారు! "మమతాజీ! చచ్చిపడి ఉన్న కూటమికి సారథ్యం వహించి, మీరు దానిని బతికించలేరు. 2026లో మీ అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. వాటిపై దృష్టి పెట్టండి..." అని హితవు చెప్పారు.

రాహుల్ అన్న మాట కంటే అదేమీ ఘాటైనది కాదు.

అర్జునా... ఫల్గుణా... పార్థా... కిరీటీ!

జనతంత్రం



వర్ధెల్లి మురళి

పిడుగులు పడే సమయంలో మన పూర్వీకులు అర్జునుడి పేరును తలుచుకునేవారు. ఆయనకున్న పది పేర్లనూ గటగటా చదివేస్తే ఆ పిడుగుల్ని అర్జునుడు ఆకాశంలోనే బంధిస్తాడని ఓ నమ్మకం. ప్రకృతి కురిపించే పిడుగుల భయం పోగొట్టడానికి ప్రజలకు ఈ అర్జున నామస్మరణ ఉపకరించింది. మరి మనం ఎన్నుకున్న ప్రభుత్వాలే పిడుగులు కురిపిస్తే... ఎవరి నామ స్మరణ చేయాలి? నరనారాయణులే ద్వాపర యుగంలో కృష్ణార్జునులుగా జన్మించారని పురాణాలు చెబుతున్నాయి. ఈ జంటలోని నరుడే అర్జునుడు. కనుక ఇప్పుడు కూడా నరుడే మనకు దిక్కు! పిడుగులు కురిపించే ప్రభుత్వాలను ఎదిరించే శక్తి ప్రజలకే ఉన్నది.

తెలుగు రాష్ట్రాల్లో ఉన్న రెండు ప్రభుత్వాలు కూడా జనం మీద వరసగా పిడుగుల్ని కురిపిస్తున్నాయనే అభిప్రాయం బలపడుతున్నది. రెండింటి మధ్య కొంచెం తేడా ఉన్నది. తెలంగాణలోని రేవంత్ సర్కార్ సర్జికల్ స్ట్రయిక్స్ తరహాను ఆశ్రయిస్తుంటే, ఏపీలో ఉన్న బాబు సర్కార్ కార్పెట్ బాంబింగ్ నమూనాను ఎంచుకున్నది. నిన్నటి తాజా ఉదంతాలు ఈ తరహా ఆపరేషన్‌కు గట్టి ఉదాహరణలుగా చెప్పుకోవచ్చేమో! జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సాధించిన మన తెలుగు నటుడు అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం టార్గెటెడ్ సర్జికల్ స్ట్రయిక్‌గానే చాలామంది భావిస్తున్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిన్న 'స్వర్ణాంధ్ర–2047' పేరుతో ఓ విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు.

కార్పెట్ బాంబింగ్

పాతికేళ్ల కింద చంద్రబాబు ప్రకటించిన 'విజన్–2020'కి కొనసాగింపే 'స్వర్ణాంధ్ర–2047'. అంతేకాకుండా గతేడాది కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రకటించిన 'వికసిత భారత్–2047' పత్రానికి అనుబంధ పత్రంగా ఇది తయారైంది. ప్రపంచ బ్యాంకు ప్రవచించే అభివృద్ధి నమూనాకు నకళ్లు కావడమే ఈ పత్రాలన్నింటిలో ఉన్న ఉమ్మడి లక్షణం. ఈ నమూనా ఫలితంగా సాధించిన ఆర్థికాభివృద్ధి సమాజంలో అసమానతలను కనీవినీ ఎరుగనంత స్థాయిలో పెంచిందనేది ఒక వాస్తవం! ఆర్థికవృద్ధి లెక్కల్లో కనిపించింది. బహుళ అంతస్థుల భవంతుల్లో కనిపించింది. పెరుగుతున్న విమానయానాల్లో కనిపించింది. అదే సందర్భంలో చితికిపోతున్న బతుకుల్లో కూడా కనిపించింది. వేలాది మంది రైతులూ, చేతివృత్తిదారుల బలవన్మరణాలకు సాక్షి సంతకాలు పెట్టిన ఉరితాళ్లలో కూడా కనిపించింది.

భారతీయ వ్యవసాయ రంగాన్ని, చేతివృత్తులను దారుణంగా దెబ్బతీసిన బ్రిటిష్ హయాంతో పోల్చినా కూడా 'విజన్–2020' తొలి ఐదారు సంవత్సరాల్లో ఈ రంగాల్లో ఎక్కువ ఆత్మహత్యలు జరిగాయి. మెజారిటీ ప్రజల ఆదాయాలను పెంచే చర్యలు తీసుకోకుండా వస్తు, సేవల లభ్యతను పెంచడాన్ని ప్రోత్సహించే ఆర్థిక విధానాలను అనుసరించడమే ఈ నియో లిబరల్ – ప్రపంచ బ్యాంకు ఆర్థిక మోడల్. దీన్నే 'సప్లై సైడ్ ఆఫ్ ఎకనామిక్స్' అంటారు. దీని కారణంగా గడచిన మూడు దశాబ్దాల్లో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగిపోయాయి.

ఈ రకమైన ఆర్థిక ధోరణి ప్రమాదకర పరిణామాలకు దారితీస్తుందని ఈమధ్యనే కేంద్ర ప్రభుత్వ చీఫ్ ఎకనామిక్ అడ్వయిజర్ అనంత నాగేశ్వరన్ హెచ్చరించారు. నిఫ్టీలో లిస్టయ్యే టాప్ 500 కంపెనీల ఆదాయం గత పదిహేనేళ్లుగా పెరుగుతూనే ఉన్నది. కానీ ఆ సంస్థలు సిబ్బందిపైన చేసే ఖర్చు మాత్రం తగ్గిపోతున్నది. ఈ ధోరణి వల్ల మార్కెట్‌లో డిమాండ్ తగ్గిపోతుందనీ, ఫలితంగా పారిశ్రామికవేత్తలు కూడా నష్టపోవలసి వస్తుందనీ ఆయన చెప్పారు. ఈ ఆర్థిక మోడల్ పరిధిలోనే కొద్దిపాటి సర్దుబాటు చేసుకోవాలని పెట్టుబడిదారులకు ఆయన హితవు చెబుతున్నారు. ఇది ఎంతమంది చెవికెక్కుతుందో చూడాలి. జగన్‌మోహన్‌రెడ్డి ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డీబీటీ ద్వారా జనం చేతిలో డబ్బు పెట్టడం సత్ఫలితాలనిచ్చింది. కోవిడ్ వంటి క్లిష్ట సమయంలో దేశమంతటా జీఎస్‌టీ వసూళ్లు తగ్గిపోగా ఏపీలో పెరుగుదల నమోదైంది. ఈ రకంగా డిమాండ్ సైడ్‌ను సిద్ధం చేయకుండా ప్రపంచ బ్యాంకు నమూనాను గుడ్డిగా అనుసరిస్తే కొద్దిమంది సంపద పోగేసుకుంటారే తప్ప ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడం తథ్యం.

చంద్రబాబు కొత్తగా ప్రకటించిన 'స్వర్ణాంధ్ర–2047' పత్రంలో కూడా విశాల ప్రజానీకపు కొనుగోలు శక్తిని పెంచే కార్యక్రమం ఒకటి కూడా లేదు. వట్టి పడికట్టు పదజాలం మాత్రమే ఉన్నది. 'సూపర్ సిక్స్' మేనిఫెస్టో కంటే మిన్నగా అరచేతిలో వైకుంఠాన్ని చంద్రబాబు సర్కార్ ఈ పత్రం ద్వారా చూపెట్టింది. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ 2.4 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని రాసుకున్నారు. ఇది సువిశాలమైన బ్రెజిల్ దేశ ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ కంటే ఎక్కువ. రెండు మెగా పోర్టులను నిర్మిస్తామని చెప్పారు. కానీ ఇప్పటికే జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు పోర్టుల నిర్మాణం ప్రారంభించారని మాత్రం చెప్పలేదు. ఏఐ, డీప్ టెక్ సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగిస్తామనే ఊకదంపుడు సరేసరి! రైతుల ఆదాయాలు పెంచుతూ, ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేస్తామని కూడా చెప్పారు. పనిలో పనిగా అప్పటికి నూరు శాతం అక్షరాస్యతను సాధిస్తామని కూడా చెప్పారు. ఈ నాలుగైదేళ్లలో నూరు శాతం అక్షరాస్యతను సాధించి, 2047 నాటికి నూరు శాతం డిజిటల్ లిటరసీని సాధిస్తే తప్ప ఈ డాక్యుమెంట్‌లోని గొప్పలు సాధ్యం కావు.



చంద్రబాబు కొత్తగా ప్రకటించిన 'స్వర్ణాంధ్ర–2047' పత్రంలో కూడా విశాల ప్రజానీకపు కొనుగోలు శక్తిని పెంచే కార్యక్రమం ఒకటి కూడా లేదు. వట్టి పడికట్టు పదజాలం మాత్రమే ఉన్నది. 'సూపర్ సిక్స్' మేనిఫెస్టో కంటే మిన్నగా అరచేతిలో వైకుంఠాన్ని చంద్రబాబు సర్కార్ ఈ పత్రం ద్వారా చూపెట్టింది. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ 2.4 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని రాసుకున్నారు. ఇది సువిశాలమైన బ్రెజిల్ దేశ ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ కంటే ఎక్కువ. రెండు మెగా పోర్టులను నిర్మిస్తామని చెప్పారు. కానీ ఇప్పటికే జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు పోర్టుల నిర్మాణం ప్రారంభించారని మాత్రం చెప్పలేదు. ఏఐ, డీప్ టెక్ సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగిస్తామనే ఊకదంపుడు సరేసరి! రైతుల ఆదాయాలు పెంచుతూ, ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేస్తామని కూడా చెప్పారు. పనిలో పనిగా అప్పటికి నూరు శాతం అక్షరాస్యతను సాధిస్తామని కూడా చెప్పారు. ఈ నాలుగైదేళ్లలో నూరు శాతం అక్షరాస్యతను సాధించి, 2047 నాటికి నూరు శాతం డిజిటల్ లిటరసీని సాధిస్తే తప్ప ఈ డాక్యుమెంట్‌లోని గొప్పలు సాధ్యం కావు.

పేదవర్గాల ప్రజలు నూటికి నూరు శాతం డిజిటల్ లిటరసీ సాధించగల విద్యావిధానానికి తాను వ్యతిరేకం కనుకనే అక్షరాస్యత రంగంలో తాబేలు నడకను ఎంచుకుని, మిగతా అంశాల్లో ఆకాశానికి నిచ్చెనలు వేశారనుకోవాలి. దేశంలో అత్యధిక ప్రజానీకం ఆధారపడి ఉన్న వ్యవసాయ రంగం, చిన్న, సూక్ష్మ పరిశ్రమల్లోని వారిలో కొనుగోలుశక్తి పెరగకుండా వీరు చెప్పుకుంటున్న ఆర్థిక వ్యవస్థ ఎలా సాధ్యమవుతుంది? జగన్ ప్రభుత్వం అమలు చేసిన 'రైతు భరోసా'ను ఎగరగొట్టారు. ఉచిత పంటల బీమాను ఎత్తేశారు. కనీస మద్దతు ధర గురించి ఊసే లేదు. ఇవేమీ లేకుండా రైతుల ఆదాయాలు ఏ రకంగా పెరగగలవో వివరించే ప్రయత్నం ఎక్కడా చేయలేదు.

పేదవర్గాల ప్రజలు నూటికి నూరు శాతం డిజిటల్ లిటరసీ సాధించగల విద్యావిధానానికి తాను వ్యతిరేకం కనుకనే అక్షరాస్యత రంగంలో తాబేలు నడకను ఎంచుకుని, మిగతా అంశాల్లో ఆకాశానికి నిచ్చెనలు వేశారనుకోవాలి. దేశంలో అత్యధిక ప్రజానీకం ఆధారపడి ఉన్న వ్యవసాయ రంగం, చిన్న, సూక్ష్మ పరిశ్రమల్లోని వారిలో కొనుగోలు శక్తి పెరగకుండా వీరు చెప్పుకుంటున్న ఆర్థిక వ్యవస్థ ఎలా సాధ్యమవుతుంది? జగన్ ప్రభుత్వం అమలుచేసిన 'రైతు భరోసా'ను ఎగరగొట్టారు. ఉచిత పంటల బీమాను ఎత్తేశారు. కనీస మద్దతు ధర గురించి ఊసే లేదు. ఇవేమీ లేకుండా రైతుల ఆదాయాలు ఏ రకంగా పెరగగలవో వివరించే ప్రయత్నం ఎక్కడా చేయలేదు. టెక్నాలజీని విరివిగా వినియోగించడం వలన ఇప్పటికే వేల సంఖ్యలో ఉద్యోగాలు తగ్గిపోతున్నాయి. ఈ వైరుధ్యాన్ని ఎలా అధిగమించగలమన్న వివరణ జోలికి పోలేదు.

'నేను '95 మోడల్ చంద్రబాబున'ని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించుకున్నారు. అంటే ప్రపంచ బ్యాంకు పోస్టర్ బాయ్ మోడల్! పారిశ్రామికవేత్తలకూ, పెట్టుబడిదారులకూ వనరులన్నీ కట్టబెట్టాలి. ప్రోత్సాహకాలు, రాయితీలు ఇవ్వాలి. సామాన్య ప్రజలకు మాత్రం ఉచితంగా ఏదీ ఇవ్వకూడదు. సబ్సిడీలు ఇవ్వకూడదు. ఇది ప్రపంచ బ్యాంకు విధానం. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ (ఎల్‌పీజీ) అనే మూడు సూత్రాలు దీని వేద మంత్రాలు. ప్రజల్లో చైతన్యం పెరుగుతున్నకొద్దీ సామాజిక పెన్షన్ల లాంటి ఒకటి రెండు విషయాల్లో కొద్దిగా మినహాయింపులు ఇచ్చారు. చంద్రబాబు 'సూపర్ సిక్స్' హామీల్లో ఏ ఒక్కదాన్నీ అమలుచేయకపోవడానికి కారణం ఆర్థిక పరిమితులు కాదు. ఆయన అవలంబించే ఆర్థిక సిద్ధాంతం అసలు కారణం. తెచ్చే అప్పులు అమరావతి కోసం, అంతర్జాతీయ కాంట్రాక్టర్ల కోసం, అందులో కమిషన్ల కోసం ఖర్చు పెడతారే తప్ప సామాన్య ప్రజల జీవన ప్రమాణాల పెంపునకు ఖర్చుపెట్టరు. 'స్వర్ణాంధ్ర–2047' పేద ప్రజలపై జరగబోయే కార్పెట్ బాంబింగ్ లాంటిది. ఇప్పటికే విద్యుత్ ఛార్జీల వాతలతో ప్రారంభమైంది. ఇకముందు అన్ని రంగాలకూ విస్తరించనున్నది.

రేవంత్ సర్కార్ సర్జికల్ స్ట్రయిక్స్!

ఏడాది కింద తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మీద జనం భారీగానే ఆశలు పెట్టుకున్నారు. హామీ ఇచ్చిన రైతు రుణమాఫీలో మూడింట రెండొంతుల మేరకు పూర్తి చేయగలిగారు. ఇంకా ఒక వంతు మిగిలే ఉన్నది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేశారు. ఇక మిగిలిన గ్యారెంటీలన్నీ గ్యారెంటీగా అటకెక్కినట్టే! పాత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లయితేనేమీ, కొత్త ప్రభుత్వం నోటిఫికేషన్లయితేనేమి 50 వేల వరకు ఉద్యోగాలను భర్తీ చేసినట్టు ప్రకటించారు. అయినప్పటికీ ఏడాది పూర్తయ్యేసరికి కేసీఆర్ ప్రభుత్వమే మేలన్న అభిప్రాయం జనంలో ఏర్పడుతున్నదనే వార్తలు వస్తున్నాయి. దీనికి రకరకాల కారణాలుండవచ్చు. ప్రధాన కారణాల్లో ఒకటి ఎంపిక చేసుకున్న టార్గెట్లపై చేస్తున్న సర్జికల్ స్ట్రయిక్స్. ఇది కాకతాళీయమో, వ్యూహాత్మకమో తెలియదు. కానీ జరగాల్సిన నష్టం మాత్రం జరిగిపోతున్నది.

నిన్నటి అల్లు అర్జున్ అరెస్ట్ సంగతే చూద్దాం. సంధ్య టాకీస్ దగ్గర జరిగిన దుర్ఘటనపై బాధపడని వారుండరు. ఖండించని వారుండరు. ఇందులో ఎవరి పాత్ర ఎంత ఉన్నదో నిర్ధారణకు రాకుండానే ఎకాయెకిన అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం, అదీ బెయిల్ దొరక్కుండా వారాంతంలో చేయడం, బెయిల్ వచ్చిన

ఏడాది కింద తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మీద జనం భారీగానే ఆశలు పెట్టుకున్నారు. హామీ ఇచ్చిన రైతు రుణమాఫీలో మూడింట రెండొంతుల మేరకు పూర్తి చేయగలిగారు. ఇంకా ఒక వంతు మిగిలే ఉన్నది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేశారు. ఇక మిగిలిన గ్యారెంటీలన్నీ గ్యారెంటీగా అటకెక్కినట్టే! పాత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లయితేనేమీ, కొత్త ప్రభుత్వం నోటిఫికేషన్లయితేనేమి 50 వేల వరకు ఉద్యోగాలను భర్తీ చేసినట్టు ప్రకటించారు. అయినప్పటికీ ఏడాది పూర్తయ్యేసరికి కేసీఆర్ ప్రభుత్వమే మేలన్న అభిప్రాయం జనంలో ఏర్పడుతున్నదనే వార్తలు వస్తున్నాయి. దీనికి రకరకాల కారణాలుండవచ్చు. ప్రధాన కారణాల్లో ఒకటి ఎంపిక చేసుకున్న టార్గెట్లపై చేస్తున్న సర్జికల్ స్ట్రయిక్స్. ఇది కాకతాళీయమో, వ్యూహాత్మకమో తెలియదు. కానీ జరగాల్సిన నష్టం మాత్రం జరిగిపోతున్నది.

నిన్నటి అల్లు అర్జున్ అరెస్ట్ సంగతే చూద్దాం. సంధ్య టాకీస్ దగ్గర జరిగిన దుర్ఘటనపై బాధపడని వారుండరు. ఖండించని వారుండరు. ఇందులో ఎవరి పాత్ర ఎంత ఉన్నదో నిర్ధారణకు రాకుండానే ఎకాయెకిన అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడం, అదీ బెయిల్ దొరక్కుండా వారాంతంలో చేయడం, బెయిల్ వచ్చిన తర్వాత కూడా ఒక్క రాత్రయినా సరే జైల్లో ఉంచాలన్న పంతం ఈ మొత్తం వ్యవహారంలో కనిపించింది.

తర్వాత కూడా ఒక్క రాత్రయినా సరే జైల్లో ఉంచాలన్న పంతం ఈ మొత్తం వ్యవహారంలో కనిపించింది. అనేక సందర్భాల్లో సెలబ్రిటీలు అనేవాళ్లు తప్పుచేసి దొరికిపోవడం జరిగింది. అటువంటి వాళ్లు కూడా జైలుకెళ్లిన సందర్భాలు తక్కువ. అల్లు అర్జున్ పాత్ర ఈ వ్యవహారంలో ఉన్నదనేందుకు తగిన కారణాలు కూడా కనిపించడం లేదు. ఉన్నా నిర్ధారణ కాలేదు. ఎందుకని అంతగా టార్గెట్ చేశారో తెలియదు. ఈ ఘటన వల్ల అల్లు అర్జున్‌కు సానుభూతి మాత్రం పెరిగింది.

చట్టం తన పని తాను చేసుకొని పోవాల్సిందే! సెలబ్రిటీలు అయినంతమాత్రాన నేరం చేసిన వారికి మినహాయింపులు ఉండకూడదు. అట్లాగే సెలబ్రిటీలు అయినంత మాత్రాన వారు టార్గెట్ కాకూడదు. చట్టం తన పనిని తాను ఎటువంటి వివక్ష లేకుండా చేసుకొనిపోవాలి. అసలెందుకు తెలంగాణ ప్రభుత్వానికి అల్లు అర్జున్ టార్గెట్ కావలసి వచ్చింది. అందుకు బయటకు కనబడే కారణాలైతే ఏవీ కనిపించడం లేదు. ఉంటేగింటే ఏపీ ప్రభుత్వానికి ఓ ఆవగింజంత కారణం ఉండాలి. ఏపీ ఎన్నికల సమయంలో తన మిత్రుడైన రవిచంద్ర కిశోర్‌రెడ్డికి మద్దతుగా అర్జున్ నంద్యాలకు వెళ్లారు. ప్రచారం చేయలేదు గానీ, ఆ సమయంలో వెళ్లడం, ఆ మిత్రుడు వైసీపీ అభ్యర్థి కావడం వల్ల కూటమి పార్టీలకు కంటగింపు కలిగించి ఉండవచ్చు.

ఆ ప్రభుత్వం కళ్లల్లో ఆనందం చూడటానికి వీళ్లు, ఈ ప్రభుత్వం కళ్లల్లో ఆనందం చూడటానికి వాళ్లు పనిచేసేంత సాపత్యం రెండు ప్రభుత్వాల మధ్య ఉన్నదా? లేకపోయినా అటువంటి ఊహాగానాలు చేయడానికి అల్లు అర్జున్ అరెస్ట్ ఉదంతం అవకాశం కల్పించింది. అక్రమ నిర్మాణాలు కూల్చే పేరుతో 'హైడ్రా'ను రంగంలోకి దించడం ఆర్థిక వ్యవస్థకు శాపంగా మారింది. ఆ కూల్చివేతల్లో కూడా అక్కినేని నాగార్జున వంటి కొందరిని టార్గెట్ చేయడం, మిగతా వాళ్లను వదిలేయడం ప్రశ్నార్థకంగా మారింది. 'హైడ్రా' భయంతో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో నగదు చలామణీ మందగించడం వలన ఇతర వ్యాపార రంగాలపై, చుట్టుపక్కల జిల్లాలపై దాని ప్రభావం పడింది. అవసరాలకు భూమి అమ్ముకుందామనుకున్న రైతులు కొనే నాథుడు కనిపించక అవస్థలు పడుతున్నారు. అక్రమ నిర్మాణాల తాట తీయవలసిందే! ఇకముందు జరగకుండా గట్టి హెచ్చరికలు పంపవలసిందే! కానీ, ఈ మంచి కార్యక్రమాన్ని దుందుడుకుగా ప్రారంభించడం, కొందరినే టార్గెట్ చేయడం వ్యవస్థలో దుష్ఫలితాలకూ, ప్రభుత్వంపై నెగెటివ్ ఇమేజ్‌కూ కారణమైంది. ఇటువంటి సర్జికల్ స్ట్రయిక్స్‌ను ఏడాది కాలంలో ఒక డజన్ దాకా ఉదాహరించవచ్చు. ఈ ధోరణి వదులుకొని, చేసిన పనులు చెప్పుకునే పాజిటివ్ మార్గంలో వెళ్తేనే ప్రభుత్వానికీ, ప్రజలకూ క్షేమకరం!

vardhelli1959@gmail.com

వేదాతీతు(వు)లు: క్రొంగొత్త భాష్యకారులు!

అభిప్రాయం



పి. విజయబాబు

'వీరబ్రహ్మేంద్ర స్వామి వారు వెంపలి చెట్లకు నిచ్చెనలు వేసే వాళ్ళు వస్తారని చెప్పారట! నోస్టర్‌డామస్ ప్రళయం వస్తుందని చెప్పారట! వాటి సంగతి ఏమో తెలియదు కానీ, భగవద్గీతకు వక్ర భాష్యం చెప్పే నయా భాష్యకారులు వచ్చేశారు. తీతువు పిట్టలు పిచ్చి కూతలు కూస్తున్నాయి. శిష్టుల (ఇష్టుల)ను రక్షించడానికి అంటే ధర్మ రథాలు సిద్ధం చేయాలట!


ఇక మనకు చాగంటి కోటేశ్వరరావు, సామవేదం షణ్ముఖ శర్మ, గరికపాటి వంటి వారి ప్రవచనాలు విననవసరం లేదు కాబోలు! ఇప్పుడు రాజకీయ వితర్డిపై భాష్యకారులు తయారయ్యారు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ అట! శిష్టులంటే ఇష్టులనీ (అంటే మనాళ్ళని), దుష్టులంటే పేద జనానికి ఇష్టులనీ ఈ పిచ్చి బుర్రకు అర్థం కాలేదు సుమ్మీ ...' ఆనందరావు ఏదేదో మాట్లాడేస్తున్నాడు.

'ఏమిటిరా వచ్చిన దగ్గర్నుంచి ఏదేదో పిచ్చిపిచ్చిగా వాగుతున్నావ్' అన్నాను మందలింపు స్వరంతో. 'అవున్రా! పూర్తిగా మతి పోయింది. ఇన్నేళ్లు నువ్వు చెప్తే నాకు అర్థం కాలేదు. రాజకీయాలు వేరు, ఆధ్యాత్మికత వేరు. రాజకీయాలకు భక్తి రంగు పులమకు అని నువ్వు చెప్పినా నేను అర్థం చేసుకోలేకపోయాను' అన్నాడు నిస్పృహతో.

ఆనందరావు విద్యార్థి దశ నుంచి ఏదో సంఘం, పరివారం అంటూ తిరిగేవాడు. తదనంతర కాలంలో తన భావజాలానికి దగ్గరగా ఉండే జాతీయ పార్టీలో చేరాడు. చాలా క్రియాశీలకంగా వ్యవహరించేవాడు. ఆనందరావుకు భగవద్గీత పట్ల మంచి అవగాహన ఉంది. భగవద్గీత మీద విద్యార్థులకు 'మోటివేషన్' క్లాసులు కూడా తీసుకుంటాడు.

'ఇప్పుడు ఇంతకీ ఏమైందిరా?' మళ్ళీ రెట్టిస్తూ అడిగాను. 'ఏమయ్యేదేముంది? నీకు గుర్తుందా 2014లో మా పరిస్థితి గంజాయి వనంలో తులసి మొక్కలా ఉంది అనేవాడిని కదా? మళ్లీ ఇప్పుడు అదే పరిస్థితి రా! భావజాలానికి వాస్తవానికి చాలా తేడా ఉంటుంది అని నువ్వు చెప్తే నాకు అర్థం కాలేదు. కానీ నిన్నటితో బాగా అర్థమైంది' అన్నాడు ఆనందరావు.

'సరే ఏం అర్థమైందో ఏంటో సస్పెన్స్‌తో చంపక పాయింటికి వచ్చేయ్' అన్నాను విసుక్కుంటూ.



ఏముంది? ఏకపత్నీ వ్రతం, అంటూ దశాబ్దాలుగా మా భావజాలాన్ని నమ్ముకుని మేము పని చేస్తుంటే మా నెత్తి మీద పచ్చి అవకాశవాదుల్ని నాయకులుగా తీసుకొచ్చి రుద్దుతున్నారు రా! వాళ్ల వికృత ప్రసంగాలు భరించటం చాలా కష్టంగా ఉంది.

నిన్నటికి నిన్న బస్సుయాత్ర ప్రారంభిస్తూ మా నాయక శిఖామణి దుష్ట శిక్షణకు శిష్ట రక్షణకు మనం సన్నద్ధం కావాలి, ఇది ధర్మపోరాటం! అంటూ స్టేట్మెంట్ ఇచ్చేసింది. అంటే ఆమె గారి ఉద్దేశంలో తమ నాన్నగారు ఎవరినైతే దుష్టుడు దుర్మార్గుడు అని తిట్టాడో ఆయన ఈమెకు శిష్టుడిగా కనిపిస్తున్నాడు. మేమంతా ఆయన కోసం పోరాటం చేయాలట! పైగా అది ధర్మపోరాటం అట! ఈరోజు మా పిల్లలిద్దరూ మంచి చదువులు చదువుకుంటున్నారన్నా, నా భార్యకు ఆపరేషన్ జరిగి బతికి బట్ట కట్టిందన్నా జగనన్న చలవే! మాబోటి ఎంతోమందికి ఆయన దేవుడు. కానీ ఆమె దృష్టిలో దుష్టుడు. తన తండ్రిని వంచించి, స్వయంగా తమను దారుణంగా అవమానించినవాడు, ఈ రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకొని, కొద్దిమంది సంపన్న వర్గాలకు దోచిపెట్టినవాడు ఈరోజు ఆమెకు శిష్టుడిగాగా కనిపిస్తున్నాడు. ఇది మా పార్టీలో 'నమస్తే సదా వత్సలే మాతృభూమే...' అంటూ భరత మాతను కీర్తించే మాబోటి వాళ్లకు జీర్ణించుకోలేని పరిస్థితి. మళ్లీ మేము గంజాయి వనంలో తులసి మొక్కల్లా మిగిలిపోవాలా అనే భావన మాలో మొదలైంది' అంటూ అసలు విషయాన్ని బయట పెట్టాడు.

'ఓసదా సంగతి? ఎవరు దుష్టులో? ఎవరు శిష్టులో చెప్పడానికి ఆమె తండ్రి బతికి లేకపోయినా, ఆయన్ని ప్రగాఢంగా అభిమానించే వారిని అడిగితే అసలు వాస్తవం చెబుతారు. ఇష్టులు దుష్టులైనా శిష్టులుగానే కనిపిస్తారు. యతో దృష్టి స్తతో మనః... యతో మనః తతో భావః!'

వ్యాసకర్త పూర్వ సంపాదకులు

సన్యాసం

భారతీయ సంస్కృతిలో 'సన్యాసం' ఒక భాగం. ఇహలోక సుఖాలకు దూరంగా అత్యంత సాధారణ జీవితం గడుపుతూ దైవానికి దగ్గరవ్వడానికి దీన్ని ఓ సాధనగా భారతీయులు భావిస్తారు. సన్యాసిగా జీవించడం సాధారణ వ్యక్తులకే దుర్లభం అయితే... ఐశ్వర్యంలో తులతూగిన తరువాత ఈ జీవితాన్ని ఎన్నుకుని కొనసాగడం చాలా కష్టం. ఓ వజ్రాల వ్యాపారి దంపతుల కథ ఇందుకు నిదర్శనం.

పూర్వం వజ్రాల వ్యాపారంతో ఎంతో ధనాన్ని కూడబెట్టిన వ్యాపారి తన సంపదనంతా దానం చేసి దేశాటన చేస్తూ సన్యాసిలా జీవించాలని తలంచాడు. భార్య తాను కూడా సన్యాసినిలా మారతానని పట్టుబట్టింది. సంతానం లేని వారు తమ సంపదను గ్రామస్థులకు పంచారు. చివరికి వ్యాపారి భార్య తన ఒంటి మీదున్న ఆభరణాలను తీసింది. 'అవన్నీ మన

జ్యోతిర్మయం

పెళ్ళికి గుర్తుగా ఉన్న ఆభరణాలు. వాటిని తీయొద్ద'ని వారించాడు భర్త. అప్పుడామె 'మనమెప్పుడైతే సాధువుల్లా బతకాలనుకున్నామో అప్పుడే మన మధ్య భార్యా–భర్త అనే బంధం కూడా పోయింది. ఇక మీదట మీరు వేరు, నేను వేరు. అయినప్పటికీ మనమిద్దరం కలిసి వెళ్ళడానికి కారణం ఒకరికొకరు తోడుగా ఉండటానికే! ఇక సన్యాసులకు నగలతో పనేంటి?' అంది.

ఒకరోజు ఈ ఇద్దరూ ఓ అడవి మార్గంలో వెళుతున్నప్పుడు వజ్రం కనిపించిది. వెంటనే భర్త తన భార్య దీన్ని చూస్తే ఆమెకు మళ్ళీ ఇంటికి వెళ్ళి గృహస్థు జీవితం గడపాలనే ఆశ పుడుతుందేమో అనుకుని దాని మీద కాలు పెట్టాడు. అప్పటికే ఆమె అది గమనించి 'ఏదో దాస్తున్నట్టున్నారు' అంది. 'అది ఒక వజ్రం. దాన్ని చూశావంటే నీకు మనసు మారుతుందేమోననీ...' అన్నాడు. 'స్వామీ! నాక్కాదు. మీకే ఆ ఆశ ఉన్నట్టుంది. మట్టి బెడ్డకూ – వజ్రానికీ తేడా కనిపిస్తున్నట్టుంది. కానీ నాకలా కాదు... అన్నీ ఒకేలా కనిపిస్తున్నాయి' అంది. దాంతో అతడు మౌనం వహించాడు. అన్నింటినీ త్యజించడం అనేది అంత సులభం కాదని గ్రహించాడు.

– యామిజాల జగదీశ్

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల
టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899

తోలుబొమ్మ..
రూపు మార్చిందమ్మా!

ఒకప్పుడు తెరవెనుక లేలేత వెలుగుల మధ్య సందడి చేసిన బంగారక్క.. కేతిగాడు.. జుట్టుపోలిగాడు.. అల్లాటప్పగాడు రూపం మార్చేసుకున్నారు. తోలు బొమ్మలాటకు ఆదరణ కరువైన తరుణంలో అలనాటి తోలు బొమ్మలు కొత్తరూపు సంతరించుకుని అలంకరణ వస్తువులుగా జనాన్ని అలరిస్తున్నాయి. లాంతర్లు, ఇళ్లలో గోడలకు అమర్చుకునే అందమైన కర్టెన్లు, హ్యాండ్ బ్యాగుల రూపంలో మార్కెట్‌లోకి వస్తున్నాయి.

నిమ్మలకుంట తోలు బొమ్మలకు అంతర్జాతీయ గుర్తింపు

రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డులు అందుకున్న తయారీదారులు

విదేశాల్లోనూ శిక్షణ ఇచ్చిన ఘనత

ధర్మవరం రూరల్: కరువు.. కళలు పేరు చెబితే గుర్తొచ్చేది ఉమ్మడి అనంతపురం జిల్లానే. ధర్మవరం మండలం నిమ్మలకుంటలో తయారయ్యే తోలుబొమ్మలు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి. వీటి తయారీదారులు ఏ డిగ్రీలు చేయకపోయినా.. ఇతర దేశాలకు వెళ్లిమరీ తోలు బొమ్మల తయారీలో శిక్షణ సైతం ఇస్తున్నారు. కేవలం పొట్టకూటి కోసం పేద కళాకారులు అంకితభావంతో చేస్తున్న ఈ పని కళాభిమానుల మనసు దోచుకుంటోంది. ఇళ్లలో అంతర్గత అలంకరణ (ఇంటీరియర్ డెకరేషన్) పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ నిమ్మలకుంట కళాకారులు తయారు చేసే తోలు బొమ్మల్ని కొని తీరాల్సిందే అనేంత అందంగా తీర్చిదిద్దుతున్నారు.



నిమ్మలకుంట కళాకారులు తయారుచేసిన తోలుబొమ్మలు

పద్మశ్రీ వరించింది

తోలుబొమ్మలాటకు ఆదరణ కరువైన తరువాత ఆ కళాకారులంతా వివిధ ప్రాంతాల్లో స్థిరపడి వేర్వేరు వృత్తుల్లోకి మారిపోగా.. దళవాయి కడేరావు, వీరనారప్ప, అంజినప్ప అనే కళాకారులు మాత్రం ఇదే వృత్తిని కొనసాగిస్తూ నిమ్మలకుంట గ్రామంలో స్థిరపడ్డారు. వీరి వారసులే గ్రామంలో తోలుబొమ్మలకు జీవం పోస్తున్నారు. వీరితో పాటు ఇతర కులాల వారు కూడా తోలుబొమ్మల తయారీ నేర్చుకుని.. ఉపాధి మార్గంగా ఎంచుకున్నారు. తోలుబొమ్మల ప్రదర్శనకు విశేష గుర్తింపు తెచ్చినందుకు గాను గ్రామానికి చెందిన దళవాయి చలపతిరావును 2020వ సంవత్సరంలో పద్మశ్రీ పురస్కారం వరించింది. అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా చలపతిరావు అవార్డు అందుకున్నారు. ఇదే గ్రామానికి చెందిన శివమ్మ అనే కళాకారిణి 'శిల్పగురు' అవార్డుకు ఎంపికైంది. షిండేరావు, శ్రీరాములు వంటి కళాకారులు సైతం అనేక అవార్డులు సొంతం చేసుకున్నారు.



మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చేతుల మీదుగా పద్మశ్రీ అందుకుంటున్న దళవాయి చలపతి



ప్రధాని మోదీ, మాజీ సీఎం వైఎస్ జగన్‌తో దళవాయి చలపతి



తరతరాలుగా ఇదే వృత్తి

ధర్మవరం పట్టణానికి 9 కిలోమీటర్ల దూరంలో పుట్టపర్తి వెళ్లే రహదారిపై గల నిమ్మలకుంట కళాకారులు తరతరాలుగా హస్తకళల్నే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. వీరంతా తోలు బొమ్మలాట ప్రదర్శనతో పాటు తోలుబొమ్మల తయారీలోనూ అంతర్జాతీయ ఖ్యాతి గడించారు. వీరి పూర్వీకులు ఎడ్లబండ్లపై గ్రామాలు తిరుగుతూ తోలు బొమ్మలాట ప్రదర్శించేవారు. కాలక్రమేణా సినిమాలు, టీవీల ప్రభావం ఎక్కువ కావడంతో తోలుబొమ్మల ప్రదర్శనకు ఆదరణ కరువైంది. బొమ్మలాటనే నమ్ముకున్న కుటుంబాలు తోలుబొమ్మల తయారీ, విక్రయం వైపు దృష్టి సారించారు. మేక, గొర్రె, జంతువుల చర్మాలతో ల్యాంప్‌సెట్స్ (లాంతర్లు), ఇళ్లలో గోడలకు అమర్చుకునే అందమైన కర్టెన్లు, హ్యాండ్ బ్యాగులు తదితర ఆకృతుల్లో తోలుబొమ్మల్ని తయారు చేస్తున్నారు. వీటిని ముంబై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ, చెన్నై తదితర ప్రాంతాలలో విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ఆ గ్రామంలో తోలు బొమ్మలపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు 200 వరకు ఉన్నాయి.



నిమ్మలకుంట కళాకారులు రూపొందించిన ల్యాంప్‌సెట్

తయారీ ఇలా..

మేక తోలును మాత్రమే బొమ్మల తయారీకి ఉపయోగిస్తున్నారు. మేక చర్మాన్ని బాగా కడిగిన తర్వాత ఎండబెడతారు. ఎండిన చర్మంపై తయారు చేయాలనుకున్న బొమ్మను మొదట పెన్సిల్‌తో గీస్తారు. చిన్నచిన్న రంధ్రాల ద్వారా మిగతా భాగాన్ని తొలగించి బొమ్మకు రంగులు వేస్తారు. ఒక బొమ్మ తయారీకి మూడు నుంచి ఏడు రోజుల సమయం పడుతుంది. తయారైన బొమ్మలను హ్యాండ్లూమ్ సొసైటీ ద్వారా పట్టణాలలో మార్కెటింగ్ చేస్తున్నారు. గతంలో కొద్దిమంది మాత్రమే ఈ బొమ్మలను తయారు చేసేవారు. మార్కెటింగ్ సదుపాయం అందుబాటులోకి రావడంతో తయారీదారులు పెరుగుతున్నారు.



దేవతామూర్తుల చిత్రాలతో తయారైన తోలుబొమ్మలు

ఇంతకంటే అదృష్టం ఏముంటుంది



తోలు బొమ్మలాట ప్రదర్శించే వారిని దేశదిమ్మరులని సంబోధిస్తుంటారు. కొన్నేళ్ల క్రితం వరకూ సంచార జీవితం గడిపాం. మారుతున్న కాలానికి అనుగుణంగా తోలు బొమ్మలను తయారు చేయడమే కాకుండా దేశ విదేశాల్లో కూడా ప్రదర్శనలు ఇస్తున్నాం. నమ్ముకున్న కళ నాకు ఎన్నో కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చింది. ప్రపంచ దేశాల్లో భారతదేశ కీర్తిని చాటడంలో నా వంతు కృషి చేస్తున్నందుకు సంతోషంగా ఉంది. అనంతపురం కీర్తిని అమెరికా వరకు తీసుకెళ్లిన నాకు ప్రభుత్వాలు ఎన్నో అవార్డులను ఇచ్చి గౌరవించాయి. ముఖ్యంగా పద్మశ్రీ అవార్డు ఇచ్చి నన్ను సత్కరించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నా. ఇంతకంటే అదృష్టమేముంటుంది.

– దళవాయి చలపతి, పద్మశ్రీ అవార్డు గ్రహీత, నిమ్మలకుంట

శిల్పగురు అందుకున్నా



కేంద్ర ప్రభుత్వం నన్ను 'శిల్పగురు' అవార్డుకు ఎంపిక చేయడం ఎంతో సంతోషంగా ఉంది. తోలుపై వేసిన శ్రీ కృష్ణ చరిత పెయింటింగ్, విశ్వరూప హనుమాన్ తోలుబొమ్మలకు మెచ్చి కేంద్ర ప్రభుత్వం శిల్పగురు అవార్డుకు ఎంపిక చేసింది. త్వరలో రాష్ట్రపతి లేదా ఉపరాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోబోతున్నా.

– శివమ్మ, తోలు బొమ్మల కళాకారిణి, నిమ్మలకుంట


ఎంఎస్‌ఎంఈలతో 23 కోట్ల మందికి ఉద్యోగాలు

దేశంలో 2020 జులై 1 నుంచి 2024 నవంబరు 30 వరకు 3.13 కోట్ల ఎంఎస్‌ఎంఈలు రిజిస్టర్ అయ్యాయి. వీటి ద్వారా 23.39 కోట్ల మందికి ఉద్యోగావకాశాలు దక్కాయి.

2 కోట్లకుపైగా ఉద్యోగావకాశాలు వచ్చిన రాష్ట్రాలు మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్.

కోటి మందికిపైగా ఉద్యోగావకాశాలు దక్కిన రాష్ట్రాలు 8. ఈ నాలుగేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో 1,19,46,322 మందికి ఎంఎస్‌ఎంఈల ద్వారా ఉపాధి దొరికింది.





దివ్యాంగుడి సజీవ దహనం

చిత్తూరు జిల్లాలో విషాదం

పాలసముద్రం: పెట్రోల్ క్యాన్‌పై దీపం పడటంతో జరిగిన అగ్ని ప్రమాదంలో ఓ దివ్యాంగుడు సజీవదహనమయ్యాడు. చిత్తూరు జిల్లా పాలసముద్రం మండలం రామలింగాపురానికి చెందిన దివ్యాంగుడు కేశవులునాయుడు(56) ఇంట్లోనే చిన్న దుకాణం పెట్టుకుని జీవనం సాగిస్తున్నాడు. శుక్రవారం వినియోగదారుడు వచ్చి వస్తువులు అడగ్గా.. ఇంట్లోంచి దుకాణంలోకి వస్తుండగా కొట్టులో ఉన్న దీపం పెట్రోల్ క్యాన్‌పై పడింది. దీంతో దుకాణానికి నిప్పంటుకుంది. దివ్యాంగుడు మంటల్లో చిక్కుకున్నాడు. చుట్టుపక్కల వారు వచ్చి అతడిని రక్షించేలోపే తీవ్ర గాయాలపాలయ్యాడు. 108లో చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ శనివారం ప్రాణాలు విడిచాడు.



కేశవులునాయుడు (ఫైల్)

భవానీ దీక్షల విరమణపై మొబైల్ యాప్

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఈనెల 21 నుంచి 25 వరకు జరిగే భవానీ దీక్షల విరమణకు కల్పించే సదుపాయాలపై దేవస్థానం మొబైల్‌యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చిందని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై డోనర్ సెల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మొబైల్ యాప్‌ను మంత్రి ఆనం, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సత్యనారాయణ, దుర్గగుడి ఈవో రామరావు, డీఈవో రత్నరాజు శనివారం ఆవిష్కరించారు. దీక్షల విరమణకు దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అమ్మవారి దర్శన వేళలు, హోమగుండాలు, ఉచిత మంచినీటి బాటిల్స్‌ను క్యూలైన్‌లో అందచేయడంతో పాటు బుకింగ్స్, ప్రసాదం కౌంటర్లు, అన్న ప్రసాద వితరణ ప్రదేశాలు, పార్కింగ్, టాయిలెట్స్, ఉచిత వైద్య శిబిరాలు వంటి సమాచారం ఈ మొబైల్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చునన్నారు. భవానీలు ప్లే స్టోర్ నుంచి Bhavani Deeksha 2024 యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు. కాగా, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ మధుకర్ భగవత్ శనివారం దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయనకు మంత్రి ఆనం, దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సత్యనారాయణ, ఆలయ ఈవో కె.ఎస్.రామరావు స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల గురించి మోహన్ భగవత్‌కు మంత్రి ఆనం, అధికారులు వివరించారు.



యాప్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి ఆనం, కమిషనర్ సత్యనారాయణ తదితరులు

ఆ 10 రోజులు టోకెన్ లేకుంటే దర్శనం లేదు

- జనవరి 10 నుంచి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు
- అన్ని రకాల ప్రత్యేక దర్శనాలు రద్దు
- టోకెన్‌లు ఉన్న భక్తులకు మాత్రమే అనుమతి

తిరుమల: తిరుమలలో వచ్చేనెలలో వైకుంఠ ఏకాదశి పర్వదిన సమయంలో టోకెన్ లేని భక్తులను దర్శనానికి అనుమతించమని టీటీడీ పీఆర్వో విభాగం శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. శ్రీవారి ఆలయంలో వచ్చేనెల వైకుంఠ ఏకాదశి సందర్భంగా జనవరి 10 నుంచి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనాలకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. సామాన్య భక్తులకు ప్రాధాన్యమిస్తూ టీటీడీ పలు నిర్ణయాలు తీసుకుంది. సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేసింది. జనవరి 10 నుంచి 19 వరకు దర్శన టోకెన్లు, టికెట్లు ఉన్న భక్తులను మాత్రమే అనుమతిస్తారు. చంటిబిడ్డలు, వృద్ధులు, దివ్యాంగులు, రక్షణశాఖ, ఎన్ఆర్ఐ మొదలైన వారికి పదిరోజుల పాటు వీఐపీ బ్రేక్, విశేష దర్శనాలు రద్దు. మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ బ్యూరోక్రాట్లు, మాజీ చైర్మన్లు వైకుంఠ ఏకాదశి రోజున దర్శనానికి అనుమతించబడరు. 11 తేదీ నుంచి 19 తేదీ వరకు అనుమతిస్తారు. కాగా, శనివారం శ్రీవారిని రాఘవేంద్ర మఠం పీఠాధిపతి సుబుధేంద్ర తీర్థ స్వామి దర్శించుకున్నారు. అనంతరం ఆయనకు అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.



ధ్వజస్తంభం వద్ద సుబుదేంద్ర తీర్థ స్వామి

28న డయల్ యువర్ ఈవో

టీటీడీ 'డయల్ యువర్ ఈవో' డిసెంబరు 28వ తేదీ ఉదయం 9 నుంచి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమాన్ని వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది. భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈఓ జె.శ్యామలరావుకు ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు 0877–2263261 నంబర్‌లో సంప్రదించాలని టీటీడీ తెలిపింది.

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayindia
ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in లో చూడవచ్చును

జనవరి & ఫిబ్రవరి- 2025 నెల కోసం ఇ-వేలం ప్రోగ్రామ్

జనవరి ఇ-వేలం-2025

తేది	డివిజన్లు /డిపోలు
02.01.25	లాలాగూడ, గుంటూరు
03.01.25	రాయనపాడు
06.01.25	విజయవాడ
07.01.25	గుంతకల్
08.01.25	హైదరాబాద్, నాందేడ్
09.01.25	తిరుపతి, సికింద్రాబాద్
10.01.25	రాయనపాడు
15.01.25	లాలాగూడ, గుంటూరు
16.01.25	విజయవాడ
17.01.25	హైదరాబాద్, నాందేడ్
20.01.25	గుంతకల్
21.01.25	తిరుపతి, సికింద్రాబాద్
22.01.25	లాలాగూడ, గుంటూరు
23.01.25	రాయనపాడు
24.01.25	విజయవాడ
27.01.25	గుంతకల్
28.01.25	హైదరాబాద్, నాందేడ్
29.01.25	తిరుపతి, సికింద్రాబాద్
30.01.25	లాలాగూడ, గుంటూరు
31.01.25	విజయవాడ, గుంతకల్, హైదరాబాద్, నాందేడ్, సికింద్రాబాద్, రాయనపాడు, తిరుపతి

ఫిబ్రవరి ఇ-వేలం-2025

తేది	డివిజన్లు /డిపోలు
03.02.25	విజయవాడ
04.02.25	గుంతకల్
05.02.25	హైదరాబాద్, నాందేడ్
06.02.25	తిరుపతి, సికింద్రాబాద్
07.02.25	లాలాగూడ, గుంటూరు
10.02.25	రాయనపాడు
11.02.25	విజయవాడ
12.02.25	గుంతకల్
13.02.25	హైదరాబాద్, నాందేడ్
14.02.25	తిరుపతి, సికింద్రాబాద్
17.02.25	లాలాగూడ, గుంటూరు
18.02.25	రాయనపాడు
19.02.25	విజయవాడ
20.02.25	గుంతకల్
21.02.25	హైదరాబాద్, నాందేడ్
24.02.25	తిరుపతి, సికింద్రాబాద్
25.02.25	లాలాగూడ, గుంటూరు
27.02.25	రాయనపాడు
28.02.25	విజయవాడ, గుంతకల్, గుంటూరు, హైదరాబాద్, నాందేడ్, సికింద్రాబాద్, లాలాగూడ, రాయనపాడు, తిరుపతి

ప్రిన్సిపల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్/సికింద్రాబాద్
A1596

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in

తిరుమలలో సిట్ బృందం తనిఖీలు



తిరుమల: సీబీఐ నేతృత్వంలో సిట్ చీఫ్ వీరేశ్ ప్రభు బృందం శనివారం తిరుమలలోని లడ్డూ పోటు, బూందీ పోటు, నెయ్యి నిల్వ కేంద్రం, మార్కెటింగ్ గోదాములలో తనిఖీలు నిర్వహించింది. నెయ్యి కొనుగోలుకు సంబంధించిన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుంది. లడ్డూ తయారీ విధానం, నెయ్యి వినియోగం, ప్రసాదాల తయారీ, నెయ్యి సరఫరాతో పాటు ఇతర అంశాలపై ఆలయ అధికారుల నుంచి వివరాలు సేకరించింది. టీటీడీ ప్రొక్యూర్‌మెంట్‌లో పలు రికార్డులను స్వాధీనం చేసుకుంది. పోటు కార్మికులు, సిబ్బందిని పలు విషయాలపై ప్రశ్నించినట్లు సమాచారం. కాగా, శుక్రవారం తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో ఈవో శ్యామలరావుతో సమావేశమై.. భూదేవి కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన సిట్ కార్యాలయానికి పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని సూచించినట్లు తెలిసింది. అనుమతి లేనిదే ఎవరినీ భూదేవి కాంప్లెక్స్‌లోకి అనుమతించవద్దని స్పష్టం చేసింది.

16 మంది చిన్నారులకు ఉచిత గుండె సర్జరీ

ఆంధ్రా ఆస్పత్రిలో నిర్వహణ

లబ్బీపేట (విజయవాడతూర్పు): పుట్టుకతోనే అత్యంత క్లిష్టతరమైన గుండె సమస్యలున్న 16 మంది చిన్నారులకు ఉచిత గుండె సర్జరీలు చేసినట్లు విజయవాడ ఆంధ్రా ఆస్పత్రి పీడియాట్రిక్ చీఫ్ డాక్టర్ పీవీ రామారావు తెలిపారు. యూకే ఛారిటీ, హీలింగ్ లిటిల్‌హార్ట్స్ సౌజన్యంతో ఆంధ్రా హాస్పటల్‌లో ఈ నెల 9 నుంచి 14 వరకు నిర్వహించిన శిబిరంలో అత్యంత క్లిష్టతరమైన శస్త్ర చికిత్సలను యూకే వైద్యులు విజయవంతంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. శనివారం ఆంధ్రా హార్ట్ అండ్ బ్రెయిన్ ఇన్‌స్టిట్యూట్‌లో విలేకరులతో డాక్టర్ పీవీ రామారావు మాట్లాడుతూ.. పదేళ్లుగా తమ ఆస్పత్రిలో విదేశీ వైద్యులతో శిబిరాలు నిర్వహించి పిల్లలకు ఉచిత గుండె శస్త్ర చికిత్సలు చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఏడాదికి 600 చొప్పున 4 వేల మంది చిన్నారులకు గుండె శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. ఆరు రోజుల పాటు నిర్వహించిన శిబిరంలో ఆస్ట్రేలియాకు చెందిన పీడియాట్రిక్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ నెల్సన్ ఒలివర్ డేవిడ్, పీడియాట్రిక్ కార్డియాక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ క్రిస్టియన్ అలెగ్జాండర్, స్టువర్ట్ హ్యారీ, హన్నా ఎలిజబెత్, మోర్గాన్ సేవలందించారని తెలిపారు. పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ విక్రమ్, చీఫ్ కార్డియాలజిస్ట్ డాక్టర్ జె శ్రీమన్నారాయణ, డాక్టర్ సాయిరామ్, డాక్టర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



ఆపరేషన్‌లు అయిన చిన్నారులతో వైద్యబృందం

వైభవంగా జ్యోతుల ఉత్సవం

మార్గశిర పౌర్ణమిని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు భవానీలు, భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో జ్యోతులను సమర్పించారు. నగరానికి చెందిన భవానీలతో పాటు కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోకి పలు గ్రామాలకు చెందిన భవానీలు, భక్తులు కలశజ్యోతులతో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. రాత్రి 11 గంటల వరకు భవానీలు, భవానీ భక్తులకు అమ్మవారి దర్శనం కల్పించారు.

– ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ)



చెక్‌పోస్టుపై టీడీపీ నేతల దాడి

సిబ్బందిపై దౌర్జన్యం

కడప కార్పొరేషన్: వైఎస్సార్ జిల్లా కడప రింగ్ రోడ్డులోని ఉక్కాయపల్లె వద్ద వైఎస్సార్ కాలనీకి వెళ్లే మార్గంలో మైన్స్ అండ్ జియాలజీ శాఖ ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుపై టీడీపీ నాయకులు దాడి చేసినట్టు తెలిసింది. శనివారం సుమారు 30 మంది స్థానిక ఎమ్మెల్యే అనుచరులు చెక్‌పోస్టు వద్దకు వెళ్లి అక్కడ రోడ్డుకు అడ్డంగా ఉంచిన టైర్లు, బారికేడ్లను తోసివేసినట్టు సమాచారం. అక్కడ రాయల్టీ ఫీజు వసూలు చేస్తున్న సిబ్బందిపై దౌర్జన్యం చేసినట్టు సమాచారం. వైఎస్సార్ కాలనీ నుంచి అధిక సంఖ్యలో టిప్పర్లు, లారీలతో కంకర మట్టి, గ్రావెల్‌ను ఎక్కువగా అక్రమ రవాణా చేస్తుంటారు. అలాగే పెన్నా పరిసర ప్రాంతాల నుంచి ఇసుకను కూడా తీసుకొస్తుంటారు. ఇసుక, కంకర, మట్టి, గ్రావెల్‌పై మైన్స్ అండ్ జియాలజీ శాఖ రాయల్టీ వసూలు చేయాల్సి ఉంది. రాయల్టీ వసూలు చేస్తే వాటిని రవాణా చేస్తున్న వారికి పెద్దగా లాభం ఉండదు. దీన్ని దృష్టిలో ఉంచుకునే టీడీపీ శ్రేణులు చెక్‌పోస్టుపై దాడి చేసినట్టు తెలుస్తోంది.

గత ప్రభుత్వ చర్యలకు ఇంధన అవార్డు

సాక్షి, అమరావతి: ఈ నెల 14 నుంచి 20 వరకూ జరుగుతున్న జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ అవార్డు–2024ను కైవసం చేసుకున్నట్లు ఏపీ ఇంధన పరిరక్షణ సంస్థ శనివారం ప్రకటించింది. కేంద్ర ఇంధన శాఖ మంత్రి శ్రీపాద్ నాయక్ చేతుల మీదుగా ఏపీఎస్ఈసీఎం సీఈవో బీఏవీపీ కుమార రెడ్డి న్యూ ఢిల్లీలో ఈ అవార్డు అందుకున్నట్లు వెల్లడించింది. స్టేట్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ఇండెక్స్–2024లో 87.25 పాయింట్లు సాధించినందుకు ఈ అవార్డు వరించినట్లు తెలిపింది. వాణిజ్య భవనాల్లో కమర్షియల్లో ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్ అమలు, నివాస భవనాల్లో ఎనర్జీ కన్జర్వేషన్ ప్రోత్సాహం, పాఠశాలలు, ఆస్పత్రులు, ఐటీఐ కాలేజీలలో అమలుచేసిన పైలట్ ప్రాజెక్టులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల్లో ఇంధన సామర్థ్య సాంకేతికల అమలు, నూతన ఎనర్జీ కన్జర్వేషన్ పాలసీ, రాష్ట్ర ఎనర్జీ ఎఫిషియెన్సీ యాక్షన్ ప్లాన్ వంటివి ఈ ప్రతిష్టాత్మక అవార్డు రావడానికి ముఖ్య కారణాలని కుమార రెడ్డి తెలిపారు. అయితే ఇవన్నీ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అమలు చేసినవే కావడం గమనార్హం. ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా విజయవాడలో శనివారం జరిగిన ర్యాలీ తామే నిర్వహించినట్లు చెప్పుకున్నప్పటికీ, అందులో ఇంధన శాఖ, ఏపీఎస్ఈసీఎం అధికారులెవరూ పాల్గొనలేదు. విజయవాడ కలెక్టర్ జి.లక్ష్మీశ, ఏపీఎస్పీడీసీఎల్ అధికారులే ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

భాష, సంస్కృతి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

- రాష్ట్రంలో ప్రత్యేకంగా తెలుగు వర్సిటీ, విజ్ఞాన కేంద్రం అవసరం
- సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ

కడప కల్చరల్ : తెలుగునాటభాష, సంస్కృతి, అభివృద్ధిపై పాలకులు, మేధావులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అభిప్రాయపడ్డారు. జానమద్ది సాహితీపీఠం ఆధ్వర్యంలో శనివారం వైఎస్సార్ జిల్లా కడపలోని బ్రౌన్ గ్రంథాలయంలో సంస్థ వ్యవస్థాపకులు జానమద్ది హనుమచ్ఛాస్త్రి శతజయంతిని పురస్కరించుకుని జానమద్ది విజయభాస్కర్ నిర్వహించిన కార్యక్రమంలో జస్టిస్ ఎన్వీ రమణ తెలుగు వైభవం గురించి ప్రసంగించారు. భాషాభిమానులు తెలుగు రక్షణపై దృష్టి పెట్టాలని, మాతృభాషలో మాట్లాడితే పరువు తక్కువ కాదని భావించాలన్నారు. తెలుగు యూనివర్సిటీ, తెలుగు విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ గౌరవ అతిథిగా మాట్లాడుతూ బ్రౌన్‌స్ఫూర్తితో తాను తెలుగు నేర్చుకున్నానని తెలిపారు. కవిత విద్యా సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపకులు అలపర్తి పిచ్చయ్యచౌదరి, జానమద్ది విజయభాస్కర్, సంస్థ ప్రతినిధి భాస్కరశాస్త్రి మాట్లాడారు. పదో తరగతిలో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జస్టిస్ ఎన్వీ రమణ బహుమతులు అందజేశారు. అంతకు ముందు జస్టిస్ ఎన్వీ రమణ దేవుని కడప శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అర్చక బృందం ఆయనకు శేషవస్త్రంతోపాటు వేదాశీస్సులు అందజేశారు.



తాళపత్ర గ్రంథాలను పరిశీలిస్తున్న సుప్రీంకోర్టు విశ్రాంత సీజే జస్టిస్ ఎన్వీ రమణ

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayindia
ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in లో చూడవచ్చును

ఇ-టెండరు నం.: Dy.CE-GS-BZA-03 & 04-2024-25, తేది : 13.12.2024 కోరుతూ టెండరు ప్రకటన (ireps.gov.in ద్వారా)

భారత రాష్ట్రపతి తరఫున డిప్యూటీ చీఫ్ ఇంజినీర్, గతిశక్తి, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారు దిగువ తెలిపిన పనుల కొరకు ఓపెన్ టెండరు/రెండు ప్యాకెట్ల టెండరింగ్ విధానంలో ఇ-టెండరు కోరుచున్నారు.

క్ర.సం. 1. టెండరు నం. మరియు తేది : Dy.CE-GS-BZA-03-2024-25, తేది : 09-12-2024. పని వివరణ : BZA డివిజన్ : BZA-VSKP సెక్షన్ : అనకాపల్లి (AKP) : 720m CSRతో DN లూప్ ప్రక్కన ప్రతిపాదిత అదనపు లూప్‌లైన్ ఏర్పాటు. IRPSM ID.11.06.16.23.1.55.016, టెండరు విలువ : రూ. 104832103.86. బయానా : రూ. 674200.00. పూర్తి చేయు కాలము : 09 నెలలు. టెండరు ఫారం ధర : లేదు. ముగింపు తేది మరియు సమయం : 31.12.2024న 15.00 గం.ల వరకు.

క్ర.సం. 2. టెండరు నం. మరియు తేది : Dy.CE-GS-BZA-04-2024, తేది : 13-12-2024. పని వివరణ : BZA డివిజన్ : BZA-VSKP సెక్షన్ : గొల్లప్రోలు (GLP) : GLP యార్డ్‌లో బ్రిడ్జి నం. 454 (మైనర్ బ్రిడ్జి) సైజ్ 1X4.00X2.00m RCC బాక్స్ బ్రిడ్జి మరియు Br. No. 453 (మేజర్ బ్రిడ్జి) సైజ్ 2X12.20m PSC స్లాబ్ బ్రిడ్జి ప్రతిపాదిత పొడిగింపుతో సహా UP సైడ్‌న అదనపు లూప్‌లైన్‌తో డబుల్ లైన్, లైన్‌పై ప్రతిపాదిత ప్రామాణిక లే-అవుట్. IRPSM I.D.No.11.06.16.24.3.55.014, టెండరు విలువ : రూ. 77765338.68. బయానా : రూ. 538800.00. పూర్తి చేయు కాలము : 09 నెలలు. టెండరు ఫారం ధర : లేదు. ముగింపు తేది మరియు సమయం : 08.01.2025న 15.00 గం.ల వరకు.

1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం వెబ్‌సైట్ https://ireps.gov.in కు లాగిన్ కావలెను.
2. బయానాను మరియు టెండరు డాక్యుమెంట్ ధరను IREPS లోని ఆన్‌లైన్‌లో లభించే నెట్ బ్యాంకింగ్ / పేమెంట్ గేట్‌వే సదుపాయాల ద్వారా మాత్రమే చెల్లించాలి (లేదా) బిడ్ సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ గ్యారంటీని సీనియర్ డివిజనల్ ఫైనాన్స్ మేనేజర్, ద.మ.రైల్వే, విజయవాడ వారి పేరు మీద మాన్యువల్‌గా దాఖలు చేయాలి.
3. టెండరుదారులు వారి ఆఫర్‌ను టెండరు దాఖలు / బిడ్డింగ్ కాలంలో ఆన్‌లైన్‌లో సమర్పించాలి. ఇది టెండరు ముగింపు కాలమునకు ముందు 15 రోజులు ఉంటుంది.
4. టెండరుదారులు టెండరు దాఖలు / బిడ్డింగ్ కాలం ప్రారంభ తేదీ వరకు ఏదైనా సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును) కోసం చూడవలెను.

డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ / గతిశక్తి / విజయవాడ

భారతీయ రైల్వే
రైల్వే ఎలక్ట్రిఫికేషన్
www.ireps.gov.in

టెండరు ప్రకటన నం. : RESC/EL/TN/24-25/11, తేది : 13.12.2024

భారత రాష్ట్రపతి తరఫున డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, సికింద్రాబాద్‌వారు దిగువ తెలిపిన పనుల కొరకు ఇ-టెండరు (ఆన్‌లైన్) కోరుచున్నారు.

క్ర.సం. 1. టెండరు నం. : RESC-EL-TshedGen-24-25-16. పని వివరణ : దక్షిణ మధ్య రైల్వేలోని నాందేడ్, సికింద్రాబాద్, కాచిగూడ, నల్లపాడు స్టేషన్ల ఒక్కోదాని వద్ద ఎలక్ట్రిక్ లోకో ట్రిప్ అటెన్షన్ షెడ్‌కు విద్యుత్ సదుపాయాల ఏర్పాటు. సుమారు విలువ : రూ. 57,69,660.85. ఆన్‌లైన్ ద్వారా చెల్లించాల్సిన బయానా : రూ. 1,15,400/-. పూర్తి చేయు కాలము : 06 (ఆరు) నెలలు. టెండరు తెరుచు ప్రదేశం : సికింద్రాబాద్.

క్ర.సం. 2. టెండరు నం. : RESC-EL-Tripshed-17. పని వివరణ : దక్షిణ మధ్య రైల్వేలోని కంట్రోల్ రిలే ప్యానెల్ మరియు సంబంధిత PSI ఎక్విప్‌మెంట్స్‌తోపాటు NED, SC & KCG ఒక్కోదాని వద్ద 25 KV సింగిల్ పోల్ సర్క్యూట్ బ్రేకర్ యొక్క రూపకల్పన, సరఫరా, స్థాపన, పరీక్షించుట మరియు ప్రారంభించడం. సుమారు విలువ : రూ. 2,86,43,294.22. ఆన్‌లైన్ ద్వారా చెల్లించాల్సిన బయానా : రూ. 2,93,200/-. పూర్తి చేయు కాలము : 06 (ఆరు) నెలలు. టెండరు తెరుచు ప్రదేశం : సికింద్రాబాద్.

క్ర.సం. 3. టెండరు నం. : RESC-EL-PLC-206-24-25-18. పని వివరణ : రైల్వే ఎలక్ట్రిఫికేషన్ ప్రాజెక్ట్ / సికింద్రాబాద్ క్రింద దక్షిణ మధ్య రైల్వే యొక్క PDPL-LPJL సెక్షన్స్ (Gr.206)లో GDRA-NPML స్టేషన్ల మధ్య వివిధ ప్రదేశాల వద్ద HT కేబుల్ రన్నింగ్ ఓవర్ OHE స్ట్రక్చర్స్‌తో రీప్లేసింగ్ ద్వారా ప్రస్తుతమున్న 33KV OH పవర్ లైన్ ట్రాక్ క్రాసింగ్స్ (4 నం.లు) యొక్క మోడిఫికేషన్. సుమారు విలువ: రూ. 64,32,109.44. ఆన్‌లైన్ ద్వారా చెల్లించాల్సిన బయానా: రూ. 1,28,700/-. పూర్తి చేయు కాలము : 04 (నాలుగు) నెలలు. టెండరు తెరుచు ప్రదేశం : సికింద్రాబాద్.

క్ర.సం.:1, వివరణ : ఇ-టెండరు (ఆన్‌లైన్) ద్వారా టెండరు ముగింపు సమయం : 15.00 గం.లు, తేది : 15.01.2025.

గమనిక : టెండరు డాక్యుమెంట్స్‌కు ఏదైనా మోడిఫికేషన్/సవరణ/అనుబంధం అవసరమైతే, పైన తెలిపిన వెబ్‌సైట్‌లో పోస్ట్ చేయబడుతుంది.

డిప్యూటీ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ / రైల్వే ఎలక్ట్రిఫికేషన్ / సికింద్రాబాద్
A1590

తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in

బృహస్పతి చంద్రుడిపై శిలాద్రవ గదులు

ఆ చాంబర్ల వల్లే నిత్యం జ్వలిస్తున్న అగ్నిపర్వతాలు

సౌర వ్యవస్థలో సూర్యుడి నుంచి ఐదో గ్రహం జూపిటర్(బృహస్పతి). అన్ని గ్రహాల్లోకెల్లా ఇదే పెద్దది. మన భూమికి ఉపగ్రహం చందమామ ఉన్నట్లే బృహస్పతికి కూడా 'ఐవా' అనే ఉపగ్రహం ఉంది. మొత్తం సౌర వ్యవస్థలో నిరంతరం జ్వలించే భారీ అగ్నిపర్వతాలు (వాల్కనో) ఉన్న పెద్ద ఉపగ్రహం ఐవా. ఇక్కడ 400 అగ్నిపర్వతాలు ఉన్నట్లు అంచనా. ఇవి నిత్యం శిలాద్రవాన్ని(మాగ్మా) విరజిమ్ముతూనే ఉంటాయి. అదొక అగ్ని గుండమని చెప్పొచ్చు. సరిగ్గా మన చందమామ పరిమాణంలో ఉండే ఐవాలో ఈ వాల్కనోలకు కారణం ఏమిటన్నది చాలా ఏళ్లుగా మిస్టరీగానే ఉండేది. అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ 'నాసా' ఈ రహస్యాన్ని ఛేదించే విషయంలో పురోగతి సాధించింది. నాసా సైంటిస్టులు జూనో మిషన్‌లో భాగంగా బృహస్పతిపై పరిశోధనలకు జూనో స్పేస్‌క్రాఫ్ట్




ప్రయోగించారు. 2023 డిసెంబర్, 2024 ఫిబ్రవరిలో ఈ స్పేస్‌క్రాఫ్ట్ ఐవా సమీపంలోకి వెళ్లింది. ఐవా ఉపరితలం నుంచి 1,500 కిలోమీటర్ల ఎత్తువరకూ చేరుకొని ఫొటోలు చిత్రీకరించింది. అత్యంత కచ్చితత్వంతో కూడిన డాప్లర్ డేటాను సేకరించింది. ఈ గణాంకాలను విశ్లేషించిన నాసా శాస్త్రవేత్తలు ఐవాపై నిప్పుల కొండలకు కారణం ఏమిటన్నది గుర్తించారు. ఐవా ఉపరితలం కింద మాగ్మా ఒక సముద్రం తరహాలో విస్తరించి లేదని, వేర్వేరు చాంబర్ల(గదులు)లో ఉందని కనిపెట్టారు. శిలాద్రవం ఒకదానితో ఒకటి సంబంధం లేదని వేర్వేరు చాంబర్లలో ఉండడం వల్ల అధిక ఒత్తిడితో ఉపరితలంపైకి వేగంగా చొచ్చుకొని వస్తున్నట్లు చెప్పారు. దాంతో విరామం లేకుండా అగ్నిపర్వతాలు జ్వలిస్తున్నట్లు వెల్లడించారు. ఒకవేళ సముద్రం తరహాలో మాగ్మా విస్తరించి ఉంటే దానిపై ఒత్తిడి తక్కువగా ఉండేది. అలాంటప్పుడు అది పైకి ఉబికి వచ్చే అవకాశం అంతగా ఉండదు. ఈ అధ్యయనం వివరాలను నేచురల్ జర్నల్‌లో ప్రచురించారు. ఐవా ఉపగ్రహాన్ని తొలిసారిగా 1610లో గలీలియో గలిలీ కనిపెట్టారు. కానీ, అక్కడ భారీ సంఖ్యలో అగ్నిపర్వతాలు ఉన్న సంగతి 1979తో తెలిసింది. నాసా ప్రయోగించిన వోయేజర్–1 స్పేస్‌క్రాఫ్ట్ ఈ విషయం గుర్తించింది. అప్పటి నుంచి వీటిపై పరిశోధనలు కొనసాగుతున్నాయి. ఐవాపైనున్న వాల్కనోల గుట్టు తెలిసింది కాబట్టి గ్రహాలు, ఉపగ్రహాలు ఎలా, ఎప్పుడు ఏర్పడ్డాయన్నది గుర్తించడానికి ఈ పరిశోధన దోహదపడుతుందని సైంటిస్టులు అభిప్రాయపడుతున్నారు.

– సాక్షి, నేషనల్ డెస్క్

పసిఫిక్ మహాసముద్రంలో చీకటి జీవి


పెరూ, చిలీ తీరంలోని అటకామా ట్రెంచ్‌లో గుర్తించిన సైంటిస్టులు



భూగోళంపై ఎన్ని రకాల జీవులున్నాయో లెక్కేలేదు. ఎన్నో రకాల జీవులు ఇప్పటికే అంతరించిపోయినట్లు సైంటిస్టులు చెబుతున్నారు. మరోవైపు కొత్తరకం జీవుల ఉనికి బయటపడుతూనే ఉంది. దక్షిణ అమెరికా ఖండంలోని పెరూ, చిలీ దేశాల సముద్ర తీరంలో ఒక జీవిని గుర్తించారు. తూర్పు పసిఫిక్ మహాసముద్రంలో భాగమైన అటకామా ట్రెంచ్ అట్టడుగున ఈ ప్రాణి నివసిస్తున్నట్లు కనిపెట్టారు. యాంఫీపాడ్ పాడ్ వర్గానికి చెందిన ఈ జీవికి డుల్సిబెల్లా కమాంచక అని పేరుపెట్టారు. కమాంచక అంటే స్థానిక భాషలో చీకటి అని అర్థం. ఈ చీకటి జీవి మాంసాహారి. ఇతర జీవులే దీని ఆహారం. ఇవి ఇక్కడ పెద్దగా కనిపించలేదు కాబట్టి అంతరించేపోతున్న జీవుల జాబితాలో చేర్చారు. ఇంటిగ్రేటెడ్ డీప్–ఓషియన్ అబ్జర్వింగ్ సిస్టమ్ (ఐడీఓఓఎస్)లో భాగంగా గత ఏడాది సముద్రం అడుగు భాగంలో శోధించారు. ఉపరితలం నుంచి 7,902 మీటర్ల లోతులో కొత్త రకం జీవి ఉన్నట్లు బయటపడింది. అంటే దాదాపు 8 కిలోమీటర్ల లోతున ఇది సంచరిస్తుండడం గమనార్హం. వాస్తవానికి అక్కడ అత్యధిక నీటి ఒత్తిడి ఉంటుంది. జలాంతర్గాములు సైతం అంత లోతుకి చేరుకోవడం కష్టం. మానవుడు ఇప్పటికీ చూడని సముద్రాల అడుగు భాగంలో జీవ వైవిధ్యానికి కొదవ లేదు. మనకు తెలియని ఎన్నో ప్రాణులు అక్కడ ఉన్నాయని సైంటిస్టులు చెబుతున్నారు. అటకామా ట్రెంచ్ అనేది భూమిపై అత్యంత లోతైన సముద్ర ప్రాంతం. ఇక్కడ సముద్రం లోతు 6,000 మీటర్ల నుంచి 11,000 మీటర్ల దాకా ఉంటుంది. ఎన్నో విశిష్టమైన జీవులకు అటకామా ట్రెంచ్ నెలవుగా మారింది. అరుదైన యాంఫీపాడ్స్, స్నెయిల్ ఫిష్, మడ్ డ్రాగన్స్ ఇక్కడ కనిపిస్తాయి.

– సాక్షి, నేషనల్ డెస్క్

ఐసీయూలో అద్వానీ



న్యూఢిల్లీ: బీజేపీ కురువృద్ధ నేత, మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానీ (96) ఆరోగ్యం మరోసారి విషమించింది. దాంతో ఢిల్లీలోని ఇంద్రప్రస్థ అపోలో ఆస్పత్రిలో చేర్చారు. ప్రస్తుతం ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ఆస్పత్రి వర్గాలు పేర్కొన్నాయి. "అద్వానీని వైద్య పరీక్షలు, పరిశీలన కోసం చేర్పించారు. న్యూరాలజీ విభాగం సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ వినీత్ సూరి పర్యవేక్షణలో ఉన్నారు" అని వివరించాయి. అయితే అద్వానీని ఐసీయూలో చేర్చడానికి దారి తీసిన కారణాలను మాత్రం వెల్లడించలే దు. ఆయన్ను రెండు రోజుల క్రితమే ఆస్పత్రిలో చేర్పినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

జమిలి ఎన్నికల బిల్లు... రేపే లోక్‌సభ ముందుకు

న్యూఢిల్లీ: ఒకే దేశం–ఒకే ఎన్నిక విధానానికి సంబంధించిన బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కేంద్రం ముహూర్తం ఖరారు చేసింది. జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులను సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. 129వ రాజ్యాంగ సవరణ, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల (సవరణ) బిల్లులను కేంద్ర న్యాయ శాఖ మంత్రి మేఘ్వాల్ సభ ముందు ఉంచనున్నారు. లోక్‌సభతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు జరిపేందుకు ఉద్దేశించిన ఈ బిల్లులకు కేంద్ర కేబినెట్ గురువారం ఆమోద ముద్ర వేయడం తెలిసిందే.

మనుస్మృతి మద్దతుదారులు!

బీజేపీ, ఆరెస్సెస్‌పై రాహుల్ విసుర్లు
- రాజ్యాంగాన్ని సావర్కర్ విమర్శించారు
- మనుస్మృతి ప్రకారమే దేశం నడవాలన్నారు
- లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలో ధ్వజం

న్యూఢిల్లీ: "బీజేపీకి, ఆరెస్సెస్‌కు రాజ్యాంగంపై విశ్వాసం లేదు. అవి కేవలం మనుస్మృతినే చట్టంగా భావిస్తున్నాయి. దానికే మద్దతిస్తున్నాయి" అని లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. కానీ మన దేశం రాజ్యాంగం ఆధారంగానే నడుస్తుంది తప్ప మనుస్మృతి ప్రకారం కాదని తేల్చిచెప్పారు. "పాలక పక్షానికి సుప్రీం నేత అయిన వినాయక్ దామోదర్ సావర్కర్ రాజ్యాంగాన్ని విమర్శించారు. అందులో భారతీయతే లేదన్నారు. మనుస్మృతి ప్రకారమే దేశం నడవాలని కోరుకున్నారు. ఇప్పుడు బీజేపీ పెద్దలు రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడడం ద్వారా వారి సుప్రీం లీడర్‌ను నవ్వులపాలు చేస్తున్నారు" అంటూ ఎద్దేవా చేశారు. రాజ్యాంగ వజ్రోత్సవాలపై లోక్‌సభలో జరుగుతున్న ప్రత్యేక చర్చలో రెండో రోజు శనివారం రాహుల్ పాల్గొన్నారు. బీజేపీ తీరుపై నిప్పులు చెరిగారు. పేదలను కాపాడుతున్న రాజ్యాంగంపై బీజేపీ నిత్యం దాడులు చేస్తోందని ధ్వజమెత్తారు.

బ్రిటిషర్లతో రాజీపడ్డ సావర్కర్

బీజేపీ సుప్రీం లీడర్ సావర్కర్ మాటలతోనే ప్రసంగం ప్రారంభిస్తానని రాహుల్ అన్నారు. "వేదాల తర్వాత అత్యంత ఆరాధనీయ గ్రంథం మనుస్మృతి అని సావర్కర్ చెప్పారు. మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, వ్యవహారాలు, అలవాట్లు, ఆలోచనలకు మనుస్మృతే ఆధారమన్నారు. మన ఆధ్యాత్మిక, దైవిక మార్గాన్ని అది నిర్దేశించిందని చెప్పారు. మనుస్మృతి ఆధారంగానే దేశం నడుచుకోవాలంటూ రచనలు, పోరాటం చేశారు. ఇప్పుడు మీరేమో (బీజేపీ) రాజ్యాంగాన్ని కాపాడాలని మాట్లాడుతున్నారు. అంటే మీ నాయకుని బోధలకు మద్దతిస్తున్నట్లా, లేదా? మీరు రాజ్యాంగ రక్షణ గురించి మాట్లాడటమంటే సావర్కర్‌ను మీరు అవమానిస్తున్నట్లే. హేళన చేస్తున్నట్టే. కించపరుస్తున్నట్టే. దివంగత ప్రధాని ఇందిరా గాంధీ కూడా సావర్కర్‌ను ప్రశంసించారంటూ బీజేపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నిజానికి సావర్కర్ బ్రిటిషర్లతో రాజీపడ్డారని ఇందిర ఆరోపించారు. గాంధీజీ, నెహ్రూ స్వాతంత్ర్య పోరాటంలో జైలుకెళ్తే సావర్కర్ మాత్రం బ్రిటిషర్లకు క్షమాపణ లేఖ రాసి మరీ జైలు నుంచి బయటపడ్డారని అప్పట్లో ఇందిర విమర్శించారు" అని చెప్పారు.

ప్రతి రాష్ట్రంలో రాజ్యాంగాన్ని కాపాడుతున్నాం

కురుక్షేత్ర యుద్ధంలో మాదిరిగా నేడు దేశంలో రెండు పక్షాలు ఇరువైపులా మోహరించాయని రాహుల్ అభిప్రాయపడ్డారు. "ఒకటి రాజ్యాంగాన్ని కాపాడే పక్షం. మరొకటి దాన్ని ధ్వంసం



చేయాలనుకుంటున్న పక్షం. మేం ప్రతి రాష్ట్రంలో రాజ్యాంగాన్ని కాపాడుతున్నాం. మాకు తమిళనాడులో పెరియార్, కర్ణాటకలో బసవన్న, మహారాష్ట్రలో పూలే, అంబేడ్కర్, గుజరాత్‌లో గాంధీ ఉన్నారు. ఉత్తరప్రదేశ్‌లో హత్రాస్‌ను సందర్శించా. సామూహిక అత్యాచారానికి, హత్యకు గురైన యువతి కుటుంబాన్ని పరామర్శించా. బాధిత కుటుంబం అవమానంతో ఇంటికి పరిమితమైతే నిందితులేమో యథేచ్ఛగా తిరుగుతున్నారు. బాధిత కుటుంబం ఇంటికే పరిమితం కావాలని రాజ్యాంగంలో రాసుందా? అది కేవలం మీ (బీజేపీ) పుస్తకంలోనే రాసుంది. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం సురక్షితమైన చోటికి మార్చకపోతే మేమే ఆ పని చేస్తాం. సంభాల్ హింసాకాండలో ఐదుగురు అమాయకులు బలయ్యారు. సమాజంలో బీజేపీ విద్వేషాలు రెచ్చగొడుతోంది" అంటూ దుయ్యబట్టారు. కులం, మతం, వర్గం పేరిట ప్రజలను విడగొట్టాలని రాజ్యాంగంలో ఎక్కడా లేదన్నారు.

బలహీన వర్గాల బొటనవేళ్లు నరికేస్తున్నారు

"ఏకలవ్యుడు గురుదక్షిణ కింద బొటనవేలు నరికి ద్రోణాచార్యుడికి సమర్పించాడు. నేడు మోదీ ప్రభుత్వం యువత, కార్మికులు, వెనుకబడిన తరగతులు, పేదల బొటన వేళ్లను నిస్సిగ్గుగా నరికేస్తోంది. వారి నైపుణ్యాలను, జీవనోపాధిని దెబ్బతీస్తోంది" అంటూ రాహుల్ దుయ్యబట్టారు. "అగ్నిపథ్ తెచ్చారు. సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న రైతులపై బాష్పవాయువు ప్రయోగిస్తున్నారు. పదవుల భర్తీకి లేటరల్ ఎంట్రీ విధానం తెచ్చారు. పేపర్ లీకేజీలు కొనసాగిస్తున్నారు. ఇలా అన్ని వర్గాల ఉసురు పోసుకుంటున్నారు" అని ఆరోపించారు. మోదీ దన్నుతో అదానీ సామ్రాజ్యం దేశంలో కీలక రంగాల్లోకి విస్తరించిందన్నారు. "మేం అధికారంలోకి వస్తే దేశమంతటా కులగణన నిర్వహిస్తాం. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి తొలగిస్తాం" అని పునరుద్ఘాటించారు.

సావర్కర్‌ను ప్రశంసించిన ఇందిరా గాంధీ: బీజేపీ

న్యూఢిల్లీ: సావర్కర్‌పై రాహుల్ గాంధీ విమర్శలను బీజేపీ తిప్పికొట్టింది. సావర్కర్‌ను ఇందిరాగాంధీ కూడా ప్రశంసించారని పేర్కొంది. సావర్కర్ స్వాతంత్ర్య పోరాటం గురించి తెలియాలంటే అండమాన్‌లోని సెల్యూలార్ జైలును రాహుల్ సందర్శించాలని బీజేపీ నేత రవిశంకర్ ప్రసాద్ సూచించారు. ఎన్డీఏ భాగస్వామి శివసేన (షిండే) ఎంపీ శ్రీకాంత్ షిండే కూడా లోక్‌సభలో ఈ మేరకు పేర్కొన్నారు. "రాహుల్ నాన్నమ్మ ఇందిర కూడా సావర్కర్‌ను భారతదేశపు గొప్ప పుత్రుడంటూ పొగిడారు. సావర్కర్ గౌరవార్థం పోస్టల్ స్టాంప్ విడుదల చేశారు" అన్నారు. సావర్కర్‌ను కొనియాడుతూ పండిట్ బాఖ్లేకు ఇందిర రాసిన లేఖను సభలో చదివి వినిపించారు. సావర్కర్‌ను ప్రశంసించినందుకు ఇందిర కూడా కాంగ్రెస్ లెక్క ప్రకారం రాజ్యాంగ వ్యతిరేకి అవుతారా అని ప్రశ్నించారు. సావర్కర్‌పై విమర్శలు రాహుల్‌కు అలవాటుగా మారాయని మండిపడ్డారు.

సమాఖ్య సూత్రాలకు జమిలి విఘాతం కాబోదు: అమిత్ షా

న్యూఢిల్లీ: జమిలి ఎన్నికల విధానం సమాఖ్య సూత్రాలకు ప్రతిబంధకమన్న వాదనను కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఖండించారు. ఈ విధానం మనకు కొత్తేమీ కాదన్నారు. అధ్యక్ష తరహా పద్ధతిలో జరిగే ఈ ఎన్నికలతో బీజేపీకే లాభమన్న ఆరోపణలనూ ఖండించారు. "ఇది పూర్తిగా అవాస్తవం. 2014, 2019ల్లో లోక్‌సభతో పాటే జరిగిన ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఓడింది" అని మంత్రి వివరించారు.

రైతులపైకి టియర్‌గ్యాస్

17 మందికి గాయాలు ● శంభు వద్ద మళ్లీ ఉద్రిక్తత

రైతులు, పోలీసుల వాగ్వాదం ● మొబైల్, ఇంటర్నెట్ సేవలు బంద్



శనివారం శంభు సరిహద్దు వద్ద రైతుల పైకి వాటర్ క్యానన్లు ప్రయోగిస్తున్న పోలీసులు

సాక్షి, న్యూఢిల్లీ: పంజాబ్–హరియాణా సరిహద్దులోని శంభు ప్రాంతం మళ్లీ రణరంగంగా మారింది. పంటలకు మద్దతు ధరతో సహా పలు డిమాండ్లతో రైతు సంఘాలకు చెందిన 101 మంది రైతులు మధ్యాహ్నం మరోసారి శాంతియుతంగా చేపట్టిన 'చలో ఢిల్లీ' మార్చ్ ఉద్రిక్తతకు దారితీసింది. ఢిల్లీ వైపు వెళ్లేందుకు వారు ప్రయత్నించడం గత పది రోజుల్లో ఇది మూడోసారి. రైతులను అడ్డుకునేందుకు పోలీసులను భారీగా మోహరించారు. బారికేడ్లు, ముళ్ల కంచెలు ఏర్పాటు చేశారు. అంబాలా డిప్యూటీ కమిషనర్ రైతులతో సుమారు 40 నిమిషాలసేపు చర్చలు జరిపారు. రైతుల ఆందోళనలకు సంబంధించి 18న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించేవరకు సంయమనం పాటించాలని కోరారు. అయినా రైతులు ముందుకు సాగేందుకే నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు, రైతుల మధ్య వాగ్వాదం జరిగింది. రైతులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్ప వాయువు, వాటర్ క్యానన్లను ప్రయోగించారు. దాంతో 17 మంది రైతులు గాయాలపాలైనట్లు సమాచారం. రైతులు తమ సొంత వాహనాల్లోనే క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించారు. ఈ నేపథ్యంలో అధికార యంత్రాంగం శంభు చుట్టుపక్కల 12 గ్రామాల్లో ఈనెల 17 వరకు మొబైల్, ఇంటర్నెట్ సేవలు నిలిపివేసింది. హరియాణాకు చెందిన రెజ్లర్, కాంగ్రెస్ నేత భజరంగ్ పునియా శంభు సరిహద్దు చేరుకుని రైతులకు మద్దతు తెలిపారు.

16న ట్రాక్టర్ ర్యాలీ

రైతులపై పోలీసుల బలప్రయోగాన్ని రైతు సంఘం నేత సర్వాన్ సింగ్ పంథేర్ తీవ్రంగా ఖండించారు. "మార్చ్‌లో భాగంగా ఢిల్లీకి వెళ్లే 101 మంది రైతుల కారణంగా శాంతి భద్రతలకు భంగమెలా కలుగుతుంది? పార్లమెంట్‌లో రాజ్యాంగం గురించి చర్చిస్తున్నారు. రైతుల ఆందోళనలను అణచివేయాలని ఏ రాజ్యాంగం చెప్పింది?" అని మీడియాతో ఆయన అన్నారు. పార్లమెంట్‌లో రైతుల సమస్యలపై చర్చనే జరగలేదని ఆక్షేపించారు. "మా కార్యాచరణలో భాగంగా సోమవారం పంజాబ్ మినహా మిగతా చోట్ల ట్రాక్టర్ మార్చ్ ఉంటుంది. 18న మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల దాకా పంజాబ్‌లో రైల్ రోకో చేపడతాం" అని ప్రకటించారు.

డల్లేవాల్ ఆరోగ్యం విషమం

ఖన్నౌరీలో 19 రోజులుగా నిరశన దీక్ష సాగిస్తున్న రైతు నేత జగ్జీత్ సింగ్ డల్లేవాల్ ఆరోగ్యం విషమంగా మారిందని రైతు నేతలు చెబుతున్నారు. ఆయనకు చికిత్స అందించాలని కేంద్రాన్ని, పంజాబ్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించడం తెలిసిందే. కానీ చికిత్స తీసుకునేందుకు డల్లేవాల్ నిరాకరిస్తున్నారు. 'రైతుల కోసం దీక్ష చేస్తున్నా. వారి నడుమే చివరి శ్వాస తీసుకుంటాను'' అని ఆయన స్పష్టం చేశారు. దాంతో ఆయన బెడ్‌ను శుక్రవారం ఆందోళన వేదిక వద్దకే మార్చారు.

రాజ్యాంగానికి గాయం

▶ మొదటి పేజీ తరువాయి

సవరించారు. ఇక ఆయన కుమార్తె ఇందిర ఏకంగా సుప్రీంకోర్టు తీర్పును ధిక్కరిస్తూ ఎమర్జెన్సీ విధించారు. ప్రజాస్వామ్యం గొంతు నులిమేశారు. రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారు. పదవులు కాపాడుకోవడానికి రాజ్యాంగంలో సవరణ చేశారు. న్యాయ వ్యవస్థ గొంతు కోశారు. దేశాన్నే జైలుగా మార్చేశారు. ఎమర్జెన్సీ మచ్చ ఎన్నటికీ చెరిగేది కాదు. ఆమె కుమారుడు రాజీవ్ కూడా రాజ్యాంగాన్ని గౌరవించకుండా ఇష్టానికి సవరణలు తెచ్చారు. నెహ్రూ–గాంధీ కుటుంబానికి చెందిన తర్వాతి తరమూ రాజ్యాంగంపై అదే ఆట ఆడుతోంది. మన్మోహన్ సింగ్ ప్రభుత్వ నిర్ణయానికి సంబంధించిన జీవోను ఓ అహంకారి (రాహుల్) ఏకంగా చించిపారేశారు. యూపీఏ హయాంలో సోనియా నేతృత్వంలోని జాతీయ సలహా మండలి రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరించింది. ప్రధాని మన్మోహన్‌ను మించిన అధికారాలు చలాయించింది. దేశ ఐక్యత, సమగ్రతను దృష్టిలో పెట్టుకొని మతం, విశ్వాసం ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వొద్దన్న ప్రతిపాదనను రాజ్యాంగ రూపకర్తలు పరిగణనలోకి తీసుకున్నారు. కాంగ్రెస్ మాత్రం అధికార యావతో, ఓటు బ్యాంకు రాజకీయాలతో రాజ్యాంగ స్ఫూర్తిని ఉల్లంఘిస్తోంది'' అంటూ తూర్పారబట్టారు.

ఆ నినాదం.. అతిపెద్ద మోసం

కాంగ్రెస్ ఇచ్చిన గరీబీ హటావో నినాదాన్ని దేశ చరిత్రలోనే అతిపెద్ద మోసంగా మోదీ అభివర్ణించారు. "ఆ నినాదం లేకుండా కాంగ్రెస్ బతకలేదు. నాలుగు తరాలుగా దాన్నే నిత్యం వినిపిస్తున్నారు. కానీ ఆ నినాదంతో కాంగ్రెస్ రాజకీయంగా లాభ పడింది తప్ప పేదలకు ఒరిగిందేమీ లేదు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు కనీసం మరుగుదొడ్లు కూడా నిర్మించలేదు. మా ప్రభుత్వం వచ్చాక మరుగుదొడ్ల నిర్మాణాన్ని ఉద్యమంలా చేపట్టాం. కాంగ్రెస్ నాయకులు పేదలను, పేదరికాన్ని కేవలం టీవీల్లో, పేపర్లలో చూసుంటారంతే. అసలైన పేదలు, అసలైన పేదరికం అంటే ఏమిటో వారికి



తెలియదు'' అని ఎద్దేవా చేశారు.

రాజ్యాంగమే ఐక్యతా సాధనం

సాధారణ కుటుంబాల్లో జన్మించిన తనవంటి ఎంతో మంది ఉన్నత స్థానాలకు చేరారంటే రాజ్యాంగ బలమే కారణమని మోదీ అన్నారు. "స్వాతంత్ర్యం వచ్చాక దేశం ముక్కలవుతుందన్న భయాలుండేవి. వాటిని అధిగమించి ఐక్యంగా ఈ స్థాయికి చేరామంటే ఆ ఘనత రాజ్యాంగానిదే. రాజ్యాంగాన్ని ఆమోదించుకున్నాక దేశ ప్రయాణం అద్భుతంగా, అసాధారణంగా సాగింది. మన ప్రాచీన ప్రజాస్వామ్య మూలాలు ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. మన అతిపెద్ద ప్రజాస్వామ్యం ప్రపంచ ప్రజాస్వామ్యాలకే తల్లి వంటిది. మన ఐక్యతకు నిస్సందేహంగా రాజ్యాంగమే ఆధారం. మహిళలకు ఓటు హక్కు రాజ్యాంగం వల్లే వచ్చింది. మహిళల ఆధ్వర్యంలోనే దేశం ప్రగతి పథంలో పరుగులు పెడుతోంది'' అని ఉద్ఘాటించారు. "నేను గుజరాత్ సీఎంగా ఉండగా రాజ్యాంగ 60 ఏళ్ల వేడుకలను ఘనంగా నిర్వహించాం. రాజ్యాంగ ప్రతిని ఏనుగుపై ఊరేగించాం. రాజ్యాంగ ఔన్నత్యాన్ని గౌరవిస్తూ చెప్పుల్లేకుండా ఏనుగు వెంట నడిచా'' అని గుర్తు చేసుకున్నారు.

లోక్‌సభలో ప్రధాని మోదీ

11 తీర్మానాలు

- ప్రతి ఒక్కరూ సక్రమంగా బాధ్యతలు నిర్వర్తించాలి. అధికార యంత్రాంగం విధులకు కట్టుబడి ఉండాలి.
- అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల సమీకృతాభివృద్ధికి కృషి చేయాలి. సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి.
- అవినీతిని తిరస్కరించాలి. దానిపై యుద్ధం చేయాలి. అవినీతిపరులకు సమాజంలో స్థానం లేదు.
- మన చట్టాలను, నియమ నిబంధనలను గర్వకారణంగా భావించాలి. దేశ ఆకాంక్షలను ప్రతిబింబిస్తున్న చట్టాలను అంతా గౌరవించాలి.
- వలసవాదానికి తలవంచే మనస్తత్వం నుంచి బయట పడాలి. మన సంస్కృతి సంప్రదాయాలు, వారసత్వం మనకు గర్వకారణం.
- వారసత్వ రాజకీయాలకు ముగింపు పలకాలి. పాలనలో బంధుప్రీతిని పక్కనపెట్టి ప్రతిభావంతులకే అవకాశం కల్పించాలి.
- రాజ్యాంగాన్ని అందరూ గౌరవించాలి. రాజకీయ ప్రయోజనాల కోసం దాన్ని దుర్వినియోగం చేయకూడదు.
- బడుగు బలహీన వర్గాల రిజర్వేషన్లను తొలగించే ప్రసక్తే లేదు. మతాధారిత రిజర్వేషన్లకు కొందరు చేస్తున్న ప్రయత్నాలను వ్యతిరేకించాలి.
- లింగ సమానత్వాన్ని, మహిళల నాయకత్వాన్ని ప్రోత్సహించాలి.
- ప్రాంతీయాభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం. ఇదే మన మంత్రం.
- ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్. దేశం ఎప్పటికీ ఐక్యంగా ఉండాలి. ప్రజలంతా కలిసుంటేనే భారత్ గొప్పదేశంగా మారుతుంది.

ఓపెన్‌ఏఐ విజిల్ బ్లోయర్ బాలాజీ అనుమానాస్పద మృతి



వాషింగ్టన్: కృత్రిమ మేధ దిగ్గజం, చాట్‌జీపీటీ మాతృ సంస్థ ఓపెన్‌ఏఐపై డేటా చౌర్యం తదితర ఆరోపణలు చేసిన సంస్థ మాజీ ఉద్యోగి, విజిల్ బ్లోయర్ సుచిర్ బాలాజీ (26) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. అమెరికాలో శాన్ ఫ్రాన్సిస్కోలోని ఆయన ఫ్లాట్లో నవంబర్ 26న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. భారతీయ అమెరికన్ అయిన బాలాజీ ఆరోగ్యంపై స్నేహితులు, సహోద్యోగులు ఆందోళన వ్యక్తం చేయడంతో పోలీసులు ఆయన ఫ్లాట్‌కు వెళ్లారు. అక్కడ బాలాజీ మృతదేహం దొరికింది. ప్రాథమిక నివేదికల ప్రకారం ఇది ఆత్మహత్యగా భావిస్తున్నట్టు వారు చెప్పారు. చనిపోవడానికి ఒక రోజు ముందు ఓపెన్‌ఏఐపై దాఖలైన దావాకు సంబంధించిన లీగల్ ఫైలింగ్‌లో బాలాజీ పేరుంది. ఈ కేసులో భాగంగా ఆయనకు సంబంధించిన ఫైళ్లను కంపెనీ సమీక్షించాల్సి ఉంది. ఆయన మృతి పట్ల ఓపెన్‌ఏఐ సంతాపం వ్యక్తం చేసింది. "నమ్మశక్యం కాని ఈ విచారకరమైన వార్త విని దిగ్భ్రాంతికి లోనయ్యాం. ఈ క్లిష్ట సమయంలో సుచిర్ కుటుంబానికి మా సంతాపం'' అని పేర్కొంది.

ఓపెన్‌ఏఐ నైతికతపై ఆందోళన

బాలాజీ బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ గ్రాడ్యుయేట్. 2019లో ఓపెన్‌ఏఐ సంస్థలో చేరారు. అందులో నాలుగేళ్లు పని చేశారు. చాట్‌జీపీటీ డేటా సేకరణలో కీలకంగా వ్యవహరించారు. ఓపెన్‌ఏఐ పద్ధతులు, నైతికతపై ప్రశ్నలు లేవనెత్తారు. అది కాపీరైట్ ఉల్లంఘనలకు పాల్పడుతోందని ఆరోపించారు. చాట్‌జీపీటీ వంటి టెక్నాలజీలు ఇంటర్నెట్‌ను దెబ్బతీస్తున్నాయని ఆక్షేపించారు. ఓపెన్ ఏఐ పద్ధతులు ఇంటర్నెట్ పర్యావరణ వ్యవస్థకే హానికరమని న్యూయార్క్ టైమ్స్‌కు ఇంటర్వ్యూలో అన్నారు.

మోదీ ప్రసంగం... యమా బోరు: ప్రియాంక



న్యూఢిల్లీ: లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ చేసిన ప్రసంగం విసుగు తెప్పించిందని కాంగ్రెస్ నేత, ఎంపీ ప్రియాంకా గాంధీ వ్యాఖ్యానించారు. "ప్రధాని ప్రసంగంలో కొత్త విషయం ఒక్కటీ లేదు. అన్నీ దశాబ్దాల నాటి పాత విషయాలు. రెండు గణితం క్లాసులు ఒకేసారి విన్నంత బోర్‌గా ఫీలయ్యా'' అన్నారు. "మోదీ ప్రసంగం చూసి జేపీ నడ్డా చేతులు నలుపుకున్నారు. అమిత్ షా తలపట్టుకున్నారు. పీయూష్ గోయెల్ నిద్రమత్తులోకి వెళ్లారు. ఇలాంటివి నేనెప్పుడూ చూడలేదు. మోదీ కొత్త అంశాలను ఆసక్తికరంగా చెప్పి ఉండాల్సింది'' అన్నారు. "విపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతున్నప్పుడు మోదీ, అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సభలో ఎందుకు లేరు? అవినీతిని ఉపేక్షించమంటూ చెప్పే ప్రభుత్వం అదానీ అంశంపై చర్చకు ఎందుకు అంగీకరించడం లేదు'' అని ఆమె ప్రశ్నించారు.

దక్షిణ కొరియా అధ్యక్షుని అభిశంసన

తాత్కాలిక అధ్యక్షుడిగా ప్రధాని

సియోల్: ఎమర్జెన్సీ ప్రకటించినందుకు దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ పర్యవసానాన్ని అనుభవించారు. ఆయనపై విపక్షాలు ప్రవేశపెట్టిన రెండో అభిశంసన తీర్మానం శనివారం పార్లమెంటు ఆమోదం పొందింది. 300 మంది సభ్యుల్లో అభిశంసన తీర్మానం నెగ్గాలంటే 200 ఓట్లు రావాల్సి ఉండగా 204 మంది ఓటేశారు. 85 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. దాంతో యోల్ పదవీచ్యుతుడయ్యారు. ప్రధాని హాన్ డక్ సో తాత్కాలిక దేశాధినేతగా వ్యవహరించనున్నారు. యోల్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలా, పూర్తిగా తొలగించాలా అన్నది రాజ్యాంగ న్యాయస్థానం నిర్ణయిస్తుంది. ఇందుకు ఆర్నెల్లు పట్టవచ్చు. తొలగించే పక్షంలో 60 రోజుల్లో ఎన్నికలు జరగాల్సి ఉంటుంది. పీపుల్ పవర్ పార్టీ సభ్యుల గైర్హాజరీతో గత శనివారం తొలి అభిశంసన తీర్మానం నుంచి ఆయన గట్టెక్కారు. ఈసారి మాత్రం ఆయన సొంత పార్టీ సభ్యుల్లో పలువురు అభిశంసన తీర్మానం ఆమోదం పొందడానికి సహకరించారు. ఇది దక్షిణ కొరియా ప్రజలకు, ప్రజాస్వామ్యానికి దక్కిన విజయమని విపక్ష డెమొక్రటిక్ పార్టీ ఫ్లోర్ లీడర్ పార్క్ చాన్ డే అన్నారు. ఫలితాలపై యోల్ స్పందించలేదు. పాలనపై కోల్పోతున్న పట్టును నిలుపుకునేందుకు ఆయన ఇటీవల అనూహ్యంగా 'మార్షల్ లా' ప్రకటించడం, గంటల్లోనే పార్లమెంటు దాన్ని ఎత్తేయడం తెలిసిందే. యోల్, ఆయన భార్య, కుటుంబీకులు, సన్నిహితులపై భారీ అవినీతి ఆరోపణలున్నాయి. తాత్కాలిక అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ప్రధాని హాన్ డక్–సో సాంకేతిక నిపుణుడు. పార్టీలకతీతంగా వైవిధ్యమైన కెరీర్ ఆయనది. పాలనాపరంగా విస్తృతమైన అనుభవముంది. ఐదుగురు వేర్వేరు అధ్యక్షుల ఆధ్వర్యంలో మూడు దశాబ్దాలకు పైగా నాయకత్వ పదవుల్లో పనిచేశారు.



సీఎంను కలిసిన ఎస్పీ

కోనేరుసెంటర్: సీఎం చంద్రబాబును కృష్ణా జిల్లా ఎస్పీ గంగాధరరావు శనివారం పెనమలూరు మండలం పోరంకిలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు.



కనుల పండువగా గరుడసేవ

వేదాద్రి(జగ్గయ్యపేట): గ్రామంలో వేంచేసిన యోగానంద లక్ష్మీ నరసింహ స్వామికి శుక్రవారం రాత్రి గరుడ సేవ జరిగింది. లోకకల్యాణార్థం స్వామికి గరుడ సేవ నిర్వహించారు.



కృష్ణాజిల్లా జట్ల సత్తా

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో ఉమ్మడి కృష్ణాజిల్లా జట్లు సత్తాచాటాయి. మహిళల జట్టు ప్రథమ స్థానం, పురుషుల జట్టు తృతీయస్థానంలో నిలిచాయి.

-8లో

దుర్గమ్మకు జ్యోతుల శోభ





రథంపై గంగ, పార్వతి సమేత మల్లేశ్వరస్వామి జ్యోతులతో ఉత్సవంలో పాల్గొన్న భవానీలు, భక్తులు

- అంగరంగ వైభవంగా జ్యోతుల ఉత్సవం
- భారీగా తరలివచ్చిన భవానీలు, భక్తులు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దారులన్నీ దుర్గమ్మ సన్నిధికే చేరాయి.. జ్యోతి కాంతులు జగజ్జననికి నీరాజనాలు పట్టాయి. భక్తుల శరణు ఘోషతో ఇంద్రకీలాద్రి పరిసరాలు పులకించాయి. కనకదుర్గమ్మకు శనివారం నిర్వహించిన జ్యోతుల ఉత్సవం అంగరంగ వైభవంగా సాగింది. మార్గశిర పౌర్ణమిని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మకు భవానీలు, భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జ్యోతులను సమర్పించారు. సత్యనారాయణపురంలోని శివరామకృష్ణ క్షేత్రం నుంచి ఇంద్రకీలాద్రి వరకు నిర్వహించిన జ్యోతుల ఉత్సవంలో నగరానికి చెందిన భవానీలతో పాటు కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లోని పలు గ్రామాలకు చెందిన భవానీలు విశేషంగా తరలివచ్చి అమ్మవారికి జ్యోతులతో మొక్కులు చెల్లించుకున్నారు.

ఉత్సవ మూర్తులకు పూజలు

శివరామకృష్ణ క్షేత్రంలోని శ్రీ గంగ, పార్వతి సమేత మల్లేశ్వర స్వామి వార్ల ఉత్సవ మూర్తులకు దుర్గగుడి ఈఓ కె.ఎస్.రామరావు, ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సప్తవర్ణ పుష్పాలతో దేదీప్యమానంగా అలంకరించిన ప్రత్యేక వాహనంపై ఉత్సవ మూర్తులు అధిష్ఠించగా, పూజాది కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఊరేగింపును ప్రారంభించారు. వందలాది మంది భవానీలు, భవానీ భక్తులు అమ్మవారి నామస్మరణ చేసుకుంటూ ఇంద్రకీలాద్రికి పయనమయ్యారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు జ్యోతులతో ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానాచార్య శివప్రసాద్ శర్మ, ఆలయ గురు భవానీ నాగరాజు, వైదిక కమిటీ సభ్యులు రంగావఝ్జుల శ్రీనివాసశాస్త్రి, ఈఈ వైకుంఠరావు, కోటేశ్వరరావు, దేవస్థానం ఇంజినీరింగ్, ఫెస్టివల్ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

జ్యోతుల ఉత్సవంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా మారాయి. కొమ్ము బూరలు, డప్పు నృత్యాలు, చిన్నారుల కోలాట నృత్యాలు, పలువురు కూచిపూడి, భరత నాట్య కళాకారులు తమ నృత్యాలను ప్రదర్శించారు. జ్యోతులతో పాటు ఆయా బృందాలు ముందుకు సాగగా, ఆ మార్గంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. ఊరేగింపులో దేవస్థాన ప్రచార రథం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



దుర్గమ్మ రథం ఎదుట జ్యోతులతో కళాకారులు, ఆలయ అర్చకులు



జ్యోతి సమర్పిస్తున్న మహిళ

జ్యోతుల సమర్పణ

దేవస్థానం నిర్వహించిన జ్యోతుల ఉత్సవంలో నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి గురు భవానీల సారథ్యంలో భవానీలు, భక్తులు జ్యోతులను చేబూని ఊరేగింపుగా ఇంద్రకీలాద్రికి చేరుకున్నారు. నగరంలో ప్రధాన రహదారులన్నీ ఇంద్రకీలాద్రికే మళ్లించారా అనే రీతిలో జ్యోతుల ఉత్సవం కనుల పండువగా సాగింది. కనకదుర్గనగర్‌కు చేరుకున్న భవానీలు దేవస్థానం నిర్దేశించిన ప్రదేశంలో అమ్మవారి ఉత్సవ మూర్తికి జ్యోతులను సమర్పించారు. మహా మండపం మెట్ల మార్గం ద్వారా కొండపైకి చేరుకున్న భవానీలు అమ్మవారిని దర్శించుకుని మల్లేశ్వర స్వామి వారి మెట్ల మార్గం ద్వారా దిగువకు చేరుకున్నారు. రాత్రి 11 గంటల వరకు భవానీలు, భక్తులకు అమ్మ వారి దర్శనం కల్పించారు.

న్యూస్‌రీల్

సూర్యప్రభపై శ్రీ వేంకటేశ్వరుడి ఊరేగింపు



గుడ్లవల్లేరు: మండలంలోని డోకిపర్రులో కొలువైన శ్రీభూ సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివార్లను శనివారం సూర్యప్రభ వాహనంపై కనులపండువగా ఊరేగించారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త పురిటిపాటి వెంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆధ్వర్యంలో ఈ వేడుక వైభవంగా జరిగింది. వేద పండితులు ధ్వజారోహణ ఉత్సవం నిర్వహించారు. దేవస్థానం నిర్వాహకులు పురిటిపాటి వీరారెడ్డి, విజయలక్ష్మి దంపతులు, కొమ్మా రెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు, పి.ప్రసన్న, పి.వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఫారెస్ట్ అధికారుల అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక



ఇబ్రహీంపట్నం: ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఫారెస్ట్ అధికారుల అసోసియేషన్ ఉమ్మడి కృష్ణా జిల్లా కార్యవర్గ ఎన్నికలు విజయవాడ గ్రీన్ హౌస్ ఫారెస్ట్ కార్యాలయంలో శనివారం జరిగాయి. అధ్యక్షుడిగా బి.లెనిన్ కుమార్, ఉపాధ్యక్షులుగా వి.రత్నకుమారి, ప్రధాన కార్యదర్శి పి.పోతురాజు, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎం.శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శిగా ఎ.రామకృష్ణ, కోశాధికారి జి.దుర్గారావును ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా ఆంధ్రప్రదేశ్ జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు శశిభూషణ్ యాదవ్, రాజమండ్రి సర్కిల్ జోనల్ కార్యదర్శి చిన్న బిక్షం వ్యవహరించారు. నూతన సభ్యులను కార్యవర్గ సభ్యులు, అధికారులు అభినందించారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి

భవానీపురం(విజయవాడపశ్చిమ): మహిళా సాధికారత లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని టీటీడీసీ భవనంలోని డీఆర్‌డీఏ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం స్వయం సహాయక సంఘాల జిల్లా సమాఖ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వయం సహాయక సంఘాలలోని ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలని, తనతోపాటు మరో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 26,200 స్వయం సహాయక సంఘాలకు చెందిన 2.70 లక్షల మంది పొదుపు సంఘాల సభ్యులు సేవ్ ఎనర్జీ.. సేవ్ మనీ స్ఫూర్తితో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజనను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రూ.2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానల్‌ను రూ.78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రాయితీ మినహా మిగిలిన రూ.1.02.000ను తక్కువ వడ్డీతో బ్యాంక్ రుణంగా పొందొచ్చని వివరించారు. ఈ సందర్భంగా పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పోస్టర్లను కలెక్టర్ లక్ష్మీశ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ కె. శ్రీనివాసరావు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కల్పన, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

దుర్గమ్మకు రూ.2 లక్షల విరాళం



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు బెంగళూరుకు చెందిన భక్తులు శనివారం రూ.2 లక్షల విరాళం సమర్పించారు. బెంగళూరుకు చెందిన వెలుగురి కుమార్ దంపతులు అమ్మవారిని దర్శించుకునేందుకు ఇంద్రకీలాద్రికి విచ్చేశారు. ఆలయ ఈఓ కె.ఎస్.రామరావును కలిసి విరాళాన్ని అందజేశారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించగా, వేద పండితులు ఆశీర్వదించారు. అనంతరం దాతలకు ఆలయ అధికారులు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

మరో గ్రంథాలయ ఉద్యమం తప్పదు

అరసం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ



భవానీపురం(విజయవాడపశ్చిమ): ఎందరో మహనీయుల ఉద్యమం, త్యాగాల ఫలితంగా సాధించుకున్న గ్రంథాలయ వ్యవస్థ పరిస్థితి రోజురోజుకు దిగజారుతోందని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీ నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మరో గ్రంథాలయ ఉద్యమం చేపట్టక తప్పని పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక ఆధ్వర్యంలో రచయితలు, సాహిత్య, సాంస్కృతిక సంస్థలు, పుస్తక ప్రచురణకర్తలు కలిసి శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్దగల తెలుగు తల్లికి పూల దండ వేసి ప్రదర్శన నిర్వహించారు. కార్ల్ మార్క్స్ రోడ్, బీసెంట్ రోడ్ మీదుగా గాంధీనగర్‌లోని లెనిన్ విగ్రహం ఉన్న పార్క్ వద్దకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో పెనుగొండ లక్ష్మీ నారాయణ మాట్లాడారు. ముస్లిం, హిందు, క్రైస్తవుల కోసం మసీదులు, దేవాలయాలు, చర్చిలు ఉన్నట్లు విద్యార్థుల జ్ఞానం కోసం గ్రంథాలయాలు అవసరమని అన్నారు. గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక కన్వీనర్, అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ మాట్లాడుతూ.. 1914లో విజయవాడ నుంచే గ్రంథాలయ ఉద్యమం ప్రారంభమైందని, అదే స్ఫూర్తితో ఇక్కడ నుంచే పునర్వికాస ఉద్యమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు పిన్నమనేని మురళీకృష్ణ, అక్కినేని వనజ, గోళ్ల నారాయణరావు, చలపాక ప్రకాష్, సింగంపల్లి అశోక్ కుమార్, వెంకట నారాయణ, వర ప్రసాద్, గుత్తికొండ లక్ష్మి, చందు నాగేశ్వర రావు, ఎం.లక్ష్మయ్య, టి.మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపుతో భావితరాలకు భరోసా

- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ
- విద్యార్థులతో అవగాహన ర్యాలీ



జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ఇంధన పొదుపు చర్యలు పాటిస్తూ భావితరాలకు భరోసా ఇవ్వాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల సందర్భంగా రాష్ట్ర ఇంధన శాఖ - ఇంధన పరిరక్షణ మిషన్ (ఎస్ఈసీఎం), జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. తన క్యాంపు కార్యాలయం వద్ద ర్యాలీని కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. అనంతరం ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో ఇంధన పొదుపుపై అవగాహన కల్పించే పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ.. భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించేలా ఇంధన వనరులను బాధ్యతతో వినియోగించాలని సూచించారు. సంప్రదాయ శిలాజ ఇంధనాల విచ్చలవిడి వినియోగంతో కలిగే అనర్థాలను అర్థం చేసుకొని, ఆరోగ్యకర జీవితానికి మేలుచేసే పునరుత్పాదక ఇంధన వినియోగం దిశగా మళ్లాలని సూచించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ పథకంపై క్షేత్రస్థాయిలో ప్రణాళిక ప్రకారం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ ఉద్యోగులు, స్వయం సహాయక సంఘ మహిళలకు అవగాహన కల్పించినట్లు వివరించారు. ఇంధనాన్ని ఆదాచేసే గృహోపకరణాలను వినియోగించాలని, 5 స్టార్ రేటెడ్ విద్యుత్ ఉపకరణాలు, ఎల్ఈడీ బల్బులు వాడటం వల్ల కరెంటు బిల్లు తగ్గడమే కాకుండా కాలుష్యాన్ని తగ్గించవచ్చని సూచించారు. ఇంధన పరిరక్షణ వారోత్సవాల సమయంలో ఇంధన పొదుపుపై అవగాహన కార్యక్రమాలతో పాటు వర్క్‌షాప్‌లు, వెబినార్లు, విద్యార్థులకు వ్యాస రచన, పెయింటింగ్ తదితర పోటీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఏపీసీపీడీసీఎల్ సీజీఎం సాంబ శివరావు మాట్లాడుతూ.. విద్యుత్ పొదుపు చర్యలు, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంతో కలిగే ప్రయోజనాలు, ఊర్జావీర్ కార్యక్రమం పరిధిలో విద్యుత్‌ను ఆదాచేసే ఉపకరణాల వినియోగం తదితరాలను వివరించారు. ఎనర్జీ ఆడిట్ జీఎం విజయ కృష్ణ మాట్లాడుతూ.. పునరుత్పాదక ఇంధన వనరులైన సౌర విద్యుత్, పవన విద్యుత్, గ్రీన్ హైడ్రోజన్‌ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్విజ్ పోటీల విజేతకు అధికారులతో కలిసి కలెక్టర్ లక్ష్మీశ బహుమతులు అందించారు. ఇంధన పొదుపు, పీఎం సూర్యఘర్‌పై కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్నవారితో ఇంధన పరిరక్షణ - సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ మురళీ మోహన్, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో 10,762 కేసుల పరిష్కారం



ఇన్సూరెన్స్ చెక్కు అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక

కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక

చిలకలపూడి(మచిలీపట్నం): జాతీయ లోక్‌అదాలత్ ద్వారా కక్షిదారులకు సత్వరం న్యాయం అందించేందుకు తాము లోక్‌అదాలత్‌లు నిర్వహిస్తున్నట్లు కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో శనివారం జాతీయ లోక్‌అదాలత్‌ను అన్ని కోర్టుల్లో నిర్వహించారు. ఈ కోర్టుల్లో శనివారం రాత్రికి 10,762 కేసులు పరిష్కరించి రూ.26.97 కోట్లు నష్టపరిహారంగా చెల్లించారు. వీటిలో సివిల్ కేసులు 341, క్రిమినల్ కేసులు 10,266, ప్రీలిటిగేషన్ కేసులు 155 పరిష్కరించారు. మోటారు వాహన ప్రమాద క్లయిమ్‌లకు సంబంధించిన కేసులో బాధితులకు రూ.10.10 లక్షల చెక్కును జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక అందజేశారు. జిల్లాలోని మచిలీపట్నంలోని బెంచ్‌లలో 1,210, ఉయ్యూరు 333, మొవ్వ 409, గుడివాడ 1,563, అవనిగడ్డ 195, గన్నవరం 245, బంటుమిల్లి 74, విజయవాడ 2,489, నందిగామ 344, తిరువూరు 739, జగ్గయ్యపేట 1861, మైలవరం 245, నూజివీడు 387, కైకలూరులో 668 కేసులను పరిష్కరించామని వివరించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి పి.వి.రామకృష్ణయ్య పలువురు జడ్జిలు, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఏకపక్షం.. పచ్చ పాతం

- సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి దౌర్జన్యాలు
- టీడీపీ కూటమికి అధికారుల వత్తాసు
- రైతుల నామినేషన్లు స్వీకరించని వైనం
- పలు చోట్ల కూటమికి రెబల్స్ బెడద



గణపవరం నీటి సంఘం ఎన్నికల్లో ఇరువర్గాలకు సూచనలిస్తున్న ఎన్నికల అధికారి ఆనందకుమారి

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లాలో నిర్వహించిన నీటి సంఘాల ఎన్నికల్లో కూటమి నేతలు అడుగడుగునా దౌర్జన్యాలకు పాల్పడ్డారు. అధికారులు కూటమి నేతలకు వత్తాసు పలికారు. ఎన్నికల కేంద్రాల్లో అధికార పార్టీ నేతలు ఏకపక్షంగా వ్యవహరించారు. టీడీపీకి వ్యతిరేకంగా రైతులు విజయం సాధిస్తారని భావించిన సెగ్మెంట్లలో ఎన్నికలు జరగకుండా అడ్డుకున్నారు. కొన్ని చోట్ల అధికారులను అడ్డం పెట్టుకొని నామినేషన్లు వేయకుండా ఇబ్బందులకు గురి చేశారు. మరికొన్ని చోట్ల ధ్రువీకరణ పత్రాలు అన్నీ సక్రమంగా ఉన్నప్పటికీ రకరకాల కొర్రీలు వేసి ఎన్నికకు ఆటంకాలు సృష్టించారు. జిల్లాలో మైనర్, మీడియం, మేజర్ సాగునీటి ప్రాజెక్టుల పరిధిలోని 1798 సెగ్మెంట్లు, 242 సాగునీటి సంఘాల నిర్వహణకు నోటిఫికేషన్ జారీ చేశారు. శనివారం ఎన్నికలకు ఏర్పాట్లు చేశారు. వీటిలో 1936 టీసీలు, 237 సాగునీటి సంఘాలకు ఎన్నిక జరిగింది. వివిధ కారణాలతో 42 టీసీలు, ఐదు సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగలేదు. విజయవాడ రూరల్ మండల పరిధిలోని జక్కంపూడి ఎన్ఎస్‌పీ నీటి సంఘం(డబ్ల్యూయూఏ) -73 పరిధిలోని 10 టీసీలకు ఎన్నికలు వాయిదా వేశారు. కొత్తూరు నీటి సంఘం -74 ఎన్నిక వాయిదా పడింది. రెడ్డిగూడెం మండలం రంగాపురం గ్రామంలోని నీటి సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షుల ఎన్నిక వాయిదా పడింది. ఇక్కడ విభేదాల కారణంగా ఎన్నికలను పెండింగ్ పెట్టారు. రెడ్డిగూడెం మండలం రంగాపురం గ్రామంలోని ఓటర్లు సహకరించకపోవడం, ఇరు వర్గాల ఘర్షణ నేపథ్యంలో డబ్ల్యూయూఏ -21 ఎన్నికను వాయిదా వేశారు. గణపవరం ఈస్ట్ ట్యాంగ్ డబ్ల్యూయూఏ -51 ఎన్నిక వాయిదా పడింది.

రామచంద్రాపురంలో నాటకీయం

జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలం రామచంద్రాపురం గ్రామంలోని మైనర్ ఇరిగేషన్ చెరువుకు సంబంధించి ఎన్నిక నిర్వహించారు. ఇక్కడ టీడీపీకి వ్యతిరేకంగా రైతులు విజయం సాధించే అవకాశం ఉంది. రెండు టీసీలకు అభ్యర్థులు నామినేషన్ వేసేందుకు సకాలంలో కేంద్రానికి వెళ్లారు. కానీ అక్కడ టీడీపీ నేతలతో అధికారులు కుమ్మక్కై నామినేషన్ పత్రాలు స్వీకరించకుండా తాత్సారం చేశారు. ఆ తర్వాత సమయం అయిపోయిందని నామినేషన్లు తీసుకోకుండా తిరస్కరించారు. ఇక్కడ ఒక టీసీ టీడీపీ దక్కించుకోగా మరో టీసీకి ఎన్నిక నిలిచిపోయింది. చిల్లకల్లులో 12 టీసీలకు గాను ఎనిమిది టీసీలలో కూటమి అభ్యర్థులు, నాలుగు టీసీలలో రైతులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మైలవరం నియోజకవర్గ పరిధిలోని గణపవరం గ్రామ పరిధిలోని మైనర్ ఇరిగేషన్ ఈస్ట్ ట్యాంక్ (డబ్ల్యూయూఏ-51) ఎన్నిక వాయిదా పడింది. దీని పరిధిలో ఆరు టీసీలు ఉన్నాయి. ఇక్కడ తమకు గెలుపు అవకాశం లేదని భావించిన టీడీపీ కూటమి ఎన్నిక జరగకుండా అడ్డుకుంది. మైలవరం నియోజకవర్గం గణపవరం గ్రామం నీటి సంఘం ఎన్నికలో టీడీపీ నాయకులు రెండు వర్గాలు విడిపోయారు. రెండు వర్గాల మధ్య వాదోపవాదాలు జరిగిన నేపథ్యంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.ఆనందకుమారి ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

BANK { Clerks POs
RRB (Railway Recruitment Board) SSC (Staff Selection Commission)
and All other Competitive Exams
Batches on 20-12-2024 (10 am - 1 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

లక్షల్లో రైల్వే ఉద్యోగాలు
RAILWAY RECRUITMENT BOARD
ALP / NTPC / GROUP-D / JE / RPF
18-12-2024
(1.30 pm - 4.30 pm)
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Cell : 9392668899
www.sreedharscce.com

మీ ఎంపికకు సులువైన మార్గం
సాక్షి
APPOINTMENTS
ఉద్యోగావకాశములు
తక్కువ ధరకే ప్రకటన సౌలభ్యం
ప్రతి మంగళ, శుక్రవారం సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి.
SAKSHI
SAKSHI DIGITAL
99122 25442
99516 02865
Mail id : sakshiads@gmail.com

క్లుప్తంగా

శబరిమలకు ప్రత్యేక రైళ్లు



రైల్వేస్టేషన్(విజయవాడ పశ్చిమ): దక్షిణ మధ్య రైల్వే శబరిమలకు పలు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు విజయవాడ డివిజన్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ మండురూపకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సికింద్రాబాద్ నుంచి కొల్లం వెళ్లే(ట్రెన్ నంబర్07175)రైలు ఈనెల 19, 26 తేదీలలో సికింద్రాబాద్‌లో గురువారం రాత్రి 8 గంటలకు బయలుదేరి శనివారం తెల్లవారుజామున 1.30 కు కొల్లం చేరుతుంది. కాకినాడ పోర్టు నుంచి కొల్లం వెళ్లే(ట్రెన్ నంబర్07173) ఈనెల 18,25 తేదీలలో బుధవారం రాత్రి 11.50కి కాకినాడ పోర్టులో బయలు దేరి శుక్రవారం ఉదయం 5.30కు కొల్లం చేరుతుంది. విజయవాడ నుంచి కొల్లం వెళ్లే(ట్రెన్ నంబర్07177) 21, 28 తేదీలలో విజయవాడలో శనివారం రాత్రి 10.15కు బయలుదేరి సోమవారం ఉదయం 6.20కి కొల్లం చేరుతుంది.

WANTED

SOLTEK PHOTOVOLTEK PVT. LTD.

SolTek

A leading solar company and pioneers in solar rooftop projects looking for Sale Executives / Technical Supervisor (Freshers can also apply) Salary as per industry standards + attractive Incentives. Only serious candidates with sales attitude can send resume to email : info@soltek.co.in

0866-2540555

9032955455

ఇక పరీక్షా సమయం

- మార్చి1 నుంచి ఇంటర్ ఫస్టియర్,
- మార్చి 3 నుంచి సెకండియర్ పరీక్షలు
- మార్చి17 నుంచి పది పరీక్షలు ప్రారంభం
- ఎన్టీఆర్ జిల్లాలో 29,298 మంది పది, 75 వేల మంది ఇంటర్ విద్యార్థులు
- పరీక్షలకు సిద్ధం చేస్తున్న విద్యాసంస్థలు



పరీక్ష రాస్తున్న విద్యార్థులు (ఫైల్)

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): రాష్ట్ర వ్యాపితంగా పరీక్షల సీజన్ ప్రారంభమైంది. రానున్న 2025 సంవత్సరం మార్చి మాసాంతానికి పది, ఇంటర్ పరీక్షలను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆ క్రమంలో రాష్ట్ర విద్యాశాఖ పది, ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటించింది. దాంతో ఎన్టీఆర్ జిల్లాలో చదువుతున్న పది, ఇంటర్ విద్యార్థుల్లో పరీక్షల ఫీవర్ ప్రారంభమైంది. ఇప్పటికే సెకండరీ, మాధ్యమిక విద్యాశాఖలు విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేసే దిశగా పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నాయి. విద్యాశాఖ ఈ ఏడాది జూలై నుంచే పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తోంది.

మార్చి మొదటి నుంచి పరీక్షల షెడ్యూల్

వచ్చే ఏడాది అంటే 2025 విద్యా సంవత్సరానికి సంబంధించి మార్చి మొదటి తేదీ నుంచి మొదటి ఏడాది, మూడో తేదీ నుంచి ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియెట్ పరీక్షల షెడ్యూల్‌ను మాధ్యమిక విద్యాశాఖ విడుదల చేసింది. ఇంటర్ బోర్డు విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మార్చి 1 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభమవుతున్నాయి. మొదటి సంవత్సరం పరీక్షలు మార్చి 19న, ద్వితీయ సంవత్సరం పరీక్షలు 20తో ముగియనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ కొనసాగుతాయి. ఇదిలా ఉంటే ఫిబ్రవరి ఒకటిన ఎథిక్స్ అండ్ హ్యూమన్ వేల్యూస్, 3న ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలను ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తారు. సమగ్ర శిక్ష ఒకేషనల్ ట్రేడ్ ఎగ్జామినేషన్‌ను ఫిబ్రవరి 22న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తుండగా, ఇంటర్ సెకండియర్ జనరల్ విద్యార్థులకు ఫిబ్రవరి 10 నుంచి 20 వరకు ప్రాక్టికల్ పరీక్షలను నిర్వహించనుండగా, ఒకేషనల్ విద్యార్థులకు ఫిబ్రవరి ఐదు నుంచి 20 వరకు ఉదయం, మధ్యాహ్నం సెషన్స్‌లో నిర్వహిస్తారు. ఉదయం సెషన్ ప్రాక్టికల్స్ ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్ ప్రాక్టికల్స్ 2 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహిస్తారు.

జిల్లాలో 75 వేల మంది ఇంటర్ విద్యార్థులు

ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి సుమారు 180 జూనియర్ కళాశాలలు ఉండగా వాటి నుంచి సుమారు 75,659 మంది ఇంటర్మీడియెట్ పరీక్షలకు హాజరవుతున్నారు. వారిలో ఇంటర్మీడియెట్ మొదటి ఏడాదికి 40,120 మంది, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 35,539 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు.

మార్చి 17 నుంచి పదో తరగతికి...

ఎన్టీఆర్ జిల్లాలో 2025 మార్చి 17 నుంచి మార్చి 31వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు జరగనున్నాయి. 17న ఫస్ట్ లాంగ్వేజ్‌తో ప్రారంభమై 31న సోషల్ స్టడీస్‌తో పరీక్షలు ముగియనున్నాయి. పరీక్షల షెడ్యూల్‌ను ఏపీ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ విడుదల చేసింది. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరగనున్నాయి. గత విద్యా సంవత్సరం పది పరీక్షలను రోజు విడిచి రోజు నిర్వహించింది. ఈ ఏడాది కూడా ఫిజికల్ సైన్స్, బయలాజికల్ సైన్స్ పేపర్లను వేర్వేరుగా నిర్వహిస్తున్నారు.

ఎన్టీఆర్ జిల్లాలో 29,298 మంది టెన్త్ విద్యార్థులు

ఎన్టీఆర్ జిల్లాలో 29,298 మంది పదో తరగతి విద్యార్థులు ఈ ఏడాది పరీక్షకు హాజరుకానున్నారు. వారిలో 27,647 రెగ్యులర్, 1651 మంది ఫెయిల్ విద్యార్థులు హాజరవుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో 186 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, 339 ప్రైవేట్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పరీక్షకు హాజరవుతున్నారు.

వైద్యసేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- క్రిమినల్ కేసులు పెట్టేందుకూ వెనుకాడేది లేదు
- వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందితో కలెక్టర్ లక్ష్మీశ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జిల్లాలో మాతా, శిశు మరణాల నియంత్రణపై పూర్తిస్థాయిలో దృష్టిపెట్టాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు. వైద్యసేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ వైద్య, ఆరోగ్యశాఖ జిల్లాస్థాయి అధికారులు, క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందితో మాతా, శిశు మరణాలపై సమీక్ష నిర్వహించారు. గత అక్టోబర్‌లో నమోదైన మాతా, శిశు మరణాలకు సంబంధించిన నివేదికలను పరిశీలించి, కారణాలను విశ్లేషించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో మాతాశిశు మరణాలు చోటుచేసుకోకుండా ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసి అమలుచేయాలన్నారు. గర్భం దాల్చిన నాటి నుంచి వైద్య పరీక్షలు, పోషకాహారం, సరైన వైద్య సేవలు పొందేలా సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయి సిబ్బంది గర్భిణుల ఇళ్లను సందర్శించి రక్తహీనత సమస్య ఏర్పడకుండా పౌష్టికాహారం, మందులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముప్పు అధికంగా (హైరిస్క్) ఉన్నవారి పట్ల వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఏ దశలోనైనా ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యసేవల్లో నిర్లక్ష్యం రుజువైతే క్రిమినల్ కేసులు పెట్టేందుకూ వెనుకాడేది లేదన్నారు. జిల్లాలో ప్రసూతి మరణాల రేటు (ఎంఎంఆర్)ను 15 కంటే తక్కువకు చేర్చేలా కృషిచేయాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంత పీహెచ్‌సీల వైద్యులు, సిబ్బందికి ఎప్పటికప్పుడు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మాతా, శిశు మరణాలను గణనీయంగా తగ్గించి, జిల్లాను ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేయాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులకు సూచించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, డీసీహెచ్ఎస్ డాక్టర్ బీసీకే నాయక్, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర ఐ.ఇందుమతి, లైజనింగ్ అధికారి డాక్టర్ ఎస్.పద్మావతి, డీపీహెచ్ఎన్‌వో డాక్టర్ లిడియా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రాయనకు నృత్య తపస్వి అవార్డు



రాయన శ్రీనివాసరావుకు నృత్య తపస్వి అవార్డు అందజేస్తున్న నిర్వాహకులు

విజయవాడ కల్చరల్: నగరానికి చెందిన నాట్యాచార్యుడు రాయన శ్రీనివాసరావుకు నృత్య తపస్వి అవార్డు లభించింది. ఈ విషయాన్ని ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరుకు చెందిన అభినయ నృత్యభారతి సంస్థ ఏటా సంప్రదాయ నృత్యంలో విశేషమైన కృషి చేసిన వారికి నృత్య తపస్వి అవార్డులతో సత్కరిస్తుంది. 2024వ సంవత్సరానికి గానూ శ్రీనివాసరావు నృత్యరంగంలో చేసిన కృషికి ఈ అవార్డు ప్రదానం చేశారు. ఏలూరులో శుక్రవారం నిర్వహించిన 29 వ జాతీయ నృత్యోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సినీ నిర్మాత అంబికా కృష్ణ చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో అభినయ నృత్య అకాడమీ నిర్వాహకులు హిమసుందర్, ఆనంద్ ప్రసాద్ పాల్గొన్నారు. శ్రీనివాసరావు విజయవాడలో శ్రీనటరాజా నృత్యాలయం స్థాపించి గత 12 సంవత్సరాలుగా వందలమందికి నృత్యంలో శిక్షణ ఇచ్చారు. రాష్ట్రంలోనూ, రాష్ట్రేతర ప్రాంతాలలో నాట్య కళ అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చిట్టిబాబుకు స్థానం



వండర్‌బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ పంపించిన సర్టిఫికెట్లు, మెడల్‌తో చిట్టిబాబు

గన్నవరం: కృష్ణాజిల్లా గన్నవరం గ్రామానికి చెందిన సంగిశెట్టి చిట్టిబాబు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్‌లో స్థానం సాధించారు. కంప్యూటర్ కీబోర్డ్‌పై ''ఏ నుంచి జడ్'' వరకు ఉన్న ఆంగ్ల అక్షరాలను అల్ఫాబెట్ ఆర్డర్‌లో వెనుక నుంచి ముందుకు అత్యంత వేగంగా టైప్ చేసినందుకుగాను ఆయన ఈ ఘనతను సాధించారు. వివరాలిలా ఉన్నాయి. స్థానిక రాయ్‌నగర్‌కు చెందిన చిట్టిబాబు ఎంబీఏ వరకు చదివి ప్రస్తుతం విజయవాడలోని మాస్టర్ మైండ్ కళాశాలలో ఉద్యోగిగా పనిచేస్తున్నారు. కంప్యూటర్ కీబోర్డ్‌పై వేగంగా టైపింగ్ చేయడంలో చిట్టిబాబుకు మంచి నైపుణ్యం ఉంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌కు చెందిన వ్యక్తి ఆంగ్ల అక్షరాలు ఏ నుంచి జడ్ వరకు వేగంగా టైప్ చేసి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు కావడం తనకు ప్రేరణ కలిగించింది. అయితే చిట్టిబాబు వినూత్నంగా ఆంగ్ల అక్షరాలను ఆల్ఫాబెట్ ఆర్డర్‌లో రివర్స్‌లో వేగంగా టైప్ చేయడంపై సాధన చేశారు. ఈ అక్షర క్రమాన్ని కేవలం రెండు సెకన్ల 65 మిల్లీ సెకన్ల వ్యవధిలో పూర్తి చేసి సదరు వీడియోను యూకేకు చెందిన వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ సంస్థకు పంపించారు. చిట్టిబాబు ప్రతిభను గుర్తించిన సదరు సంస్థ ఈ ఏడాది నవంబర్ 17న చిట్టిబాబుకు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం కల్పిస్తూ సర్టిఫికెట్‌ను, మెడల్‌ను పంపించింది. గతంలో వేగంగా టైప్ చేసినందుకు 2012లో ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో కూడా చిట్టిబాబు స్థానం పొందారు.

వాలీబాల్ ఇన్విటేషన్ టోర్నీలో ఎస్ఆర్ఎం ముందంజ



వాలీబాల్ పోటీలో తలపడుతున్న బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర- గుజరాత్ స్పోర్ట్స్ హాస్టల్ జట్లు

విజయవాడస్పోర్ట్స్: నాదెళ్ల బసవపూర్ణయ్య (ఎంబీపీ) ట్రస్ట్ అఖిల భారత వాలీబాల్ మహిళల ఇన్విటేషన్ టోర్నీలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ జట్టు దూకుడు ప్రదర్శిస్తోంది. వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ ఇండోర్ స్టేడియంలో గత మూడు రోజులుగా జరుగుతున్న ఈ లీగ్ పోటీల్లో ప్రత్యర్థి జట్లపై వరుసగా గెలుస్తూ అత్యధికంగా ఎనిమిది పాయింట్లతో ముందంజలో కొనసాగుతోంది. ఆరు పాయింట్లతో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, ఆరు పాయింట్లతో జేఈపీఏఐఆర్ యూనివర్సిటీ జట్టు రెండో స్థానంలో ఉన్నాయి. తమిళనాడు క్రీడా ప్రాధికార సంస్థ(ఎస్ఏటీ) నాలుగు పాయింట్లు, పీకేఆర్ యూనివర్సిటీ జట్టు మూడు పాయింట్లు సాధించగా, గుజరాత్ స్పోర్ట్స్ హాస్టల్ జట్టు సున్నా పాయింట్లతో వెనుకంజలో ఉంది. శనివారం సాయంత్రానికి 12 మ్యాచ్‌లు జరగాయి. ఆదివారం సాయంత్రం ఈ పోటీలు ముగుస్తాయని ఎంబీపీ ట్రస్ట్ చైర్మన్ నాదెళ్ల బ్రహ్మాజీ, కృష్ణాజిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి దొనేపూడి దయాకరరావు తెలిపారు. ఈ పోటీలకు చీఫ్ రిఫరీగా ఎం.డానియేల్ వ్యవహరిస్తున్నారు. ఉయ్యూరు మునిసిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, వీఆర్ సిద్ధార్థ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ బి.పాండురంగారావు ప్రత్యేక అతిథులుగా హాజరై రసవత్తరంగా జరుగుతున్న మ్యాచ్‌లను తిలకించారు. సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు డి.ప్రభాకరరాజు, సింగారావు, తులసీరెడ్డి, రామకృష్ణరాజులను నిర్వాహకులు దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.

హౌసింగ్ సొసైటీ అక్రమాలపై విచారణ జరపాలి

- యజమానులకు ప్లాట్లు కేటాయించాలి
- శ్రీహరిపురం గవర్నమెంట్ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్



విజయవాడ ధర్నా చౌక్ లో ధర్నా చేస్తున్న కేతనకొండ శ్రీహరిపురం కాలనీ ప్లాట్ ఓనర్లు


గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మ్యూచ్‌వల్లీ ఎయిడెడ్ హౌసింగ్ సొసైటీలో జరుగుతున్న అక్రమాలపై ఉన్నతాధికారులు విచారణ జరిపించాలని శ్రీహరిపురం గవర్నమెంట్ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అలంకార్ సెంటర్‌లోని ధర్నా చౌక్‌లో శనివారం అసోసియేషన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. శ్రీహరిపురం కాలనీ లే అవుట్ డెవలప్‌మెంట్ పనులు పూర్తి చేయాలని, మార్టిగేజ్ ప్లాట్ల సభ్యులు 69 మందికి ప్లాట్లు కేటాయించి రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది. ధర్నాలో పాల్గొన్న అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వి.శ్రీనివాస్, వి.రత్నప్రసాద్ మాట్లాడుతూ 2016లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల మ్యూచ్‌వల్లీ ఎయిడెడ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ స్థాపించారన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కేతనకొండలో శ్రీహరిపురం కాలనీ పేరుతో లే అవుట్ వేశారన్నారు. 2019లో రైతుల నుంచి 85 ఎకరాలు రూ.110 కోట్లకు కొనుగోలు చేసి లే అవుట్‌లో ప్లాట్లు చేశారన్నారు. 630 ప్లాట్లు వేశారని, ఉద్యోగ విరమణ సొమ్ముతో తాము ప్లాట్లు కొనుగోలు చేశామన్నారు. ఆ తర్వాత డెవలప్‌మెంట్ చార్జీల పేరుతోనూ, రకరకాల ఖర్చులని చెప్పి సొసైటీ అధ్యక్షుడు సభ్యుల నుంచి డబ్బులు వసూలు చేసి విలాసాలకు ఖర్చు చేశారన్నారు. రైతులకు పూర్తి స్థాయిలో డబ్బులు చెల్లించలేదని వారు కోర్టులో కేసులు వేశారని వాపోయారు. దీనిపై సహకార శాఖకు ఫిర్యాదు చేశామని, అన్ని ఆధారాలు చూపామన్నారు. సొసైటీలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరపాలని కోరారు. లే అవుట్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలని, మార్టిగేజ్ ప్లాట్లు యజమానులకు రిజిస్ట్రేషన్లు చేయాలని కోరారు. సొసైటీలో జరిగిన అవినీతిపై సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులకు వినతి పత్రాలు అందజేశామని, తమకు న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు. ధర్నాలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు పీఎస్ఎన్ రాజు, కోశాధికారి నాగేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో కేకేఆర్ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ



గుడివాడటౌన్: హోమిబాబా సెంటర్ ఫర్ సైన్స్ ఎడ్యుకేషన్ గత నెల 3వ తేదీన విజయవాడలో నిర్వహించిన రీజనల్ మ్యాథమెటికల్ ఒలింపియాడ్ (ఆర్ఎంఓ) 2వ లెవల్ పోటీ పరీక్షల్లో తమ విద్యార్థులు 9 మంది విజయం సాధించి 3వ స్థాయి పోటీలకు అర్హత సాధించారని కేకేఆర్ గౌతమ్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ ప్యాక్ట్ ప్రిన్సిపాల్ ఎం.రామిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ విద్యార్థులు సీహెచ్. ఉజ్వల్ రామ్, పి.నవదీప్, వీవీ కౌశిక్‌రెడ్డి, పి.బిందు భార్గవ్, కె.నిహాల్ రెడ్డి, బి.కీర్తన్ రెడ్డి, డి.రిషితా రెడ్డి, కె.ప్రేమ్‌చంద్, బి.గురుదీప్ రెడ్డి విజయం సాధించి జనవరి 19న జరగనున్న ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలింపియాడ్ (ఐఎన్ఎంఓ) పోటీ పరీక్షలకు అర్హత సాధించారన్నారు. ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను ప్రిన్సిపాల్స్ ఎం. సత్యారామ్, పి.లక్ష్మీ ప్రసాద్, కె.జ్యోతి, ప్రశాంతి, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్ర కబడ్డీ పోటీల్లో కృష్ణాజిల్లా జట్ల సత్తా



విజయవాడస్పోర్ట్స్: రాష్ట్ర స్థాయి 71వ సీనియర్ స్త్రీ, పురుషుల కబడ్డీ పోటీల్లో ఉమ్మడి కృష్ణాజిల్లా జట్లు సత్తా చాటాయి. ప్రకాశం జిల్లా సంతనూతలపాడు ఎస్ఎస్‌కేసీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల ఈ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో కృష్ణాజిల్లా మహిళల జట్టు అత్యంత క్రీడా నైపుణ్యం ప్రదర్శించి విన్నర్ ట్రోఫీని కైవసం చేసుకుంది. జిల్లా పురుషుల జట్టు మూడో స్థానంలో నిలిచి ట్రోఫీని అందుకుంది. రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటిన జట్లను ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి యలమంచిలి శ్రీకాంత్, కృష్ణాజిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు నాంచారయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి పి.రవి అభినందించారు.

చెట్టుపై నుంచి జారిపడి యువకుడి దుర్మరణం



పెదన: మామిడి చెట్టు పైనుంచి జారిపడి ఓ యువకుడు మృతి చెందిన సంఘటన పెదన మండలం చేవెంద్ర గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనపై పెదన పోలీస్ స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు తన స్నేహితుడి వివాహానికి మామిడి ఆకులు అవసరమై చేవెంద్ర గ్రామానికి చెందిన గాజుల లక్ష్మీనాగరాజు(33) శుక్రవారం సాయంత్రం కాలువ గట్టుపై ఉన్న మామిడి చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తూ చెట్టుపై నుంచి కాలు జారి కిందపడిపోయాడు. చెట్టు కింద ఉన్న వారు అతడిని హుటాహుటిన మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించగా, అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుని సోదరుడు వీర హనుమాన్ బాబు ఫిర్యాదు మేరకు పెదన ఏఎస్ఐ టి.సురేష్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీనివాస టెక్నిక్స్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

REAL ESTATE

■ గొల్లపూడి, రాయనపాడు, కంచికచర్ల పరిసర ప్రాంతాలలో వెంచర్లలో గల ప్లాట్లు, కమర్షియల్, అపార్ట్‌మెంట్స్, పొలాలు అమ్మదలచిన వారు సంప్రదించండి. ✆ 92469 61688

■ మా రియల్ ఎస్టేట్ వెంచర్‌లో ప్లాట్సుపై నెలకు 15 వేలు + 20 వేలు. స్థానికంగా మీరున్న ప్రాంతం నుండి సేల్స్ చేయుటకు లేదా మీ ద్వారా చేయుంచుటకు కృష్ణా, గోదావరి జిల్లాల నుండి నిరుద్యోగులకు, అదనపు ఆదాయం ధ్యేయంగా ఉన్న వారికి (కమీషన్ పద్ధతిలో కూడా) గొప్ప అవకాశం కలదు. ✆ 89786 85142, 63041 15123

FLAT FOR SALE

■ ఇబ్రహీంపట్నం, HYD-VJA హైవేకి సమీపంలో పరమేశ్వరి టవర్స్, 2 BHK, 1st ఫ్లోర్, West Facing, 1036 Sft. హై క్వాలిటీ నిర్మాణం అమ్మబడును. ✆ 94933 13567, 99489 87861

LAND FOR SALE

■ అమరావతి రాజధాని పరిధిలో కంతేరు నుండి తాడికొండ వెళ్ళు రహదారికి సమీపంలో డొంకరోడ్ ఫేసింగ్‌లో 1/2 ఎకరం భూమి అమ్మకమునకు కలదు. సంప్ర. 99592 43663

■ పామ్‌ఆయిల్ తోట (11 ఎకరాలు) Ch. పోతెపల్లి గ్రామం, ద్వారకా తిరుమల నుండి 9 కి.మీ. దూరంలో అమ్మబడును. ఫోన్: 9581050803, 9182841766, 9533684222

PLOT FOR SALE

■ VJA పోరంకి వెంకటాపురం, సీతాపురం, AVM కాలనీల్లో 240, 260 చ.గ. & పెనమలూరు హరివిల్లు వెంచర్‌లో 183, 335, 366, 550 గ. ఇండ్ల మధ్య CRDA ప్లాట్లు కలవు ✆ 92464 73929

■ నున్న, వికాస్ కాలేజీ రోడ్డులో, జగనన్న కాలనీ వెనుక 10 సెంట్లు ఫామ్ ల్యాండ్ రూ. 20 లక్షలకే అమ్మకం. విజయవాడ బస్టాండ్‌కు కేవలం 18 కి.మీ. పరిధిలో కలదు. ✆ 98486 65559, 79978 00008

■ పరిటాల బైపాస్ రోడ్డు ఫేస్ నందు కమర్షియల్ ప్లాట్ 6000 చ.గ.ల కమర్షియల్ సైట్ అమ్మకానికి కలదు.* నో బ్రోకర్స్. సంప్ర ✆ 83096 51864

■ విజయవాడ-గుంటూరు హైవే కాజ టోల్‌గేట్ దగ్గర చ.గ. 24,500/- & రాజధాని దగ్గర కంతేరులో చ.గ. 25,000/- CRDA ప్లాట్లు లోన్ సౌకర్యంతో కలదు. ✆ 99859 40379

■ స్థలము అమ్మబడును. విజయవాడ, లోటస్ ల్యాండ్ మార్క్ వద్ద, శాంతినగర్‌లో, పడమర ఫేసింగ్ గల 181 చ.గ.ల స్థలము రీజనబుల్ రేటుకు అమ్మబడును. సంప్ర:: ✆ 63057 04417

■ 450 ఎకరాల వెంచర్ నందు 11 సెంట్లు భూమి కేవలం రూ. 5,00,000/- మాత్రమే స్పాట్ రి. అవకాశ్ ప్లాట్ పై ప్రతీ సం.లక్షల్లో ఆదాయం. విజయవాడ నుండి గంట ప్రయాణం. 83175 28192

TO-LET

■ గొల్లపూడి పంచాయితీ ఆఫీస్ వెనుక, గ్రౌండ్ ఫ్లోర్, తూర్పు ఫేస్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. ✆ 74163 08499

■ 2 ఫ్లాట్స్ అద్దెకు కలవు. 2BHK ఆటోనగర్ గేట్ ఎదురుగా & 2BHK ఆయుష్ హాస్పిటల్ దగ్గర. (East face, Rent: 10,000/- each). Ph: 9246474544

TO-LET COMMERCIAL

■ హాస్టల్: 1st & 2nd ఫ్లోర్స్, 12 బెడ్ రూమ్స్ విత్ ఎటాచ్‌డ బాత్‌రూమ్స్, విజయవాడ చుట్టుగుంట BSNL ట్రాఫిక్ సిగ్నల్స్ దగ్గర అద్దెకు కలదు. సంప్ర: ✆ 94905 11849

COMMERCIAL SPACE

■ ప్రముఖ కంపెనీకి విజయవాడ పరిసర ప్రాంతాలలో 50 KW సోలార్ ప్లాంట్ స్థాపనకు 400 చ.గ.ll పైకప్పు స్థలము కావలెను. ✆ 81414 11565.

SERVICES

■ విద్యాసంస్థల అభివృద్ధి కొరకు స్థిరాస్తి హామీ (Deposit of Title Deed of Memorandum) పై దీర్ఘకాలిక లోన్ 10% సాలుసరి చక్రవడ్డీకు కావలెను. ప్రతి నెలా వడ్డీ చెల్లించబడును. బెజవాడ రాజారావు హైస్కూల్, అరవింద వీధి, విద్యాధరపురం, VJA-12. ✆ 89859 17897, 94402 80263.

■ SBI, UTI, HDFC, TATA మొ. అన్ని ప్రముఖ కంపెనీల మ్యూచువల్ ఫండ్స్ ఇన్వెస్ట్‌మెంట్ కొరకు, Starhealth, Birla, Care మొ. అన్ని కంపెనీల హెల్త్ ఇన్సూరెన్స్‌ల కొరకు ✆ 98491 36637

BUSINESS OFFER

■ సువర్ణావకాశం 30 సం॥ల పైబడిన మార్కెటింగ్ మేనేజర్స్(స్త్రీ/పు) కావలెను. పెట్టుబడి లేకుండా మంచి ఆదాయం & స్పెషల్ ఇన్సెంటివ్స్. ఫోన్: 7702604647

■ మీరు లాభదాయకమైన వ్యాపారాన్ని ప్రారంభించండి, లేడీస్ శానిటరీ ప్యాడ్, బేబీ డైపర్ మెషిన్, ప్లాస్టిక్ ఉద్యోగ్ స్థాపించండి, బైబ్యాక్ అగ్రిమెంట్‌తో (ప్రభుత్వంచే ఆమోదించబడినది) సంప్ర:: 8876001873, 98430 10487, 8876089771, 011-25820179

LEARNING (DRIVING)

■ సైకిల్ త్రొక్కడం, ద్విచక్ర వాహనం నడపడం (అన్ని వయస్సుల వారికి) మీ ఇంటి వద్దకే వచ్చి మీ సమక్షంలో నేర్పబడును. సంప్ర:: ✆ 99632 51607

CATERING

■ శారదా క్యాటరింగ్ - వివాహాది శుభ కార్యములకు క్యాటరింగ్ రీజనబుల్ రేటుతో ఇవ్వబడును. సంప్రదించండి: 7702108471, 9440734701

WANTED

■ Job Mela on 19th December 2024 at BR Concepts Pvt Ltd Vijayawada. Qualification:10th - PG. Companies IT, Non It, Core, Banking Call us 8886642960, 61 to 76 Address: 2nd Floor, Union Bank Building, Krishna Nagar, opposite SIRIS Company, Vijayawada, Andhra Pradesh - 520007

■ Wanted CSA, SS, Dealers ASM, SO, for SRI KRISHNA FOODS, BASMATI RICE, COOKING OIL ✆: 8919478977

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు విజయవాడ ఆటోనగర్లలో జాబ్ చేయుటకు సెక్యూరిటీ గార్స్ కావలెను. 8 గంటల డ్యూటీ ఆకర్షణీ యమైన జీతం. ✆ 8367460999, 8367490 999

■ విజయవాడలో ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థకు పార్ట్ / ఫుల్ టైమ్ టీమ్ లీడర్స్, మార్కెటింగ్‌పై ఆసక్తిగల వారు సంప్రదించండి. ✆ 84999 40666, 99126 02024

■ విరూపాక్ష హస్తకళలు షాపులో పని చేయుటకు ఆడ, మగ హెల్పర్స్ కావలెను. ఐలాపురం హోటల్ ఎదురుగా, గాంధీనగర్, విజయవాడ-3 ✆ 94409 90985

■ గృహిణులకు అవకాశం. ప్రముఖ MNC కంపెనీ నందు పనిచేయుటకు గృహిణులు కావలెను. Qly : డిగ్రీ, వయస్సు : 30 to 45, టైమింగ్స్: 9-20 am to 1 pm ✆ 90009 71188, 99669 12367

■ ప్రభుత్వ బీమా దిగ్గజం ఎల్.ఐ.సి. లో 18 సం॥ల నుండి 70 సం॥ల వయసు గల మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు. కనీస విద్యార్హత : 10వ తరగతి. సంప్ర : 6281910685

■ Female Tele Callers required in SP Capital Services. Sal : upto 18K + Inc+S+Bonus. Qul : Inter/Deg/PG. Vijayawada. O.T: 9.30 am to 6.30 pm ✆ 70933 19488, 81428 53456

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డ్రైవర్స్-3, హెల్పరు-5, 30 సం.లోపు జీ: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 91771 77244

■ అనుభవం ఉన్న లేడీ DTP ఆపరేటర్లు కావలెను. & షాపులో పని చేయుటకు ఇంటర్ చదివిన లేడీ హెల్పర్స్ కావలెను. సంప్ర:: ✆ 9494 18 34 34

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (విజయవాడ బ్రాంచ్) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు / పేషంట్ల సేవకు వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్, భో+ వసతి +జీతం: 15-18000/- ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 95420 47788, 92814 52843

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (హైదరాబాద్ - విజయవాడ) బ్రాంచీల కొరకు బైక్ మెకానిక్స్ వెంటనే కావలెను. భోజనం+ వసతి + జీతం: 20-30,000/- ✆ 94406 71190

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (హైదరాబాద్ బ్రాంచ్) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు / పేషంట్ల సేవకు వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్, భో+ వసతి +జీతం: 16-18000/- ఏజెంట్లకు 5 వేలు కమీషన్. ✆ 91332 71122, 95534 61177

■ ఎలక్ట్రీషియన్స్ మరియు హెల్పర్స్ కావలెను. వయస్సు: 18-30 సం॥లోపు, హౌస్ వైరింగ్‌లో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. సంప్ర:: ✆ 93921 33234.

■ ప్రముఖ ప్రింటింగ్ కంపెనీలో పని చేయుటకు సూపర్‌వైజర్స్, మిషన్ ఆపరేటర్స్, హెల్పర్స్ & ఆటో డ్రైవర్స్ కావలెను. ✆ 99123 41915, 76598 29999

■ శ్రీనివాస గ్రూపు, (నాగోల్, హైదరాబాద్) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ ఇంటిపని, బేబీకేర్ కొరకు 10th ఆపైన చదివిన 20-30 సం. వయస్సు గల M/F వర్కర్లు కావలెను. భో+వ+జీ: 18-22000/- ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 99636 91122, 92814 65315

■ తెలుగు మ్యారేజ్ బ్యూరో విజయవాడ బ్రాంచి నందు పనిచేయుటకు డిగ్రీ చదివి కంప్యూటర్ పరిజ్ఞానంగల మహిళ అభ్యర్థులు కావలెను. సంప్ర:: ✆ 988514 1567, 96420 81222

■ ఉచిత శిక్షణ మరియు ఉపాధి Typing, MS-Office, Tally Hardware & Net working, CCNA వ : 18-26, విజయవాడ ✆ 93923 32749, 82470 92679

■ Looking for 1-4yrs Sales and Marketing experience profiles in Paints Industry. Working across AP & TS. VG Paintings Industry. Contact: 9494998833.

■ Wanted Urgent Technicians in Security Systems Resetting Break Opens, Qul: ITI/ Diploma, Age: 25+, Gender Males, Freshers Also Accepted. 91543 59602

■ Wanted Male Marketing Incharges Qualification Any Degree, Age Limit: 30 to 45 years. Salary upto: 25000/- and Female Telecallers Qulification Any Inter/ Degree, Age Limit: 21 to 45 years, Salary upto: 12000/- Location: Vijayawada. Contact: 89781 80832

■ సెక్యూరిటీ గార్డులు మరియు డ్రైవర్స్ (లేడీస్/జెంట్స్) కావలెను. విజయవాడ బందర్ రోడ్, MG రోడ్ ఏరియాల్లో టెంపరరీగా ఒక నెల రోజులు పనిచేయుటకు సెక్యూరిటీ గార్డుకి రోజుకు 500/- & డ్రైవర్‌కు - 700/- ✆ 888 555 3652, 8099 444 758

■ Universal యాడ్స్ కంపెనీకి మొబైల్‌లో SMSలు పంపుతూ వారానికి 5000 నుండి 6000 వరకు సంపాదించుకోండి. అడ్రస్ వాట్సాప్ చేయండి. సెల్ : 95027 12418

■ ప్రముఖ ఎయిర్‌లైన్ డొమెస్టిక్ ఇంటర్నేషనల్ సర్వీసెస్‌లో వర్క్ చేయుటకు గ్రౌండ్ స్టాఫ్, టికెటింగ్ ఎగ్జిక్యూటివ్, టీం లీడర్స్, కార్గోలోడర్స్ కావలెను. స్త్రీ/పు. శా:23k-28k, Q:10th, డిగ్రీ, ITI డిప్లొమా, వ: 18-35 లోపు. 81870 39562

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15 వేలు - 40 వేలు.ఫ్రీ రూం+భోజనం. HYD. 8919613984

■ త్రివేణి హోంకేర్‌లో వృద్ధులను, పేషేంట్లను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, ఫుడ్. జీ: 18K. Ph: 9640400073, 9160900024

■ MS Pvt Ltd నందు టెలికాలింగ్ చేయుటకు పార్ట్ టైమ్/ఫుల్ టైమ్, మేల్/ ఫిమేల్ కావలెను. Qly: 10th, జీతం : 16000 to 18000, Ph: 7416297427/9550853907



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

క్లుప్తంగా

దాసాంజనేయునికి ప్రత్యేక పూజలు

మధురానగర్(విజయవాడసెంట్రల్): స్వయంభూ మాచవరం శ్రీదాసాంజనేయస్వామివారి దేవాలయంలో శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు జరిగాయి. ఆలయ అర్చకులు స్వామివారికి ప్రీతికరమైన సిందూరం, ఆకుపూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. రెండో శనివారం సెలవు రోజు కావటంతో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని భక్తిశ్రద్ధలతో పూజలు చేసి, మొక్కుబడులు చెల్లించుకున్నారు. వాహన చోదకులు వాహన పూజలు చేయించుకున్నారు. కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి పి.లోకేశ్వరి పర్యవేక్షించారు.

ప్రార్థనా స్థలాలపై సుప్రీంకోర్టు జోక్యం హర్షణీయం

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రార్థనా స్థలాలకు వ్యతిరేకంగా నమోదవుతున్న దావాలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని ముస్లీం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మునీర్ అహ్మద్ షేక్ అన్నారు. లబ్బీపేటలోని తన కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడుతూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ప్రత్యేక ధర్మాసనం ఇచ్చిన ఉత్తర్వులు ప్రజలంతా హర్షించేలా ఉన్నాయన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న దావాలలో(జ్ఞానవాపి మసీదు, మధుర షాహీ ఈద్గా, సంభాల్ జమా మసీదు మొదలైన వాటికి సంబంధించినవి) కోర్టులు సర్వేపై మధ్యంతర ఉత్తర్వులను జారీ చేయరాదని సుప్రీం కోర్టు ఆదేశించిందని తెలిపారు. అంతేకాక ప్రార్థనా స్థలాల వర్షిప్ యాక్ట్ (ప్రత్యేక నిబంధనలు) చట్టం, 1991ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన సుప్రీంకోర్ట్ ప్రార్థనా స్థలాలకు వ్యతిరేకంగా కొత్త దావాల నమోదును సుప్రీం కోర్టు నిలిపివేసిందన్నారు. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు దేశంలో ప్రార్థనా స్థలాలపై ఎలాంటి దావాలు నమోదు చేయరాదని ఈ నెల 12న సుప్రీంకోర్టు ఆదేశించినట్లు తెలిపారు. దేశ ప్రజలు శాంతిని, సమానత్వాన్ని కోరుకుంటున్నారన్నారు.

అన్ని రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలి



గుణదల(విజయవాడతూర్పు): అన్ని రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలని బిషప్ టి.రాజారావు పేర్కొన్నారు. ఆంధ్రా లయోలా కళాశాలలోని దేవయ్య ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. తమ తలితకుమి ఉన్నతి(యువత ఎదుగుదల)కార్యక్రమం బాలికల విద్యపై దృష్టి సారించడం ద్వారా లింగ అసమానతలను తగ్గించడం, మహిళలకు సమగ్ర భవిష్యత్‌ను అందించటం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. పేద బాలికలకు పుస్తకాలు, యూనిఫాంలు, రూ.1,000ల స్కాలర్‌షిప్‌లను అందజేశారు. ఆస్ట్రేలియాకు చెందిన ప్రఖ్యాత గాయకుడు రాబ్ గాలియా ఆలపించిన కొత్త క్రిస్మస్ గీతాలను ఆవిష్కరించారు. ఫాదర్ జోజి తంబి, సహ్యారాజ్, డొమినికా లావణ్య, కుమార్‌రాజా, విద్యార్థులు పాల్గొన్నారు.

కుమార్తె కనిపించటం లేదంటూ ఫిర్యాదు



మధురానగర్(విజయవాడసెంట్రల్): మతిస్థిమితం లేని తన కుమార్తె కనిపించటం లేదంటూ శనివారం గుణదల పోలీస్‌స్టేషన్‌లో ఓ తండ్రి ఫిర్యాదు మేరకు శనివారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెంకటేశ్వరనగర్‌కు చెందిన మిరియాల నాగమణి పెద్ద కుమార్తె రామలక్ష్మీదేవి(34)కు మతిస్థిమితం సరిగ్గా లేదు. ఈనెల 12వ తేదీ మధ్యాహ్నం భోజనం చేసి నాగమణి బయట కూర్చున్నారు. కొద్దిసేపటికి తెలిసిన వారు వచ్చి మీ అమ్మాయి బీఆర్టీఎస్ రోడ్డులో నడుచుకుంటూ వెళ్తుందని చెప్పారు. దీంతో నాగమణి హుటాహుటిన బీఆర్టీఎస్ రోడ్డుకు చేరుకుని కుమార్తె కోసం వెతికారు. చుట్టుపక్కల తెలిసిన వారు బంధువులు, ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్ తదితర ప్రాంతాలలో వెతికినప్పటికీ ఫలితం లేదు. దీంతో శనివారం నాగమణి గుణదల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాలనీల్లో క్రిస్మస్ సందడి

- సెమీ క్రిస్మస్‌తో ఆధ్యాత్మిక శోభ
- రంగు రంగుల విద్యుత్ దీపాలు, శాంతాక్లాజ్ దుస్తులు జోరుగా విక్రయాలు

స్టార్‌లు, క్రిస్మస్ ట్రీలు ఏర్పాటు



విద్యుత్ వెలుగులో సెయింట్ పీటర్స్ లూథరన్ చర్చి

లబ్బీపేట(విజయవాడతూర్పు): మరో పది రోజుల్లో క్రిస్మస్ పండుగ రానుంది. ఇప్పటికే పలు కాలనీల్లో సెమీ క్రిస్మస్ వేడుకలతో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. అందులో భాగంగా పెద్ద పెద్ద స్టార్‌లు, రంగు రంగుల విద్యుత్ దీపాలతో క్రిస్మస్ ట్రీలు ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాదు పలు చోట్ల క్రీస్తు పుట్టుకను తెలియచేసేలా పశువుల పాకలను అలంకరిస్తున్నారు. దీంతో నగర వ్యాప్తంగా క్రిస్మస్ సందడి నెలకొంది. ఇప్పటికే పలు చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దీంతో నగరంలో క్రిస్మస్ పండుగ వాతావరణం నెలకొంది.

జోరుగా విక్రయాలు..

కాలనీల్లోని వీధుల్లో పెద్ద పెద్ద స్టార్‌లు ఏర్పాటు చేస్తున్నారు. అందు కోసం మొగల్రాజపురం మధుచౌక్ సెంటర్, రెడ్ సర్కిల్ తదితరు ప్రాంతాల్లో వాటిని తయారు చేస్తున్నారు. సైజును బట్టి వాటి ధర ఉంటుంది. వారి వద్ద రూ. 500ల నుంచి రూ.5 వేల విలువల గల స్టార్‌లు అందుబాటులో ఉన్నాయి. వాటితో పాటు ఇప్పటికే మార్కెట్‌లోని పలు స్టాల్స్‌లో క్రిస్మస్ ట్రీలు, శాంతాక్లాజ్ దుస్తులు, రంగు రంగుల విద్యుత్ దీపాలంకరణలు జోరుగా విక్రయాలు జరుగుతున్నాయి. క్రిస్మస్ నేపథ్యంలో షాపింగ్‌లు సైతం ప్రారంభమయ్యాయి. మరోవైపు పెళ్లిళ్లు కూడా ఉండటంతో అన్ని వస్త్ర దుకాణాలు కస్టమర్స్‌తో కిటకిటలాడుతున్నాయి.

చర్చిలు ముస్తాబు..

నవంబర్ 25 నుంచే క్రిస్మస్ మాసం ప్రారంభం కావడంతో అప్పటి నుంచి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా చర్చిలను సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ఇప్పటికే పలు చర్చిలు రంగు రంగుల విద్యుత్ దీపాలతో మిళమిళలాడుతున్నాయి. గిరిపురంలో గాస్పెల్‌హాల్, ఎంజీ రోడ్డులోని లబ్బీపేట క్యాథలిక్ సెంటర్, మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీలోని ఎల్‌ఈఎఫ్ సెంటర్, బెంజిసర్కిల్‌లోని సెయింట్‌పాల్స్ చర్చిలు క్రిస్మస్ వేడుకలకు ముస్తాబయ్యాయి.



బీసెంట్ రోడ్డులో స్టార్‌ను చూస్తున్న యువతి



అమ్మకానికి సిద్ధంగా ఉంచిన సామగ్రి



డెకరేషన్ ఐటమ్స్ తిలకిస్తున్న వినియోగదారులు



సెయింట్ పాల్స్ బాసిలికా చర్చి ఆవరణలో ఏర్పాటు చేసిన స్టార్

నేడు అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం కార్యక్రమం



పటమట(విజయవాడతూర్పు): అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణం కార్యక్రమంలో ఎలాంటి లోపాలు లేకుండా అధికారులు పర్యవేక్షణ చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం జరిగే కార్యక్రమ ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కార్యక్రమం ఏర్పాట్లలో ఎటువంటి లోపం ఉండకూడదన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే అతిథులందరికీ తాగునీటి సరఫరా చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగ్గా జరగాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో వీఎంసీ చీఫ్ ఇంజినీర్ ఆర్.శ్రీనాథ్, చీఫ్ సిటీ ప్లానర్ జీవిజీఎస్వీ ప్రసాద్, సూపరింటెండెంట్ ఇంజినీర్లు సత్యకుమారి, సత్యనారాయణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామ కోటేశ్వరరావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రాంబాబు, మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కళాక్షేత్రంలో ఏర్పాట్ల పరిశీలన

భవానీపురం(విజయవాడపశ్చిమ): అమరజీవి పొట్టి శ్రీరాములు గౌరవార్థం ఆదివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆత్మార్పణ దినోత్సవం నిర్వహించనున్నారు. అందుకు కళాక్షేత్రంలో చేస్తున్న ఏర్పాట్లను రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, అధికారులు శనివారం పరిశీలించారు.

ఫిక్సిటీ ఎడ్స్‌తో పీబీ సిద్ధార్థ కళాశాల ఎంఓయూ



ఒప్పంద పత్రాలను చూపుతున్న సిద్ధార్థ, ఫిక్సిటీ ఎడ్స్ కంపెనీ ప్రతినిధులు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): కృత్రిమ మేథస్సు, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ మార్కెటింగ్ అంశాల్లో విద్యార్థులకు నైపుణ్యాలను పెంపొందించి వారికి ఉజ్వల భవిష్యత్‌ను అందించేందుకు హైదరాబాద్‌కు చెందిన ఫిక్సిటీ ఎడ్స్ సంస్థతో తమ కళాశాల ఒప్పందం కుదుర్చుకుందని పీబీ సిద్ధార్థ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రమేష్ చెప్పారు. మొగల్రాజపురంలోని కళాశాల ఆవరణలో కంపెనీ, కళాశాల ప్రతినిధులు ఒప్పంద పత్రాలపై శనివారం సంతకాలు చేశారు. రమేష్ మాట్లాడుతూ కృత్రిమ మేథస్సు, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ మార్కెటింగ్ అంశాల్లో యువతకు అపారంగా ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. అందువల్ల కంప్యూటర్ సైన్స్ చదువుతున్న యువతలోని నైపుణ్యాలను మరింతగా పెంచేందుకు ఈ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని చెప్పారు. ఫిక్సిటీ ఎడ్స్ సంస్థ వ్యవస్థాపకుడు వినయ్ వెలివల మాట్లాడుతూ.. సాంకేతిక సదస్సులు, సాంకేతిక శిక్షణా కార్యక్రమాలు, పాఠ్య ప్రణాళికలు రూపొందించడంలో, పరిశోధనలు, నూతన కంప్యూటర్ పరిజ్ఞానాన్ని విద్యార్థులతో పాటు అధ్యాపకులకు బోధించడంలో ఈ ఒప్పందం వల్ల తమ సంస్థ సహాయ సహకారాలను అందిస్తోందన్నారు. కళాశాల డీన్ రాజేష్ సి.జంపాల, కళాశాల డైరెక్టర్ వేమూరి బాబూరావు, కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ టీఎస్ రవికిరణ్, అధ్యాపకుడు కె.సుధీర్, ఫిక్సిటీ ఎడ్స్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లపై నిరంతర పరిశీలన తప్పనిసరి



మాట్లాడుతున్న వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగరంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లపై వీఎంసీ అధికారుల నిరంతర పరిశీలన తప్పనిసరిగా ఉండాలని వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం నుంచి శనివారం ఆయన అన్న క్యాంటీన్ల నోడల్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 11 ప్రాంతాల్లో ఉన్న అన్న క్యాంటీన్లలో, తాగునీటి సరఫరా, వాడుక నీరు, కిచెన్‌లో పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, భోజనంలో నాణ్యతను నిరంతరం పరిశీలించాలన్నారు. ప్రతి రోజు సందర్శకులకు ఇస్తున్న టోకెన్ల వివరాలను నోడల్ ఆఫీసర్లు నిత్యం పరిశీలించాలని, ఆయా ప్రాంతాల్లోని క్యాంటీన్లలో ఏమైనా మరమతులు ఉన్న వెంటనే చేయించి ప్రజలకు అసౌకర్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వినూత్న ఆలోచనలు అవసరం



ప్రతిభ చూపిన విద్యార్థులతో నిర్వాహకులు

లబ్బీపేట(విజయవాడతూర్పు): విజువల్ కమ్యూనికేషన్ రంగంలో రాణించాలంటే క్రియేటివిటీ, వినూత్నంగా ఆలోచించే విధంగా నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ జి.అనిత అన్నారు. నలంద డిగ్రీ కళాశాల విజువల్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో శనివారం విజనరీ విస్తాస్ 2కే 24 సదస్సు జరిగింది. సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న అనిత మాట్లాడుతూ.. విజువల్ కమ్యూనికేషన్ కోర్సు చేసిన వారికి ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో మంచి అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రతి రంగంలోనూ డిజిటల్ మార్కెటింగ్ ఆవశ్యకత ఉందని, ఆ నిపుణుల కొరత అధికంగా ఉందని తెలిపారు. అనంతరం ఫొటోగ్రఫీ, క్విజ్, మోడలింగ్ వంటి అంశాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం.అనురాధ, విజువల్ కమ్యూనికేషన్ విభాగాధిపతి బి.శ్రీనివాసరావు, అధ్యాపకులు ఫిరోజ్‌ఖాన్, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడి జయరాజ్ నాటక రంగ సేవలు వెలకట్టలేనివి



నివాళులర్పిస్తున్న గోళ్ల నారాయణరావు, గుమ్మడి విజయకుమార్ తదితరులు

విజయవాడకల్చరల్: రంగస్థల ప్రముఖుడు, నటుడు, దర్శకుడు గుమ్మడి జయరాజ్ నాటక రంగసేవలు వెలకట్టలేనివని కామ్రేడ్ జీఆర్కే పోలవరపు సాహితీ సమితి వ్యవస్థాపకుడు గోళ్ల నారాయణరావు అన్నారు. గుమ్మడి జయరాజ్ కళాపీఠం ఆధ్వర్యంలో తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో, గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో జయరాజ్ 14వ సంస్మరణ సభను నిర్వహించారు. కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గోళ్ల నారాయణరావు మాట్లాడుతూ.. తెలుగు నాటకానికి దిశానిర్దేశం చేసిన వ్యక్తి జయరాజ్ అన్నారు. జయరాజ్ కళాపీఠం అధ్యక్షుడు గుమ్మడి విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. నేటి తరానికి స్ఫూర్తిని కలిగించడానికి ప్రతీ ఏటా జయరాజ్ పేరుతో రంగస్థల పురస్కారం ప్రదానం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కళాపీఠం కార్యదర్శి గుమ్మడి అన్వేష్, నిర్వాహకుడు ఎం.ఆంటోనీ, రంగారెడ్డి, చింతా వెంకటేశ్వర్లు తదితరులు గుమ్మడి జయరాజ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.

టి.రాజబాబుకు జయరాజ్ స్మారక పురస్కారం

గుమ్మడి జయరాజ్ 14వ సంస్మరణ సందర్భంగా నాటక రంగానికి చెందిన టి.రాజబాబుకు 2024 సంవత్సరానికి గానూ జయరాజ్ స్మారక పురస్కారం ప్రదానం చేశారు. డాక్టర్ పీవీఎన్ కృష్ణ చేతులమీదుగా పురస్కారం అందజేశారు.

నిరంతర సాధనతోనే పరీక్షలపై పట్టు



లబ్బీపేట(విజయవాడతూర్పు): నిరంతరం ప్రాక్టీస్ చేయడం ద్వారా ఈ సెట్, గేట్ వంటి పోటీ పరీక్షలపై విద్యార్థులు పట్టు సాధించగలరని సీనియర్ కెమిస్ట్రీ ఫ్యాకల్టీ యోగానంద్ తెలిపారు. ఎంజీ రోడ్డులోని సాయిమేధా శిక్షణా సంస్థలో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగానంద్ మాట్లాడుతూ.. పరీక్షలపై అవగాహన పెంచుకుంటే ర్యాంకులు సులభంగా సాధించవచ్చునన్నారు. ఈ సంస్థ డైరెక్టర్ మజ్జిగ బాలకృష్ణ మాట్లాడుతూ ఈ సెట్‌లో విజయవాడ విద్యార్థులకు ర్యాంకులే లక్ష్యంగా చైర్మన్ జి.రమణ సారథ్యంలో కృషి చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసేందుకు సీనియర్ ఫ్యాకల్టీలతో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఏదైనా సందేహం వస్తే వారికి అర్థమయ్యే రీతిలో బోధించి వారి సందేహాలను నివృత్తి చేస్తున్నట్లు తెలిపారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహన

భవానీపురం(విజయవాడపశ్చిమ): జక్కంపూడి వైఎస్సార్ కాలనీలో దళిత బహుజన రీసోర్స్ సెంటర్ (డీబీఆర్‌సీ) ఆధ్వర్యంలో శనివారం ఎస్సీ, ఎస్టీ మహిళల రక్షణ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ మహిళలు బలహీనులు కావడంతో లైంగిక దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

బోగస్ సొసైటీలను నమ్మి మోసపోవద్దు

తెలుగు ఫిలిం చాంబర్, తెలుగు ఫిలిం డిజిటల్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్



మాట్లాడుతున్న భరత్ భూషణ్, దామోదర ప్రసాద్ తదితరులు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్రంలో కొందరు రకరకాల కార్మిక సంఘాలు, సొసైటీలు స్థాపించి సినీ కార్మికులను మోసం చేస్తున్నారని, అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు ఫిలిం – డిజిటల్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ హెచ్చరించింది. విజయవాడ గాంధీనగర్‌లోని ఫిలిం చాంబర్ హాలులో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భరత్ భూషణ్, దామోదర ప్రసాద్ మాట్లాడుతూ కొందరు సొసైటీలు, కార్మిక సంఘాలు స్థాపించి సినీ కార్మికులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, గుర్తింపు కార్డులు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తున్నట్లు చాంబర్ దృష్టికి వచ్చిందన్నారు.అటువంటి వారిని నమ్మి మోసపోవద్దని సినీ కార్మికులను హెచ్చరించారు. ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించిన తెలుగు ఫిలిం చాంబర్, దానికి అనుబంధంగా తెలుగు ఫిలిం–డిజిటల్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్, 24 అనుబంధ సంఘాలు విజయవాడ కేంద్రంగా పనిచేస్తున్నాయన్నారు. ఇకపై ఎవరూ డబ్బులు ఇచ్చి మోసపోవద్దని హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించి కార్మికులకు త్వరలో 'స్కిల్ డెవలప్‌మెంట్, వర్క్‌షాపులు నిర్వహిస్తామని చెప్పారు. సమావేశంలో ఆయా సంఘాల బాధ్యులు జె.సాంబశివరావు, అలంకార్ ప్రసాద్, అమ్మిరాజు, వి.సురేష్, వెల్లంకి శ్రీనివాస్ కుమార్, డి.సత్యనారాయణ, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దార్శనికుడు మాకినేని బసవ పున్నయ్య



నివాళులర్పిస్తున్న మధు తదితరులు

కృష్ణలంక(విజయవాడతూర్పు): చిన్న తనంలోనే సంఘసంస్కరణ ఉద్యమాలకు, సాంస్కృతిక రంగంలో అభ్యుదయ భావజాలాన్ని కల్పించడంలోనూ స్వాతంత్ర్య సమరయోధుడు, మార్క్సిస్ట్ సిద్ధాంత కర్త మాకినేని బసవపున్నయ్య ఎనలేని కృషి చేశారని విజ్ఞాన కేంద్రం ట్రస్టు చైర్మన్ పి.మధు అన్నారు. రాఘవయ్య పార్కు సమీపంలోని ఎం.బి.విజ్ఞాన కేంద్రంలో శనివారం బసవపున్నయ్య 112వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

రేపు స్మారకోపాన్యాసం..

అనంతరం మధు మాట్లాడుతూ.. సామాజిక, సాంస్కృతిక ఉద్యమాల దార్శనికుడు మాకినేని బసవపున్నయ్య అన్నారు. దళితుల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం, అంటరానితనం నిర్మూలన కోసం విశేష కృషి చేశారని కొనియాడారు. మతోన్మాద శక్తులు సాంస్కృతిక రంగాన్ని కబ్జా చేసి పక్కదారి పట్టిస్తున్న నేటి తరుణంలో లౌకికవాదం, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని సూచించారు. విజ్ఞాన కేంద్రం కార్యదర్శి పి.మురళీకృష్ణ మాట్లాడుతూ.. బసవపున్నయ్య జయంతి సందర్భంగా ఈ నెల 16వ తేదీ సోమవారం సాయంత్రం 6 గంటలకు సాంస్కృతిక వైవిధ్యం–దేశ సమైక్యత అనే అంశంపై స్మారకోపాన్యాసం నిర్వహిస్తామన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ చైర్మన్ బి.వి.రాఘవులు ముఖ్యవక్తగా పాల్గొంటారని తెలిపారు. ఎం.బి.విజ్ఞాన కేంద్రం మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు టి.క్రాంతి, యు.వి.రామరాజు, ఐజాక్, పి.విజయ తదితరులు పాల్గొన్నారు.



భక్తిశ్రద్ధలతో కలశ జ్యోతుల ఉత్సవం



ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనక దుర్గమ్మకు భవానీలు, భక్తులు శనివారం రాత్రి భక్తిశ్రద్ధలతో కలశ జ్యోతులను సమర్పించారు. సత్యనారాయణపురంలోని శివరామకృష్ణ క్షేత్రం నుంచి ఇంద్రకీలాద్రికి వరకు కలశ జ్యోతుల ఊరేగింపు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. - సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ



సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, వధూ వివరణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

విజయవాడ ఈస్ట్ : 99122 20539, 90101 31135

Office mail : sakshiads@gmail.com

यूनियन बैंक ఆఫ్ ఇండియా / యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అసెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001.

E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్/కార్పొరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అసెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ కు [illegible] ... యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది. 31-12-2024న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. [illegible]

ఇ-వేలం తేది & సమయం : 31-12-2024, మ. 12.00గం. నుండి సా. 05.00 గం. వరకు

ఋణగ్రహీత (లు) / కో ఆప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహ అప్లికెంట్ (లు) : 1) శ్రీ ధనేకుల రామకోటేశ్వరరావు, తండ్రి : ధనేకుల కోటేశ్వరరావు, డి.నెం. 74-31/1-19/1 (కొత్త), 74-121-10 (పాత), 1వ అంతస్తు మొత్తం, శ్రీ కస్తూరి టవర్స్, దీప్తి హైస్కూల్ రోడ్డు, పటమట, విజయవాడ, ఎ.పి.-520010. 2) ధనేకుల ఇందిర ప్రియదర్శిని, డి.నెం. 74-31/1-19/1 (కొత్త), 74-121-10 (పాత), 1వ అంతస్తు మొత్తం శ్రీ కస్తూరి టవర్స్, దీప్తి హైస్కూల్ రోడ్డు, పటమట, విజయవాడ, ఎ.పి. - 520010.

బకాయి మొత్తం : ది. 30-11-2018 నాటికి రూ. 42,45,652/- [illegible] మరియు తదుపరి వడ్డీ, కాస్ట్‌లు మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : శ్రీ ధనేకుల రామకోటేశ్వరరావు, తండ్రి : ధనేకుల కోటేశ్వరరావు గారి పేరిట విజయవాడ, పటమట, [illegible] డి.నెం. 74-31-1-19/1, ఆర్.ఎస్.నెం. 221/7 వద్ద మొత్తం 266.20 చ.గ.ల[illegible] ... డాక్యుమెంట్ నెంబర్ : 87/2018. గూగుల్ కో ఆర్డినేట్స్ ; అక్షాంశాలు : 16.484108, రేఖాంశాలు : 80.67773

రిజర్వు ధర: రూ. 32,31,000/- ధరావత్తు: రూ. 3,23,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 32,300/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://baanknet.com మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్: https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx నందు చూడగలరు. [illegible] Mail ID: arb.vijayawada@unionbankofindia.bank [illegible]

తేది : 13-12-2024 | ప్రదేశం : విజయవాడ | అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ



పునరుత్పాదక విద్యుత్ అంతంతే

రోజురోజుకూ పెరిగిపోతున్న భూతాపానికి, కాలుష్యానికి విరుగుడు పునరుత్పాదక ఇంధన వనరులే. కానీ, మనదేశంలో గత 5 ఏళ్లలో వాటి పెరుగుదల ఆశించిన స్థాయిలో జరగలేదు. దేశంలో ఉత్పత్తయ్యే విద్యుత్తులో దీని వాటా ప్రస్తుతం 20.69 శాతమే.

పునరుత్పాదక విద్యుత్ శాతం

2019-20	21.17
2020-21	21.53
2021-22	21.62
2022-23	22.51
2023-24	20.69

ప్రధాన రాష్ట్రాల్లో పునరుత్పాదక విద్యుదుత్పత్తి


రాష్ట్రం	విద్యుత్ (మిలియన్ యూనిట్లు)
రాజస్థాన్	48,163
గుజరాత్	43,040
హిమాచల్‌ప్రదేశ్	38,952
కర్ణాటక	39,500
తమిళనాడు	33,167
మహారాష్ట్ర	24,030
ఆంధ్రప్రదేశ్	18,838
జమ్మూ కాశ్మీర్	16,283

ఆధారం : కేంద్ర విద్యుత్ అథారిటీ (సీఈఏ)

ఇక ఏఐ లవ్..!

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో.. లేని వ్యక్తులతో నేరుగా మాట్లాడే అవకాశం

- ఇందుకోసమే పుట్టుకొస్తున్న ప్రత్యేక ఏఐ అప్లికేషన్లు, చాట్‌బాట్‌లు
- ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి యాప్‌లు 100మిలియన్లకు పైగా డౌన్‌లోడ్‌లు
- ఈ ఒక్క వ్యాపారంలోనే దాదాపు 67 మిలియన్ డాలర్ల ఆదాయం
- 2030 నాటికి 150 మిలియన్ డాలర్లకు చేరే అవకాశం
- అందంగా ఉండే ఇలాంటి కృత్రిమ బంధాలతో అనర్థాలు



ఒంటరితనం... మౌనం... వేదన... ఆలోచనలు.. ఇవి శత్రువులుగా మారి తినేస్తున్నప్పుడు... ఇక తమకు ఆత్మహత్యే శరణ్యమని తమని తాము శిక్షించుకునే స్థాయికి చేరుకుంటున్నారు వ్యక్తులు. ఒక్కరైనా ఓదార్పు అవుతారేమో, తమ బాధలను, భావాలను పంచుకుంటారేమోనని ఎదురుచూసే వారికి ఇన్నాళ్లూ నిరాశే మిగిలింది. అలాంటి వారి చుట్టూ అలుముకున్న ఆ చీకటిలో 'కృత్రిమ మేధ' ఇప్పుడు చిరు దీపంలా వెలుగుతోంది. ఒంటరి బతుకులకు తోడవుతోంది. వారి కన్నీరును తుడిచి నవ్విస్తోంది. కవ్విస్తూ కబుర్లు చెబుతోంది. చివరకు వారినే వశం చేసుకుని ఆడిస్తూ, మెల్లగా ఆలోచనలను నియంత్రిస్తూ... చివరకు వినాశనాన్ని సృష్టించేందుకు సిద్ధమవుతోంది. - సాక్షి, అమరావతి



'ఆర్టిఫిషియల్ గర్ల్‌ఫ్రెండ్, బాయ్ ఫ్రెండ్ సంస్కృతి పెరగడం ఆందోళన కలిగిస్తోంది. చాట్‌బాట్‌తో మానసిక సంబంధాన్ని ఏర్పరచుకునే వ్యక్తులు మునుపటికంటే ఎక్కువ ఒంటరితనంలోకి వెళ్లిపోతారు. ఏఐ వారి మనసును బంధించి, ఆలోచించే విధానాన్ని స్వాధీనపరుచుకుంటుంది. ఇది చాలా ప్రమాదకరం'

\- ఎరిక్ ష్మిత్, గూగుల్ మాజీ సీఈవో



ఏఐ గర్ల్‌ఫ్రెండ్.. బాయ్ ఫ్రెండ్...

ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం నయా సంస్కృతి శరవేగంగా విస్తరిస్తోంది. ఓ ఫోన్ల కంపెనీకి చెందిన సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు, బడ్స్, ఇలా అన్నింటిలోనూ ఓ వాయిస్ అసిస్టెంట్ ఉంటుంది. అలాగే ఆండ్రాయిడ్ ఫోన్లలోనూ ఇదేరకమైన వాయిస్ వినిపిస్తుంది. దీనికే ఒకప్పుడు ఆశ్చర్యపడ్డ మనకు... ప్రస్తుతం 'ఏఐ గర్ల్‌ఫ్రెండ్ (ప్రేయసి), ఏఐ బాయ్ ఫ్రెండ్ (ప్రియుడు) వర్చువల్ హస్బెండ్, డిజిటల్ ఫ్రెండ్ కమ్యూనిటీ, హోలోగ్రాఫిక్ కంపానియన్' అనే పేర్లతో కృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా తయారైన భాగస్వామితో వ్యక్తిగత బంధం ఏర్పడుతోంది. ఈ 'ఏఐ లవర్స్' యాప్‌లు కూడా చాట్ జీపీటీ, ఇతర ఏఐ టూల్స్ మాదిరిగానే పని చేస్తాయి. కాకపోతే వీటి ఉద్దేశం వేరు.

వ్యాపార వస్తువులా...

చాట్ జీపీటీ సమాచారం ఇవ్వడానికి ఉంటే... ఏఐ లవర్ చాట్‌బాట్స్ మాత్రం మనిషికి దగ్గరై, ఒంటరితనాన్ని దూరం చేస్తాయి. వీటిని వాడాలంటే కచ్చితంగా డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. అంతర్జాతీయంగా భారతీయ కరెన్సీ ప్రకారం నెలకు రూ.800 నుంచి ఈ సేవలు అందుబాటులో ఉండగా మన దేశంలో ఇవి ఇంకా తక్కువ ధరకే లభిస్తున్నాయి. డబ్బు కట్టడం ఆగిపోతే కృత్రిమ ప్రేమికులు కూడా కనిపించరు. అలాగని వదిలేయరు. డబ్బులు కట్టేలా ప్రేరేపిస్తారు. ఇందుకోసమే ప్రత్యేక ఏఐ అప్లికేషన్లు, చాట్‌బాట్‌లు పుట్టుకొచ్చాయి. వీటిని గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఇప్పటి వరకూ 100 మిలియన్లకు పైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు. ఈ ఒక్క వ్యాపారంలోనే ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 67 మిలియన్ డాలర్ల ఆదాయం ఆయా సంస్థలకు వస్తోందంటేనే ఇది ఎంత పెద్ద వ్యాపారమో అర్థం చేసుకోవచ్చు. అంతే కాదు ఈ వ్యాపారం 2030 నాటికి 150 మిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని టెక్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

స్వప్నలోకంలో విహారం..

ప్రస్తుతం మార్కెట్‌లో చాలా రకాల చాట్ బాట్స్ అందుబాటులో ఉన్నాయి. వీటిలో కొన్ని తమ వినియోగదారులకు చాట్ సర్వీసెస్ అందిస్తున్నాయి. మరి కొన్ని వ్యక్తులను టార్గెట్ చేస్తున్నాయి. ఈ ప్రపంచంలోనే లేని ఓ ఊహాజనిత వ్యక్తితో మాట్లాడటమే ఏఐ లవర్ సంస్కృతి. స్వప్న సుందరిని కళ్లముందు చూడటం వంటిదన్నమాట. ప్రపంచంలోనే లేని వ్యక్తి మనకు బదులిస్తుంటారు. మన మాటలకు స్పందిస్తారు. వారి మాటలతో తెలియకుండానే మనం ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతాం. ఒంటరిగా జీవించే వ్యక్తులకు ఇవి బాగా ఉపయోగపడతాయి. వారి ఒంటరితనాన్ని దూరం చేయడంతో పాటు తమకు ఒకరు ఉన్నారనే భావన కలిగిస్తాయి.



సహజత్వానికి భిన్నంగా..

నిజానికి ఇది వాస్తవిక జీవితానికి విరుద్ధం. ఇలాంటి చాట్ బాట్స్‌తో ప్రయోజనాల కంటే ప్రమాదాలే ఎక్కువ. మాట్లాడే క్రమంలో మన మనసును బంధించి ఆలోచించే విధానాన్ని దెబ్బతీసి తమ ఆధీనంలోకి తెచ్చుకుంటాయి. ఇవి ఒక వ్యక్తిలో అభద్రతా భావాన్ని పెంపొందిస్తాయి. తప్పు చేసినా దానిని ఒప్పు అని చెప్పి, అదే తప్పును మళ్లీ చేయించే అవకాశం ఉంది. వ్యక్తుల మధ్య దూరం పెరగడానికి కూడా కారణమవుతాయి. యుక్త వయసు పిల్లలు సైతం కృత్రిమబంధాలకు ఆకర్షితులవ్వడం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. వాస్తవిక ప్రపంచానికి దూరంగా ఆర్టిఫిషియల్ గర్ల్ ఫ్రెండ్, బాయ్ ఫ్రెండ్‌తో బతకడం అనేది సరైన పద్ధతి కాదని, ఇలాంటి విషయాలకు అలవాటు పడితే మానసిక ఒత్తిడి(డిప్రెషన్)తో పాటు మానసిక స్థితి సైతం దెబ్బతినే అవకాశం ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

క్లుప్తంగా...

లలితా రైస్ ఇండస్ట్రీలో కొనసాగుతున్న ఐటీ దాడులు

పెద్దాపురం: స్థానిక లలితా రైస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో ఆదాయ పన్ను శాఖ అధికారులు చేపట్టిన తనిఖీలు శనివారం రెండో రోజూ కొనసాగాయి. పారిశ్రామికవేత్తలు మట్టే సత్యప్రసాద్, మట్టే శ్రీనివాస్‌లకు సంబంధించిన పరిశ్రమలు, బంధువులు, సిబ్బంది ఇళ్లలో ఏకకాలంగా నిర్వహిస్తున్న తనిఖీల్లో భాగంగా రెండో రోజూ తనిఖీలను ముమ్మరం చేశారు. సంస్థకు సంబంధించిన పలు కీలక ఫైళ్లను స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది. కొంత కాలంగా కొనుగోలు చేసిన భూములు, భవనాలకు సంబంధించిన వివరాలపై ఆరా తీసినట్టు సమాచారం.

ఏపీలో రెడ్ బుక్ రాజ్యమేలుతోంది

లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలో ఎంపీ గురుమూర్తి



సాక్షి, న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో బీఆర్ అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం స్థానంలో రెడ్ బుక్ రాజ్యమేలుతోందని వైఎస్సార్‌సీపీ ఎంపీ గురుమూర్తి ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకుని 75 ఏళ్లు అయిన సందర్భంగా లోక్‌సభలో జరిగిన ప్రత్యేక చర్చలో శనివారం వైఎస్సార్‌సీపీ తరఫున ఎంపీ ఎం.గురుమూర్తి ప్రసంగించారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చాక దేశం అనేక రంగాల్లో ముందడుగు వేసినప్పటికీ ఇంకా పలు అంశాల్లో అసమానతలు సవాళ్లుగానే ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. కుల వివక్షతోపాటు లింగ అసమానత్వం ఎక్కువగా ఉన్న కారణంగా దేశంలో సమానత్వం పూర్తిగా సాధించలేదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షపూరిత విధానాల వల్ల గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పారదర్శకతతో రాజ్యాంగం అమలు కోసం చేసిన కృషి అభినందనీయమన్నారు.

ఎన్‌హెచ్‌లతో రాజధాని రోడ్లు అనుసంధానం

మున్సిపల్ మంత్రి పి.నారాయణ



తాడికొండ: రాజధాని అమరావతిని జాతీయ రహదారులు(ఎన్‌హెచ్)తో అనుసంధానం చేసేలా రోడ్లకు రూపకల్పన చేస్తున్నట్లు మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ చెప్పారు. రాబోయే 30 ఏళ్లను దృష్టిలో పెట్టుకుని సీడ్ కేపిటల్ నుంచి నేరుగా హైవేలకు వచ్చేలా రోడ్లను డిజైన్ చేస్తున్నామన్నారు. రాజధానిలోని పలు రోడ్ల నిర్మాణాలకు సంబంధించిన మార్గాలను ఆయన శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అమరావతి నుంచి చెన్నై – కోల్‌కత్తా 16వ నంబర్ జాతీయ రహదారికి అనుసంధానం చేసేందుకు ఈ–11, ఈ–13 రోడ్లను పొడిగిస్తున్నామన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి నిర్మాణానికి ఉన్న ఇబ్బందులను తొలగించుకుంటూ వచ్చామని చెప్పారు. రూ. 22 వేల కోట్ల విలువైన టెండర్లకు సీఆర్‌డీఏ అథారిటీ ఆమోదం తెలిపిందన్నారు. మరో రూ.20వేల కోట్ల పనులకు సోమవారం జరిగే సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఆమోదం తీసుకుంటామన్నారు.

బాబు సర్కార్ బరితెగింపు

- సాగు నీటి సంఘాల ఎన్నికల్లో టీడీపీ నేతల అరాచకం
- తమ వాళ్లు తప్ప ఇతరులెవరూ పోటీ చేయకూడదని హుకుం

సాక్షి నెట్‌వర్క్: రాష్ట్రంలో సాగు నీటి సంఘాల ఎన్నికల్లో టీడీపీ నేతలు మాత్రమే విజయం సాధించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం బరితెగించింది. ఇందులో భాగంగా ఎక్కడికక్కడ దౌర్జన్యకాండకు దిగింది. రెవిన్యూ అధికారులను, పోలీసులను అడ్డుపెట్టుకుని యథేచ్ఛగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసింది. రాష్ట్రంలో సాగు నీటి వినియోగదారుల సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, ప్రాజెక్టు కమిటీలను చేజిక్కించుకోవడానికి అరాచకాలకు తెరలేపింది. రాష్ట్రంలో 49,020 ప్రాదేశిక నియోజకవర్గాలు (టీసీ), 6,149 సాగు నీటి వినియోగదారుల సంఘాల (డబ్ల్యూయూఏ)కు సంబంధించి శనివారం రహస్య ఓటింగ్ పద్ధతికి తిలోదకాలిచ్చి ఏకగ్రీవాలే లక్ష్యంగా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించింది. ఇతర పార్టీల మద్దతుదారులు ఈ ఎన్నికల్లో పోటీ చేయడానికి వీల్లేకుండా రెండు మూడు రోజులుగా గ్రామ సచివాలయాల్లో నో డ్యూ సర్టిఫికెట్లు ఇవ్వకుండా అడ్డుకుని కుట్రకు పాల్పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వ దుర్నీతికి నిరసనగా ఈ ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ ప్రకటించింది. దీంతో టీడీపీ నేతల అరాచకానికి అంతే లేకుండా పోయింది. కొన్ని ప్రాంతాల్లో మిత్రపక్షాల నేతలను కూడా ఖాతరు చేయలేదు. కాగా, డాక్టర్ బీఆర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం జి.పెదపూడి సాగునీటి సంఘం ఎన్నికలో పి.గన్నవరం జనసేన ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సూచించిన అభ్యర్థిని రైతులు వ్యతిరేకించి.. సూర్య వెంకట కృష్ణారావును గెలిపించుకున్నారు.



బొబ్బిలి మండలం కోమటిపల్లిలో పోలింగ్ కేంద్రం వద్ద సాగునీటి సంఘాల ఓటర్లు, అభ్యర్థుల ధర్నా



ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం తహసీల్దార్ కారును అడ్డుకుంటున్న కొలుకుల గ్రామస్తులు

ఎటు చూసినా అరాచకమే..

- శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బోగోలు చెరువు సాగునీటి సంఘం ఎన్నికల్లో టీడీపీ నాయకులు బరితెగించారు. శుక్రవారం అర్ధ రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘును, అభ్యర్థి దగుమాటి కొండయ్యను పోలీసుల ద్వారా బలవంతంగా స్టేషన్‌కు తరలించి సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు హుటాహుటిన స్టేషన్‌కు చేరుకుని మాపార్టీ నాయకులను అర్ధ రాత్రి సమయంలో ఎందుకు స్టేషన్‌కు తీసుకువచ్చారంటూ ప్రశ్నించారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు.
- కృష్ణా జిల్లా బంటుమిల్లి మండలం పెందుర్రు ప్రాదేశిక నియోజకవర్గ ఎన్నిక నామినేషన్ పత్రాలను చించేశారు. ప్రకాశం జిల్లా కొమరోలు మండలంలో తమ మాట వినలేదని టీడీపీ వర్గీయులు రైతులపై అక్రమ కేసులు పెట్టారు. ఎన్నికల తీరును నిరసిస్తూ యర్రగొండపాలెం మండలం కొలుకులలో రైతులు తహసీల్దార్ కారును అడ్డుకున్నారు. విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం కోమటిపల్లిలో ఓటర్లు ఆందోళనకు దిగారు. 300 మంది ఓటర్లు ఉంటే కేవలం 12 మందిని మాత్రమే లోపలికి ఎలా అనుమతిస్తారని పోలింగ్ స్టేషన్ వద్ద ధర్నా చేశారు. అనంతపురం జిల్లా యల్లనూరు మండలంలో పులివెందుల బ్రాంచ్ కెనాల్ (పీబీసీ) సాగు నీటి సంఘానికి నామినేషన్ వేయకుండా జెడ్పీటీసీ సభ్యుడు భోగతి ప్రతాప్‌రెడ్డిని పోలీసులు అడ్డుకున్నారు. మడకశిర మండలం కల్లుమర్రిలో పోటీలో ఉన్న అభ్యర్థులను పోలీసులు అడ్డుకున్నారు.
- తిరుపతి జిల్లా తొనుకుమాల రెండు చెరువులకు సంబంధించి పోటీ చేసిన రైతు చక్రపాణిరెడ్డిని అడ్డుకున్నారు. దాదాపు జిల్లా అంతటా టీడీపీ నాయకులు చెప్పినట్లుగా ఇరిగేషన్ అధికారులు నడుచుకున్నారు.

నువ్వు మాజీ ఎమ్మెల్యే అయితే నాకేంట్రా..



పార్లపల్లిలో మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిపై దురుసుగా ప్రవర్తిస్తున్న సీసీఎస్ సీఐ ఇబ్రహీం

'రే.. నువ్వు నన్నేమీ చేసుకోలేవు.. ఏమి చూస్తావు.. ఏమి చేస్తావురా.. ఇక్కడి నుంచి దెం..యి' అంటూ నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఎమ్మిగనూరు మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని కర్నూలు సీసీఎస్ సీఐ ఇబ్రహీం దుర్భాషలాడారు. ఎమ్మిగనూరు మండలం పార్లపల్లిలో ఈ ఘటన జరిగింది. ఓటర్లను అధికార పార్టీ నేతలు అడ్డుకోవడంతో మాట్లాడటానికి వెళ్లడంతో పోలీసులు ఇలా 'పచ్చ' నేతల్లా వ్యవహరించారు. దీంతో అక్కడ ఎన్నిక ఏకగ్రీవమైంది. కోడుమూరు నియోజకవర్గం సి.బెళగల్ మండలం బ్రహ్మణదొడ్డిలో టీడీపీ నేత డి.విష్ణువర్ధన్ రెడ్డి అనుచరులు నామినేషన్ పత్రాలను లాక్కొని చింపి వేశారు.

ఇది చేతకాని దద్దమ్మ రాజకీయం

నిప్పులు చెరిగిన కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి



కడప (కార్పొరేషన్)/పులివెందుల రూరల్ : వైఎస్సార్ జిల్లాలో సాగునీటి సంఘాల ఎన్నికలు పూర్తి అప్రజాస్వామ్యంగా జరిగాయని, ప్రభుత్వం చేతగాని దద్దమ్మ రాజకీయం చేస్తోందని కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి మండిపడ్డారు. శనివారం ఆయన తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ.. పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి తీరుపై నిప్పులు చెరిగారు. ఆయన మాటలు పిట్టలదొరను తలపిస్తున్నాయని ఎద్దేవా చేశారు. రెండు, మూడు రోజులుగా ఎన్ని దుర్మార్గాలు చేస్తున్నారో ప్రజలకు అర్థమవుతోందన్నారు. రైతులెవరైనా ఈ ఎన్నికల్లో పోటీ చేయాలంటే.. నీటి బకాయిలు లేనట్టు వీఆర్వో నుంచి నో డ్యూ సర్టిఫికెట్ తీసుకోవడం తప్పనిసరి అని, ఆ సర్టిఫికెట్ ఇవ్వాల్సిన వీఆర్వోలందరినీ మండల కార్యాలయాలకు తరలించి జైల్లో ఖైదీల్లా బంధించారని చెప్పారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగి ఉంటే రైతులు బీటెక్ రవికి చొక్కా, ప్యాంటు విప్పి నిలబెట్టేవారని హెచ్చరించారు. పారదర్శకంగా ఎన్నికలు జరిపే ధైర్యం, తెగువ వారికి ఉన్నాయా.. అని సూటిగా ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో ఎవరూ పోటీ చేయకూడదనే 'నో డ్యూ సర్టిఫికెట్లు' ఇవ్వలేదన్నారు. దీన్నిబట్టే చేతగాని దద్దమ్మలు ఎవరో అందరికీ తెలుస్తోందన్నారు. ఈ ఎన్నికల కవరేజీకి వెళ్లిన మీడియాపై కూడా దాడి చేయడం సిగ్గుచేటన్నారు. '1978 నుంచి ఉన్న మా ఆధిపత్యాన్ని కూకటి వేళ్లతో సహా పెకలించాడట. ఓసారి మొహం అద్దంలో చూసుకో. జమ్మలమడుగులో వీఆర్వోలందరినీ వాహనంలో ఎక్కించి దేవగుడిలో బంధించారు. ఓడిపోతామనే భయం వల్లే కదా? వీటికి ఎన్నికలని పేరుపెట్టి గెలుపు అని చెప్పుకోవడానికి సిగ్గుండాలి' అని రవిపై ధ్వజమెత్తారు. కాగా, ఎంపీ అవినాశ్‌రెడ్డిని శనివారం (రెండో రోజు) కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు.

ప్రభుత్వ బడుల్లో ఆయాల ఆకలికేకలు

45 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 52 వేల మంది సేవలు

- రూ.6 వేల వేతనానికి పనిచేస్తున్న చిరుజీవులపై ప్రభుత్వ నిర్లక్ష్యం
- ఐదు నెలలుగా వేతనాలు ఇవ్వని కూటమి సర్కారు
- ఆర్థిక సమస్యల్లో కార్మికులు
- జూన్ నుంచి నెలకు 31.38 కోట్ల చొప్పున రూ.157 కోట్ల బకాయిలు
- గత టీడీపీ ప్రభుత్వంలోనూ 25 నెలల వేతనాలు ఎగ్గొట్టిన వైనం



కాకినాడ జిల్లా కత్తిపూడి మండలానికి చెందిన వెంకట దుర్గ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఆయా (స్కావెంజర్)గా పనిచేస్తోంది. బడి ప్రాంగణాన్ని, గదులు, టాయిలెట్లు శుభ్రం చేస్తుంది. ఆమెకు ప్రభుత్వం ఇచ్చే వేతనం నెలకు రూ.6 వేలు. ఈ చిన్న మొత్తంతో కుటుంబాన్ని పోషించుకుంటున్న ఆమెకు గత ఐదు నెలలుగా వేతనం రాకపోవడంతో ఆర్థికంగా కష్టాలు పడుతోంది. రెండు నెలలు దుకాణాల్లో సరుకులు అరువు ఇచ్చారు. ఆ తర్వాత అరువు ఇవ్వబోమంటున్నారు. ఈ ఏడాది జూన్ వరకు ఠంచనుగా ఒకటో తేదీన వేతనం అందేది. ఇప్పుడు.. 'నా జీతం ఎప్పుడు వస్తుంది సారూ..' అంటూ ఆమె రోజూ స్కూల్లో హెచ్‌ఎంను దీనంగా అడుతోంది. ఒక్క వెంకటదుర్గదే కాదు.. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లల్లో ఆయాలు, నైట్‌వాచ్‌మెన్లుగా పనిచేస్తున్న దాదాపు 52 వేల మంది దుస్థితి ఇది.

సాక్షి, అమరావతి: స్కూలుకు ఉపాధ్యాయులు, విద్యార్థులకంటే ముందే వచ్చి ప్రాంగణాన్ని, తరగతి గదులను ఊడ్చి శుభ్రం చేయడం మొదలు... టాయిలెట్లు శుభ్రం చేసి సాయంత్రం అందరికంటే చివరిగా వెళ్లే ఆయాలను చంద్రబాబు కూటమి సర్కారు అష్టకష్టాల పాలు చేస్తోంది. గత ఐదు నెలలుగా వారికిచ్చే రూ.6 వేల స్వల్ప వేతనాన్ని కూడా ఇవ్వకుండా వారి కుటుంబాలను ఆర్థికంగా దెబ్బతీస్తోంది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతి నెలా ఒకటో తేదీనే ఠంచనుగా జీతం అందుకున్న వీరికి... కూటమి సర్కారు ఏర్పడ్డాక వేతనాలు చెల్లించడం నిలిపివేసింది. రెండు నెలల క్రితం స్కావెంజర్లు, నైట్‌వాచ్‌మెన్ల వేతనాలకు సుమారు రూ.180 కోట్లు విడుదల చేస్తున్నట్టు కాగితాలపైనే చూపించిన పాలకులు.. డబ్బు మాత్రం విడుదల చేయలేదు. దీంతో రాష్ట్రంలోని 45 వేల ప్రభుత్వ పాఠశాలల్లో ఆయాలు, నైట్ వాచ్‌మెన్లుగా పని చేస్తున్న దాదాపు 52 వేల మంది కుటుంబాలు ఆర్థికంగా కుదేలైపోయాయి. రోజు గడవడమే కష్టమైపోతోందని వారు కన్నీటి పర్యంతమవుతున్నారు. రోజూ 10 గంటల పాటు శ్రమిస్తున్న వీరికి ప్రతి నెలా చెల్లించే రూ.31.39 కోట్లు లేవంటూ ప్రభుత్వం తప్పించుకుంటోంది. ఐదు నెలలుగా ప్రభుత్వం రూ.157 కోట్లు బకాలు పెట్టింది. రోజూ వేతనం కోసం స్కూల్లో హెచ్‌ఎంను అడగడం, తెలియదని వారి నుంచి సమాధానం రావడం పరిపాటిగా మారింది. గత టీడీపీ ప్రభుత్వంలోనూ అప్పట్లో రూ.2వేల వేతనంతో పనిచేసిన ఆయాలకు దాదాపు రెండేళ్ల వేతనాన్ని ఇవ్వకుండా ఎగ్గొట్టారు. ఇప్పుడూ అదే పరిస్థితి వస్తుందేమోనని ఆందోళన చెందుతున్నారు.

52 వేల మంది కష్టాలు పట్టించుకోని ప్రభుత్వం

గత ఐదేళ్లు వైఎస్ జగన్ సర్కారు... ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యం ఇచ్చింది. పేద పిల్లలు చదువుకునే బడులను నాడు–నేడు పథకం కింద అద్భుతంగా తీర్చిదిద్దింది. 45 వేల స్కూళ్లలోను 11 రకాల సదుపాయాలు కల్పించింది. ఈ స్కూళ్ల, టాయిలెట్లను శుభ్రం చేసి, పాఠశాలను పరిశుభ్రంగా ఉంచేందుకు విద్యార్థుల సంఖ్యను బట్టి ఒకరు లేదా ఇద్దరు చొప్పున 47,261 మందిని నియమించింది. రాత్రివేళ కాపలా కోసం అవసరమైనచోట 5,053 మంది నైట్ వాచ్‌మెన్లను నియమించింది. వీరికి ప్రతి నెలా రూ.6 వేలు చొప్పున వేతనం అందించేది. గత టీడీపీ ప్రభుత్వంలో కేవలం రూ.2 వేల వేతనంతో నియమితులైన వారికి వైఎస్ జగన్ రూ.6వేలకు పెంచడంతోపాటు చంద్రబాబు పెట్టిన 13 నెలల బకాయిలను సైతం చెల్లించారు. మళ్లీ చంద్రబాబు ప్రభుత్వం రావడంతో వేతనాలు ఆగిపోయి ఈ కార్మికుల జీవనం దుర్భరంగా మారింది. పైగా కూటమి నేతలు రాజకీయ కక్షతో తొలగింపునకు పూనుకుంటున్నారు. ఉపాధ్యాయ సంఘాలు సైతం వీరి సమస్యను పట్టించుకోవడంలేదని టీచర్లే విమర్శిస్తున్నారు.

ఆర్థికంగా కష్టాలు పడుతున్నాం



కృష్ణా జిల్లా మోపిదేవి మండలం వెంకటాపురం ప్రాథమిక పాఠశాలలో 2016 నుంచి ఆయాగా పనిచేస్తున్నా. భర్త వ్యవసాయ కూలి. మా ఇంటిని ఎంత శుభ్రంగా చూసుకుంటామో బడిలోనూ అలాగే పనిచేస్తాం. జగన్ సీఎం అయ్యాక మా వేతనం రూ.6 వేలు పెంచి ప్రతినెలా ఇచ్చేవారు. అంతకు ముందు నెలకు రూ.2 వేలు వేతనం ఆలస్యంగా ఇచ్చేవారు. పైగా 25 నెలల వేతనం ఇవ్వనే లేదు. జగన్ వచ్చాక వేతనం పెంచడంతో పాటు బకాయిలు సైతం ఇచ్చి ఆదుకున్నారు. లోన్ తీసుకుని బిడ్డకు పెళ్లి చేశా. ప్రతినెలా కిస్తీ కట్టాలి. డ్వాక్రా సంఘానికి డబ్బులు చెల్లించాలి. 5 నెలలుగా జీతం రాక అనేక కష్టాలు పడుతున్నాం. - పి.శిరీష, వెంకటాపురం, కృష్ణా జిల్లా

జీతం రాక బతుకు కష్టంగా ఉంది



కృష్ణా జిల్లా వక్కలగడ్డ ఎలిమెంటరీ స్కూల్లో 2015 నుంచి ఆయాగా పనిచేస్తున్నా. గతంతో పోలిస్తే ఇప్పుడు పని పెరిగింది. గ్రౌండ్ శుభ్రం చేయాలి, రోజూ నాలుగుసార్లు టాయిలెట్లు కడగాలి. మొక్కలకు నీళ్లు పెట్టాలి. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్కూల్లోనే పని. సెలవులు కూడా ఉండవు. ఇన్ని పనులు చేసినందుకు నెలకు వచ్చే రూ.6 వేలే జీవనాధారం. ఐదు నెలలుగా అవీ ఇవ్వడంలేదు. 2019కి ముందు కూడా నాకు 20 నెలల జీతం ఇవ్వలేదు. ఇప్పుడూ అలాగే చేస్తారేమోనని భయంగా ఉంది. జీవనం చాలా కష్టంగా ఉంది. - మట్టా నాగమణి, వక్కలగడ్డ, కృష్ణా జిల్లా

● స్ఫూర్తి

పెళ్లి, పిల్లలు, కుటుంబ బాధ్యతలతోనే స్త్రీ జీవనం గడిచిపోతుంది. రొటీన్‌లో తన మనుగడ ప్రశ్నార్థకం అవుతుంటుంది. వయసు పెరుగుతున్న కొద్దీ ఆరోగ్యం ఇబ్బంది పెడుతుంటుంది. జీవనశైలిని మార్చుకోవాలన్న ఒకే ఒక ఆలోచనతో ఇండియా ఫాస్టెస్ట్ ఔత్సాహిక మారథానర్‌గా తనకై తాను ఓ గుర్తింపును సాధించారు **కవితారెడ్డి.** 50 ఏళ్ల వయసులో ఆరు ప్రపంచ మారథాన్‌లను పూర్తిచేసి స్టార్ మెడల్స్‌ను సొంతం చేసుకున్నారు. ప్రపంచ మారథాన్‌ల చరిత్రలో అత్యంత వేగవంతమైన భారతీయ మహిళా రన్నర్‌గా నిలిచారు. హైదరాబాద్‌తో పాటు దేశంలోని అన్ని ప్రధాన నగరాలలో మారథాన్ రన్స్‌లో పాల్గొంటున్న కవితారెడ్డి 'మన మైండ్, బాడీ చురుగ్గా ఉండాలంటే ముందు ఏదైనా క్రీడలలో పాల్గొనాలి' అంటూ ఈ సందర్భంగా ఎన్నో విషయాలను పంచుకున్నారు.



'మారతాను' అనుకుంటే మారథాన్ గెలిచినట్టే!

- మారథాన్ రన్నర్ కవితారెడ్డి

‘‘మన దేశంలో మహిళలు బయటకు వచ్చి, రన్స్‌లో పాల్గొడం తక్కువే. వారిని ఎంకరేజ్ చేయడం కోసం నా వంతు ప్రయత్నం చేస్తున్నాను. పుట్టి పెరిగింది అనంతపూర్. డిగ్రీ పూర్తవుతూనే పెళ్లి, కుటుంబ బాధ్యతలు. ఎప్పుడూ క్రీడల్లో పాల్గొనలేదు. నలభైఏళ్ల వరకు గృహిణిగా, ఇద్దరు అబ్బాయిల పెంపకం, కుటుంబ బాధ్యతలు నెరవేర్చుకుంటూ వచ్చాను. వయసు పెరుగుతున్నప్పుడు జీవనశైలి సరిగా లేకపోతే ఆరోగ్య సమస్యలు వస్తాయి. అందుకే, కొన్ని మార్పులు చేసుకోవాలనుకుని, పదేళ్ళక్రితం జిమ్‌లో చేరాను. కొన్నిరోజులు ఇబ్బందే అనిపించింది. కానీ, అదే సమయంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరిగింది. స్నేహితుల ద్వారా మారథాన్‌ల గురించి తెలిసింది. అలా జిమ్‌తో పాటు పదేళ్ల క్రితమే మారథాన్ జర్నీ స్టార్ట్ అయ్యింది. మా వారు దీపక్‌రెడ్డి ఉద్యోగరీత్యా హైదరాబాద్, బెంగళూరు, ముంబయ్, పుణెలలో నివసిస్తూ వచ్చాం.

అలాగే, ఎక్కడ మారథాన్ జరిగినా పాల్గొంటూ వచ్చాను. మారథాన్‌లు నా జీవన విధానాన్నే మార్చాయి. వాటిల్లో ఎంజాయ్ చేయడమే పెరిగింది. దీంతో అదే ప్యాషన్‌గా మారింది.

సొంత గుర్తింపు

కూతురు, భార్య, తల్లి.. సమాజం మనకో గుర్తింపునిస్తుంది. కానీ, మన కంటూ ఓ సొంత గుర్తింపును సాధించుకోవాలి. అందుకు ఏదో ఒక యాక్టివిటీని ఏర్పరుచుకోవాలి. గృహిణిగా, అమ్మగా గుర్తింపు ఉన్న నాకు ఇప్పుడు 'మారథాన్ రన్నర్ కవితారెడ్డి' అంటూ మరో గుర్తింపు వచ్చింది. ఈ ప్రయాణంలో ఎంతోమంది పరిచయం అయ్యారు. కాన్ఫిడెన్స్‌తోపాటు జీవనశైలిలోనూ మంచి మార్పులు వచ్చాయి.



● అంటార్కిటికా ఐస్ మారథాన్‌లో కవితారెడ్డి



● ఎవరెస్ట్ మారథాన్‌లో కవితారెడ్డి

అడ్డంకులను అధిగమిస్తూ..

ఎవరెస్ట్ బేస్ క్యాంప్, అంతకు ముందు అంటార్కిటికా ఐస్ మారథాన్‌లు రెండు అత్యంత కష్టమైనవే. బోస్టన్‌లో పాల్గొన్న మారథాన్‌లో అయితే బలమైన ఈదురుగాలులు, వర్షం.. అత్యంత దారుణమైన వాతావరణ పరిస్థితులు. అయినా, 42.21 కి.మీ మారథాన్‌ని పూర్తి చేయాలి. లక్ష్యాన్ని చేరుకోవాలనే ఆలోచన అడ్డంకులను అధిగమించేలా చేసింది. 3.05 గంటలలో లక్ష్యాన్ని చేరుకున్నా. ప్రకృతి విసిరే సవాళ్లను తట్టుకోవడానికి మహిళలే ముందుంటారు. పదేళ్ల పాటు చేస్తున్న ఈ జర్నీలో ఇండియాతో పాటు న్యూయార్క్, లండన్, చికాగో, బెర్లిన్, బోస్టన్ – టోక్యోలలో జరిగిన ఆరు ఫుల్ మారథాన్‌లలో పాల్గొన్నాను. మెడల్స్ పొందాను. నన్ను చూసి మారథాన్‌లలో పాల్గొన్న మహిళలు చాలామంది ఉన్నారు.

మద్దతు అవసరం

మహిళలు మారథాన్‌లో పాల్గొనడానికి మన దగ్గర ఇంకా అంత ప్రోత్సాహం లేదనే చెప్పవచ్చు. తీవ్రమైన ట్రాఫిక్ రద్దీ, ఇరుకు రోడ్లు, సౌకర్యాలు కూడా తక్కువే. విదేశాలలో మారథాన్ అంటే సిటీ మొత్తం ఒక పండగలా జరుగుతుంది. స్త్రీ–పురుష తేడా లేకుండా ఎంతోమంది వచ్చి హుషారుగా పాల్గొంటారు. సామాజికంగానూ ఇది ఐక్యతను సూచిస్తుంది. ఒక తెలియని ఎనర్జీ మనలోకి వచ్చేస్తుంది. దీనివల్ల చేయాలనుకున్న పనుల్లో వేగం కూడా ఉంటుంది.

శిక్షణ తప్పనిసరి

ముందు మనకోసం సొంతంగా ఏదైనా పనిని ప్రారంభించినప్పుడు కుటుంబం నుంచి అంతగా సపోర్ట్ రాకపోవచ్చు. కానీ, పరిస్థితులలో మంచి మార్పులు వచ్చాయి. నేడు మన జీవన విధానంలో ఆహారం, చేస్తున్న పనులకు ఏ మాత్రం పొంతన లేదు. అందుకే, మహిళలు తప్పనిసరిగా వ్యాయామాలు ఒక అలవాటుగా చేసుకోవాలి. ఏడాదికి రెండు మూడు హాఫ్ మారథాన్‌లలో పాల్గొంటుంటాను. ఆ తర్వాత ఫుల్ మారథాన్ ఉంటుంది. సాధారణంగా ఫుల్ మారథాన్‌లనే కౌంట్ చేస్తుంటారు. అందరూ ఆ డిస్టెన్స్‌లో పాల్గొనలేరు. అందుకని హాఫ్ మారథాన్‌లు, 5కె, 10కె రన్‌లు జరుగుతుంటాయి. రాబోయే ఫిబ్రవరిలో చండీగఢ్‌లో హాఫ్ మారథాన్ ఉంది. దానికి శిక్షణ తీసుకుంటున్నాను' అని వివరించారు ఈ మారథాన్ రన్నర్.

– నిర్మలారెడ్డి, సాక్షి ఫీచర్స్ ప్రతినిధి

● పాజిటివ్ పవర్

కష్ట కాలంలో కాంతి రేఖ


'గూగుల్ ఇయర్ ఇన్ సెర్చ్ గ్లోబల్ లిస్ట్-2024'లో అత్యధికంగా సెర్చ్ చేసిన నటుల్లో హీనాఖాన్ 5వ స్థానంలో నిలిచింది.

● హీనాఖాన్

చెడు కాలం చెప్పి రాదు.

కెరీర్‌లో బిజీగా ఉన్న టైమ్‌లో అలాంటి కాలం ఒకటి బాలీవుడ్ నటి హీనాఖాన్‌కు వచ్చింది. అయితే అది చెడు కాలం అని ఆమె అనుకోలేదు.

'ఇది పరీక్ష కాలం' అని మాత్రమే అనుకుంది.

పరీక్షకు నిలబడాలంటే ఉత్సాహం ఉండాలి. ఆ ఉత్సాహమే శక్తి అవుతుంది.

ఉత్సాహం దండిగా ఉన్న హీనాఖాన్ ఆ పరీక్షను తట్టుకొని నిలబడుతూ ఎంతోమందికి స్ఫూర్తిని ఇస్తోంది.

'గూగుల్ ఇయర్ ఇన్ సెర్చ్ గ్లోబల్ లిస్ట్–2024'లో అత్యధికంగా సెర్చ్ చేసిన నటుల్లో హీనాఖాన్ 5వ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ఎంతో మంది ఖాన్‌ను అభినందిస్తున్నారు.

ఆమె మాత్రం ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో 'చాలా మంది నన్ను అభినందించడం చూస్తున్నాను. నిజాయితీగా చెప్పాలంటే ఇది విజయం, గర్వించదగిన విషయం అనుకోవడం లేదు' అని రాసింది.

ఆరోగ్య సవాళ్ల కంటే వృత్తిపరమైన విజయాలతోనే తనను గుర్తించాలనే విషయాన్ని అంతర్లీనంగా చెప్పింది ఖాన్.

'యే రిష్తా క్యా కెహ్లాతా హై' అనే సీరియల్‌లో అక్షర పాత్రలో నటించి పాపులారిటీని పెంచుకున్న ఖాన్ బిగ్ బాస్, ఖత్రోస్ కే ఖిలాడీ లాంటి రియాలిటీ షోలలో పాల్గొని పాపులారిటీని మరింత పెంచుకుంది.

జూన్ 2024లో రొమ్ము క్యాన్సర్ గురించి బహిరంగంగా వెల్లడించింది హీనాఖాన్.

'ఇది సవాలుతో కూడినది అయినప్పటికీ ధైర్యం కోల్పోలేదు. చికిత్స ఇప్పటికే మొదలైంది. దీని నుంచి మరింత బలంగా బయటపడడానికి నేను సిద్ధంగా ఉన్నాను' అని ఖాన్ ఇన్‌స్టాగ్రామ్‌లో రాసింది.

ప్రస్తుతం కీమో థెరపీ చేయించుకుంటున్న ఖాన్ తన చికిత్స గురించి, తన ఛాలెంజింగ్ జర్నీ గురించి ఎప్పటికప్పుడు ఫాలోవర్‌లతో అప్‌డేట్స్ పంచుకుంటోంది.

వృత్తిపరమైన విజయాలతోనే తనను గుర్తించాలని హీనా ఖాన్ కోరుకుంటున్నప్పటికీ క్లిష్టమైన సమయాల్లో ఆమె చూపిన ధైర్యానికి ఎంతో మంది అభిమానులు అయ్యారు. సినిమా కష్టాలు ఖాన్‌కు నిజంగానే వచ్చినప్పటికీ సానుకూల శక్తితో పెదవులపై చిరునవ్వు కోల్పోలేదు. గుండెలో ధైర్యం కోల్పోలేదు.

అందుకే నటిగానే కాదు 'సానుకూల శక్తి' విషయంలోనూ హీనాఖాన్‌కు ఎంతోమంది అభిమానులు ఉన్నారు.

'హీనాఖాన్ అసాధారణ ధైర్యానికి ఉదాహరణగా నిలుస్తుంది. కారుచీకట్లో కూడా కాంతిని కనుగొనే సామర్థ్యం ఆమెలో ఉంది' అంటూ నెటిజనులు ప్రశంసిస్తున్నారు.



ఎంత బిజీగా ఉంటే అంత సంతోషంగా ఉంటాను!

మంచి రోజులు, చెడు రోజులు ఉంటాయి. మంచి రోజుల్లో ఎలా ఉన్నా చెడు రోజుల్లో మాత్రం ఉత్సాహంగా ఉండాలి. ఆ ఉత్సాహమే సానుకూల శక్తి ఇస్తుంది. సానుభూతి మాటలు విని బేలగా మారిపోకూడదు. ఎప్పుడూ పాజిటివ్‌గా ఆలోచించాలి. నాకు ఖాళీగా కూర్చోవడం కంటే పని చేయడం. బిజీగా ఉంటేనే ఉత్సాహంగా ఉంటుంది.

– హీనాఖాన్

హెల్త్



అదో చిత్రమైన పరిస్థితి. చూడ్డానికి అంతా బాగానే ఉంటుంది. కానీ ముక్కు రంధ్రాల్లో ఏదో అడ్డు ఉన్న భావనతో గాలి ఆడటం కష్టమవుతుంది. ఒక్కోసారి ఒక్కో ముక్కు రంధ్రం నుంచి మాత్రమే గాలాడుతుంటుంది. అదీ అతి కష్టంగా. నలుగురితో ఉన్నప్పుడు ముక్కు ఎగబీలుస్తూ, గాలాడని ముక్కు రంధ్రాన్ని తెరవడానికి ప్రయత్నిస్తున్నప్పుడు మరీ ఇబ్బందిగా ఉంటుంది. ఒక్కోసారి గురక కూడా వస్తుంది. ఈ గాలి ఆడకపోవడం సమస్యకు అదనంగా చికాకూ, చిరాకూ కలుగుతుంటాయి. ఈ సమస్య ఎందుకొస్తుంది, పరిష్కారాలేమిటో చూద్దాం.

ముక్కు దిబ్బడ బాధిస్తోందా?!



ముక్కుదిబ్బడ కారణంగా శ్వాస పీల్చుకోలేకపోవడానికి చాలా కారణాలు ఉంటాయి. రకరకాల కారణాలతో వచ్చే అలర్జీలు, సైనసైటిస్, ముక్కులోని రెండు రంధ్రాల మధ్యన ఉండే దూలం (సెప్టమ్) సరిగా లేకపోవడం, (అంటే) ముక్కు దూలం పూర్తిగా నిటారుగా లేకుండా అది ఎంతో కొంత ఒంపు తిరిగి ఉండటం వంటి అనేక అంశాలు శ్వాస సరిగా తీసుకోలేకపోవడానికి కారణమవుతాయి.

నిజానికి ముక్కు నుంచి ఊపిరితిత్తుల్లోకి గాలి వెళ్లేలోపు... ఊపిరి పీల్చుకునే సమయంలోనే ముక్కులో కొన్ని ప్రక్రియలు జరుగుతాయి. ముందుగా బయటి నుంచి ముక్కులోకి ప్రవేశించిన గాలి ఉష్ణోగ్రతను... ఊపిరితిత్తుల వద్ద ఉన్న ఉష్ణోగ్రతతో దాదాపు సమం చేయడానికి ముక్కులోని మ్యూకస్ పొరలపై ఉండే నేసల్ టర్బినేట్స్ ప్రయత్నిస్తాయి. బయటి తేమను ఊపిరితిత్తుల వద్ద ఉన్న తేమతో సమం చేయడానికీ ఈ టర్బినేట్స్ కృషి చేస్తాయి. ముక్కులోపలి వెంట్రుకల సహాయంతో గాలిలోని కాలుష్యాలు కొంత ఫిల్టర్ అవుతాయి.

అయితే అలర్జీల సమస్య ఉన్నవారిలో ముక్కులోని మ్యూకస్ పొరల్లో ఇన్‌ఫ్లమేషన్ కారణంగా వాపు వచ్చే అవకాశముంది కాబట్టి ముక్కు ద్వారా గాలి సాఫీగా లోపలికి వెళ్లే ప్రక్రియలో కొంత అడ్డంకులు ఏర్పడతాయి. ఈ అడ్డంకుల కారణంగానే 'ముక్కు దిబ్బడ' వస్తుంది. దాంతో గాలిని బలంగా పీల్చడం లేదా నోటితో గాలి పీల్చాల్సి రావడం జరుగుతుంటుంది. ఇలాంటివారు కాస్త పక్కకు ఒరుగుదామన్నా ప్రయోజనం ఉండదు. ఎందుకంటే పడుకుంటే ఈ బాధ మరింత పెరుగుతుంది. కూర్చున్నప్పుడే కొద్దిమేర ఈ సమస్య తగ్గినట్టు అనిపిస్తుంది.

కొన్ని వైద్య చికిత్సలు...

ముక్కుదిబ్బడ సమస్య ఉపశమనం కోసం కొన్ని రకాల సింపుల్ చికిత్స ప్రక్రియలు అందుబాటులో ఉన్నాయి. డాక్టర్ సలహాతో డీకంజెస్టెంట్స్, యాంటీహిస్టమైన్స్, నేసల్ స్ప్రేస్ వంటి మందుల్ని వాడటం మేలు. వీటితో చాలా వరకు మంచి ప్రయోజనం ఉంటుంది.

● **యాంటీహిస్టమైన్స్ :** ట్యాబ్లెట్స్ రూపంలో లభ్యమయ్యే ఈ మందులు కఫం రూపంలో ఉండే మ్యూకస్‌ను వీలైనంతగా తొలగించి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని దూరం చేసి, శ్వాస సాఫీగా జరిగేలా చూస్తాయి. అయితే యాంటీహిస్టమైన్స్‌లో ప్రతికూలత ఏమిటంటే ఇవి వాడినప్పుడు బాధితులు చాలావరకు మందకొడిగా కనిపిస్తుంటారు. చురుకుదనం ఎక్కువగా ఉండదు.

● **డీకంజెస్టెంట్స్ :** ముక్కులో కేవలం రెండు చుక్కలతో చాలావరకు ప్రయోజనం ఉంటుంది. ఈ చుక్కల మందు... ముక్కులోని అడ్డంకి ఫీలింగ్‌ను తొలగించడానికి, టర్బినేట్స్ డీ-కంజెషన్‌కు ప్రయత్నిస్తాయి. ముక్కు కారడం వంటి సమస్యలు పరిష్కారం దొరకకపోయినా శ్వాస సాఫీగా అయ్యేందుకు ఇవి చాలావరకు తోడ్పడతాయి.

● **సెలైన్ నేసల్ స్ప్రే :** ముక్కులోకి స్ప్రే చేసుకునే ఈ మందులు ముక్కుదిబ్బడను తాత్కాలికంగా తగ్గిస్తాయి.

● **ఆవిరి పట్టడం :** అనేక శతాబ్దాలుగా అనుసరిస్తున్న ఇంటి చిట్కా ఇది. ముక్కు దిబ్బడ పట్టిన సందర్భాల్లో ప్రతి ఒక్కరూ ముందుగా ప్రయత్నించదగిన ప్రక్రియ ఆవిరి పట్టడం. విక్స్ లాంటి మందును వేడి నీటిలో వేసి ఆవిరి పట్టే ఈ ప్రక్రియ చాలా సురక్షితమైనది. అయితే వీటిన్నింటితో ప్రయోజనం లేనప్పుడు డాక్టర్లు ముక్కు దూలం సరిచేయడానికి శస్త్రచికిత్సను సూచిస్తారు. లేదా ఇతరత్రా కారణాలను బట్టి చికిత్స అందిస్తారు.


డాక్టర్ ఈ.సీ. వినయకుమార్, సీనియర్ ఈఎన్‌టీ సర్జన్



మరికొన్ని అనర్థాలు కూడా...



తరచూ ముక్కుదిబ్బడ సమస్యతో బాధపడుతుండేవారిలో దీర్ఘకాలంలో మరిన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఉదాహరణకు వాళ్లలో గురక, స్లీప్ అప్నియా, తగినంత నిద్ర లేకపోవడం, పట్టిన కొద్దిపాటి నిద్రలో నాణ్యత లేకపోవడం, రాత్రి నిద్ర సరిపోకపోవడంతో అసహనం, పనిపై దృష్టి కేంద్రీకరించలేకపోవడం వంటి అనేక సమస్యలు కనిపిస్తుంటాయి.

ప్లాస్టిక్స్ బరువునూ పెంచుతాయ్!




ఇంతవరకూ ప్లాస్టిక్ బౌల్స్‌లో తినకూడదు... అందులోని ప్లాస్టిక్ ఒంట్లోకి చేరడంతో ఆరోగ్యపరంగా అనేక అనర్థాలు వస్తాయనే విషయం తెలిసిందే. కానీ ప్లాస్టిక్ బాటిళ్లలో ఉండే నోట్లోకి వెళ్లని వస్తువులతోనూ ఒంటి బరువు పెరుగుతుందనీ, దాంతో పెరిగిన బరువుతో అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయనీ, అందుకే ఈ ప్లాస్టిక్‌ను 'ఒబిసోజెన్స్' అంటారని కొన్ని అధ్యయనాల్లో తేలింది.

ఉదాహరణకు... షాంపూ బాటిల్ సైతం మన బరువును పెంచేస్తుందంటున్నారు నిపుణులు. షాంపూ బాటిల్ మాత్రమే కాదు... షవర్ జెల్, హెయిర్ కండిషనింగ్ లాంటి ప్లాస్టిక్ సీసాలూ, తిరిగి మాటిమాటికీ భర్తీ చేసుకోడానికి అవకాశమున్న బాటిళ్లలో ఉండే ప్లాస్టిక్ కూడా బరువును పెంచేస్తుందని నార్వేలోని నార్వేజియన్ యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థ పరిశోధనల్లో తేలింది.

ఈ అధ్యయనంలో 629 రకాల వివిధ ప్లాస్టిక్ వస్తువుల్లోని దాదాపు 55,000 రకాలకు పైగా రసాయనాలను పరీక్షించారు. ప్లాస్టిక్‌లోని దాదాపు పదకొండు రకాల రసాయనాలు బరువు పెంచడానికి కారణమవుతున్నాయంటూ తెలుసుకున్నట్టు ఈ పరిశోధనకు నేతృత్వం వహించిన అసోసియేట్ ప్రొఫెసర్ మార్టిన్ వేగ్నర్ పేర్కొన్నారు.

ఆ ప్లాస్టిక్ సీసాలను వాడినప్పుడు దేహంలోకి ప్రవేశించే పదకొండు రకాల రసాయనాల కారణంగా బరువు పెరుగుతుండటంతో వాటిని 'ఒబిసోజెన్స్' అని వ్యవహరిస్తున్నారు. మరీ ముఖ్యంగా బైస్ఫినాల్-ఏ వంటి 'ఒబిసోజెన్స్' దేహంలోని జీవరసాయన ప్రక్రియల్లో పాల్గొనడంతో పాటు కొవ్వు నిండిపోయేలా ఫ్యాట్ సెల్స్ సంఖ్యను పెంచుతాయని తేలింది. దాంతో దేహం బరువు అమాంతం పెరుగుతుందని ఈ అధ్యయనంలో పాల్గొన్న మరో పరిశోధకుడు జొహాన్నెస్ వోకర్ తెలిపారు.

ఇప్పటివరకూ ప్లాస్టిక్ పర్యావరణానికి హానికరమని, అలాగే బైస్ఫినాల్-ఏ, థ్యాలేట్స్ వంటి ప్లాస్టిక్స్ వల్ల అనేక నరాల సంబంధిత వ్యాధులూ, వ్యాధినిరోధకతను తగ్గించే సమస్యలూ, ప్రత్యుత్పత్తి వ్యవస్థను దెబ్బతీసే లాంటి అనారోగ్యాలు కలగవచ్చని తేలింది. ఇప్పుడు అవే ప్లాస్టిక్ ఉపకరణాలూ, పరికరాలు... బరువు పెరిగేలా చేయడం ద్వారా కూడా ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని తాజా పరిశోధనల్లో విస్పష్టంగా తేలింది. 'ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ టెక్నాలజీ' అనే ప్రముఖ జర్నల్‌లో ఈ అధ్యయన వివరాలు ప్రచురితమయ్యాయి.



పెద్దపేగు క్యాన్సర్ నివారణకు...

గతంలో పాశ్చాత్య దేశాల్లో ఎక్కువగా కనిపించే పెద్దపేగు (కోలన్) క్యాన్సర్ ఇప్పుడు మన దేశంలోనూ కనిపిస్తుంది. చిన్నపాటి జాగ్రత్తలతోనే దీన్ని నివారించవచ్చు. అవి...

● పొద్దున్నే తేలిగ్గా విరేచనమయ్యేలా పీచు ఎక్కువగా ఉండే ఆహారాలు తీసుకోవాలి. ఇందుకోసం చిరుధాన్యాలూ, కాయధాన్యాలూ, ఆకుకూరలు, తాజాపండ్లను ఎక్కువగా తీసుకోవాలి. ● ఆహారంలో కొవ్వులు బాగా తక్కువగా ఉండేలా జాగ్రత్త పడాలి. ఇందుకోసం మాంసాహారాన్ని పరిమితంగా తీసుకోవడంతో పాటు అందులోనూ.... కొవ్వు మోతాదులు తక్కువగా ఉండే చికెన్, చేపల వంటి వైట్ మీట్‌ను మాత్రమే తీసుకోవాలి. వేటమాంసం, రెడ్‌మీట్‌నుంచి దూరంగా ఉండాలి. ● మంచి ఆరోగ్యకరమైన విసర్జక అలవాట్లు కలిగి ఉండాలి. అంటే రోజూ ఒకేవేళకు మల విసర్జనకు వెళ్లడం, అజీర్తి, గ్యాస్ ట్రబుల్ లేకుండా చూసుకోవడం లాంటివి. మలవిసర్జన సాఫీగా జరగాలంటే దేహానికి తగినంత శారీరక శ్రమ, వ్యాయామం ఉండాలి. ● పొగతాగడం, మద్యం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలి.



సీట్‌బెల్ట్‌తో కిడ్నీలకూ రక్షణ!

కారు డ్రైవింగ్ చేసే సమయంలో సీట్‌బెల్ట్ పెట్టుకోవడంతో కేవలం యాక్సిడెంట్స్‌లో ప్రాణరక్షణ మాత్రమేగాక... కిడ్నీలకూ మంచి రక్షణ కలుగుతుందంటున్నారు అధ్యయన వేత్తలు.

సీట్ బెల్ట్స్ కట్టుకున్నప్పుడు యాక్సిడెంట్ జరిగిన మరుక్షణం ఎయిర్‌బ్యాగ్ తెరచుకొని, వాహనంలోని వ్యక్తుల ప్రాణాలు కాపాడుతుందన్న విషయం తెలిసిందే. సీట్ బెల్ట్ పెట్టుకోవడమన్న అంశం కారణంగా వాహనంలోని ఎయిర్‌బ్యాగ్స్ తెరచుకుని, ప్రయాణికుల తలనూ, ఛాతీనీ అన్నివైపుల నుంచి ఆవరించడం వల్ల యాక్సిడెంట్ తాలూకు దెబ్బలను ప్రయాణికులకు తగలకుండా చూస్తాయి. అయితే ఇది మాత్రమే కాకుండా ఈ ఎయిర్‌బ్యాగ్ అనేది డ్రైవింగ్ చేసే వ్యక్తి మూత్రపిండాలనూ కాపాడుతుందని అమెరికన్ యూరాలజీ అసోసియేషన్‌కు చెందిన కొందరు అధ్యయన వేత్తలు చెబుతున్నారు. దాదాపు మూడు లక్షల మందిపై నిర్వహించిన ఓ అధ్యయనంలో ఈ విషయం తేటతెల్లమైనట్లు పేర్కొన్నారు. ఈ అధ్యయనం ద్వారా యాక్సిడెంట్ తర్వాత ఎయిర్‌బ్యాగ్ విచ్చుకోవడం వల్ల 2,580 మంది కిడ్నీలకు రక్షణ లభించిందంటూ వారు వివరించారు.



జూనియర్ మహిళల ఆసియా కప్ హాకీ టోర్నీ ఫైనల్లో భారత్

జూనియర్ మహిళల ఆసియా కప్ హాకీ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ చాంపియన్ భారత జట్టు ఫైనల్‌కు దూసుకెళ్లింది. మస్కట్ వేదికగా శనివారం జరిగిన సెమీఫైనల్లో జ్యోతి సింగ్ సారథ్యంలోని భారత జట్టు 3-1 తేడాతో జపాన్‌ను చిత్తు చేసి ముందంజ వేసింది. భారత్ తరఫున ముంతాజ్ ఖాన్ (4వ నిమిషంలో), సాక్షి రాణా (5వ ని.లో), దీపిక (13వ ని.లో) ఒక్కో గోల్ చేశారు. జపాన్ తరఫున నికో మరుయమా (23వ ని.లో) ఏకైక గోల్ సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచే సంపూర్ణ ఆధిపత్యం కనబర్చిన భారత జట్టు రెండో నిమిషంలోనే గోల్ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నా... మరో 2 నిమిషాల తర్వాత ముంతాజ్ ఖాన్ గోల్‌తో ఖాతా తెరిచింది. అదే ఊపులో తొలి క్వార్టర్‌లోనే మరో రెండు గోల్స్ చేసిన భారత్... ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా విజృంభించింది. దీపికకు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది.

'వివాహ ఆహ్వానం'




భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ నెల 22న జరిగే తన పెళ్లికి హాజరు కావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేసింది. సింధుతో పాటు తల్లిదండ్రులు పీవీ రమణ, విజయ ఆమె వెంట ఉన్నారు. వెంకటదత్తసాయితో రాజస్తాన్‌లోని ఉదయపూర్‌లో సింధు వివాహం జరగనుంది.

మహిళ జట్టు సత్తా చాటేనా!

- నేడు భారత్, విండీస్ తొలి టి20
- ఒత్తిడిలో హర్మన్‌సేన
- రా.గం 7 నుంచి స్పోర్ట్స్–18, జియో సినిమాలో ప్రత్యక్ష ప్రసారం

ముంబై: ఆస్ట్రేలియా చేతిలో మూడు వన్డేల సిరీస్‌లో వైట్‌వాష్ అయిన భారత మహిళల క్రికెట్ జట్టు ఐదు రోజుల వ్యవధిలోనే మరో ద్వైపాక్షిక సిరీస్‌కు సిద్ధమైంది. భారత్ పర్యటనకు వచ్చిన వెస్టిండీస్ అమ్మాయిల జట్టుతో సొంతగడ్డపై నెగ్గే ప్రయత్నంలో సాధన చేస్తోంది. రెండు పరిమిత ఓవర్ల సిరీస్‌లలో ముందుగా భారత్, విండీస్ జట్ల మధ్య నేడు తొలి టి20 జరగనుంది. జట్టులో కొరవడిన నిలకడ, అను భవజ్ఞుల బాధ్యతా రాహిత్యం, బ్యాటర్ల ఫామ్ లేమి హర్మన్‌ప్రీత్ సేనను కలవరపెడుతోంది. స్టార్ ఓపెనర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన చాన్నాళ్ల తర్వాత సెంచరీతో టచ్‌లోకి వచ్చింది. అయితే ఈ ఫామ్ ఇకపై కొనసాగిస్తుందో లేదో కరీబియన్‌తో జరిగే ద్వైపాక్షిక సిరీస్‌లలో తెలుస్తుంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ మాత్రం వరుసగా విఫలం కావడం జట్టుపై ప్రభావం చూపిస్తోంది. వరల్డ్ కప్ తర్వాత భారత జట్టు ఆడనున్న తొలి టి20 సిరీస్ ఇదే కానుంది. ఆస్ట్రేలియా లాంటి పటిష్టమైన జట్టుతో జరిగిన చివరి వన్డేలో 4 వికెట్లతో చెలరేగినా... హైదరాబాదీ పేసర్ అరుంధతి రెడ్డి జట్టులో స్థానం కోల్పోయింది. ఆతిథ్య జట్టు పరిస్థితి ఇలా ఉంటే వెస్టిండీస్ అమ్మాయిల జట్టు మనకంటే మెరుగనే చెప్పవచ్చు. బ్యాటింగ్‌లో కెప్టెన్ హేలీ మాథ్యూస్, క్వియానా జోసెఫ్, డియాండ్రా డాటిన్, షెమైన్ క్యాంప్‌బెల్ ఫామ్‌లో ఉన్నారు. ఈ ఏడాది టి20 ఫార్మాట్‌లో కరీబియన్ టీమ్ 13 మ్యాచ్‌లాడితే తొమ్మిది మ్యాచ్‌ల్లో గెలిచింది. అయితే నవంబర్ 2019నుంచి భారత్, విండీస్ మహిళల జట్ల మధ్య ఎనిమిది టి20లు జరిగితే అన్నింటిలో భారతే విజయం సాధించడం విశేషం.



హర్మన్



హేలీ


జట్లు (అంచనా)

భారత మహిళల జట్టు: హర్మన్‌ప్రీత్ (కెప్టెన్), స్మృతి మంధాన, నందిని కశ్యప్, జెమీమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, దీప్తిశర్మ, రేణుక, ప్రియా మిశ్రా, సైమా ఠాకూర్, మిన్ను మణి, రాధా యాదవ్.

వెస్టిండీస్ మహిళల జట్టు: హేలీ మాథ్యూస్ (కెప్టెన్), షెమైన్ క్యాంప్‌బెల్, ఆలియా అలెన్, షమిలియా కానెల్, డియాండ్ర డాటిన్, అఫి ఫ్లెచర్, నెరిసా, క్వియానా జోసెఫ్, హెన్రీ, జైదా జేమ్స్, కరిష్మా రమ్హారక్.

13.2 ఓవర్లతో సరి!

- మూడో టెస్టుపై వరుణుడి ప్రతాపం
- భారీ వర్షంతో సాగని తొలి రోజు ఆట
- ఆస్ట్రేలియా 28/0





ఆకాశ్‌దీప్

బ్రిస్బేన్: భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడో టెస్టు మ్యాచ్‌కు వాన దెబ్బ పడింది. వర్షం కారణంగా తొలి రోజు ఆట దాదాపుగా తుడిచిపెట్టుకుపోయింది. శనివారం టాస్ గెలిచిన భారత్ గాబా పిచ్‌పై కాస్త పచ్చిక, వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని ఫీల్డింగ్ ఎంచుకుంది. అయితే ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో రెండు విరామాల్లో కలిపి 13.2 ఓవర్ల ఆట మాత్రమే జరిగింది. ఈ 80 బంతుల్లో వికెట్ కోల్పోకుండా ఆడటంలో ఆసీస్ సఫలమైంది. ఆట రద్దయ్యే సమయానికి ఆస్ట్రేలియా వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేసింది. ఓపెనర్లు ఉస్మాన్ ఖ్వాజా (47 బంతుల్లో 19 బ్యాటింగ్; 3 ఫోర్లు), నాథన్ మెక్‌స్వీనీ (33 బంతుల్లో 4 బ్యాటింగ్) పట్టుదలగా క్రీజ్‌లో నిలబడ్డారు. భారత ముగ్గురు పేసర్లు ఎంతగా ప్రయత్నించినా వికెట్ మాత్రం దక్కలేదు. అడిలైడ్ టెస్టు ఆడిన జట్టులో భారత్ రెండు మార్పులు చేసింది. స్పిన్నర్‌గా అశ్విన్ స్థానంలో రవీంద్ర జడేజాకు చోటు కల్పించగా, పేసర్ హర్షిత్ రాణా స్థానంలో ఆకాశ్‌దీప్‌కు అవకాశం దక్కింది. గాయం నుంచి కోలుకున్న ఆస్ట్రేలియా పేసర్ హాజల్‌వుడ్ కూడా బోలండ్ స్థానంలో తుది జట్టులోకి వచ్చాడు. ముందుగా 5.3 ఓవర్ల ఆట సాగగా ఆసీస్ 19 పరుగులు సాధించింది. ఇందులో ఖ్వాజా 2 ఫోర్లు కొట్టగా మరో ఫోర్ లెగ్‌బై ద్వారా వచ్చింది. వర్షంతో నిలిచిపోయిన ఆట అరగంట తర్వాత వాన తగ్గడంతో మళ్లీ మొదలైంది. అయితే విరామం తర్వాత భారత బౌలింగ్‌లో ఒక్కసారిగా పదును పెరిగింది. పేసర్లను సమర్థంగా ఎదుర్కోలేక ఇద్దరు బ్యాటర్లూ తడబడుతూనే ఆటను కొనసాగించారు. ముఖ్యంగా ఆకాశ్‌దీప్ చక్కటి బంతులతో అదరగొట్టాడు. దీంతో 7.5 ఓవర్లలో ఆసీస్ 9 పరుగులే చేయగలిగింది! అయితే ఈ సమయంలో మళ్లీ జోరుగా వాన మొదలైంది. లంచ్, టీ విరామాల తర్వాత కూడా పరిస్థితి మారలేదు. ఎంతసేపటికీ తెరిపినివ్వకపోవడంతో అధికారిక సమయానికి 15 నిమిషాల ముందు అంపైర్లు ఆటను రద్దు చేయక తప్పలేదు.

స్కోరు వివరాలు:

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: ఖ్వాజా (బ్యాటింగ్) 19; మెక్‌స్వీనీ (బ్యాటింగ్) 4; ఎక్స్‌ట్రాలు 5; **మొత్తం (13.2 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా) 28.**

బౌలింగ్: బుమ్రా 6-3-8-0, సిరాజ్ 4-2-13-0, ఆకాశ్‌దీప్ 3.2-2-2-0.

తెలంగాణ 'డ్రా'తో మొదలు

- రాజస్తాన్‌తో 1-1తో డ్రా
- సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నీ



తెలంగాణ, రాజస్తాన్ మ్యాచ్‌లో ఓ దృశ్యం

సాక్షి, హైదరాబాద్: ఐదున్నర దశాబ్దాల తర్వాత హైదరాబాద్ గడ్డపై జరుగుతున్న ప్రతిష్టాత్మక సంతోష్ ట్రోఫీ జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ (రెండో రౌండ్)లో తెలంగాణ 'డ్రా'తో మొదలు పెట్టింది. శ్రీనిధి ఫుట్‌బాల్ క్లబ్ గ్రౌండ్‌లో శనివారం జరిగిన మ్యాచ్‌లో తెలంగాణ, రాజస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్ 1-1 స్కోరుతో 'డ్రా'గా ముగిసింది. తొలి అర్ధ భాగంలో ఇరు జట్లు రక్షణాత్మక ధోరణితో ఆడాయి. అడపాదడపా తెలంగాణ స్ట్రయికర్లు ప్రత్యర్థి గోల్ పోస్ట్ లక్ష్యంగా స్కోరు చేసేందుకు చేసిన ప్రయత్నాల్ని రాజస్తాన్ డిఫెండర్లు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. అలాగే రాజస్తాన్ దాడుల్ని తెలంగాణ రక్షణ పంక్తి నిలువరించడంతో మొదటి అర్ధభాగం ఒక్క గోల్ అయినా నమోదుకు కాకుండానే 0-0తో ముగిసింది. ద్వితీయార్ధం మొదలైన ఎనిమిది నిమిషాలకే రాజస్తాన్ ఖాతా తెరిచింది. 53వ నిమిషంలో ఫార్వర్డ్ ఆటగాడు అమిత్ గోదార చక్కని సమన్వయంతో తెలంగాణ డిఫెండర్లను బోల్తాకొటిస్తూ గోల్‌ను లక్ష్యానికి చేర్చడంతో రాజస్తాన్ 1-0తో ఆధిక్యంలో వెళ్లింది. తర్వాత స్కోరు సమం చేసేందుకు తెలంగాణ స్ట్రయికర్లు ఎంతగా శ్రమించినా ఫినిషింగ్ లోపాలతో గోల్ అయితే కాలేదు. ఇక పరాజయం ఖాయమనుకున్న దశలో అనూహ్యంగా తేజావత్ సాయి కార్తీక్ ఆఖరి నిమిషంలో అద్భుతం చేశాడు. 90వ నిమిషంలో చాకచక్యంగా సాయి కార్తీక్ చేసిన గోల్‌తో తెలంగాణ 1-1తో గట్టెక్కింది. గోల్ పోస్ట్ వద్ద రాజస్తాన్ స్ట్రయికర్లను నిలువరించిన తెలంగాణ డిఫెండర్ తజాముల్ హుస్సేన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది. టోర్నీ రెండో రౌండ్‌లో మొత్తం 12 జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. టాప్-4లో నిలిచిన టీమ్‌లు క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. శనివారం జరిగిన ఇతర మ్యాచ్‌లలో బెంగాల్ 3-1తో జమ్మూ కశ్మీర్‌పై... మణిపూర్ 1-0తో సర్వీసెస్‌పై గెలుపొందాయి.



అందుకే అంతగా ఏడ్చాను!

తన భావోద్వేగంపై గుకేశ్ స్పందన

సింగపూర్ సిటీ: వరల్డ్ చెస్ చాంపియన్‌గా ఖాయమైన తర్వాత దొమ్మరాజు గుకేశ్ ఎంతో భావోద్వేగానికి లోనైన వీడియోను అభిమానులంతా చూశారు. విజయానంతరం అతను కన్నీళ్ల పర్యంతమయ్యాడు. దీనిపై 'ఫిడే'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గుకేశ్ మాట్లాడాడు. అందుకు కారణాన్ని వివరించాడు. 'నేను ఈ పోరులో మొదటినుంచి ఆధిక్యం కనబర్చలేదు. కొన్ని గేమ్‌లలో విజయానికి దగ్గరగా వచ్చి కూడా ఆ అవకాశం ఉపయోగించుకోలేకపోయాను. అంతా సాఫీగా, ఏకపక్షంగా పోరు జరిగి నా గెలుపు కాస్త ముందే ఖాయమై ఉంటే నేనూ మామూలుగానే కనిపించేవాడినేమో. కానీ చివర్లో గెలిచిన తీరుతో నన్ను నేను నియంత్రించుకోలేకపోయాను. అప్పటి వరకు గేమ్ డ్రా అవుతుందని, టైబ్రేక్‌కు వెళితే ఎలా సిద్ధం కావాలనే విషయం గురించి కూడా ఆలోచనలు మెదులుతున్నాయి. కానీ అద్భుతం జరిగి గెలిచేశాను. పైగా ఎనిమిదేళ్ల వయసులో చెస్ నేర్చుకున్న రోజులు కూడా ఒక్కసారిగా గుర్తుకొచ్చాయి. అందుకే ఆ కన్నీళ్లు' అంటూ గుకేశ్ వివరించాడు. తాను ప్రపంచ చాంపియన్‌గా నిలిచినా...ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉందని, అయితే ప్రతీ సవాల్‌కు తాను సిద్ధమేనని గుకేశ్ వ్యాఖ్యానించాడు. పైగా చదరంగంలాంటి ఆటలో ఎవరూ వంద శాతం పర్‌ఫెక్ట్‌గా ఉండరని అతను అన్నాడు. 'ఇప్పటి వరకు చెస్‌ను శాసించిన గొప్ప గొప్ప ఆటగాళ్లకు కూడా పరాజయాలు ఎదురైన సందర్భాలు ఉన్నాయి. ఆటలో నేర్చుకునేందుకు ఇంకా అవకాశం ఉంటుంది. నా వయసు కూడా అందుకు సహకరిస్తుంది. ఏదో నిరూపించుకోవాల్సిన అవసరం లేదు ఇంకా బాగా ఆడేందుకు ప్రయత్నిస్తాను' అని గుకేశ్ చెప్పాడు. చాంపియన్‌షిప్ సమయంలో తనకు సరిగ్గా ఇంటి భోజనం తరహాలో దక్షిణాది వంటకాలు అందించిన చెఫ్‌కు అతను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపాడు.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

సినిమా



సుబ్బు, అమృత, 'అల్లరి' నరేశ్, నాని, రాజేష్ దండా, బాలాజీ గుత్తా

బచ్చలమల్లి హిట్ అవుతుంది - నాని

''బచ్చలమల్లి' ట్రైలర్ లాంచ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. టీజర్, ట్రైలర్ అదిరిపోయాయి. నరేష్ హిట్ కొడతాడనే నమ్మకం ఆడియన్స్‌లో కూడా వచ్చేసింది. ఈ సినిమా కచ్చితంగా హిట్ అవుతుంది. ఏ రేంజ్ బ్లాక్‌బస్టర్ అనేది కాలమే నిర్ణయిస్తుంది'' అని నాని అన్నారు. 'అల్లరి' నరేశ్ టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం 'బచ్చలమల్లి'. సుబ్బు మంగాదేవి దర్శకత్వంలో రాజేష్ దండా, బాలాజీ గుత్తా నిర్మించిన ఈ పీరియాడికల్ యాక్షన్ డ్రామా ఫిల్మ్ ఈ నెల 20న విడుదల కానుంది. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా పాల్గొన్న నాని మాట్లాడుతూ– ''ఈ సినిమా టీజర్ చూసి, నరేశ్‌కి ఫోన్ చేశాను. ఈ సినిమా కోసం ఏదైనా చేయాలని ఉందని చెప్పి, నాకు నేనుగా ఈ ఈవెంట్‌కు వచ్చాను. ట్రైలర్‌లోనే సుబ్బు కథ చెప్పాలనుకున్నాడంటే, సినిమాలో ఇంకా నిజాయతీగా ప్రయత్నించి ఉంటాడని ఊహించగలను. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. ఈ క్రిస్మస్ మనదే'' అన్నారు. ''నాని మా ఫ్యామిలీ మెంబర్. 16 ఏళ్ల నుంచి మా ప్రయాణం కొనసాగుతోంది. నా ప్రతి సినిమా రిలీజ్‌కు ముందు నాకు కొంత టెన్షన్ ఉంటుంది. కానీ, ఈ సినిమా విషయంలో నాకు ఎలాంటి టెన్షన్ లేదు. ఆల్రెడీ హిట్ కొట్టేసాం అనే నమ్మకం ఉంది'' అన్నారు 'అల్లరి' నరేశ్. ''మజ్ను' టైమ్ నుంచి నానిగారు నాకు తెలుసు. ఆయన ఈవెంట్‌కి రావడమే ఓ బ్లాక్‌బస్టర్ కొట్టేశామనే ఫీలింగ్ కలుగుతోంది. నేను రాసిన దాన్ని నరేశ్‌గారు అర్థం చేసుకుని అద్భుతంగా పెర్ఫార్మ్ చేయడం వల్లే ఈ సినిమా ఇంత బాగా వచ్చింది'' అని పేర్కొన్నారు. దర్శకుడు సుబ్బు మంగాదేవి. ''ఈ క్రిస్మస్‌కి బచ్చలమల్లి మోత మోగిపోద్ది. సినిమా విజయం పట్ల టీమ్ అంతా నమ్మకంతో ఉన్నాం'' అని తెలిపారు రాజేష్ దండా.

లోకాలకింక దడేగా.!



బాలకృష్ణ

బాలకృష్ణ హీరోగా నటించిన తాజా చిత్రం 'డాకు మహారాజ్'. ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, చాందినీ చౌదరి హీరోయిన్లుగా నటించిన ఈ మూవీలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ కీలక పాత్ర పోషించారు. బాబీ కొల్లి (కేఎస్ రవీంద్ర) దర్శకత్వంలో శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించిన ఈ చిత్రం జనవరి 12న థియేటర్స్‌లో రిలీజ్ కానుంది. తమన్ సంగీతం అందించిన ఈ చిత్రం నుంచి తాజాగా శనివారం 'దేగ దేగ దేగ దేఖో వో దేఖో బేగా.. ఈ గుర్రంపై నరసింహం చేసే సవారి ఇదేగా.. చెడు చెడునింక పడగొట్టేలా వేశాడు ఇక్కడ పాగా.. తన అడుగుల చప్పుడు వింటే లోకాలకింక దడేగా...!' అంటూ సాగే ఈ పాట లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ పాటకు అనంత శ్రీరామ్ సాహిత్యం అందించగా, భరత్ రాజ్, నకాష్ అజీజ్, రితేష్ జి. రావు, కె.ప్రణతి పాడారు.

ఓటీటీ
ఇది చూడొచ్చు

సైనికా నీ స్ఫూర్తికి సెల్యూట్

ఓటీటీలో 'ఇది చూడొచ్చు' అనే ప్రాజెక్ట్స్ చాలా ఉంటాయి. ప్రస్తుతం స్ట్రీమ్ అవుతున్న వాటిలో తమిళ చిత్రం 'అమరన్' ఒకటి. ఈ చిత్రం గురించి తెలుసుకుందాం.




సినిమా అన్నది మనకి చాలావరకు వినోద సాధనం మాత్రమే. కొన్ని సినిమాలు వినోదంతో పాటు విషయ విశ్లేషణను అందిస్తే మరికొన్ని మాత్రం మనకు స్ఫూర్తిదాయకమవుతాయి. అటువంటి ప్రత్యేకమైన సినిమానే 'అమరన్'. ఈ సినిమా గురించి మాట్లాడుకునే ముందు దేశభక్తి, లేక సైనికులకు సంబంధించిన సినిమాలు చూసి నిజంగా మనం ఇప్పటి దాకా ఏమైనా స్ఫూర్తి పొందామా అన్న విషయం ఆలోచించుకోవాలి. ప్రతిరోజూ మనకి కరెంట్ పోతేనో లేక టైమ్‌కి ఫుడ్ అందకపోతేనో లేదంటే సినిమాకి టికెట్లు దొరక్కపోతేనో ఎంతో చిరాకు పడిపోతాం. కానీ కనురెప్ప మూసినా, రోజుల తరబడి ఆహారం అందకపోయినా అనుక్షణం ప్రమాదం పొంచి ఉన్నా విపరీత వాతావరణ పరిస్థితుల్లో కూడా తమ వారందరికీ దూరంగా తమ ప్రాణాన్ని పణంగా పెట్టి మన ప్రాణాలను కాపాడుతున్న మన సైనికుల కష్టం నేడు ఎంత మందికి తెలుసు. ఓ సైనికుడు తన ముప్పాతిక భాగం జీవితాన్ని డ్యూటీలోనే గడిపేస్తాడట. అలాగే తన కుటుంబాన్ని, ప్రాణాన్ని పణంగా పెట్టి డ్యూటీ చేసేవాడు సైనికుడు. అటువంటి సైనికుడి కథే ఈ 'అమరన్'. ఇదో వాస్తవ గాథ. తమిళనాడుకు చెందిన మేజర్ ముకుంద్ వరదరాజన్ 2014 సంవత్సరం ఏప్రిల్ 25న వీరమరణం పొందారు. అప్పటి నుండి దేశమంతా ఆయన పేరు మార్మోగిపోయింది. అసలెవరీ ముకుంద్, అతను సైనికుడు ఎలా, ఎందుకు అయ్యాడు? అన్నదే ఈ 'అమరన్' సినిమా. 44 రాష్ట్రీయ రైఫిల్స్ దళానికి చెందిన ఇతడు 2006 లెఫ్టినెంట్ స్థాయిలో ఉన్న ముకుంద్ ఆరేళ్ల లోపే మేజర్ స్థాయికి ఎదిగాడంటే అతని సామర్థ్యం ఏమిటో అర్థం చేసుకోవచ్చు. రాజ్ కుమార్ పెరియస్వామి ఈ సినిమాకి దర్శకుడు. ప్రముఖ తమిళ హీరో శివకార్తికేయన్ మేజర్ ముకుంద్ పాత్రకు ప్రాణం పోశారు. ఆయనకు జోడీగా సాయి పల్లవి నటించారు. ఆమె కూడా తనదైన శైలిలో అద్భుతంగా నటించారు. మంచి స్క్రీన్‌ప్లేతో ఈ సినిమా మనల్ని కాసేపు మేజర్ జీవితంతో ప్రయాణ అనుభూతినిస్తుంది. ఈ సినిమాలో ముకుంద్ ధైర్యసాహసాలు, తెగువకు మించి అతని సైనిక స్ఫూర్తిని ఎంతో సవివరంగా చూపించారు దర్శకుడు. నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా 'అమరన్' తెలుగులోనూ లభ్యమవుతోంది. ప్రతిక్షణం మన కోసం తన వాళ్లని వదులుకుని ప్రాణత్యాగానికైనా వెనుకాడని మన అమర వీరుల దినోత్సవం అయిన ఈ జనవరి 30న కనీసం ఓ సెల్యూట్ అయినా చేద్దాం, అలాగే అందరితో చేయిద్దాం. ఎందుకంటే అంతటి అసమాన వీరులకు మనం ఇచ్చే చిన్నపాటి కృతజ్ఞత ఇదే.

– ఇంటూరి హరికృష్ణ

ఈ మూవీ రివ్యూ వీడియో రూపంలో చూడాలంటే ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

ఆ సీన్స్ విన్నాక నేనే చేయాలనుకున్నా - శ్రీకాంత్



''హీరో క్యారెక్టరైజేషన్‌లో ఎలివేషన్స్ ఉంటూ, కథను చెబితే ఆడియన్స్ బాగా ఆదరిస్తున్నారు. కొన్ని సినిమాలు ఎలివేషన్స్‌తోనే ఆడుతున్నాయి కూడా. అయితే 'గేమ్ చేంజర్'లో కథతో పాటు ఎలివేషన్స్ ఉన్నాయి. శంకర్‌గారి గత సినిమా నిరాశపరిచి ఉండొచ్చు. కానీ ఓ దర్శకుడిగా మాత్రం శంకర్‌గారు విఫలం కాలేదు. అన్ని కమర్షియల్ హంగులు, సామాజిక సందేశం, పొలిటికల్ అంశాలు ఈ మూవీలో ఉన్నాయి'' అని అన్నారు శ్రీకాంత్. రామ్‌చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'గేమ్ చేంజర్'. కియారా అద్వానీ హీరోయిన్. అనిత సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, 'దిల్' రాజు ప్రొడక్షన్స్ పతాకాలపై 'దిల్' రాజు, శిరీష్ నిర్మించిన ఈ చిత్రం తెలుగు, తమిళ, హిందీ భాషల్లో జనవరి 10న విడుదల కానుంది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ– ''గేమ్ చేంజర్'లో నేను చేసిన సీయం రోల్ గురించి శంకర్‌గారు నాకు చెప్పినప్పుడు నాకెందుకు ఈ పాత్ర చెబుతున్నారు? అని ఆలోచించాను. కానీ సెకండాఫ్, ఫ్లాష్‌బ్యాక్ సీన్స్ విన్నాక ఈ పాత్రను నేనే చేయాలని డిసైడ్ అయిపోయాను. నా పాత్రలో కాస్త నెగటివ్ షేడ్స్ కూడా ఉంటాయి. మా నాన్నగారి గెటప్‌ను రిఫరెన్స్‌గా తీసుకుని, నా గెటప్‌ను డిజైన్ చేశారు. ప్రోస్థటిక్ మేకప్ వాడాం. ఓసారి గెటప్‌తోనే నేను ఇంటికి వెళ్లడంతో మా అమ్మ షాక్ అయ్యారు. 'గేమ్ చేంజర్'లో అప్పన్నగా రామ్‌చరణ్ నటన నన్ను ఆశ్చర్యపరిచింది. ప్రస్తుతం కల్యాణ్ రామ్, సాయి తేజ్ సినిమాల్లో నటిస్తున్నాను'' అన్నారు.

అరెస్ట్ చేయకుండా ఉంటే బాగుండేది

శనివారం ఉదయం అల్లు అర్జున్‌ను కలిశాను. మేం అందరం చాలా బాధపడ్డాం. ఎందుకంటే అది (డిసెంబరు 4 సంధ్య థియేటర్ వద్ద జరిగిన సంఘటనను పరోక్షంగా ప్రస్తావిస్తూ..) ఊహించనిది. హీరోలందరూ ప్రతి సినిమా రిలీజ్ రోజున వెళ్తాం. ఇది వరకు చాలాసార్లు వెళ్లాడు (అల్లు అర్జున్‌ను ఉద్దేశిస్తూ). అందరం ఆర్టిస్టులు వెళ్తాం. ఎప్పుడు కూడా ఆ తరహా ఇన్సిడెంట్ జరగలేదు. దురదృష్టవశాత్తు అలా జరిగిపోయింది. ఓ ప్రమాదం జరిగినట్లుగా జరిగిపోయింది. కానీ చట్టం ఉంది. ఎఫ్ఐఆర్ నమోదు అయిన తర్వాత అరెస్టు చేయాలి కాబట్టి అలా చేశారు. అది దురదృష్టకరం. కానీ, అలా చేయకపోయి ఉంటే బాగుండేది అనిపించింది.

సందేశాలు ఇవ్వను... తీసుకోను - ఉపేంద్ర



''ఆడియన్స్ వినోదం కోసం థియేటర్స్‌కు వస్తారు. వారిని అలరించే అన్ని కమర్షియల్ హంగులు 'యూఐ' సినిమాలో ఉన్నాయి. నార్మల్‌గా చూసినప్పుడు 'యూఐ' ఓ సినిమాగా ఆడియన్స్‌ను మెప్పిస్తుంది. కానీ కొంచెం లోతుగా ఆలోచిస్తే కథలో మరో లేయర్ కనిపిస్తుంది. పొలిటికల్ యాంగిల్ కనిపిస్తుంది. ఇంకా డెప్త్‌గా వెళితే ఫిలాసఫికల్ యాంగిల్ కనిపిస్తుంది. ఇలా ఈ సినిమాలో అన్నీ కొత్తగా ట్రై చేశాను. ఆడియన్స్ ఎలా రియాక్ట్ అవుతారో చూడాలి. ఎందుకంటే నా దృష్టిలో ప్రేక్షకులే సూపర్ స్టార్స్. ఈ విషయాన్ని నా తొలి సినిమాతోనే గ్రహించాను. వాళ్లు ఫిల్మ్‌మేకర్స్ కంటే పైనే ఉంటారు'' అని ఉపేంద్ర అన్నారు. కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర హీరోగా నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'యూఐ'. లహరి ఫిల్మ్స్, జీ మనోహరన్, కేపీ శ్రీకాంత్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 20న విడుదల కానుంది. గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ఈ సినిమాని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ– ''నా ప్రతి సినిమాకు ఏదో ఒక కొత్తదనాన్ని ప్రయత్నిస్తుంటాను. ఏంజెల్స్ వెళ్లడానికి భయపడే దారిలో.. ఒక ఫూల్ వెళ్తాడనేది సామెత. బహుశా ఆ గట్ ఫీలింగ్‌తో వెళ్తున్నానేమో(నవ్వుతూ). అయితే నేను ఫీలయ్యే కథనే ఆడియన్స్ కూడా ఫీలవుతున్నారనుకుని, కొందరితో చర్చించి, 'యూఐ' సినిమా తీశాను. 'యూఐ' అంటే ఏమిటో థియేటర్స్‌లో చూడండి. 'యూఐ' వార్నర్ అంటూ వచ్చిన ఈ సినిమా వీడియోలో 'కల్కి 2898 ఏడీ' మూవీలోని కాంప్లెక్స్ తరహా విజువల్స్ కనిపించాయంటున్నారు. కానీ 'కల్కి 2898 ఏడీ' సినిమా మైథలాజికల్. 'యూఐ' మూవీ సైకలాజికల్. ఒక సినిమాతో మరొక దానికి సంబంధం లేదు. 'యూఐ'కి పార్టు 2 లేదు. ఈ సినిమాకు చాలా ఖర్చు పెట్టిన నిర్మాతలకు థ్యాంక్స్. టెక్నాలజీని మనం ఎలా ఉపయోగించుకుంటున్నాం అన్నదే ముఖ్యం. ఇప్పుడున్న టెక్నాలజీతో రూమ్‌లోనే సినిమా తీయొచ్చు. ఓ ఫిల్మ్ మేకర్‌గా నేను ఏం మార్చలేను. నన్ను నేనే మార్చుకోలేకపోతున్నాను. అందుకే సందేశాలు ఇవ్వను. తీసుకోను. సినిమా అంటే వ్యాపారమే. సినిమా సక్సెస్ వేరు... పొలిటికల్ సక్సెస్ వేరు'' అని అన్నారు.

అల్లు అర్జున్ మంచి పెర్ఫార్మర్. ఆయనకు నేను ఫ్యాన్. త్రివిక్రమ్ అంటే కూడా ఇష్టమే. వారి కాంబోలో వచ్చిన 'సన్నాఫ్ సత్యమూర్తి' లో నటించడం హ్యాపీ. ఇతర ప్రాజెక్ట్స్‌తో బిజీగా ఉండటం వల్లే తెలుగులో చేయలేకపోయాను. అల్లు అర్జున్‌ని అరెస్ట్ చేశారు.. ఆయన బయటకు వచ్చారు. సమస్య లేదు.

రజనీకాంత్ గారికి నేను ఏకలవ్య శిష్యుణ్ణి. ఆయన హీరోగా నటిస్తున్న 'కూలీ' సినిమాలో నటించడాన్ని అదృష్టంగా భావిస్తున్నాను. నా కల నిజమైనట్లుగా ఉంది. దాదాపు పాతిక సంవత్సరాల క్రితం రజనీకాంత్‌గారిని కలిశాను. ఆయన అప్పుడు నాకు చెప్పిన విషయాల అర్థం ఏమిటో నాకు ఇప్పుడు తెలుస్తోంది.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



37 సం॥ గల బిజినెస్ చేసే వరునికి 1వ లేదా 2వ సంబంధం వధువు కావలెను. పిల్లలు ఉన్నా పర్వాలేదు. కుల ప్రసక్తి లేదు. నో డౌరి. Ph: 9866724586, 6301943220 [H-783409]

SC హిందూ మాదిగ /కట్న ప్రసక్తి లేదు/ B.Tech, IIT/C.Govt.బ్యాంక్ P.O/ SBI/ 91000/-PM/5'10"ఎత్తు/28 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 9966760501 [HA-15338]

SC హిందూ మాల /C.A/C.Govt. Asst. మేనేజర్/మిథాని/12 Lakhs PA/ 5'11" ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-15338]

ముదిరాజ్ /M.Tech/C.Govt.ట్యాక్స్ Asst / కమర్షియల్ ట్యాక్స్ Dept/50,000/-PM / 5'11" ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-15338]

మాదిగ /కట్నప్రసక్తి లేదు/B.Tech, IIT/ C. Govt. Asst. మేనేజర్/IOCL/1 Lakh. PM/ 5'10" ఎత్తు/28 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 7780299703 [HA-15338]

రజక/ B.Tech / C.Govt. మేనేజర్/ SBI / 80,000/-PM / 5'10"ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 7075953400 [HA-15338]

మాల/A: 32, Ht:5'8"/B.Tech, Sal: 65 లక్షలు. "A:33, Ht:5'11", B.Tech(IIT) 1Cr, "A:32, Ht:5'8", IFS. Ph: 7396915712 [HA-15339]

కమ్మ / సెటిల్డ్ / 47సం॥లు/5.9 / Well సెటిల్డ్ గల వరునికి వధువు కావలెను.(కుల పట్టింపు లేదు) బ్రోకర్స్, నో బ్రోకర్స్ , సెల్:8341205769. [NA-6733]

SC- Mala (Hindu)/2nd marriage/40y/PG/ 5'10"/SWE/1.6 Lak PM/Wants Hindu Bride only from Hyderabad & Telangana Areas only- 8187861989 Direct (No Brokers) [H-782792]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Citizen, BS, 27, 6' 2", Engineer, 120 K, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 30, 5' 8", HR Specialist, 14 L P/A, 7 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి ME, MS, 27, 5' 10", Sales Force, 240 K, H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 11", SWE, 160 K, 15 Crores, H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి BA, LLM, 24, 5' 5", Associate, 19 L P/A, 100 Crores, Hyd, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Canada, BE, MS, 28, 5' 7", Data Engineer, 3 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (NIT), MS, 25, 5' 6", SWE, 100 K, H1, USA, Rich, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MS, 29, 5' 4", PG Doctor, Rich Family, Hyderabad, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి Citizen, BS, MS, 33, 5' 7", Director, 25 Crores, USA Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి UK, BE (BITS), 30, 5' 10" SWE, 120 K Ponds, 6 Crores. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Residency Doctor MBBS, MD, 29, 5' 11", 10 Crores, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, MBA, 45, 5' 10", SWE, Rich Family, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 27, 5' 3", Analyst, 12 L P/A, 20 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA, 26, 5' 4", Engineer, 20 L P/A, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Residency Doctor, 29, 5' 2", USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, Degree, 33, 5' 7", Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

★★

కాపు, II nd, Age: 48yrs, H: 5'6", BA, గవర్నమెంట్ జాబ్ వరునకు వధువు కావలెను. డైరెక్ట్‌గా సంప్ర ॥ 93922 74699, 73829 00793. [B-1190035]

వరుడు కావలెను



కుల, ఆస్తి పట్టింపు లేదు. జాబ్, వ్యాపారం, ఫ్లాట్స్, 6 కోట్ల ప్రాపర్టీ అందమైన సాంప్రదాయ వధువుకి 1వ, 2వ వరుడు కావలెను ఇల్లరికం OK, అని వయస్సుల వారికి సంబంధాలు కలవు. త్వరగా కుదుర్చబడును. Ph: 8309968531 [H-782727]

రెడ్డి/2nd మ్యారేజ్/వయస్సు : 30, H:5'4"/సొంత బిజినెస్ గల అందమైన వధువుకి వరుడు కావలెను. 1st/2nd అన్ని కులాలు & వయస్సుల వారికి సంబంధాలు కలవు. (ఇల్లరికం ఓకే) Ph: 8143011223 [H-782727]

కాపు కమ్మ /36yr/ఫెయిర్/కులపట్టింపు లేదు/ Govt. ఎంప్లాయ్/80K (PM), వెల్ సెటిల్డ్/2 సొంత ఇల్లులు & బిజినెస్ కలిగిన వధువుకి వరుడు కావలెను (1st, 2nd మ్యారేజ్ & ఇల్లరికం OK) సంప్ర : 9640133485 [H-783654]

SC మాల / 25/5'5"/B.Tech, MBA/ SWE/ IBM Banglore/80,000/-Pm/వెల్ సెటిల్డ్ గల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 9346675639 [H-782727]

కుమ్మరి/M.Sc /Govt.Jr.Asst./ MRO. ఆఫీస్ /42000/-PM / 5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618008271 [HA-15338]

యాదవ/M.Tech / C.Govt. సైంటిస్ట్/ ఇస్రో / 8 Lakhs PA/5'5"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8297439565 [HA-15338]

వడ్డెర/B.Tech /C.Govt.Asst. మేనేజర్ / కెనరా బ్యాంక్/65000/-PM/5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8341650195 [HA-15338]

యాదవ/B.Tech / Govt.ఎంప్లాయి/ కస్టమ్స్ Dept / 65000/-PM / 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. 7075953400 [HA-15338]

మాల/B.Tech / C.Govt. బ్యాంక్ P.O/ యూనియన్ బ్యాంక్/42000/-PM/ 5'4" ఎత్తు/24 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7416584304 [HA-15338]

రెండో పెళ్ళి / విడో/ 47y / Prohibition & Excise Dept/1 L PM/సొంత విల్లా & ల్యాండ్స్ / కోట్ల ప్రాపర్టీ గల అందమైన వధువుకు కుల ప్రసక్తి లేని వరుడు కావలెను. Ph: 9550817409 [H-782792]

గౌడ / విడో/ 49y / MA, B.Ed/Education Dept VRS/40K PM/Business, Own House రెంట్స్, పొలాలు / 2L PM గల అందమైన వధువుకు FC/BC వరుడు కావలెను. (ఇల్లరికం, పిల్లలున్నా OK) Ph: 7702043224 [H-782792]

రెండవ పెళ్ళి/విడో/50y/Govt. ఆఫీసర్ / ఒంగోలు /1 L PM/Own House (Rents)/ Well సెటిల్డ్ ఏ బాదరబందీలేని ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను (పాస్‌పోర్ట్ ఉండును) Ph:8519803423 [H-782792]

రెడ్డి/కమ్మ/విడో/50/V.Fair/Govt.Rtd లెక్చరర్/ 3 సొంత ఇల్లులు/Gold Business/28 ఎకరాల పంటపొలాలు కలిగిన పిల్లలు లేని వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తిప్రసక్తి లేదు. Ph: 7095001526 [H-783511]

రెడ్డి/50/విడోవర్/డిగ్రీ/ప్రైవేట్ జాబ్/ వెల్ సెటిల్డ్/7 ఎకరాల పొలం గల వధువుకి కుల, ఆస్తి పట్టింపులేని వరుడు కావలెను. Ph: 9705499686 [H-783511]

BC/50/విడో/గవర్నమెంట్ స్టాఫ్‌నర్సు/ సొంత ఇల్లు/3 ఎకరాల పంట భూమి గల వధువుకి స్నేహపూర్వకమైన వరుడు కావలెను (Whatsapp): 7416249467 [H-783511]

రెడ్డి/2nd మ్యారేజ్ (కుల, ఆస్తి) పట్టింపు లేదు, Age: 31, Pvt. Job Own Properties గల వధువుకి, వరుడు కావలెను, (ఇల్లరికం OK) అన్ని వయస్సుల వారికి 1st-2nd సంబంధాలు కలవు. Ph: 9059099496 [HA-15339]

కుల పట్టింపు లేదు/21y&23y&25y&27y&29y&30y&32y&34y &36y&37y&39y&40y&42y &44y&45y&47y&48y&50y/"మా సేవ" మ్యారేజ్ బ్యూరో (Since 1998): PH/WA: 9291503949 [HA-15339]

రెడ్డి/కుల పట్టింపు లేదు/29y/B.Com/3 కోట్ల స్థిరాస్తి కలిగిన వధువుకు 1వ లేదా 2వ వరుడు కావలెను. ఆస్తి పట్టింపు లేదు. మీ ఫోటోలు వాట్సాప్‌లో సెండ్ చేయండి. Ph: 8142060040 [HA-15339]

రెడ్డి/విడో/కుల, ఆస్తి, ప్రసక్తి లేదు/Age: 35/ Qly : B.Com/Pvt. Job, అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం అయినా OK). All Cast marriages Available. Ph: 8121347478 [HA-15339]

కుల పట్టింపు లేదు /44yr/5'3"/Govt. టీచర్/ 80K/వెల్ సెటిల్డ్/Hydలో సొంత ఇల్లు, 1 బాబు ఉన్న వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం, 1వ & 2వ మ్యారేజ్ OK) ఫీజు 1000/- సంప్ర : 7286031653 [H-783654]

రెడ్డి/32yr / 5'5" / కులపట్టింపు లేదు/ M.Com/ Govt.ఎంప్లాయ్/75K (PM), వెల్ సెటిల్డ్ & సొంత ఇల్లు కలిగిన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం & పిల్లలు ఉన్నా OK) సంప్ర : 9133672661 [H-783654]

కుల ప్రసక్తి లేదు/37yr/ డైవర్స్/Govt. ఎంప్లాయ్/3,50,000/- వెల్ సెటిల్ /అందమైన వధువుకి వరుడు కావలెను. సంప్రదించండి : 8332006483 [H-783654]

వేదికలు



కుల పట్టింపు లేని అన్ని కులాల వారికి, 1వ/2వ/లేట్/విడో/విడోయర్స్/పెన్షనర్స్, వ॥ 21-80 సం॥ త్వరగా సంబంధాలు చూడబడును. (శ్రీలత శ్రీ రిజిస్ట్రేషన్) సంప్ర : 9676916491 [H-783654]

రజక/ డాక్టర్స్, ఇంజినీర్స్, లాయర్స్, ఇండియా, అబ్రాడ్, గవర్నమెంట్ జాబ్ వధూ వరుల వివాహ సంబంధాలకై సంప్ర॥ కోట్ల శ్రీనివాస్. Ph: 9391265304/8106303155 [H-782727]

అన్ని కులాల, డాక్టర్స్, ఇంజినీర్స్ /Govt. Jobs/ బిజినెస్/ Abroad సంబంధాలకై సంప్రదించండి. Ph: 9100357969, 9640876803 [H-782727]

వనస్థలిపురం (Hyd) "దుబ్బాక మాట్రిమోనీ" రెడ్డి పెళ్ళి సంబంధాలకై సంప్ర : Verified Profiles (కెనడా, ఆస్ట్రేలియా, అమెరికా, లోకల్) సంప్రదించండి. Ph: 8187060996 [H-783511]

క్రిస్టియన్స్, హిందూ, మాల, మాదిగ, కమ్మ, కాపు, రెడ్డి, రాజులు, శెట్టిబలిజ. etc... all castes, NRI, IAS, IPS, బిజినెస్, సాఫ్ట్‌వేర్ ఎంప్లాయ్. Ph: 7416094972, 9502216460 [H-783511]

స్నేహ 2nd మ్యారేజ్ బ్యూరో: స్త్రీ/పు అన్ని కులాల వారికి 2nd, లేట్, ఉద్యోగ, వ్యాపార, ఆస్తులు కల్గిన సంబంధాలు కుదుర్చబడును. Ph: 8688515381 [HA-15344]

కాపు/మున్నూరు కాపు వధూవరుల స్వయంవరం Free Register 15/Dec/2024న కమలానగర్ వెల్ఫేర్ ఆఫీస్, ECIL, Hyderabad నందు. Ph: 9704656103, 9533608887 Whatsapp [HA-1194]

Fast Settelement-సాఫ్ట్‌వేర్స్,సూపర్ స్పెషాలిటీ డాక్టర్స్, అబ్రాడ్,గ్రూప్ ఆఫీసర్స్, VIP వారికి 1st, 2nd పెళ్ళి సంబంధాలు చూడబడును. పూర్ణ మాట్రిమోని,తిరుపతి, 7093722724. [T-3233]

కురువ/కురుమ/కురుబ: వివాహ వేదిక 05-01-2025, ఉ॥ 9.00 గంటలకు, జిల్లా పరిషత్‌లో, కర్నూలు, ఆంధ్ర. బయోడేటా, కలర్ ఫోటోలు. రిజిస్ట్రేషన్ ఫీజు: 800/-. 90327 41194, 94407 56199 [L-783215]

YSR Matrimony. Kondapur Hyderabad. only for Reddys Please contact for suitable marriage alliance. Ph: 9666504949 [H-782792]

★★

మాల (క్రైస్తవ, హిందూ) B.Tech, M.Tech, MS, MBA, MBBS చదువులతో డాక్టర్స్, సాఫ్ట్‌వేర్, బ్యాంక్ జాబ్ చేస్తున్న వధూవరుల వివరాలకు kalyanamala.org © 9440545049 [B-1172570]

MALA-MADIGA CHRISTIAN/ HINDU IAS, IPS, Doctors (PG), Bank POs, Railway JES, Govt employees NIT, IIT & IIMS. Cont:99497 20682. [P-779381]

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు

3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

AP+TS+Metros: (Chennia + Bengaluru + Delhi + Mumbai)	1800/- for 4 Lines 485/- Extra Line
Telangana: (Incl. Hyd)	1100/- for 4 Lines 300/- Extra Line
Andhra Pradesh: (Incl. Hyd)	1350/- for 4 Lines 375/- Extra Line

* Color 25% Extra | గమనిక: ప్రకటనలపై 5% GST అదనం

అనంతపూర్-9912220718	గుంటూరు - 9912220356
కర్నూలు - 9010825556	విజయవాడ - 9912225442
YSR కడప - 9951602932	తాడేపల్లిగూడెం-9912220558
తిరుపతి - 9912220586	రాజమండ్రి - 9912220358
నెల్లూరు - 9951602861	విశాఖపట్నం - 9912220550
ఒంగోలు - 9912225431	శ్రీకాకుళం - 9912220343

సాక్షి కార్యాలయంలో లేదా ఫోన్ ద్వారా సంప్రదించగలరు

[illegible] విజయవాడ-10. ✆ 9912225442. [illegible]@gmail.com

'ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి'

సాక్షి, అమరావతి: నెల్లూరు జిల్లా రైతు నక్కల వినోద్‌కుమార్ ఆత్మహత్యకు కారణమైన ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోవాలని, కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని ఏపీ రైతు సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య, కార్యదర్శి కె.ప్రభాకర్‌రెడ్డి శనివారం ప్రకటన విడుదల చేశారు. రామాయపట్నం పోర్టు నిర్మాణానికి భూ సేకరణలో భూమి కోల్పోయి ఏళ్లు గడిచినా పరిహారం రాక, పరిహారం వస్తుందో రాదో అనే ఆందోళనతో నెల్లూరు జిల్లా గుడూరు మండలం చేవూరుకి చెందిన నక్కల వినోద్‌కుమార్ (35) బలవన్మరణానికి పాల్పడడం బాధాకరమని తెలిపారు. ఘటనపై చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు, రెవెన్యూ మంత్రి అనగానికి లేఖ రాసినట్లు వారు పేర్కొన్నారు.

రెండో రోజు మాజీ ఏఎస్పీ విజయపాల్ విచారణ

ఒంగోలు టౌన్: అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు కస్టడీ కేసులో అరెస్టయిన సీఐడీ మాజీ అదనపు ఎస్పీ విజయపాల్ విచారణ పూర్తి చేసిన అనంతరం ఆయనను గుంటూరుకు తరలించారు. శుక్రవారం విచారణకు వచ్చిన ఆయనను మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 7 వరకు, రెండో రోజు శనివారం ఉదయం 10 గంటలకల్లా జిల్లా పోలీసు కార్యాలయానికి తీసుకొచ్చి మధ్యాహ్నం 2 వరకు ఎస్పీ ఏఆర్ దామోదర్ విచారించారు. విచారణ ప్రక్రియ మొత్తం విజయపాల్ న్యాయవాది సమక్షంలో జరిగినట్టు తెలుస్తోంది.

ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు 41ఏ నోటీసు



టెక్కలి: ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు శనివారం టెక్కలి పోలీసులు 41ఏ నోటీసు ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌పై దువ్వాడ శ్రీనివాస్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇటీవల ఆ పార్టీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి కణితి కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నోటీసు అందజేశారు. దువ్వాడ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జనసేన కార్యకర్తలు తనను ఇష్టం వచ్చినట్లు దుర్భాషలాడుతున్నారని, చంపేస్తామని బెదిరిస్తున్నారని చెప్పారు. వాటన్నింటిపై సాక్ష్యాలతో సహా టెక్కలి పోలీసులకు ఫిర్యాదు చేశానని తెలిపారు. ఇటీవల ఇచ్చిన తన ఫిర్యాదును పోలీసులు పట్టించుకోకుండా రెండేళ్ల క్రితం పవన్‌ను తాను దుర్భాషలాడానని ఓ వ్యక్తి చేసిన ఫిర్యాదును అడ్డం పెట్టుకుని ఇప్పుడు నోటీసులివ్వడం కక్షపూరితమన్నారు.

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా లక్ష్మీపార్వతి

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నందమూరి లక్ష్మీపార్వతిని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. తెనాలి నియోజకవర్గానికి చెందిన గడ్డేటి సురేంద్రను పార్టీ ఎస్సీ విభాగం గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం వేర్వేరు ప్రకటనలు విడుదల చేసింది.

నేడు విశాఖ సిటీ కార్యాలయం ప్రారంభం

విశాఖపట్నం మద్దిలపాలెం కృష్ణాకాలేజీ రోడ్డులో వైఎస్సార్‌సీపీ సిటీ కార్యాలయాన్ని ఆదివారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభించనున్నట్లు పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.

రెగ్యులరైజ్ చేయాలని కాంట్రాక్ట్ లెక్చరర్ల వినతి

సాక్షి, అమరావతి: తమ సర్వీస్‌ను రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాలల్లోని కాంట్రాక్ట్ లెక్చరర్లు సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కాంట్రాక్ట్ లెక్చరర్ల జేఏసీ చైర్మన్ కుమ్మరకుంట సురేశ్, కో-చైర్మన్ కల్లూరి శ్రీనివాస్ శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎంను కలిసి వినతిపత్రం సమర్పించారు. కాంట్రాక్ట్ లెక్చరర్ల రెగ్యులరైజేషన్ ప్రక్రియ సార్వత్రిక ఎన్నికల కోడ్‌తో ఆగిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో కాంట్రాక్ట్ లెక్చరర్ల ఉద్యోగ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచాలని కోరారు. పరిశీలించి న్యాయం చేస్తానని సీఎం హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు.

విద్యార్థుల గుండెల్లో ట్రంప్ 'బెల్స్'



సాక్షి, హైదరాబాద్: 'అమెరికా ఫస్ట్' అన్న అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నినాదం మన విద్యార్థులు, ఉద్యోగుల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తోంది. ట్రంప్ అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో భారీ విజయం సాధించి జనవరి 20న బాధ్యతలు స్వీకరించనుండటం ఒకవైపు మోదాన్ని, మరోవైపు ఖేదాన్ని కలిగిస్తోంది. ప్రతిభావంతులైన నిపుణులకు అమెరికా రెడ్ కార్పెట్ పరుస్తుందని చెబుతూనే... విద్య, ఉద్యోగ అవకాశాల కోసం వచ్చే వారిపై ఆంక్షలు విధిస్తామని, ఇమ్మిగ్రేషన్ నిబంధనలను కఠినతరం చేస్తామని ఎన్నికల సమయంలో ట్రంప్ ప్రకటించారు. ఇది లక్షలాది మంది తెలుగు విద్యార్థులను ఆందోళనకు గురిచేస్తోంది. దీనితో అమెరికాలోని వివిధ విద్యాసంస్థల్లో చదువుకుంటున్న మన విద్యార్థులు జనవరి 20వ తేదీలోగా అమెరికాకు చేరుకోవాలనే ఉద్దేశంతో పరుగులు పెడుతున్నారు. ఇమ్మిగ్రేషన్ నిబంధనలు కఠినతరం కావొచ్చనే ఉద్దేశంతో ఆ దేశ విశ్వవిద్యాలయాలు కూడా విదేశాల్లోని తమ విద్యార్థులు త్వరగా క్యాంపస్‌కు చేరుకోవాలంటూ నోటీసులు ఇస్తున్నాయి. జూమ్ మీటింగ్‌లు, వెబ్‌నార్‌లు ఏర్పాటు చేస్తున్నాయి. దీనితో సెలవుల కోసం ఇళ్లకు వచ్చిన తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు 1.5 లక్షల మందికిపైగా విద్యార్థులు తమ సెలవులు పూర్తికాకుండానే అమెరికాకు పయనం అవుతున్నారు. మరోవైపు ట్రంప్ రాక నేపథ్యంలో స్టూడెంట్ వీసాలు కూడా గణనీయంగా తగ్గినట్టు తెలిసింది. గతేడాదితో పోల్చితే ఈసారి 40 శాతం వీసాలు తగ్గినట్లు కన్సల్టెన్సీలు చెబుతున్నాయి. అమెరికాలో చదువుకోవాలనుకొనే విద్యార్థులను ఇది నిరాశకు గురిచేస్తోందని పేర్కొంటున్నాయి.

యూఎస్‌లో భారతీయ విద్యార్థులు:	3.35 లక్షలు
అందులో తెలుగు విద్యార్థులు:	సుమారు 56 శాతం
వీరిలో తెలంగాణ నుంచి వెళ్లినవారు:	34 శాతం..
ఏపీ నుంచి వెళ్లినవారు:	22 శాతం..

హడావుడిగా పెళ్లిళ్లు..

ఇమ్మిగ్రేషన్ నిబంధనలు కఠిన తరం కావొచ్చనే వార్తల నేపథ్యంలో యూఎస్‌లో హెచ్-1బి వీసాలపై ఉంటున్నవారు హడావుడిగా పెళ్లిళ్లు చేసుకుంటున్నారు. జనవరి 20 తర్వాత డిపెండెంట్ వీసాల్లో మార్పులు రావొచ్చని.. ఆలోగా పెళ్లి చేసుకొని జీవిత భాగస్వామితో అమెరికా వెళ్లాలని భావిస్తున్నారు. ఇలాంటి వారు ఎంగేజ్‌మెంట్ అయినా కాకున్నా ముహూర్తాలు పెట్టేసుకుంటున్నారు.

ఇల్లీగల్ ఉద్యోగాల జోలికి వెళ్లొద్దు..

ఓపీటీ (పార్ట్ టైమ్)కి మాత్రమే అర్హత కలిగిన వాళ్లు సీపీటీ (ఫుల్‌టైమ్) ఉద్యోగాల వైపు మొగ్గుచూపుతున్నారు. సీనియర్ల మాటలు విని నష్టపోతున్నారు. అలాంటి తప్పుడు పద్ధతులు కష్టాలకు గురిచేస్తాయి. తెలుగు రాష్ట్రాల నుంచి వెళ్లేవారిలో కొందరు ఏదో ఒక విద్యాసంస్థలో చేరి.. నిబంధనలకు విరుద్ధంగా ఫుల్‌టైమ్ ఉద్యోగాలు చేస్తున్నారు. సంపాదించుకోవాలనే ఉద్దేశంతో కొందరు ఆన్‌లైన్ కోర్సుల్లో చేరి ఫుల్‌టైమ్ ఉద్యోగాలను ఆశిస్తున్నారు. తాము చదివే విద్యాసంస్థలకు, పనిచేసే ప్రదేశాలకు ఏ మాత్రం సంబంధం ఉండదు. అలాంటి వారికి సమస్య. స్టేటస్ ఉన్న నిజమైన విద్యార్థులు సెలవులు ముగిసిన తర్వాత ఎప్పుడైనా అమెరికా వెళ్లవచ్చు

– హిమబిందు, కాన్వొకేషన్స్ స్కేర్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ,అమీర్‌పేట్

గత హయాంలోనే ట్రంప్ కొరడా..

ట్రంప్ గతంలో తొలిసారి అమెరికా అధ్యక్షుడిగా అధికారం చేపట్టిన వెంటనే ఇమ్మిగ్రేషన్ నిబంధలను కఠినం చేశారు. వెనెజువెలా, మెక్సికోతోపాటు తొమ్మిది అరబ్ దేశాల విద్యార్థులు, జనం రాకపోకలపై ఆంక్షలు విధించారు. రకరకాల విద్యాసంస్థల్లో చదువుకుంటున్నట్టు అడ్మిషన్లు తీసుకొని ఫుల్‌టైమ్ ఉద్యోగాలు చేసే విదేశీ విద్యార్థులపై తీవ్ర ఆంక్షలు విధించారు. అడ్డదారుల్లో హెచ్-1 వీసాలు పొంది ఉద్యోగులుగా చలామణీ అయ్యే వారిని గుర్తించి వీసాలు రద్దు చేసేందుకు కూడా చర్యలు చేపట్టారు. అంతేకాదు.. అమెరికాకు వెళ్లే విదేశీ విద్యార్థులకు సంబంధించి ఏ చిన్న పొరపాటు ఉన్నా స్వదేశాలకు తిప్పి పంపారు కూడా. అమెరికన్లకు దక్కాల్సిన ఉద్యోగాలను విదేశాలకు చెందినవారు ఎగరేసుకెళ్తున్నారన్న ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్టు ట్రంప్ ప్రకటించడం గమనార్హం.

ఇప్పుడు మరింత కఠినంగా ఆంక్షలు!

ఇటీవలి ఎన్నికల్లోనూ ట్రంప్ ఇదే తరహాలో ప్రకటనలు చేశారు. విదేశాలకు చెందిన భార్యాభర్తలు అమెరికాలో ఉంటూ పిల్లలను కంటే వారికి అమెరికన్ పౌరసత్వం ఇవ్వబోమని తేల్చి చెప్పారు. తప్పుడు పద్ధతుల్లో ఉద్యోగాలు చేసేవారి ఇమ్మిగ్రేషన్‌ను రద్దు చేస్తామన్నారు. అమెరికాలోని టాప్ వర్సిటీల్లో చదువుకొనేవారు, క్యాంపస్ ఎంపికల్లోనే ఉద్యోగాలు పొందేవారికి గ్రీన్‌కార్డు ఇస్తామని ట్రంప్ ప్రకటించారు. దీనితో అమెరికా ఇమ్మిగ్రేషన్ చట్టాల్లో ఎలాంటి మార్పులైనా చోటు చేసుకోవచ్చని భావిస్తున్నారు. ఆ దేశ విద్యాసంస్థలు విదేశీ విద్యార్థులను త్వరగా యూఎస్‌కు చేరుకోవాలంటున్నాయి. గత హయాంలోని పరిణామాలను దృష్టిలో ఉంచుకుని.. ఈసారి జనవరి 20 తర్వాత వెళ్లేవారికి పోర్ట్ ఆఫ్ ఎంట్రీలో ఇబ్బందులు తలెత్తవచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది.

విద్యా సంస్థల ఎంపికే కీలకం..

ట్రంప్ ఆంక్షలను కొట్టిపారేయడానికి వీల్లేదని, అలాగని అతిగా భయపడాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. విద్యార్థులు ఎంపిక చేసుకొనే విద్యా సంస్థలు, యూనివర్సిటీలు, చేరబోయే ఉద్యోగాలు ఏమిటన్నది కీలకమని సూచిస్తున్నారు. ''నిబంధనలకు విరుద్ధంగా సరైన సర్టిఫికెట్లు ఇవ్వడం, డాక్యుమెంట్లు సమర్పించకపోవడం, నకిలీ విద్యాసంస్థల్లో చదవడం వంటివి చేసేవారు మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది'' అని హైదరాబాద్‌లోని అమీర్‌పేట్‌కు చెందిన ఓ కన్సల్టెన్సీ సంస్థ ప్రతినిధి స్పష్టం చేశారు.

విద్యార్థులకు తోడు న్యూఇయర్ సందడితో..

విద్యార్థులు అమెరికాకు క్యూ కట్టడంతోపాటు క్రిస్మస్ సెలవులు, నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో యూఎస్‌కు వెళ్లే పర్యాటకుల సంఖ్య పెరిగింది. దీనితో విమాన టికెట్లకు డిమాండ్ మరింతగా పెరిగి.. చార్జీలు అనూహ్యంగా పెరిగాయి. గతంలో రూ.70 వేల నుంచి రూ.80 వేల వరకు అందుబాటులో ఉన్న రౌండప్ చార్జీలు ఇప్పుడు రూ.2 లక్షల వరకు చేరడం గమనార్హం.

శ్రీకాళహస్తిలో రిసార్ట్ కూల్చివేతకు కుట్ర

- ఉదయం ప్రహరీ.. సాయంత్రం ముఖద్వారం కూల్చివేత
- నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేసిన మున్సిపల్ అధికారులు
- ఎమ్మెల్యే డైరెక్షన్‌లో అధికారుల యాక్షన్!
- వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా పనిచేశారన్న అక్కసుతోనే విధ్వంసం



శ్రీకాళహస్తిలోని రివర్ వ్యూ రిసార్ట్ ముఖద్వారాన్ని కూల్చివేస్తున్న దృశ్యం

సాక్షి టాస్క్‌ఫోర్స్: తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుల ఆస్తులే లక్ష్యంగా విధ్వంసానికి తెగబడుతున్నారు. గత ఆరు నెలల్లో సుమారు 175 నిర్మాణాలను కూల్చివేశారు. తాజాగా శ్రీకాళహస్తి మున్సిపాలిటీ పరిధిలో స్వర్ణముఖి నది ఒడ్డున 2017 టీడీపీ హయాంలోనే నిర్మించిన రివర్‌వ్యూ రిసార్ట్‌ను... నేడు అక్రమం అంటూ ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే నేలమట్టం చేసేందుకు సిద్ధమయ్యారు. శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే తాటిపర్తి చెంచురెడ్డి అల్లుడు శేఖర్‌రెడ్డికి చెందిన రిజిస్ట్రేషన్ స్థలంలో రివర్ వ్యూ రిసార్ట్ నిర్మించారు. రిసార్ట్ నిర్మాణానికి అన్ని అనుమతులు ఉన్నాయని చెంచురెడ్డి కుమార్తె వెల్లడించారు. అయితే, సార్వత్రిక ఎన్నికల్లో శేఖర్‌రెడ్డి కుటుంబం వైఎస్సార్‌సీపీకి అనుకూలంగా పనిచేసింది. అందువల్లే వారిపై శేఖర్‌రెడ్డికి చెందిన రివర్ వ్యూ రిసార్ట్‌ను కూల్చివేసేందుకు స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి కుట్ర పన్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

తెల్లవారుజామునే వచ్చి...


మున్సిపల్ అధికారులు, పోలీసులు శనివారం వేకువజామున రివర్ వ్యూ రిసార్ట్ వద్దకు చేరుకుని కూల్చివేతకు సిద్ధమయ్యారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అక్కడకు చేరుకుని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ప్రైవేటు ఆస్తులలో ఏమిటీ దౌర్జన్యమని నిలదీశారు. అప్పటికే ప్రహరీ కొంత భాగాన్ని కూల్చి వేశారు. మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ శ్రేణులు అడ్డుకోవడంతో కూల్చివేతను తాత్కాలికంగా నిలిపివేశారు. శ్రీకాళహస్తిలో జరుగుతున్న విధ్వంసకాండ గురించి బియ్యపు మధుసూదన్‌రెడ్డి.. వైఎస్సార్‌సీపీ తిరుపతి, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకరరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. భూమన వెంటనే శ్రీకాళహస్తిలోని రివర్‌వ్యూ రిసార్ట్ వద్దకు చేరుకుని కనీసం నోటీసులు ఇవ్వకుండా కూల్చివేయడం సరికాదని, నిబంధనలు పాటించాలని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం కూడా హోటల్ వద్దకు చేరుకుని నిర్మాణాలు కూల్చివేతను తప్పుబట్టారు. ఇంతలోనే మరోసారి అధికారులు కూల్చివేతకు సిద్ధం కాగా.. బియ్యపు మధుసూదన్‌రెడ్డి, హైకోర్టు మాజీ న్యాయవాది ప్రభాకర్‌రెడ్డి గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను మున్సిపల్ కమిషనర్, అధికారులకు చదివి వినిపించారు. రిజిస్టర్ భూమిలో నిర్మించిన భవనాన్ని ఎలా కూలుస్తారని? అక్రమ నిర్మాణమే అయినా వారం ముందే నోటీసులు ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. అక్రమ నిర్మాణాలు అయినా శని, ఆదివారాల్లో ఎటువంటి చర్యలు తీసుకోరాదని స్పష్టంచేశారు. దీంతో మున్సిపల్ కమిషనర్, పోలీసులు వెనకడుగు వేశారు. అయినా ఎమ్మెల్యే నుంచి మున్సిపల్ కమిషనర్, పోలీసులపై ఒత్తిడి రావటంతో ప్రహరీని పూర్తిగా కూల్చివేశారు.

ఒకవైపు అక్రమం అంటూనే.. మరోవైపు పరిహారం చెల్లిస్తామని..

ఉదయం నుంచి రివర్‌వ్యూ రిసార్ట్ అక్రమంగా నిర్మించారని, కూల్చివేస్తామని అధికారులు హడావుడి చేశారు. అయితే, మధ్యాహ్న సమయంలో అక్కడికి చేరుకున్న ఉన్నతాధికారులు మాత్రం 'స్వర్ణముఖి నది సుందరీకరణ కోసం స్థలం అవసరం ఉంది. కొంత తీసుకుంటాం. అందువల్ల కూల్చివేసిన నిర్మాణాలకు ఎంత నష్టం అయ్యిందో చెబితే పరిహారం చెల్లిస్తాం'అని చెప్పడం గమనార్హం. ఆ తర్వాత కూల్చివేతలు నిలిపివేసి అందరూ వెళ్లిపోయారు. కానీ, వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఎవరూ లేని సమయంలో సాయంత్రం అధికారులు మరోసారి జేసీబీతో వచ్చి రివర్ వ్యూ రిసార్ట్ ముఖద్వారాన్ని పూర్తిగా కూల్చివేశారు.

ఎమ్మెల్యే అనుచరుల దాష్టీకం.. మత్స్యకారుడు ఆత్మహత్యాయత్నం

- ఉప్పలంకలో మత్స్యకారుల షాపులు నేలమట్టం




అపస్మారకస్థితిలో మల్లాడి సింహాద్రి

కరప: కాకినాడ రూరల్ నియోజకవర్గంలో జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ అనుచరుల ఆగడాలు పెచ్చుమీరిపోతున్నాయి. తాజాగా వారు కరప మండలంలోని ఉప్పలంకలో మత్స్యకారుల షాపులపై పడ్డారు. ఇక్కడ మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి కల్పించే నిమిత్తం నాలుగేళ్ల క్రితం అప్పటి మంత్రి కురసాల కన్నబాబు కాకినాడ-యానాం హైవే రోడ్డులో 5షాపులు నిర్మించారు. వాటిని మత్స్యకారులైన భాగిరాజు, శ్రీనివాస్, దేవి, వీరబాబు, సతీష్‌కు ఇచ్చారు. వారు అక్కడ చేపలు విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. నానాజీ అనుచరుల కన్ను ఈ దుకాణాలపై పడింది. ఇక్కడ 5 షాపుల్లో వ్యాపారం చేసుకోవాలంటే రూ.10 లక్షలు మామూళ్లివ్వాలని, లేకపోతే వ్యాపారం చేయనీయబోమని ఎమ్మెల్యే అనుచరులు చెప్పారు. దీనిపై వ్యాపారులు ఎమ్మెల్యేను కలవగా.. ఎమ్మెల్యే తనకేమీ సంబంధం లేదని, వాళ్లతోనే మాట్లాడుకోవాలని చెప్పారు. ఈ క్రమంలో రోడ్డు పక్కన వ్యాపారాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, ఆ దుకాణాలను తొలగించాలని ఆర్ అండ్ బీ అధికారులకు ఎమ్మెల్యే అనుచరులు సూచించారు. దీంతో అధికారులు నోటీసులివ్వకుండా గత నెలలో 4 దుకాణాలను నేలమట్టం చేశారు. శనివారం మాజీ ఎంపీటీసీ మల్లాడి దేవికి చెందిన షాపును కూల్చే ప్రయత్నం చేయడంతో ఆమె భర్త సింహాద్రి పురుగుల మందు తాగాడు. అపస్మారక స్థితిలో ఉన్న ఆయన్ని ఆసుపత్రికి తరలించారు. కరప పోలీసులు ఆసుపత్రిలో మల్లాడి దేవి నుంచి స్టేట్‌మెంట్ తీసుకున్నారు. ఎమ్మెల్యే అనుచరులు ప్రసాద్, వీరబాబు, సత్తిబాబు, రాజు ఇదంతా చేయించారని చెప్పినా, స్టేట్‌మెంట్‌లో వాళ్ల పేర్లు రాయలేదు. దీనిపై బొమ్మిడి సతీష్ నిలదీయడంతో పోలీసులు ఎమ్మెల్యే అనుచరుల పేర్లు రాసుకుని వెళ్లారు.

కొత్త ఉద్యోగాలు రానున్నాయి

వచ్చే ఏడాది జనవరి – మార్చిలో దేశంలో కంపెనీలు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించనున్నాయి. ఈ విషయంలో ప్రపంచంలో అగ్ర దేశాలకంటే మనదేశమే ముందుండటం విశేషం. ఇందులో మనదేశ సగటు (నెట్ ఎంప్లాయ్‌మెంట్ అవుట్‌లుక్ – నియో) 40 కాగా, ప్రపంచ సగటు కేవలం 25% మ్యాన్‌పవర్ గ్రూప్ ఎంప్లాయిమెంట్ అవుట్‌లుక్ సర్వేలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. మనదేశంలో 3,150 కంపెనీల్లో సర్వే నిర్వహిస్తే.. వచ్చే ఏడాది కొత్తగా ఉద్యోగులను తీసుకునే ప్రణాళికలు/అవకాశం ఉందని చెప్పినవి 53%. కేవలం 13% మాత్రమే ఉద్యోగులను తీసుకోబోమని చెప్పాయి. మనదేశంలో ముఖ్యంగా ఐటీ కంపెనీల్లో 50%.. వచ్చే ఏడాది కొత్త ఉద్యోగులను తీసుకుంటామని చెప్పాయి. ఆ తరవాతి స్థానాల్లో రియల్ ఎస్టేట్ (44%), ఆరోగ్య రంగం (27%) ఉన్నాయి.





క్లుప్తంగా...

రేణిగుంట యువకుని ప్రతిభ



మాస్టర్ డిగ్రీ తీసుకుంటున్న సాయిహేమంత్‌కుమార్

రేణిగుంట: తిరుపతి జిల్లా రేణిగుంటకు చెందిన సాయిహేమంత్‌కుమార్ లండన్ యూనివర్సిటీ ఆఫ్ లీడ్స్‌లో మాస్టర్ డిగ్రీలో టాపర్‌గా నిలిచాడు. వెన్నెలకంటి కృష్ణమూర్తి కుమారుడు సాయి హేమంత్‌కుమార్ 2022 ఆగస్టు నెలలో 10గ్రాముల బుల్లి నానో ఉపగ్రహాన్ని తయారుచేసి ప్రపంచ రికార్డును దక్కించుకున్నాడు. 2023వ సంవత్సరంలో చెన్నైలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ విద్యను పూర్తి చేశాడు. లండన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ లీడ్స్‌లో మాస్టర్స్ డిగ్రీ చేస్తున్నాడు. అక్కడ కూడా తనదైన ప్రతిభ చూపి యూనివర్సిటీలో మెకానికల్ బ్రాంచ్‌లో టాపర్‌గా నిలిచాడు. దీంతో యూనివర్సిటీ కులపతి సాయిహేమంత్ కుమార్‌ను అభినందించి శుక్రవారం మాస్టర్ డిగ్రీ, నగదు పురస్కారాన్ని అందజేశారు.

సైనికుడి పట్టా రద్దు సరికాదు

సింగిల్ జడ్జి తీర్పును సమర్థించిన హైకోర్టు ధర్మాసనం

సాక్షి, అమరావతి: ఓ విశ్రాంత సైనికుని పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై హైకోర్టు తీవ్రంగా మండిపడింది. 1976లో ఇచ్చిన పట్టాపై 29 ఏళ్ల తరువాత షోకాజ్ నోటీసు ఇచ్చి, కుంటిసాకులతో రద్దు చేయడాన్ని ఆక్షేపించింది. పట్టా ఇచ్చిన మూడేళ్లలోనే ఆ భూమిని సాగులోకి తెచ్చినట్లు 29 ఏళ్ల తరువాత నిరూపించడం సాధ్యం కాని పని అని తేల్చి చెప్పింది. దేశం కోసం జీవితాన్నే త్యాగం చేసిన సైనికుల పట్ల వ్యవహరించాల్సిన తీరు ఇది కాదని హితవు పలికింది. వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు మండలం రామేశ్వరానికి చెందిన విశ్రాంత సైనికుడు జింకా పెద్ద చంద్రాయుడుకు ఇచ్చిన పట్టాను రద్దు చేస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులను కొట్టేస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును ధర్మాసనం సమర్థించింది. సింగిల్ జడ్జి తీర్పును సవాలు చేస్తూ ఆ విశ్రాంత సైనికుని సోదరుడి వారసులు దాఖలు చేసిన అప్పీల్‌ను కొట్టేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ రావు రఘునందన్‌రావు, జస్టిస్ కుంచం మహేశ్వరరావు ధర్మాసనం శుక్రవారం తీర్పు వెలువరించింది.

అల్లు అర్జున్ అరెస్టు సమంజసం కాదు

ఎంపీ పురందేశ్వరి



రాజమహేంద్రవరం సిటీ: సినీ హీరో అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం సమంజసం కాదని రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్ సంధ్య థియేటర్ దగ్గర తొక్కిసలాట ఘటనకు అల్లు అర్జున్ ఎలా బాధ్యుడు అవుతారని ప్రశ్నించారు. ఒక స్టార్ హీరో వస్తున్నప్పుడు అక్కడ తొక్కిసలాట లాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఆమె స్పష్టం చేశారు. పోలీసులను నియమించి, ప్రభుత్వమే శాంతి భద్రతలు చూసుకోవాలని, ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని ఆమె పేర్కొన్నారు.

యూజీసీ సిఫార్సులు ఆచరణ సాధ్యమేనా?



డిగ్రీ, పీజీలో ఏటా రెండుసార్లు ప్రవేశాలకు ప్రతిపాదన	స్కిల్ కోర్సులు అందించేలా మార్గదర్శకాలు
రెండున్నరేళ్ల వ్యవధిలోనే బ్యాచిలర్ డిగ్రీ	అకడమిక్ నేపథ్యం ఏదైనా.. నచ్చిన కోర్సులో చేరే అవకాశం

యూజీసీ సిఫార్సులపై నిపుణుల్లో భిన్నాభిప్రాయాలు

సాక్షి, ఎడ్యుకేషన్: ఉన్నత విద్యలో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ప్రతిపాదించిన సంస్కరణలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. డిగ్రీ, పీజీలో ప్రవేశాలు మొదలు.. కోర్సుల వ్యవధి వరకు యూజీసీ సిఫార్సులు ఆచరణలోకి వస్తే ఉన్నత విద్యారంగంలో కీలక మార్పులు చోటుచేసుకొంటాయి. అయితే ఈ సిఫార్సులపై నిపుణులు భిన్నంగా స్పందిస్తున్నారు. మన దేశ పరిస్థితులకు అనుగుణంగా ఈ మార్పులు సత్ఫలితాల నివ్వడానికి కనీసం పదేళ్ల సమయం పడుతుందని అంటు న్నారు. ఉన్నత విద్యలో సంస్కరణల కోసం 'మినిమమ్ స్టాండర్డ్స్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్ ఫర్ ద గ్రాంట్ ఆఫ్ అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీ అండ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ రెగ్యులేషన్స్–2024' పేరుతో యూజీసీ ఈ నెల ఐదో తేదీన ముసాయిదాను విడుదల చేసింది. దీనిని అన్ని రాష్ట్రాలకు పంపి, ఈ నెల 23వ తేదీలోగా అభిప్రాయాలు తెలపాలని లేఖలు రాసింది. యూజీసీ సిఫార్సులపై అధ్యయనం చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఉన్నత విద్యామండలిని ఆదేశించింది.

ఏటా రెండు సార్లు ప్రవేశం..

యూజీసీ సిఫార్సుల్లో ముఖ్యమైనది.. బ్యాచిలర్, పీజీ స్థాయిలో ఏటా రెండు సార్లు (జూలై / ఆగస్ట్, జన వరి/ఫిబ్రవరి) ప్రవేశ ప్రక్రియ నిర్వహించటం. ఇది విద్యా ర్థులకు కొంత మేలు చేసే అంశమేనని విద్యావేత్తలు అంటున్నారు. వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత పొందని.. సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి ఉన్నత విద్య అభ్యసించే విషయంలో సమయం వృథా కాకుండా ఈ ప్రతిపాదన మేలు చేస్తుందని చెబుతున్నారు. అయితే..ఈ ప్రతిపాదన అమలుచేయాలంటే ఫ్యాకల్టీ, ఇతర బోధన సదుపాయా లను రెట్టింపు చేయాల్సి ఉంటుందని అంటున్నారు. ఇప్ప టికిప్పుడు అది సాధ్యం కాకపోవచ్చని పేర్కొంటున్నారు.

హెచ్ఈసీతో బీటెక్ చదవగలరా?

యూజీసీ మరో సిఫార్సు.. అకడమిక్ నేపథ్యం ఏదైనా.. విద్యార్థులు ఉన్నత విద్యలో తమకు నచ్చిన కోర్సులో చేరే అవకాశం కల్పించడం. ఉదాహరణకు.. ఇంటర్మీడియెట్‌లో హెచ్ఈసీ చదివిన విద్యార్థి.. బీటెక్ ప్రవేశాలకు నిర్వహించే ఎంట్రన్స్‌లలో (జేఈఈ, ఈఏపీసెట్ తదితర) ఉత్తీర్ణత సాధించి బీటెక్‌లో చేరొచ్చు. దీనిపై వ్యతిరేక అభిప్రాయా లు వ్యక్తమవుతున్నాయి. ఆర్ట్స్, హ్యూమానిటీస్ విద్యా ర్థులు.. గణితం, సైన్స్, ఇంజనీరింగ్ సబ్జెక్ట్‌ల సమ్మేళనంగా ఉండే బీటెక్‌లో రాణించడం సాధ్యం కాదని అంటున్నారు.

బహుళ ప్రవేశ, నిష్క్రమణ అవకాశం

యూజీసీ ప్రతిపాదనల్లో మరో కీలకమైన అంశం బహుళ ప్రవేశ, నిష్క్రమణ (మల్టిపుల్ ఎంట్రీ, ఎగ్జిట్) విధానం. బ్యాచిలర్, పీజీ ప్రోగ్రామ్‌లలో చేరిన విద్యార్థులు తమకు నచ్చిన సమయంలో కోర్సు నుంచి వైదొలగే అవకాశం, ఆ తర్వాత మళ్లీ అదే కోర్సులో.. తదుపరి తరగతిలో ప్రవేశం పొందే అవకాశం కల్పించటం ఈ ప్రతిపాదన ముఖ్య ఉద్దేశం. కానీ.. ఇలాంటి విధానం ఫలితంగా విద్యార్థుల్లో ఉన్నత విద్య స్ఫూర్తి కొరవడే ప్రమాదం ఉందని, ఇది జాబ్ మార్కెట్‌పై ప్రభావం చూపుతుందని నిపుణులు అంటున్నారు.

స్కిల్ కోర్సులు, అప్రెంటిస్‌షిప్స్

ఉన్నత విద్యలో స్కిల్ కోర్సులను, అప్రెంటిస్‌షిప్స్‌ను సమీకృతం చేసేలా మరో ప్రతిపాదన చేశారు. బ్యాచిలర్ డిగ్రీలో మొత్తం క్రెడిట్స్‌లో 50 శాతం పూర్తి చేసుకున్న వారు.. మరో 50 శాతం క్రెడిట్స్ కోసం స్కిల్ కోర్సులను, అప్రెంటిస్‌షిప్‌ను, మల్టీ డిసిప్లినరీ సబ్జెక్ట్‌లను ఎంచుకోవచ్చని పేర్కొన్నారు. అయితే స్కిల్ కోర్సులను అందించే క్రమంలో.. రాష్ట్రాల స్థాయిలో యూనివర్సిటీలకు మౌలిక సదుపాయాల కొరత సమస్యగా మారుతుందని విద్యావేత్తలు పేర్కొంటున్నారు.

ఒకే సమయంలో రెండు డిగ్రీలు

అకడమిక్ ఫ్లెక్సిబిలిటీ విధానంలో ఒకే సమయంలో రెండు డిగ్రీ ప్రోగ్రామ్స్‌ను అభ్యసించే విధానాన్ని కూడా యూజీసీ ప్రతిపాదించింది. విద్యార్థులు తాము చేరిన కోర్సు/విద్యా సంస్థతోపాటు మరో ఇన్‌స్టిట్యూట్‌లో లేదా మరో అభ్యసన విధానంలో అర్హత మేరకు మరేదైనా బ్యాచిలర్ లేదా పీజీ డిగ్రీలో చేరొచ్చు. అయితే ఈ ప్రతిపాదనలు ప్రస్తుతం మన విద్యా వ్యవస్థకు సరితూగేలా లేవనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

రెండున్నరేళ్లకే బ్యాచిలర్ డిగ్రీ

రెండున్నరేళ్లకే డిగ్రీ పూర్తి చేసుకునేలా యూజీసీ ప్రతిపాదన చేసింది. యాక్సెలెరేటెడ్ డిగ్రీ ప్రోగామ్ పేరుతో ప్రతి విద్యా సంస్థలోని మొత్తం విద్యార్థుల్లో పది శాతం మందికి ఈ అవకాశం కల్పించాలని సూచించింది. నాలుగేళ్ల డిగ్రీ ప్రోగామ్స్ విషయంలో మూడేళ్లలో వాటిని పూర్తి చేసుకునే అవకాశం కల్పించాలి. కానీ యాక్సలెరేటెడ్ డిగ్రీ ప్రోగ్రామ్ విధానంలో.. టీచింగ్–లర్నింగ్ కోణంలో సమస్య ఉత్పన్నమవుతుందని, విద్యార్థులు ఒత్తిడికి గుర వుతారని నిపుణులు అంటున్నారు. బ్యాచిలర్ డిగ్రీని రెండున్నరేళ్లలో పూర్తి చేసుకునే అవకాశం కల్పించిన యూ జీసీ.. పీజీ విషయంలో మాత్రం మూడేళ్లు లేదా నాలుగేళ్ల డిగ్రీ పూర్తి చేసుకున్న వారినే అర్హులుగా నిర్దేశించాలని సూచించింది. దీంతో.. రెండున్నరేళ్లకు లేదా మూడేళ్లకే బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసుకున్న వారికి పీజీ ప్రవేశాల అర్హతపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

తక్షణ అమలు సాధ్యం కాదు..



యూజీసీ ప్రతిపాదనలు, సిఫార్సులను తక్షణం అమలు చేసే పరిస్థితి ప్రస్తుతం మన దేశంలో లేదు. ఇవి పూర్తి స్థాయిలో అమలు కావాలంటే అయిదు నుంచి పదేళ్ల సమయం పట్టొచ్చు. ముఖ్యంగా ప్రభు త్వ విద్యా సంస్థలు ఈ విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటాయి. ప్రైవేట్, డీమ్డ్ యూనివర్సిటీల్లో కొంత మేర వీటిని వెంటనే అమలు చేసే వీలుంది.

– ప్రొఫెసర్. డి.ఎన్. రెడ్డి, యూజీసీ మాజీ సభ్యుడు, జేఎన్‌టీయూ మాజీ వీసీ

ఆహ్వానించదగ్గ పరిణామం



యూజీసీ తాజా సిఫార్సులను ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పొచ్చు. విద్యార్థులు ఫ్లెక్సిబుల్ లర్నింగ్ విషయంలో అదనపు కసరత్తు చేయాల్సి ఉంటుంది. కొంత మానసిక ఒత్తిడిని కూడా తట్టుకునే సామర్థ్యం ఉండాలి. ఇందుకోసం అవసరమైన వనరులను ఉన్నత విద్యా సంస్థలు కల్పించాలి.

– ప్రొఫెసర్. వి.ఎస్.రావు, ప్రొ వైస్ ఛాన్స్‌లర్ అడ్వయిజర్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ

దశల వారీగా అమలు చేయాలి



గ్లోబలైజేషన్ నేపథ్యంలో ఈ సంస్కరణలు అవసరమే.. కానీ అమలు విషయంలో ఫ్యాకల్టీ కొరత సమస్యగా మారుతోంది. ఇప్పటికే స్కిల్ డెవలప్‌మెంట్ కోణంలో పలు చర్యలు తీసుకుంటున్నాం. ఆర్ట్స్, హ్యూమానిటీస్ విద్యార్థులు ఫ్లెక్సిబుల్ లర్నింగ్ విధానంలో బీటెక్, సైన్స్ కోర్సుల్లో రాణించడం కష్టంగానే ఉంటుంది.

– ప్రొఫెసర్. వి. బాలకిష్టారెడ్డి, చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి

శ్రీతేజను పరామర్శిస్తా..

- శనివారం ఉదయం 6.15 గంటలకు విడుదలైన అల్లు అర్జున్
- ఇంటికి రాగానే భావోద్వేగంతో కన్నీళ్లు పెట్టిన కుటుంబ సభ్యులు



అల్లుఅర్జున్, స్నేహారెడ్డి భావోద్వేగం

చంచల్‌గూడ/ బంజారాహిల్స్ (హైదరాబాద్): సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో గాయాలపాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజను పరామర్శిస్తానని అల్లు అర్జున్ తెలిపారు. ఆ ఘటనలో శ్రీతేజ తల్లి రేవతి చనిపోవడం బాధాకరమని, వారి కుటుంబానికి అండగా ఉంటానని పేర్కొన్నారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో అరెస్టయిన సినీ నటుడు అల్లు అర్జున్ శనివారం ఉదయం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యారు. మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి కారులో జూబ్లీహిల్స్‌లోని గీతా ఆర్ట్స్ కార్యాలయానికి వెళ్లిన అల్లు అర్జున్.. అక్కడ మీడియాతో మాట్లాడారు. తాను గత 20 ఏళ్లుగా సంధ్య థియేటర్‌లో సినిమాలు చూస్తున్నానని, ఇలాంటి ఘటనలు ఎప్పుడూ చోటుచేసుకోలేదని పేర్కొన్నారు. ఈసారి ఘటన దురదృష్టకరమని, అనుకోకుండా జరిగిందని చెప్పారు. తనకు మద్దతుగా నిలిచిన అభిమానులకు, ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు చెప్తున్నానన్నారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, తాను చట్టాన్ని గౌరవిస్తానన్నారు. కేసు కోర్టు పరిధిలో ఉంది కాబట్టి న్యాయస్థానాన్ని గౌరవించి తాను ఏమీ మాట్లాడలేనని చెప్పారు.

నాటకీయ పరిణామాల మధ్య రాత్రి జైలులో..

సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో శుక్రవారం నాంపల్లి కోర్టు రిమాండ్ విధించడంతో అల్లు అర్జున్‌ను పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. మరోవైపు హైకోర్టు ఆయనకు సాయంత్రమే మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కానీ బెయిల్ పత్రాలు అందలేదని, సర్టిఫైడ్ కాపీలను తాము పరిగణనలోకి తీసుకోబోమని చెబుతూ జైలు అధికారులు.. అల్లు అర్జున్‌ను విడుదల చేయలేదు. దీనితో అల్లు అర్జున్ శుక్రవారం రాత్రి జైలులోనే ఉండాల్సి వచ్చింది. జైలులోని మంజీరా బ్యారక్‌లోని క్లాస్–1 గదిని అల్లు అర్జున్‌కు కేటాయించారు.

మామ వెంట కారులో...

శనివారం ఉదయం 6.15 గంటల సమయంలో జైలు అధికారులు అల్లు అర్జున్‌ను విడుదల చేశారు. ఆయన తండ్రి అల్లు అరవింద్, మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి ఉదయమే చంచల్‌గూడ జైలుకు చేరుకున్నారు. ముందు, వెనుక పోలీసుల ఎస్కార్ట్‌తో జూబ్లీహిల్స్‌లోని గీతా ఆర్ట్స్ కార్యాలయానికి వెళ్లారు. అభిమానులకు అభివాదం చేసి మీడియాతో మాట్లాడారు. తర్వాత తమ నివాసానికి వెళ్లారు. అక్కడ అభిమానులు అల్లు అర్జున్.. అల్లు అర్జున్ అంటూ నినాదాలు చేయడంతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

భావోద్వేగానికి గురైన కుటుంబ సభ్యులు

జైలు నుంచి విడుదలై ఇంటికి వచ్చిన హీరో అల్లు అర్జున్ చూసి మెగాస్టార్ చిరంజీవి సతీమణి సురేఖ భావోద్వేగానికి గురయ్యారు. ఇక అర్జున్‌ను చూస్తూనే భార్య స్నేహారెడ్డి భావోద్వేగానికి గురయ్యారు. అర్జున్ కుమారుడు, కూతురు కూడా తండ్రిని పట్టుకొని కన్నీళ్లు పెట్టడంతో కొంతసేపు ఉద్విగ్న వాతావరణం చోటుచేసుకుంది.

పెద్ద సంఖ్యలో ప్రముఖుల పరామర్శలు

దర్శకులు కే.రాఘవేంద్రరావు, వంశీ పైడిపల్లి, కొరటాల శివ, నిర్మాతలు నవీన్ ఎర్నేని, రవి, దిల్‌రాజు, రవిశంకర్, జెమిని కిరణ్, నటులు వెంకటేశ్, నాగ చైతన్య, ఆర్.నారాయణమూర్తి, రానా, సుధీర్‌బాబు, విజయ్ దేవరకొండ, ఆనంద్ దేవరకొండ, అక్కినేని అఖిల్, అడవి శేష్, సంగీత దర్శకుడు తమన్ తదితర సినీ ప్రముఖులు అల్లు అర్జున్ నివాసానికి చేరుకుని పరామర్శించారు. 'పుష్ప' డైరెక్టర్ సుకుమార్ భావోద్వేగానికి గురయ్యారు. బన్నీని హత్తుకుని కన్నీరు పెట్టుకున్నారు. ఇక తమ షూటింగ్‌లలో బిజీగా ఉన్న ప్రభాస్, ఎన్టీఆర్ అల్లు అర్జున్‌కు ఫోన్ చేసి సంఘీభావం తెలిపారు.

మరువలేని వ్యక్తి ఎన్టీఆర్

ఆయన చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి • మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు



పెనమలూరు: తెలుగుజాతి ఎన్నటికీ మరువలేని వ్యక్తి ఎన్టీఆర్ అని, ఆయన చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. ఎన్టీఆర్ చిత్ర పరిశ్రమకు పరిచయమై 75 సంవత్సరాలు కావటంతో వజ్రోత్సవ వేడుకలను పోరంకిలో శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. క్రమశిక్షణ, పట్టుదల, చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. కృష్ణుడిగా, ధుర్యోధనుడిగా, రావణాసురుడిగా, అర్జునుడిగా, శ్రీనాథుడు ఇలా అనేక పాత్రలు పోషించి తిరుగులేని మహానటుడిగా చరిత్రలోను, శాశ్వతంగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. తెలుగువాడి ఆత్మగౌరవం ప్రపంచ దేశాలకు చాటిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని తెలిపారు.

భారతరత్న ఇవ్వాలి: చంద్రబాబు

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని సీఎం ఎన్.చంద్రబాబు కోరారు. ఎన్టీఆర్ రైతు బిడ్డగా పుట్టి, 'మనదేశం' సినిమా ద్వారా చలనచిత్ర పరిశ్రమలోకి ప్రవేశించి తిరుగులేని నటుడిగా చరిత్రలో గుర్తుండి పోయాడన్నారు. ఎన్టీఆర్ రాజకీయాలలో ప్రవేశించి చైతన్యరథంతో ప్రజలను కలిసి 9 నెలల్లోనే ముఖ్యమంత్రి అయ్యారన్నారు. ఆయన నటనలోనే కాకుండా రాజకీయాల్లోనూ ఉన్నత పాత్ర పోషించారన్నారు. ఈ సందర్భంగా తారకరామం పుస్తకాన్ని ఆవిష్కరించారు. పలువురు కళాకారులు, కవులు, రచయితలను సన్మానించారు. కార్యక్రమంలో మనదేశం చిత్ర నిర్మాత కృష్ణవేణి, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టీడీ జనార్దన్, ఎన్టీఆర్ కుమారులు నందమూరి మోహనకృష్ణ, రామకృష్ణ, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, అభిమానులు పాల్గొన్నారు.

అన్ని కాలేజీలకు ఒకే ఫీజు సరికాదు

- మెడికల్, డెంటల్ కాలేజీల ఏకీకృత ఫీజుపై హైకోర్టు తీర్పు
- కాలేజీల ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకుని తిరిగి ఫీజులు నిర్ణయించండి
- ఏపీహెచ్ఈఆర్ఎంసీకి ఆదేశం
- బ్యాలెన్స్ ఫీజును అభ్యర్థుల నుంచి వసూలు చేసుకోండి
- కాలేజీలకు వెసులుబాటునిచ్చిన ధర్మాసనం

సాక్షి, అమరావతి: పీజీ మెడికల్, డెంటల్ కోర్సులకు రాష్ట్రంలోని మెడికల్, డెంటల్ కాలేజీలన్నింటిలో ఏకీకృత ఫీజు సరికాదని హైకోర్టు స్పష్టం చేసింది. ఏపీ ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ (ఏపీహెచ్ఈఆర్ఎంసీ) సిఫారసుల మేరకు 2020–21 నుంచి 2022–23 విద్యా సంవత్సరాలకు ఫీజును ఖరారు చేస్తూ ప్రభుత్వం 2020 మే 29న జారీ చేసిన జీవో 56ను రద్దు చేసింది. ఈ జీవో చట్టం ముందు నిలబడదని స్పష్టం చేసింది. ఏపీహెచ్ఈఆర్ఎంసీ అన్నీ మెడికల్, డెంటల్ కాలేజీలను ఒకే గాటన కట్టి, ఏకీకృత ఫీజు నిర్ణయించడం చట్ట విరుద్ధమన్న కాలేజీల వాదనతో హైకోర్టు ఏకీభవించింది. ఆ కాలేజీలు ప్రతిపాదించిన ఫీజుల వివరాలను పరిగణనలోకి తీసుకుని తిరిగి ఫీజు ఖరారు చేయాలని, ఆపైన రెండు నెలల్లో ఆదేశాలు జారీ చేయాలని కమిషన్‌ను ఆదేశించింది. ఒకవేళ ప్రతిపాదించిన ఫీజుతో కాలేజీలు విభేదిస్తే, ఆ కాలేజీ యాజమాన్యం అభిప్రాయాలు తెలుసుకున్న తర్వాతే తగిన ఉత్తర్వులు జారీ చేయాలంది. కమిషన్ ఫీజులను పెంచితే, పెంచిన మేర బ్యాలెన్స్ మొత్తాలను అభ్యర్థుల నుంచి వారిచ్చిన హామీ మేరకు కాలేజీలు వసూలు చేసుకోవచ్చని చెప్పింది. అదనపు ఫీజు వసూలులో నిర్ణయం అంతిమంగా కాలేజీలదేనని స్పష్టం చేసింది. జీవో 56ను సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు ధర్మాసనం ఈ ఏడాది సెప్టెంబర్‌లో విచారణ జరిపి, తీర్పును రిజర్వ్ చేసింది. గురువారం తీర్పు వెలువరించింది.

ఏకీకృత ఫీజు వల్ల కొన్ని లాభపడుతూ ఉండొచ్చు..

ఏకీకృత ఫీజు విద్యార్థుల ప్రయోజనాలకు కూడా విరుద్ధం కావొచ్చునని హైకోర్టు తీర్పులో పేర్కొంది. తక్కువ ఫీజు ఉంటే మరింత ఎక్కువ చెల్లించాలని విద్యార్థులను కాలేజీలు బలవంతం చేయవచ్చునని తెలిపింది. ఏకీకృత ఫీజు వల్ల తగిన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన బోధనా సిబ్బంది లేని కాలేజీలు లాభపడే అవకాశం ఉందని పేర్కొంది. మంచి సదుపాయాలు, నాణ్యమైన బోధనా సిబ్బంది కల్పిస్తున్న కాలేజీలకు ఇది నష్టం కలిగించవచ్చని తెలిపింది. ఇటువంటి కాలేజీలు ఎక్కువ ఫీజులు కోరడంలో తప్పులేదని తెలిపింది. ఫీజుల ఖరారుకు ముందు కాలేజీలు సమర్పించిన ఆదాయ, వ్యయాలు, మౌలిక సదుపాయాల వివరాలన్నింటినీ కమిషన్ పరిగణనలోకి తీసుకున్నట్లు కనిపించడం లేదంది. ఆచరణ సాధ్యం కాని ఫీజును నిర్ణయించడం వల్ల ప్రత్యేక వృత్తి విద్యా కోర్సులు అందించే విద్యా సంస్థలు మూతపడతాయని ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది. ఆయా కాలేజీల నాణ్యత, సమర్థత, ఉత్పాదకతపైనా ప్రభావం చూపుతుందని తెలిపింది.

జనాలను మభ్యపెట్టేందుకే బాబు 'విజన్'

- పేదవాడికి సాయం చేసేలా విజన్ ఉండాలి
- చంద్రబాబు ఒక్క రూపాయైనా సాయం చేశారా?
- సంపద సృష్టి కొద్దిమందికే..
- అల్లు అర్జున్ అరెస్టు కక్షసాధింపులా ఉంది
- మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ కాకినాడ జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు



బాలాజీ చెరువు (కాకినాడ సిటీ): సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన విజన్–2047 జనాలను మభ్యపెట్టేందుకేనని, ఆ విషయంలో ఆయన ఘనుడని మాజీమంత్రి వైఎస్సార్‌సీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు విమర్శించారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన విజన్–2047 పేదల అభివృద్ధికి దోహదపడేలా ఉండాలన్నారు. కాకినాడలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే..

గతంలో విజన్–2020 ప్రవేశపెట్టినప్పుడే కమ్యూనిస్టులు 'విజన్–2020.. చంద్రబాబు 420'గా.. వరల్డ్ బ్యాంకు జీతగాడుగా పిలిచేవారు. ఇప్పటికీ ఆయన విజన్‌లో ఎలాంటి మార్పులేదు. విజన్–2047 గురించి మాట్లాడే ముందు 2024 పరిపాలన విధానంపై ఆయన ఆలోచించాలి. విజన్ అనేది పేదవాడికి సహాయం చేయడానికి ఉండాలి. కానీ.. చంద్రబాబు ఒక్క రూపాయి అయినా సహాయం చేశారా? రైతులకు రూ.20 వేలు పెట్టుబడి రాయితీ, ఉచిత పంటల బీమా ఊసేలేదు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు ఆయన 2014లో రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేశారు. చంద్రబాబు 1998లో రూ.2 కోట్ల 50 లక్షలతో మెకాన్సీ సంస్థ ద్వారా విజన్ డాక్యుమెంట్ తయారుచేయించారు. అందులో.. అన్ని సంస్థలను ప్రైవేటీకరణ చేసి యూజర్ ఛార్జీలు వసూలుచేయమని ఉంది.

మెడికల్ సీట్లు వద్దనడమే బాబు విజన్..

జగన్ హయాంలో 17 మెడికల్ కళాశాలలకు అనుమతిచ్చి ఐదింటిని పూర్తిచేస్తే చంద్రబాబు వాటిని ప్రైవేట్ పరం చేస్తున్నారు. మెడికల్ సీట్లు వద్దని కేంద్రానికి లేఖ రాయడం చంద్రబాబు విజన్. అలాగే, వలంటీర్లు, బేవరేజ్ కార్పొరేషన్ సిబ్బందినీ తొలగించి వారిని రోడ్డున పడేశారు. సంపద సృష్టి అంటూ ప్రచారం చేస్తున్నా కొంతమందికే సంపద కలుగుతోంది. అమరావతికి రూ.15వేల కోట్ల అప్పు దొరకిందన్న ఆనందం తప్ప పేదవాడికి పది రూపాయలు సహాయం చేశామన్న సంతోషంలేదు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల నుంచి కింద స్థాయి అధికారుల వరకు అందరినీ వేధిస్తున్నారు. ఈ ఏడు నెలల కాలంలో రూ.70 వేల కోట్ల అప్పుచేయగా.. ప్రజలకు ఏంచేశామో చెప్పుకోలేని పరిస్థితి ఉంది. ఇప్పుడు సోషల్ మీడియా కార్యకర్తలపై తప్పుడు కేసులతో రిమాండ్‌కు తరలిస్తున్నారు. కానీ, జగన్‌మోహన్ రెడ్డి మీద మీరు ఎన్ని పోస్టులైన పెట్టొచ్చా? మీ మాటలకు, చేతలకు పొంతనలేదు. ఉచిత ఇసుక ఎక్కడా అమలుకావడంలేదు. ఇలా ఎంతకాలం ప్రజల్ని మభ్యపెడతారు?

ఉద్దేశపూర్వకంగానే అల్లు అర్జున్ అరెస్టు..

అల్లు అర్జున్ అరెస్టు నూటికి నూరుశాతం ఉద్దేశపూర్వకంగా జరిగిన కక్ష సాధింపులా ఉంది. నాలుగు రోజులు జైలులో ఉంచాలని చూసినట్లుగా ఉంది. తొక్కిసలాట సంఘటనలో ప్రభుత్వ వైఫల్యం లేదా? ఈ విషయంలో ఏపీలో ఒక చట్టం, తెలంగాణాలో ఒక చట్టం అమలవుతోంది. గత గోదావరి పుష్కరాల్లో 29 మంది తొక్కిసలాటలో చనిపోతే ఆనాడు చంద్రబాబులో కనీసం పశ్చాత్తాపం కనబడలేదు. అప్పుడాయనపై ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఇక రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితంగా ఉన్నాయి.



Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijayawada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

క్లుప్తంగా...

సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించాలి: బీటీఏ

సాక్షి, అమరావతి: దేశ చరిత్రలో మహిళలకు అక్షర జ్ఞానం అందించి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయినిగా పేరొందిన సావిత్రి బాయి పూలే జయంతిని ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ ప్రభుత్వానికి ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ పాఠశాలలోను జనవరి సావిత్రి బాయి జయంతిని నిర్వహించి ఆమె సమాజానికి చేసిన సేవలను విద్యార్థులకు వివరించాలని కోరింది. విద్యా రంగంలో విశిష్టమైన సేవలందించిన మహిళా ఉపాధ్యాయినులను సన్మానించాలని విజ్ఞప్తి చేసింది.

ప్రార్థనా స్థలాలపై సుప్రీం జోక్యం హర్షణీయం

లబ్బీపేట(విజయవాడతూర్పు): ప్రార్థనా స్థలాలకు వ్యతిరేకంగా నమోదవుతున్న దావాలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మునీర్ అహ్మద్ షేక్ అన్నారు. లబ్బీపేటలో శనివారం మీడియాతో మాట్లాడుతూ సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఇచ్చిన ఉత్తర్వులు ప్రజలంతా హర్షించేలా ఉన్నాయన్నారు. కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న దావాలలో (జ్ఞానవాపి మసీదు, మధుర షాహీ ఈద్గా, సంభాల్ జమా మసీదు మొదలైన వాటికి సంబంధించినవి) కోర్టులు సర్వేపై మధ్యంతర ఉత్తర్వులను జారీ చేయరాదని సుప్రీం కోర్టు ఆదేశించినట్లు తెలిపారు. ప్రార్థనా స్థలాల వర్షిప్ యాక్ట్ చట్టం, 1991ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ సందర్భంగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన సుప్రీంకోర్ట్ ప్రార్థనా స్థలాలకు వ్యతిరేకంగా కొత్త దావాల నమోదును సుప్రీం నిలిపివేసిందన్నారు.

బోగస్ సొసైటీలను నమ్మి మోసపోవద్దు

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): రాష్ట్రంలో రకరకాల కార్మిక సంఘాలు, సొసైటీలు స్థాపించి సినీ కార్మికులను మోసం చేస్తున్నారని, అటువంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలుగు ఫిలింఛాంబర్ ఆఫ్ కామర్స్,తెలుగు ఫిలిం - డిజిటల్ ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ హెచ్చరించింది. శనివారం విజయవాడ గాంధీనగర్‌లోని ఫిలిం ఛాంబర్ హాలులో జరిగిన విలేకరుల సమావేశంలో తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్‌కామర్స్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భరత్ భూషణ్ , దామోదర ప్రసాద్‌లు మాట్లాడుతూ కొందరు స్వార్థపరులు సొసైటీలు ,కార్మిక సంఘాలు స్థాపించి సినీ కార్మికులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు, గుర్తింపు కార్డులు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేస్తున్నట్లు చాంబర్ దృష్టికి వచ్చిందన్నారు. అటువంటి వారిని నమ్మి మోసపోవద్దని సినీ కార్మికులను హెచ్చరించారు.

'ఎస్వీ'ఉద్యోగి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

తిరుపతి తుడా: ఢిల్లీ వేదికగా జనవరి 3వతేదీ నుంచి జరగనున్న జాతీయ స్థాయి ఉద్యోగుల క్రీడాపోటీలకు తిరుపతిలోని ఎస్వీ వైద్య కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కే శశిభూషణ్‌రావు ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం ఢిల్లీ జాతీయ సివిల్ సర్వీస్ కల్చరల్ అండ్ స్పోర్ట్స్ బోర్డు అధికారులు ఒక ప్రకటన విడుదల చేసింది.

వైఎస్ వివేకా పీఏ ప్రైవేట్ కేసుపై విచారణ

పులివెందుల రూరల్: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి పీఏ వెంకట కృష్ణారెడ్డి దాఖలు చేసిన ప్రైవేట్ కేసుకు సంబంధించి శనివారం వేముల జెడ్పీటీసీ బయపురెడ్డి, జనార్ధన్‌రెడ్డిలను వైఎస్సార్ జిల్లా పులివెందుల డీఎస్పీ కార్యాలయంలో పోలీసులు విచారించారు. అప్పటి సీబీఐ అధికారి రాంసింగ్ బెదిరిస్తున్నారని పులివెందుల కోర్టులో కృష్ణారెడ్డి ఫిర్యాదు దాఖలు చేశారు. కోర్టు ఆదేశాల మేరకు గత ఏడాది డిసెంబర్ 15న వివేకా కుమార్తె సునీత, అల్లుడు రాజశేఖర్‌రెడ్డి, సీబీఐ ఎస్పీ రాంసింగ్‌లపై పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి వారిపై చార్జిషీట్ కూడా కోర్టులో దాఖలు చేసిన విషయం తెలిసిందే. కానీ, గత ప్రభుత్వ హయాంలో పోలీసులు ఈ కేసును సరిగా విచారణ చేయకుండానే చార్జిషీట్ దాఖలు చేశారని... మళ్లీ దర్యాప్తు చేయాలని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. దీంతో పోలీసులు మళ్లీ దర్యాప్తును ప్రారంభించారు. పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ సీఆర్పీసీ 160 కింద సాక్షులకు నోటీసులు జారీ చేశారు.

ప్రాణాలంటే లెక్కలేదా..?



గుంటూరు నగరంలో పలు ప్రాంతాల్లో ద్విచక్రవాహనాలపై ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. ఇద్దరికంటే ఎక్కువ మంది ప్రయాణించవద్దని పోలీసులు గగ్గోలు పెడుతున్నప్పటికి పెట్రోలు ట్యాంకుపై ఇద్దరి చిన్నారులు, వెనుక సీటుపై ముగ్గురు అమ్మాయిలతో ఇలా నిర్లక్ష్యంగా ఆరుగురు ప్రయాణిస్తున్నారు.
- సాక్షి ఫొటోగ్రాఫర్ , గుంటూరు

ఇది ప్రకృతి గీసిన చిత్రం



విజయనగరం జిల్లా కేంద్రంలో శనివారం సాయంత్రం మేఘాలు కనువిందు చేశాయి. ఆకాశంలో ఎర్రని పాన్పు ఏర్పడినట్లుగా ఇది కనిపించింది. గజపతినగరం రోడ్డులో కనిపించిన ఈ సుందర దృశ్యాన్ని సాక్షి కెమెరాలో బంధించింది.
- సాక్షి ఫొటోగ్రాఫర్, విజయనగరం

వహ్..మైత్రీ వాక్



విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీలోని ఏకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం దివ్యాంగులతో ఫ్లాష్‌మాబ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం దివ్యాంగ విద్యార్థులు, నిర్వాహకులు మైత్రీవాక్ పేరిట నడుస్తూ దివ్యాంగులను చిన్నచూపు చూడవద్దంటూ ప్లకార్డులను ప్రదర్శించారు.
- సాక్షి ఫొటోగ్రాఫర్, విశాఖపట్నం

అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన జగదీశ్ అనే వ్యక్తి బెంగళూరులో కార్పొరేట్ కంపెనీలో ఉన్నతమైన హోదా ఉద్యోగం చేస్తున్నారు. మంచి జీతంతో జీవనం సాఫీగా గడిచిపోతోంది. అయితే ఇటీవల హెడ్ ఆఫీసుకు పంపాల్సిన ముఖ్యమైన మెయిల్స్, వివరాలు పంపకపోవడం , ముఖ్యమైన సమావేశాల తేదీలను గుర్తుపెట్టుకోవడంలేదు. దీంతో ఆయన మీటింగ్‌లకు సైతం వెళ్లలేని పరిస్థితి. ఇవన్నీ ఒక ఎత్తయితే తాను చెప్పిన మాటలు మరిచిపోయి, తోటి ఉద్యోగులతో గొడవలు పడుతుండటంతో సంస్థ నుంచి మెమోలు జారీ అయ్యాయి. దీంతో కంగుతిన్న ఆయన వెంటనే మానసిక వైద్యుడిని సంప్రదించారు. కొన్నేళ్లుగా ఆయన మధుమేహం మందులు సరిగా వాడకపోవడంతో వ్యాధి పూర్తిగా అదుపులేని కారణంగా మతిమరుపు వచ్చినట్లు డాక్టరు తెలిపారు.

తరుగుతున్న జ్ఞాపకం

జ్ఞాపకాలే మనిషి జీవనానికి ప్రాణం.. మనల్ని నడిపించేవి ఆ జ్ఞాపకాలే.. అవే తుడిచిపెట్టుకుపోతే? అప్పుడే చేసిన పని గుర్తు లేకపోతే? కన్నబిడ్డల్ని సైతం పోల్చుకోకపోతే ? అసలు మనెవరో మనకే ఎరుకలేకపోతే? ఆ జీవితం ఎంత దుర్భరమో ఊహించుకోవడమే కష్టం. మతిమరుపు (డిమెన్షియా) రుగ్మతతో బాధపడే వారి పరిస్థితి ఇదే. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి వారి వారి సంఖ్య నానాటికి పెరిగిపోతోంది.. - రాజంపేట

మధుమేహుల్లో 'మతి'మరుపు

రక్తప్రసరణపై ప్రభావం చూపుతున్న వైనం

- అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్య నిపుణులు
- నానాటికి పెరుగుతున్న మతిమరుపు బాధితులు




ఇలా ఒక్క జగదీశ్ మాత్రమే కాదు.. చాలామంది మధుమేహంతో బాధపడేవారు తాము మందులు వేసుకున్నా వేసుకోలేదని మళ్లీ వేసుకోవడం, లేకుంటే అసలే వేసుకోకపోవడం, వేసుకున్నట్లుగానే భావించడం వంటివి చేస్తున్నట్లు వైద్యుల తేలింది. ఇందుకు మతిమరుపే కారణమంటున్నారు. ఇప్పుడు మధుమేహుల్లో మతిమరుపు సమస్య ప్రధానంగా మారింది. ఇది జన్మతః వచ్చింది కాదు..కొన్నేళ్లుగా డయాబెటీస్ అదుపులో లేకపోవడంతో వచ్చిన సమస్య. ఈ ప్రభావం మందుల వాడకంపై చూపడంతో శరీరంలో షుగర్ లెవల్స్ పెరగడం, ఒక్కసారిగా తగ్గిపోవడం వంటివి చోటుచేసుకుంటూ ప్రమాదకర స్థాయికి చేరుకుంటోందని నిపుణులు చెబుతున్నారు.

మధుమేహం సోకి పదేళ్లు దాటితే..

మధుమేహం సోకి పదేళ్లు దాటిన వారిలో మతిమరుపు సమస్య ఎక్కువగా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. శరీరంలో షుగర్ లెవల్స్ అదుపులో లేనివారికి ఐదేళ్లకి సమస్య వస్తున్నట్లు నిర్ధారించారు. మధుమేహులలో ఐదుశాతం మందిలో ఈ సమస్య ఉన్నట్లు అధ్యయనాల్లో తేలింది.

మధ్యవయస్కుల్లో లక్షణాలు పెనుముప్పు

ఒకప్పుడు 45 ఏళ్ల దాటిన వారిలో షుగర్ లక్షణాలు కనిపించేవి. ప్రస్తుతం ఇరవై..ముప్పై సంవత్సరాల వయస్సు వారు కూడా మధుమేహం బారిన పడుతున్నారు. దీంతో కొందరు సరిగ్గా మందులు వాడని పరిస్థితి నెలకొంది. అలాంటి వారిలో వయస్సు 35 నుంచి 40 ఏళ్ల మధ్యలో గుండె పోటు, మెదడుపోటుతోపాటు మతిమరుపు సమస్యలు వస్తున్నట్లు వైద్యులు వెల్లడించారు. పనిచేసే వయస్సులో ఇలాంటి సమస్యలు తలెత్తడం సమాజంపై పెనుముప్పుగా మారుతుందని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



మతిమరుపు కారణంగానే..

మధుమేహం ఉన్న వారిలో మెదడుకు మళ్లీ మైక్రోవాస్క్యులర్ రక్తనాళాలు సన్నబడటంతో రక్తప్రసరణ తగ్గుతుంది. దీంతో మెదడుకు సరైన రక్తప్రసరణ జరగకపోవడటంతో మతిమరుపు వస్తున్నట్లు వైద్యులు అంటున్నారు. అంతేగాకుండా శరీరంలో షుగర్ లెవల్స్ అదుపులో లేని వారిలో ఈ ప్రభావం మెదడుపై చూపి జ్ఞాపకశక్తిని కూడా దెబ్బతీస్తుందంటున్నారు. ఇలా దీర్ఘకాలం పాటు మందులు వాడే వారిలో ఇలాంటి లక్షణాలు ఎక్కువగా ఉంటున్నట్లు చెబుతున్నారు.

ప్రమాదకరంగా మారుతుంది



దీర్ఘకాలంగా మధుమేహం ఉన్న వారిలో మెదడుకు వెళ్లే రక్తనాళాలు సన్నబడటంతో రక్తప్రసరణ తగ్గి మతిమరుపు వచ్చే అవకాశాలున్నాయి. శరీరంలో షుగర్ లెవల్స్ పెరగడం, తగ్గడం వల్ల మధుమేహ దుష్ఫలితాలు ఎక్కువ. కాబట్టి వారికి మందులు వేసే బాధ్యతను కుటుంబ సభ్యులే చూడాలి.
- డాక్టర్ శివారెడ్డి, మధుమేహ వ్యాధి నిపుణులు, కడప

ఇస్రో శాస్త్రవేత్తలకు వర్క్‌షాపు



బెంగళూరులో ఇస్రో నిర్వహించిన వర్క్‌షాపులో మాట్లాడుతున్న చైర్మన్ ఎస్ సోమనాథ్

సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) అంతరిక్ష పరిశోధనలు, వాటి ఫలితాలు, సాకేంతికత, మెటీరియల్స్ మొదలగు వాటిని భారత ఆటోమోటివ్ పరిశ్రమలో ఎలా వినియోగించుకోవచ్చు అనే అంశంపై ఈనెల 11న అంతరిక్ష ప్రధానకేంద్రమైన బెంగళూరులో నిర్వహించామని శనివారం ఇస్రో తన వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్, ఇన్‌స్పేస్ చైర్మన్ డాక్టర్ పవన్ గోయెంకాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా ఉపయోగించుకునే ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఇస్రో, ఇన్‌స్పేస్ సంస్థలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే రాకెట్ పరికరాలు, ఉపగ్రహాలకు చెందిన పరికరాలను అందించే ప్రయివేట్ పార్టనర్స్ కూడా ఈ సెమినార్‌లో పాల్గొన్నాయి. రోజు రోజుకు అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానం అప్‌డేట్ అవుతోంది కాబట్టి మనం కూడా ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞానంతో వస్తున్న మార్పులకు అనుగుణంగా మారాల్సి అవసరం వుందని ఈ రెండు సంస్థల చైర్మన్లు అన్నారు. ఆటోమోటివ్ రంగంలోని కెమెరా ఇమేజింగ్ సెన్సార్లు, ఉష్ణోగ్రత, పీడన సెన్సార్లు, అకౌస్టిక్, వైబ్రేషన్ సెన్సార్లు, గైరోస్కోప్‌లు, యాక్సిలరోమీటర్లు, ప్రత్యేకమైన పూతలు, అడ్హెసివ్‌లు, యాంటీ వైబ్రేషన్, నాయిస్ సప్రెషన్ టెక్నాలజీలు, ఇన్సులేషన్ టెక్నాలజీలు, భద్రతా వ్యవస్థలు అనే వాటిపై కూలకషంగా సెమినార్‌లో చర్చించారు. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ మాట్లాడుతూ పారిశ్రామిక అనువర్తనాల కోసం భారత అంతరిక్ష కార్యక్రమం నుంచి జ్ఞానాన్ని బదిలీ చేయడం ప్రాముఖ్యత గురించి వివరించి మరీ చెప్పారు. స్పేస్-గ్రేడ్ టెక్నాలజీలు, వాహన భద్రత, పనితీరు స్థిరత్వాన్ని ఎలా మెరుగు పరుస్తాయో అన్వేషించమని ఆటోమోటివ్ పరిశ్రమలలోని వారికి సూచించారు. ఇన్‌స్పేస్ ఛైర్మన్ పవన్ గోయెంకా మాట్లాడుతూ ఇస్రో శాస్త్రవేత్తల కృషిని ప్రశంసించారు. వర్క్‌షాప్‌ద్వారా ఉత్పన్నమయ్యే వేగాన్ని కొనసాగించాల్సిన అవసరం గురించి వివరించారు. రాకెట్ ప్రయోగాల్లో వాణిజ్యపరమైన విస్తరణ కోసం ఆటోమోటివ్ పరిశ్రమలో కన్సార్టియం విధానం నేతృత్వంలో రాకెట్ పరికరాలను అందించే ప్రయివేట్ పార్టనర్లు పని చేయాల్సి వుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్రో అన్ని సెంటర్లకు శాస్త్రవేత్తలు, ప్రయివేట్ పార్టనర్లు పాల్గొన్నారు.

అభిజిత్ జైన్‌కు బెస్ట్ వీడియో ఇ-పోస్టర్ అవార్డు

తిరుపతి తుడా: తిరుపతి స్విమ్స్‌లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ వైద్యుడు అభిజిత్ జైన్‌కు బెస్ట్ వీడియో ఇ-పోస్టర్ ప్రజంటేషన్ అవార్డు దక్కింది. పాట్నా వేదికగా రెండు రోజుల క్రితం జరిగిన 34వ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజి నేషనల్ కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొని ఉత్తమ ప్రజెంటేషన్ అందించడంతో ఆయనకు ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా స్విమ్స్ డైరెక్టర్, వీసీ డాక్టర్ ఆర్వీ కుమార్, విభాగాధిపతి డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ వెంకటరామిరెడ్డి, ప్రొఫెసర్ చంద్రమౌళీశ్వరన్, అధ్యాపకులు, వైద్యులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

హరిలో రంగ హరి.. అంటూ హరిదాసులు.. అయ్యగారికి దండం పెట్టు.. అమ్మగారికి దండం పెట్టు.. అంటూ డూడూబసవన్నలు.. అంబ పలుకు.. జగదంబ పలుకు అంటూ.. జంగమదేవరలు.. ఓ లప్పో.. లచ్చిమప్పో.. అంటూ.. కొమ్మదాసుల విన్యాసాలతో పెద్ద పండుగను నెల రోజుల ముందే వెంటేసుకొస్తారు.. సంక్రాంతికి అందరి ఇళ్లకు బంధువులు పండుగకు మూడు, నాలుగు రోజుల ముందు వస్తే.. 'ఊరికి బంధువులు' మాత్రం నెలగంట మోగిన వెంటనే ఇళ్ల ముందు ప్రత్యక్షమవుతూ సందడి చేస్తారు.. సంప్రదాయ కళలకు పట్టం గడుతూ.. తృణమో పణమో ఆనందంగా తీసుకుని అందరూ చల్లగా ఉండాలని దీవిస్తూ ధనుర్మాసంలో ఊరూవాడా తిరుగుతుంటారు. సోమవారం నుంచి ధనుర్మాసం ప్రారంభం కానుంది.

ఊరికి బంధువులొస్తున్నారు

'కళ'కళలు.. సందళ్లు

- రేపటి నుంచి ధనుర్మాసం
- పెద్ద పండుగకు మోగనున్న నెలగంట
- హరిదాసులు, గంగిరెద్దులు, కొమ్మదాసులు, జంగమ దేవరల రాక
- నెల రోజులపాటు సందడి చేయనున్న సంప్రదాయ కళలు



కొమ్మదాసు

ఓ లప్పో.. లచ్చిమప్పో.. అక్కో రాఖీ పండక్కొచ్చినప్పుడు నీకు షాపింగ్‌మాల్ లోంచి కాస్ట్‌లీ చీరతెత్తానప్పా.. మాయగారు ఆనందంగా ఉండాల. వారానికి 3 సినిమాలకు వెలతుండాల.. నీ కుటుంబమంతా బాగా ఉండాల అంటూ కొమ్మదాసులు మాటల గారడీ చేస్తూ ఆకట్టుకుంటారు. పూర్వం చెట్లు ఎక్కి హడావుడి చేసేవారు. ఇప్పుడు భుజాన కొమ్మేసుకుని తిరుగుతున్నారు.

గంగిరెద్దు..అయ్యగారికి దండం పెట్టు.. అమ్మగారికి దండం పెట్టు అంటూ యజమానికి చెప్పే ఆదేశాలకు తలాడిస్తూ గంగిరెద్దు చేసే విన్యాసాలు అబ్బురపరుస్తాయి. గంగిరెద్దులు బసవన్నల రూపంలో ఇంటి ముందుకొస్తేనే పండుగ మొదలవుతుంది. గంగిరెద్దు వారు పీపీలు ఊదుతూ పాటలు పాడుతుంటే గంగిరెద్దుల గజ్జల చప్పుడు మధ్య తమ ఇంటికి లక్ష్మీ కళ వస్తుందని నమ్మకం.

హరిదాసులు :

శ్రీమద్రమా రమణ గోవిందో హరి.. అంటూ తెలవారకుండానే నుదుటన తిరునామం, నెత్తిన అక్షయపాత్ర, చేతిలో చిడతలు, భుజాన తంబూర, పట్టుధోవతి పంచెకట్టు, మెడలో మాల, కాళ్లకు గజ్జలతో హరిదాసులు వీదివీధి తిరుగుతూ హరినామ సంకీర్తనలు ఆలపించడం అనాదిగా వస్తున్న ఆచారం. వారు నడయాడిన గ్రామం పాడిపంటలతో సుభిక్షంగా ఉంటుందని, హరిదాసు అక్షయపాత్రలో పోసే కాసి బియ్యం తమ ఇంటిని సిరిసంపదలతో నింపుతాయని పల్లె ప్రజలు భావిస్తారు. పండుగ నెల పట్టారంటే ప్రతిరోజూ ఉదయాన్నే ప్లేటులో బియ్యంతో మహిళలు హరిదాసు రాకకోసం పల్లెల్లో ఇంటి ముంగిట వేచి ఉంటారు.



సాక్షి, భీమవరం: సూర్యుడు ధనుస్సు రాశిలో ప్రవేశించడంతో ధనుర్మాసం మొదలవుతుంది. దీనిని ధనుస్సంక్రమణమని, నెల పట్టడం అని పల్లె నానుడి. ఈనెల 16న (సోమవారం) నుంచి ధనుర్మాసం ప్రారంభం కానుంది. జనవరిలో మకర సంక్రమణం వరకు ధనుర్మాసం ఉంటుంది. ఈ నెలరోజుల పాటు ఉదయాన్నే హరినామ సంకీర్తలు పాడుతూ హరిదాసులు, డూడూ బసవన్నలతో విన్యాసాలు చేయిస్తూ గంగిరెద్ద వారు, పప్పుదాకలో పడిపోతున్నానంటూ కొమ్మదాసులు, అంబ పలుకు జగదంబ పలుకంటూ బుడబుక్కల వాళ్లు, శంఖం ఊదుతూ జంగం దేవరలు, ఏడాదికో మారంటూ పిట్టల దొరలు, భట్రాజులు, సోదెమ్మలు, పగటి వేషగాళ్లు, కనికట్టు చేసేవాళ్లు, గారడీ చేసేవాళ్ల వరుసగా క్యూ కడుతుంటారు. ఆయా జాతుల వారు ఊళ్లను పంచుకుని తమతమ పరిధిలోని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి తమ కళలను ప్రదర్శించి వినోదాన్ని పంచి యజమానులు ఇచ్చిన మొత్తాన్ని తీసుకువెళుతుంటారు. పల్లె జీవనానికి ఈ సంప్రదాయ కళలకు ఎంతో అనుబంధం ఉందని పెద్దలు చెబుతుంటారు. మారుతున్న కాలంలో ఆదరణ తగ్గి ఉపాధి కోసం జిల్లాలోని చాలా మంది కళాకారులు వేరే వృత్తుల్లో స్థిరపడగా, కొందరు మాత్రం తమ తాతల కాలం నుంచి వస్తున్న విద్యను ప్రదర్శిస్తూ సంప్రదాయ కళలను కాపాడుకుంటూ వస్తున్నారు. సోమవారం నుంచి ఊరూరు తిరిగేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు.



ఆధ్యాత్మిక సమాచారం

శ్రీవారి దర్శనానికి 9 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 7 కంపార్ట్‌మెంట్లు నిండాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు 63,722 మంది స్వామివారిని దర్శించుకోగా.. 22,225 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. హుండీలో రూ.3.77 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 9 గంటల్లో దర్శనం లభిస్తోంది.

బంగారు తిరుచ్చిపై చిద్విలాసం

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారికి అనుబంధంగా వెలసిన శ్రీకృష్ణ స్వామివారు, అమ్మవార్లతో కలసి శనివారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. స్వామివారి జన్మనక్షత్రం రోహిణి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సాయంత్రం శ్రీరుక్మిణిసత్యభామ సమేత శ్రీకృష్ణ స్వామివారు బంగారు తిరుచ్చిపై ఆశీనులై నాలుగు మాడవీధులలో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు.

శాస్త్రోక్తంగా శనీశ్వరస్వామికి తైలాభిషేకం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరస్వామికి శనివారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నువ్వుల నూనె, నూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని పలు పుష్పాలతో అలంకరించారు.

శబరిమలకు ప్రత్యేక రైళ్లు



రైల్వేస్టేషన్(విజయవాడ పశ్చిమ): దక్షిణమధ్య రైల్వే శబరిమలకు పలు ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్టు విజయవాడ డివిజన్ పబ్లిక్ రిలేషన్ అఫిసర్ మందురూపకర్ శనివారం తెలిపారు. సికింద్రబాద్ నుంచి కొల్లం వెళ్లే(ట్రైన్‌నంబర్07175)రైలు ఈనెల 19, 26తేదిలలో సికింద్రబాద్‌లో గురువారం రాత్రి 8గంటకు బయలు దేరి శనివారం తెల్లవారుజామున 1.30కు కొల్లం చేరుతుంది. కాకినాడ పోర్టునుంచి కొల్లం వెళ్లే(ట్రైన్‌నంబర్07173)ఈనెల 18,25తేదిలలో బుధవారం రాత్రి 11.50కి కాకినాడ పోర్టులో బయలు దేరి శుక్రవారం ఉదయం 5.30కు కొల్లం చేరుతుంది. విజయవాడ నుంచి కొల్లం వెళ్లే(ట్రైన్‌నంబర్07177) 21, 28 తేదిలలో విజయవాడలో శనివారం రాత్రి 10.15 బయలుదేరి సోమవారం ఉదయం 6.20కి కొల్లం చేరుతుంది.



విద్యా సమాచారం

పునాది గట్టిగా ఉంటేనే అద్భుత ఫలితాలు

రామచంద్రాపురం: ప్రాథమిక తరగతుల్లో భాష, గణితం పరంగా పునాది బలంగా ఉంటే పిల్లలు అద్భుత ఫలితాలు సాధిస్తారని స్టేట్ అబ్జర్వర్ అపర్ణ తెలిపారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలంలోని మెడ్జీ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో ఆరు రోజులుగా ఉపాధ్యాయులకు జరుగుతున్న స్కూల్ లీడర్‌షిప్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయులు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించడానికి ఈ శిక్షణ ఎంతగానో దోహదపడుతుందన్నారు. అనంతరం అసిస్టెంట్ ఏఎంఓ మధు మాట్లాడారు.



మాట్లాడుతున్న స్టేట్ అబ్జర్వర్ అపర్ణ

ఘనంగా ఎనర్జీ కన్జర్వేషన్ డే

తిరుపతి సిటీ: పద్మావతి మహిళా వర్సిటీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో ఎనర్జీ కన్జరవేషన్ డేని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీఎస్పీడీసీఎల్ మాజీ సీఎండీ కే.రంగనాథం హాజరై విద్యార్థులకు ఎనర్జీ కన్జర్వేషన్‌పై అవగాహన కల్పించారు. ఎనర్జీ ఎఫిషియన్సీ, ఎనర్జీ కన్సర్వేషన్ మధ్య తేడాను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచ, వక్తృత్వ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ డైరెక్టర్ పీ.మల్లికార్జున, ప్రొఫెసర్ వీరారెడ్డి, కో-ఆర్డినేటర్ డాక్టర్ హిమబిందు పాల్గొన్నారు.

పప్పుల అంగడి!

కామారెడ్డి జిల్లా జుక్కల్ అంగళ్లలో అన్ని రకాల పప్పులు

పాలిష్ చేయకుండా అమ్మే పొట్టు పప్పునకు గిరాకీ

తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల ప్రజల కొనుగోలు

అన్ని సీజన్లలోనూ పప్పులు లభ్యం



జుక్కల్ అంగడిలో పప్పుల దుకాణం

సాక్షి ప్రతినిధి, కామారెడ్డి: తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన కామారెడ్డి జిల్లాలోని జుక్కల్ నియోజకవర్గంలో ఆచార వ్యవహారాలన్నీ భిన్నంగా కనిపిస్తాయి. ఇక్కడ సంప్రదాయాలు ఎక్కువగా పాటిస్తారు. చాలా మంది ఇక్కడ శాకాహారులే ఉంటారు. ఈ ప్రాంతంలోని ప్రజలు తెలుగు, మరాఠీ, కన్నడ భాషలు మాట్లాడుతారు. అందుకే దీన్ని త్రిభాషా సంగమం అని అంటుంటారు. జుక్కల్ నియోజకవర్గంలో జుక్కల్, మద్నూర్, పిట్లం, పెద్దకొడప్‌గల్, డోంగ్లీ, బిచ్కుంద, నిజాంసాగర్, మహ్మద్‌నగర్ మండలాలున్నాయి. ఆయా మండలాల్లో పలుచోట్ల అంగళ్లు (వారసంతలు) జరుగుతాయి. బిచ్కుంద మండల కేంద్రంలో బుధవారం, జుక్కల్‌లో గురువారం, పిట్లంలో శుక్రవారం, మద్నూర్‌లో సోమవారం, డోంగ్లీ, మేనూర్‌లో శుక్రవారం అంగళ్లు జరుగుతాయి. ఆ ప్రాంత ప్రజలు ఇంటికి అవసరమైన నిత్యావసరాలు, బట్టలు, వంట పాత్రలు.. ఏవైనా సరే అంగడికి వచ్చి కొనుగోలు చేస్తుంటారు. పేద, మధ్య తరగతి వర్గాలు కూరగాయలు, నిత్యావసరాల కోసం అంగళ్లపైనే ఎక్కువగా ఆధారపడతారు. అయితే ఇక్కడ ప్రత్యేకంగా పప్పులు అమ్ముతుంటారు. స్థానికంగా ఉన్న రైతులు వారు పండించిన పప్పుదినుసులను అంగళ్లలో అమ్ముతారు. పెసర, కంది, మినుము, శనగ, ఎర్రపప్పులతో పాటు జొన్నలు, గోధుమలు, ఆవాలు కూడా విక్రయిస్తారు.

పొట్టు పప్పునకు భలే డిమాండ్



సాధారణంగా పంట చేతికి వచ్చిన తర్వాత పప్పు దినుసులు ఎక్కువ మొత్తంలో అమ్మకానికి వస్తాయి. ఆ సమయంలో ధర కొంత తక్కువగా ఉంటుంది. దీంతో ప్రజలు ఆయా అంగళ్లకు వెళ్లి కొనుగోలు చేస్తుంటారు. దుకాణాల్లో మరపట్టిన, పాలిష్ చేసినవి అమ్ముతుంటే అంగళ్లలో మాత్రం రైతులు నేచురల్ గా పండించిన పప్పుదినుసులు దంచి పొట్టుతో అమ్ముతుంటారు. చాలా మంది వాటిని ఇష్టంగా కొనుగోలు చేస్తుంటారు. క్వింటాళ్ల కొద్దీ పప్పులు అమ్ముడు పోతాయని చెబుతున్నారు. దేశంలో ఎక్కడైనా పప్పులకు కొరత రావచ్చు గానీ, జుక్కల్ ప్రాంతంలో మాత్రం ఏనాడూ పప్పుదినుసులకు కొరత ఏర్పడదని స్థానికులు చెబుతుంటారు. ఇక్కడే ఎక్కువగా పప్పుదినుసులు పండిస్తారు. అలాగే పొరుగున ఉన్న కర్ణాటక, మహారాష్ట్రలోని పలు గ్రామాల్లో కూడా పప్పుదినుసులు సాగుచేస్తారు. జొన్నలు, గోధుమలు కూడా విక్రయిస్తారు.



పొరుగు రాష్ట్రాల నుంచి కూడా..

జుక్కల్, పిట్లం, మద్నూర్, బిచ్కుంద అంగళ్లకు పొరుగున ఉన్న మహారాష్ట్రలోని దెగ్లూర్, హనేగావ్ ప్రాంతాల నుంచే కాకుండా కర్ణాటకలోని ఔరద్ ప్రాంతానికి చెందిన వారు కూడా పప్పులు అమ్మడానికి వస్తుంటారు. అలాగే అంగళ్లలో పప్పులు, నిత్యావసరాలు, ఇతర వస్తువులు కొనుగోలు చేయడానికి మూడు రాష్ట్రాల ప్రజలు రావడం విశేషం. జుక్కల్ అంగడికి జుక్కల్ మండలంలోని ఆయా గ్రామాల ప్రజలతో పాటు పొరుగున ఉన్న కర్ణాటకలోని కొన్ని గ్రామాల ప్రజలు కూడా వస్తుంటారు. మద్నూర్, మేనూర్‌లో జరిగే అంగళ్లకు చుట్టుపక్కల గ్రామాలు, మహారాష్ట్రలోని దేగ్లూర్ తాలూకాలోని గ్రామాల ప్రజలు వస్తారు. బిచ్కుంద అంగడికి బిచ్కుంద మండలంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వస్తుంటారు. పిట్లం మండల కేంద్రంలో జరిగే అంగడికి పిట్లం, పెద్దకొడప్‌గల్, నిజాంసాగర్ మండలంలోని కొన్ని గ్రామాల ప్రజలతో పాటు పొరుగున ఉన్న సంగారెడ్డి జిల్లాలోని కంగ్టి, కల్హేర్ మండలాల నుంచి వచ్చి కొనుగోళ్లు చేస్తారు.



పిట్లం అంగడిలో పప్పులు అమ్ముతున్న దృశ్యం

రెండు తరాలుగా ఇదే దందా



మా కుటుంబం రెండు తరాలుగా పప్పులు, జొన్నలు పిట్లం అంగడిలో అమ్ముతున్నం. మా నాయిన అమ్మేవారు. తర్వాత నేనూ పదేళ్లుగా పప్పులు, జొన్నలు అమ్ముతున్నాను. చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వచ్చి పప్పులు, జొన్నలు కొంటారు.

- రంజిత్, తిమ్మానగర్ (విక్రయదారుడు)

పిట్లం అంగడిలోనే కొంటాను



పిట్లం అంగడిలో ఏళ్ల నుంచి పప్పులు కొనుగోలు చేస్తున్నాం. తక్కువ ధరకు దొరుకుతాయి. పప్పులతో పాటు జొన్నలు కూడా అమ్ముతారు. ఇంట్లో అవసరం ఉన్నప్పుడల్లా వచ్చి కొనుగోలు చేసి తీసుకెళ్తాను. ఎన్నో ఏళ్లుగా పిట్లం అంగడిలో కొన్నవే తింటున్నాం.

- రాజు, ఎల్లారెడ్డి (కొనుగోలుదారుడు)

నాణ్యమైన పప్పులు దొరుకుతాయి



పిట్లంకు మా ఊరు దగ్గరగా ఉంటుంది. వారం వారం అంగడికి ఇక్కడికే వచ్చి అవసరం ఉన్నవి కొనుగోలు చేస్తాం. పప్పులు ప్రతిసారీ పిట్లం అంగడిలోనే కొంటాం. ఇక్కడ నాణ్యమైనవి దొరుకుతాయి.

- రాజేశ్వర్, తాడ్కోల్, సంగారెడ్డి జిల్లా (కొనుగోలుదారుడు)

మానుకోటకు పీఓహెచ్ వచ్చేనా?

- దక్షిణ మధ్య రైల్వేలో లేని పీరియాడికల్ ఓవర్‌హాలింగ్
- షెడ్‌కు అనువైన ప్రదేశంగా మహబూబాబాద్ గుర్తింపు
- భూ పరిశీలన తర్వాత మధ్యలోనే ఆగిన నిర్మాణ అంచనాలు
- పీఓహెచ్ వస్తే 10 వేల మందికి ఉపాధి.. రైల్వేకు ప్రయోజనం



ప్రతిపాదిత ప్రాంతం శాటిలైట్ చిత్రం

సాక్షి, మహబూబాబాద్: రైళ్ల నిర్వహణలో అత్యంత కీలకమైనవాటిలో ఒకటి పీరియాడికల్ ఓవర్ హాలింగ్ (పీఓహెచ్). రైళ్లలో ఏర్పడే సమస్యలను పరిష్కరించేందుకు, పాడైపోయిన పరికరాలను మార్చేందుకు ఈ షెడ్లు ఉపయోగపడతాయి. భారతీయ రైల్వే ప్రపంచంలోని అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్‌లలో ఒకటైనప్పటికీ, పీఓహెచ్‌లు దేశంలో ఆరు మాత్రమే ఉన్నాయి. భూస్వాల్, కంచరపార, చార్‌బాగ్, పెరంబూర్, ఖరగ్‌పూర్, దాహోద్‌లో మాత్రమే వీటిని ఏర్పాటుచేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రైల్వే నెట్‌వర్క్ భారీగానే ఉన్నప్పటికీ.. ఇక్కడ ఇప్పటివరకు పీఓహెచ్‌ను ఏర్పాటుచేయలేదు. రెండు తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్యలో ఉన్న మహబూబాబాద్ (మానుకోట) వద్ద పీఓహెచ్ ఏర్పాటుచేయాలని గతంలో భావించినా అది అందుబాటులోకి రాలేదు. ఇప్పటికైనా ఇక్కడ పీఓహెచ్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రతిపాదిత పీఓహెచ్ ఏర్పాటుకు ఎంపిక చేసిన ప్రభుత్వ భూమి

అర్హత ఉన్నా..

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల పరిధి కలిగిన దక్షిణ మధ్య రైల్వేలో పూర్తిస్థాయి లోకోమోటివ్ (రైలు ఇంజిన్) ఓవర్ హాలింగ్ షెడ్లు ఇప్పటివరకు లేవు. పీఓహెచ్ ఏర్పాటుచేయాలంటే జోన్ పరిధిలో కనీసం 800 లోకోలు ఉండాలి. కానీ దక్షిణ మధ్య రైల్వేలో 1,100లకు పైగా లోకోలు ఉన్నప్పటికీ పీఓహెచ్ లేదు. రైలు ప్రారంభమైన తరువాత గమ్యస్థానం చేరేలోపు తలెత్తే చిన్నచిన్న మరమ్మతులు పీఓహెచ్‌లో ఆలస్యం కాకుండా పూర్తిచేసే వీలుంటుంది. ఇక్కడ లోకోమోటివ్‌ల క్యామ్లా షాఫ్టులు, క్రాంక్ షాఫ్టలను శుభ్రం చేస్తారు. వాటిని పరీక్షించి కాలం చెల్లిన వాటిని తొలగించి, కొత్తవి అమరుస్తారు. పిష్టిన్లు, కనెక్టింగ్ రాడ్లు, సిలిండర్ హెడ్లను శుభ్రం చేసి దెబ్బ తిన్నవాటి స్థానంలో కొత్తవి ఏర్పాటుచేస్తారు. నీరు సరఫరా అయ్యే మార్గాలను పరీక్షించి పగుళ్లను గుర్తిస్తారు. వాల్వ్‌లకు ఎప్పటికప్పుడు మరమ్మతు చేస్తారు. లోకో సామర్థ్య పరీక్ష నిర్వహిస్తారు. రోటర్ బ్యాలెన్సింగ్, కొత్త ఆయిల్ సీల్స్, సీలెంట్ గాస్కెట్లు, ఫౌండేషన్ బోల్ట్‌ను అమరుస్తారు. ఇంతటి కీలకమైన పీఓహెచ్ స్టేషన్ దక్షిణ మధ్య రైల్వే పరిధిలో లేకపోవటంతో రైళ్లలో తలెత్తే చిన్నచిన్న సమస్యలు కూడా పెద్ద సమస్యగా మారుతున్నాయని అధికారులు అంటున్నారు.

అనువైన ప్రదేశంగా మానుకోట

పీఓహెచ్ ఏర్పాటుకు అనువైన ప్రదేశంగా మహబూబాబాద్ ప్రాంతాన్ని రైల్వే అధికారులు గుర్తించినట్లు సమాచారం. దక్షిణ మధ్య రైల్వేలో సెంట్రల్ పాయింట్‌గా ఉన్న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో దీనిని ఏర్పాటు చేయాలని భావించారు. చెన్నై నుంచి న్యూఢిల్లీ, భువనేశ్వర్ నుంచి ముంబైని కలిపే ప్రధాన రైలు మార్గం ఈ ప్రాంతంలో ఉంది. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా.. ఇక్కడి పీఓహెచ్ సేవలు వినియోగించుకోవచ్చు. మహబూబాబాద్ పట్టణంలో డంపింగ్ యార్డు సమీపంలో ఉన్న 865 ఎకరాల ప్రభుత్వ భూమి ఈ షెడ్ నిర్మాణానికి అనువైనదిగా రైల్వే అధికారులు చెబుతున్నారు. ఇక్కడ వర్క్‌షాప్ నిర్మిస్తే ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 10 వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఇంతటి ప్రాధాన్యత ఉన్న పీఓహెచ్ కోసం గతంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు భూములను పరిశీలించారు. ఆ తర్వాత ఏం జరిగిందో ఏమో కానీ మధ్యలోనే వదిలేశారు.

రైల్వే మంత్రికి విన్నవించాం



మహబూబాబాద్ పట్టణ సమీపంలో రైల్వే పీఓహెచ్ ఏర్పాటు చేయాలని గతంలో కేంద్ర మంత్రులకు విన్నవించాం. ఇప్పుడు కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇతర మంత్రులతో కలిసి రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశాం. గతంలోనే ప్రకటించిన బడ్జెట్ ఇవ్వడంతోపాటు, మరిన్ని నిధులు మంజూరు చేయాలని కోరాం.

పోరిక బలరాం నాయక్, ఎంపీ

విభజన చట్టం హామీ నెరవేరుతుంది



తెలంగాణ ఉద్యమం జరిగిందే నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసం. మానుకోటలో పీఓహెచ్ షెడ్ నిర్మిస్తే ఈ ప్రాంతం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. ఆదివాసీలు, గిరిజనులు ఎక్కువగా ఉన్న ఈ జిల్లా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. పీఓహెచ్ షెడ్ ఏర్పాటు కోసం ఎంపీ, ఇతర నాయకులు గట్టిగా ప్రయత్నించాలి. అవసరమైతే పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అందరం కలిసి ఢిల్లీకి వెళ్లేందుకు మేం సిద్ధం.

- తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్సీ

ప్రజాప్రతినిధులు గట్టిగా పోరాడాలి



పదివేల మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించే రైల్వే పీఓహెచ్ షెడ్‌ను జిల్లాలో నిర్మించాలి. ఇందుకోసం స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు కృషి చేయాలి.


- యాళ్ల మురళీధర్ రెడ్డి, యువజన నాయకులు



శనివారం కొత్త డైట్ మెనూ ప్రారంభం సందర్భంగా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గండుగులపల్లిలోని ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులతో కలిసి టిఫిన్ చేస్తున్న మంత్రి తుమ్మల, కలెక్టర్ పాటిల్

పీఎఫ్‌సీఎస్, డీఎఫ్‌సీఎస్‌లకు ఎన్నికలు నిర్వహించండి

4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని అధికారులకు హైకోర్టు ఆదేశం



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రాథమిక మత్స్యకారుల సహకార సంఘాలు (పీఎఫ్‌సీఎస్), జిల్లా స్థాయి మత్స్యకారుల సహకార సంఘాలకు (డీఎఫ్‌సీఎస్) ఎన్నికలు నిర్వహించాలని సహకార శాఖ అధికారులను హైకోర్టు ఆదేశించింది. గతంలో పిటిషనర్లు ఇచ్చిన వినతి పత్రంపై నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేసింది. పిటిషన్‌ను అనుమతిస్తూ, విచారణ ముగించింది. గ్రామస్థాయి, జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో మత్స్యకారుల సహకార సంఘాలకు అధికారులు ఎన్నికలు నిర్వహించడం లేదంటూ హైకోర్టులో హనుమకొండకు చెందిన డీఎఫ్‌సీఎస్ చీఫ్ ప్రమోటర్ బుస్సా మల్లేశంతో పాటు మరో ఏడుగురు చీఫ్ ప్రమోటర్లు పిటిషన్ దాఖలు చేశారు. 12 జిల్లాల పరిధిలో ఎన్నికలు నిర్వహించారని, మిగిలిన 21 జిల్లాల పరిధిలో కూడా వెంటనే నిర్వహించాలని కోరుతూ రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ రాష్ట్ర ఎన్నికల అథారిటీకి సెప్టెంబర్ 23న వినతిపత్రం సమర్పించినా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. అందుకే మరో మార్గంలేక హైకోర్టును ఆశ్రయించినట్లు పేర్కొన్నారు. ఈ పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ విచారణ చేపట్టి తీర్పు వెలువరించారు. పిటిషనర్లు వినతిపత్రం సమర్పించినా అధికారులు ఎన్నికలు నిర్వహించడం లేదని వారి తరఫున న్యాయవాది డీఎల్ పాండు వాదనలు వినిపించారు. ప్రతి ఐదేళ్లకోసారి ఎన్నికలు నిర్వహించాల్సి ఉందన్నారు. సెప్టెంబర్ 9న సహకార మంత్రి సమావేశం నిర్వహించి సమస్యను వివరిస్తూ, ఎన్నికల నిర్వహణకు ఉన్న అడ్డంకులను తొలగించాలని చెప్పారని పేర్కొన్నారు. అయినా అధికారులు ఆ దిశగా ఏర్పాట్లు చేయడం లేదని వెల్లడించారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకోవాలని సహకార శాఖ అధికారులను ఆదేశిస్తూ, విచారణ ముగించారు.

కామన్ మెనూ మంచి పరిణామం

సాక్షి, హైదరాబాద్: సంక్షేమ గురుకుల విద్యాసంస్థలు, హాస్టళ్లలో విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడంతో పాటు కామన్ మెనూను అమలు చేయడంపై ఆల్ తెలంగాణ గవర్నమెంట్ రెసిడెన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎటిగ్రివ) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కూకుట్ల యాదయ్య, వై.పాపిరెడ్డి, కోశాధికారి వై.బసవయ్య శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు అమలు చేసిన డైట్ చార్జీలతో విద్యార్థులు ఇబ్బందిపడ్డారని, ఇప్పుడు 40శాతం పెంపుతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించే అవకాశం వచ్చిందన్నారు.

ప్రాథమిక విద్యలో పదేళ్ల నుంచి విధ్వంసమే

సీఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకోవాలి : టీఎస్పీటీఏ

సాక్షి, హైదరాబాద్ : ప్రాథమిక విద్యలో పదేళ్ల నుంచి జరిగిన విధ్వంసమే ఇంకా కొనసాగుతుందని, ప్రజాపాలనలో కూడా పరిస్థితి మారకపోతే కోరి తెచ్చుకున్న ఈ పాలనకు అర్థం లేదని తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (టీఎస్పీటీఏ) రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ షౌకత్ అలీ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఆ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో షౌకత్ అలీ మాట్లాడారు. ప్రాథమిక విద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం జీవో 317 రద్దు చేయాలని, జీవో 402 ప్రకారం ఉమ్మడి జిల్లాలో పరస్పర అంగీకారంతో జరిగిన బదిలీలకు సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని, పెండింగ్ బిల్లులను జాప్యం లేకుండా సీనియారిటీ ప్రకారం చెల్లింపులు జరపడానికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో రోహిత్ నాయక్, సుధారాణి, మంగా, వహిదుల్లా షరీఫ్, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలి

పోలీసులకు బీజేపీ నేత గూడూరు సూచన



సాక్షి, హైదరాబాద్: సినీ హీరో అల్లు అర్జున్ అరెస్ట్ విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరు, తీసుకున్న చర్య అసంబద్ధంగా ఉందని బీజేపీ నేత గూడూరు నారాయణరెడ్డి విమర్శించారు. పోలీసులు తీసుకున్న తొందరపాటు చర్యతో దేశవ్యాప్తంగా లక్షలాది మంది సినీ అభిమానుల హృదయాలు బద్ధలయ్యాయన్నారు. తొక్కిసలాట జరిగిన సినిమా థియేటర్ వద్ద గుంపును నియంత్రించడంలో తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడంలో భాగంగా...పోలీసులు ఈ చర్యకు పాల్పడ్డారని ఓ ప్రకటనలో మండిపడ్డారు. భవిష్యత్‌లోనైనా ఇలాంటి చిక్కుసమస్యలు ఎదురైనపుడు ఏమరుపాటుతో వ్యవహరిస్తూ 'పీపుల్స్‌ఫ్రెండ్లీ' మారాలని గూడూరు సూచించారు.





ఈ సినిమా ఆల్ టైమ్ దసరా...

Gold Memories

దసరాబుల్లోడు

'దసరా బుల్లోడు' అనగానే ఎవరికైనా ముందుగా గుర్తొచ్చేది అక్కినేని–హీరోయిన్ వాణిశ్రీ. 1971 జనవరి 13న రిలీజైన ఈ సినిమా అప్పట్లో ఓ సంచలనం. వాస్తవానికి ఈ సినిమా కోసం హీరోయిన్‌గా తొలుత అనుకున్నది జయలలితను. ఈమెతో నిర్మాతల సంప్రదింపులు కూడా పూర్తయ్యాయి. 'దసరా బుల్లోడు'లో నటించడానికి జయలలిత గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చేశారు. అయితే అదే సమయంలో ఆమె ఎన్టీఆర్‌తో 'శ్రీకృష్ణ విజయము', ఎమ్జీఆర్‌తో మరో సినిమాలో నటిస్తున్నారు. దీంతో డేట్స్ అడ్జెస్ట్ చేయలేక చివరి నిమిషంలో ఏఎన్నార్ 'దసరా బుల్లోడు' సినిమా నుంచి తప్పుకుంటున్నట్టు సమాచారం అందించారు. కేవలం వారం రోజుల ముందు ఈ విషయం తెలియడంతో అప్పటికప్పుడు వాణిశ్రీని హీరోయిన్‌గా అనుకున్నారట.

ఏఎన్నార్ కంటే వాణిశ్రీకి డబుల్ రెమ్యునరేషన్

ఈ సినిమాకు అక్కినేని పారితోషికం పాతిక వేలైతే వాణిశ్రీకి యాభై వేలు చెల్లించాల్సి వచ్చిందట. అప్పటికి వాణిశ్రీకి పెద్ద హీరోయిన్‌గా గుర్తింపు కూడా లేదు. అయినా అంత మొత్తం చెల్లించాల్సి వచ్చింది. ఈ విషయాన్ని నిర్మాత వీబీ రాజేంద్రప్రసాద్ వెల్లడించారు. అయితే... 'దసరా బుల్లోడు' హిట్‌తో వాణిశ్రీ కూడా స్టార్ హీరోయిన్‌గా మారిపోయారు. ఆ తర్వాత 'ప్రేమనగర్' లాంటి ఆల్ టైమ్ బెస్ట్ రావడానికి దసరాబుల్లోడే పునాది వేసింది. దీంతో అక్కినేని–వాణిశ్రీలది హిట్ పెయిర్ అనే పేరొచ్చేసింది. వీరిద్దరి కాంబినేషన్లో 20కి పైగా సినిమాలొచ్చాయంటే 'దసరాబుల్లోడు' ఎఫెక్ట్ ఏ రేంజ్‌లో ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.

12 రోజుల రీ షూట్

హీరా లాల్ డ్యాన్స్ డైరెక్షన్‌లో 'పచ్చ గడ్డి కోసేటి...' సాంగ్ షూటింగ్‌తో షూటింగ్ ప్రారంభమైంది. భారీ సంఖ్యలో డ్యాన్సర్లతో పెద్ద పండగలా షూటింగ్ చేశారు. 12 రోజులపాటు షూటింగయ్యాక మొదటి రోజు మినహా మిగతాది ఏదీ కెమేరాలో క్యాప్చర్ కాలేదని తెలిసి అంతా షాకయ్యారు. దీంతో చేసేది లేక మళ్లీ ఆ 12 రోజుల షూటింగ్ మొత్తాన్ని తిరిగి తీయాల్సి వచ్చింది. ఇక 'దసరా బుల్లోడు' పాటలు ఓ సంచలనమనే చెప్పాలి. అప్పట్లో రేడియోలో ఈ పాటలు మోగని రోజు లేదు. ఏ గడప దగ్గర నించున్నా ఈ సినిమాలో పాటలు వినపడాల్సిందే. కేవీ మహదేవన్ మ్యూజిక్ ఓ వైపు... ఆత్రేయ సాహిత్యం మరోవైపు జనాల్ని ఓ ఊపు ఊపేశాయి. 'పచ్చ గడ్డి కోసేటి వడుచుపిల్లా...', 'ఎట్టాగో ఉన్నాది ఓలమ్మీ...', 'చేతిలో చెయ్యేసి చెప్పు బావా...', 'నల్లవాడే అమ్మమ్మ అల్లరి పిల్లవాడే...' ఇలా అన్ని పాటలూ బంపర్ హిట్. అప్పట్లో 'దసరా బుల్లోడు' బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించింది. రిలీజైన తొలి 4 వారాలకే 25 లక్షల గ్రాస్ వసూలు చేయడం తెలుగు సినీ చరిత్రలో అప్పటి వరకూ కనీవినీ ఎరుగని రికార్డు.








హీరోగా సూపర్ హిట్ కెరీర్‌ని చూసి, ఇప్పుడు విలన్ కమ్ క్యారెక్టర్ ఆర్టిస్టుగానూ దూసుకెళుతున్న జగపతి బాబు తండ్రే 'దసరా బుల్లోడు' నిర్మాత వీబీ రాజేంద్రప్రసాద్ అనే విషయం తెలిసిందే. జగపతిబాబు పేరుతోనే ప్రొడక్షన్ హౌస్‌ను ఏర్పాటు చేసి సినిమాలు తీసేవారు. అప్పట్లో జగపతి పిక్చర్స్ అంటే టాలీవుడ్ నెంబర్ వన్. 'దసరా బుల్లోడు'తోనే వీబీ రాజేంద్ర ప్రసాద్ దర్శకుడయ్యారు. ఈ సినిమా కథ కూడా ఆయనే తయారు చేసుకున్నారు. వాస్తవానికి జగపతి సంస్థకు విక్టరీ మధుసూదనరావు ఆస్థాన దర్శకుడు. అయితే ఆయన బిజీగా ఉండడం వల్ల దర్శకుడు ఆదుర్తి సుబ్బారావును అడిగారట వీబీ. ఆయనకూ వీలు కాలేదు. చివరికి అక్కినేనినే డైరెక్ట్ చేయమని అడిగారట. కానీ స్టేజ్ ఆర్టిస్ట్‌గా, సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా మంచి అనుభవమున్న వీబీనే డైరెక్ట్ చేయాల్సిందిగా ఏఎన్నార్ ప్రోత్సహించడంతో వీబీ దర్శకత్వం చేయక తప్పలేదు. అందుకే ఈ సినిమా అంటే ఆయనకు అంత ఇష్టం. తర్వాత వివిధ కారణాలవల్ల అన్నీ కోల్పోయినప్పుడు తన అనుభవాలు, జ్ఞాపకాలకు అక్షర రూపమిస్తూ రాసిన పుస్తకానికి 'దసరా బుల్లోడు' అనే టైటిలే పెట్టుకున్నారు వీబీ రాజేంద్రప్రసాద్.

– దాచేపల్లి సురేష్‌కుమార్

ఆమె అంటే ఇష్టం.. మాట్లాడాలంటే భయం

– దర్శకుడు రాజమౌళి



''నేను ఇంటర్ చదివేటప్పుడు మా క్లాస్‌లో ఓ అమ్మాయి ఉండేది. తనంటే నాకు ఇష్టం ఉండేది. కానీ, మాట్లాడాలంటే భయం. నేను ఆ అమ్మాయిని ఇష్టపడుతున్నాననే విషయం మా క్లాసులో ఉన్న అబ్బాయిలందరికీ తెలుసు. దీంతో నన్ను ఏడిపించేవారు'' అని ప్రముఖ డైరెక్టర్ రాజమౌళి తెలిపారు. నటుడు రానా దగ్గుబాటి ఇటీవలే 'ది రానా దగ్గుబాటి షో' అనే టీవీ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీ వేదికగా స్ట్రీమింగ్ అవుతోన్న ఈ షోకి ఆడియన్స్ నుంచి మంచి స్పందన వస్తోంది. ఇప్పటి వరకూ మూడు ఎపిసోడ్స్ (నాని, సిద్ధు జొన్నలగడ్డ–శ్రీలీల, నాగ చైతన్య) స్ట్రీమింగ్‌లోకి వచ్చాయి. తాజాగా రాజమౌళి–రామ్‌గోపాల్ వర్మ అతిథులుగా హాజరయ్యారు. ఈ ఎపిసోడ్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. అందులో భాగంగానే రాజమౌళి తన ఇంటర్మీడియట్ ప్రేమ కథని బయటపెట్టారు. ''మనం చూసిన సంఘటనలు, సొంత అనుభవాలు సినిమాల్లో ఉంటాయి. ఇంటర్ చదువుతున్నప్పుడు భారతి అనే అమ్మాయి అంటే నాకిష్టం. ఏడాదిలో మొత్తంలో ఒకే ఒక్కసారి ఆమెతో మాట్లాడాను. నా ముందు బెంచీలో కూర్చున్న తనని ఒక రోజు 'భారతీ..' అని పిలిచాను. 'ఈ పిలుపు కోసం ఎంతో కాలంగా ఎదురు చూస్తున్నా' అన్నట్లు ఆమె నావైపు చూసింది. అప్పుడు 'ట్యూషన్ ఫీజు కట్టావా?' అని అడగడంతో ఆమె ముఖంలో తెలియని నిరాశ కనిపించింది. 'భారతీ అని పిలిచింది ఇది అడగటానికా' అన్నట్లు చూసి తల ఊపి అటువైపు తిరిగిపోయింది. ఆ హావభావాలను ఎప్పటికీ మర్చిపోలేను. నేను దర్శకత్వం వహించిన 'ఈగ' సినిమాలో నాని, సమంత మధ్య ఇలాంటి సన్నివేశాలే ఉంటాయి. చాలా మంది దర్శకులు ఇలాగే తమ అనుభవాలను తెరపై తీసుకొస్తారు'' అని రాజమౌళి తెలిపారు.

మీడియా, వినోద రంగంలో ఆవిష్కరణలను పెంచడం లక్ష్యం

– మంచు విష్ణు



నటుడు, నిర్మాత మంచు విష్ణు 'తరంగ వెంచర్స్' పేరుతో మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ రంగంలోకి అడుగుపెడుతున్నారు. ఇందుకోసం హాలీవుడ్ నటుడు విల్ స్మిత్‌ని భాగస్వామ్యం చేసేందుకు చర్చలు జరుపుతున్నారాయన. ఈ విషయాన్ని మంచు విష్ణు ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ''మారుతున్న సాంకేతికతలు, ఓటీటీ వేదికలు, యానిమేషన్, గేమింగ్, బ్లాక్‌చెయిన్, ఏఆర్, వీఆర్, ఏఐ వంటి అధునాతన సాంకేతికత పరిశ్రమలో పెట్టుబడి పెట్టాలని యోచిస్తున్నాం. ఇది ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీకి మద్దతు ఇవ్వడానికి కూడా ప్రయత్నిస్తుంది. భారతదేశం, డెలావేర్‌లో రిజిస్టర్ చేయబడిన ఈ ఫండ్ వినోద పరిశ్రమలో స్టార్టప్‌లకు ఆర్థిక మద్దతును మాత్రమే కాకుండా వ్యూహాత్మక మార్గదర్శకత్వాన్ని కూడా అందిస్తుంది. ఈ ఫండ్ మీడియా, వినోదం భవిష్యత్తును పునర్నిర్మించడానికి ఒక ముఖ్యమైన అడుగు. సృజనాత్మకతను సాంకేతికతతో కలపడమే దీని ప్రాముఖ్యత. 50 మిలియన్ల ఫండ్, మరో 50 మిలియన్లు పొటెన్షియల్ ఎక్స్‌టెన్షన్ కోసం పెట్టుబడిగా పెట్టనున్నాం. వచ్చే వారం ప్రత్యేకమైన ఇన్వెస్టర్ బ్రీఫింగ్ ఫండ్ ప్రారంభానికి వేదికను ఏర్పాటు చేస్తున్నాం. ఇందులో భాగస్వామి అయ్యేందుకు విల్ స్మిత్ సుముఖంగా ఉన్నారు. ఆయన్ని కీలక భాగస్వామిగా చేయడానికి చివరి దశ చర్చలు జరుగుతున్నాయి. మీడియా, వినోద రంగంలో ఆవిష్కరణలను పెంచడం లక్ష్యంగా ఈ సంస్థ పని చేస్తుంది. దీనిపై త్వరలో శుభ వార్త వింటారు'' అని చెప్పారు మంచు విష్ణు. కాగా 'తరంగ వెంచర్స్'లో మంచు విష్ణు, ఆర్థిక నిపుణురాలు అదిశ్రీ, రియల్ ఎస్టేట్ అండ్ పెన్షన్ ఫండ్స్‌లో కెనడియన్ పెట్టుబడిదారు ప్రద్యుమన్ ఝులా, భారతీయ మీడియాలో అనుభవజ్ఞుడైన వినయ్ మహేశ్వరి, హాలీవుడ్ స్టార్ విల్ స్మిత్, పెట్టుబడిదారుల సంబంధాలు, ఫండ్ కార్యకలాపాల్లో నిపుణులైన దేవేష్ చావ్లా, సతీష్ కటారియా భాగస్వాములుగా ఉండనున్నారు.

సూపర్ స్టార్ ఒక్కరే!



• దుషారా విజయన్

సూపర్ స్టార్ రజనీకాంత్ ఈ నెల 12న తన పుట్టినరోజు జరుపుకున్నారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులతో పాటు అభిమానులు సోషల్ మీడియా ద్వారా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అయితే నటి దుషారా విజయన్ 'ఒరే తలైవర్' అంటూ సోషల్ మీడియా వేదికగా రజనీకాంత్‌కి చెప్పిన శుభాకాంక్షలు వివాదాస్పదం అయ్యాయి. రజనీకాంత్ గౌరవం తగ్గించి ఒరే తలైవర్ అంటూ పోస్ట్ చేయడాన్ని తెలుగు నెటిజన్స్ తప్పుబట్టారు. ఒరే అంటే ఒరేయ్ అని తెలుగువాళ్లు అనుకున్నారు. అయితే తమిళంలో 'ఒరే' అంటే ఒక్కరే అని అర్థం. అందుకే 'ఒరే తలైవర్' (సూపర్‌స్టార్ ఒక్కరే) అనే అర్థం వచ్చేలా పోస్ట్ చేశారు దుషారా. అంతేకానీ రజనీని అవమానించే విధంగా ఒరే అనే పదాన్ని ఎక్కడా వాడలేదంటూ తమిళ్ తెలిసిన వారు సోషల్ మీడియా ద్వారా క్లారిటీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది. ఇక ఫ్యాషన్ డిజైనర్‌గా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన దుషారా 'బోధై ఏరి బుదద్ధి మారి' (2019) సినిమాతో తమిళ ఇండస్ట్రీకి పరిచయమయ్యారు. తక్కువ సమయంలోనే రజనీకాంత్ (వేట్టయాన్), ధనుశ్ (రాయన్), విక్రమ్ (వీర ధీర శూరన్ 2) వంటి స్టార్ హీరోల సినిమాలల్లో నటించే అవకాశం అందుకున్నారు దుషారా. ఇలా కెరీర్ పరంగా ఈ బ్యూటీ దూసుకెళుతున్నారు.

మహేశ్‌కి జోడీ?



• మహేశ్‌బాబు

బాలీవుడ్ హీరోయిన్, మాజీ మిస్ వరల్డ్ ప్రియాంక చోప్రా హీరో మహేశ్‌బాబుకి జోడీగా నటించనున్నారా? అంటే అవుననే అంటున్నాయి ఫిల్మ్ నగర్ వర్గాలు. మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి ఓ సినిమా తెరకెక్కించనున్న సంగతి తెలిసిందే. 'ఎస్ఎస్ఎమ్‌బి 29' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ చిత్రం రూపొందనుంది. ఈ సినిమా కోసం పొడవాటి జుట్టు, గుబురు గడ్డం, మీసాలతో సరికొత్త లుక్‌లోకి మారిపోయారు మహేశ్‌బాబు. దుర్గా ఆర్ట్స్‌పై కేఎల్ నారాయణ నిర్మించనున్న ఈ సినిమా 2025లో ప్రారంభం కానుంది. దాదాపు 1000 కోట్ల బడ్జెట్‌తో రెండు భాగాలుగా రూపొందనున్న ఈ సినిమాలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ ఈ మూవీని అనువదించనున్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ అడ్వెంచర్ సినిమాకి రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ కథ అందించారు. ఈ సినిమాలో మహేశ్‌బాబు సిక్స్ ప్యాక్‌లో కనిపిస్తారని టాక్. ఇదిలా ఉంటే... ఈ చిత్రంలో మహేశ్‌బాబుకి జోడీగా నటించే హీరోయిన్ల జాబితాలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ, ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ వంటి వారి పేర్లు తెరపైకి వచ్చాయి. తాజాగా ప్రియాంకా చోప్రా కథానాయికగా నటించనున్నారనే వార్తలు వస్తున్నాయి. ప్రముఖ సింగర్, యాక్టర్ నిక్ జోనాస్‌తో వివాహం తర్వాత అమెరికాలో స్థిరపడ్డ ప్రియాంక కేవలం హాలీవుడ్ చిత్రాలపైనే దృష్టి పెట్టారు. అయితే 'సిటాడెల్ సీజన్– 1'లో నటించిన ఆమె సీజన్ 2లో కూడా నటిస్తున్నారు. ఇక అబ్దుల్ మాజిద్ దర్శకత్వంలో విజయ్ హీరోగా నటించిన తమిళ సినిమా 'తమిళన్' (2002) మూవీతో హీరోయిన్‌గా పరిచయమైన ప్రియాంక చోప్రా ఆ తర్వాత దక్షిణాది సినిమాల్లో నటించకుండా కేవలం బాలీవుడ్‌కే పరిమితమయ్యారు. అయితే రామ్‌చరణ్‌కి జోడీగా 'జంజీర్' (2013) చిత్రంలో నటించినప్పటికీ అది స్ట్రైట్ బాలీవుడ్ మూవీ. ఒకవేళ ఆమె మహేశ్‌బాబు–రాజమౌళి కాంబో చిత్రంలో నటిస్తారన్న వార్త నిజమైతే అప్పుడు చాలా ఏళ్ల గ్యాప్ తర్వాత దక్షిణాదిలో ప్రియాంకా చోప్రా నటించినట్లు అవుతుంది.



• ప్రియాంక చోప్రా

నేను ఎప్పటికీ నీ అభిమానినే!

– సమంత



హీరోయిన్ సమంత క్రేజ్ గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. అందం, అభినయంతో దక్షిణాదిలోనే కాదు.. ఉత్తరాదిలోనూ తనకంటూ ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకున్నారామె. అలాంటి సమంత తాజాగా నటుడు రానా గురించి 'నేను ఎప్పటికీ నీ అభిమానినే' అంటూ పేర్కొనడం విశేషం. నటుడు, నిర్మాత, వ్యాఖ్యాత.. ఇలా బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరు సొంతం చేసుకున్నారు రాగా దగ్గుబాటి. డిసెంబరు 14న ఆయన బర్త్ డే. ఈ సందర్భంగా సమంత సోషల్ మీడియా వేదికగా రానాకి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ''హ్యాపీ బర్త్ డే డియర్ రానా. ప్రతి పనిలోను 100 శాతం శ్రమిస్తావు. కష్టపడే విషయంలో నేను కూడా నిన్ను స్ఫూర్తిగా తీసుకున్నాను. నీలానే నేను కూడా ప్రతి పనిని ఇంకా బాగా చేయాలని కోరుకుంటున్నాను. నేను ఎప్పటికీ నీ అభిమానినే. దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ నీకు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను'' అని పోస్ట్ చేశారు సమంత. ఇదిలా ఉంటే... 'బెంగళూరు డేస్' తమిళ రీమేక్ కోసం రానా–సమంత స్క్రీన్ షేర్ చేసుకున్నారు. ఆ సినిమా షూటింగ్ టైమ్‌లోనే వీరి మధ్య మంచి అనుబంధం ఏర్పడింది. రానా తనకు అన్న లాంటి వ్యక్తి అని సమంత ఇప్పటికే పలు సందర్భాల్లో చెప్పిన సంగతి తెలిసిందే. 'రానా.. మై బ్రదర్. ప్రతి అమ్మాయికి రానా లాంటి సోదరుడు ఉండాలి'' అంటూ ఇటీవల సమంత చెప్పిన సంగతి తెలిసిందే. కాగా ఇటీవల జరిగిన ఐఫా అవార్డుల ప్రదానోత్సవంలో రానా కూడా సమంతను మై సిస్టర్ అంటూ మాట్లాడారు రానా. ఇక సమంత ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మండ్ ది బ్లడీ కింగ్ డమ్' అనే యాక్షన్ ఎంటర్‌టైనర్ వెబ్ సిరీస్‌లో నటిస్తున్నారు. 'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బార్వే దర్శకత్వం వహిస్తున్నారు.

ఫస్ట్ వర్కవుట్!

తల్లయిన రాధికా ఆప్టే



హీరోయిన్ రాధికా ఆప్టే శుభవార్త చెప్పారు. వారం క్రితం ఓ పాపకి జన్మనిచ్చినట్లు పేర్కొని, ఫొటోని షేర్ చేశారామె. తెలుగు, తమిళ, మరాఠీ, బెంగాలీ, హిందీ, మలయాళ సినిమాలతో పాటు పలు హాలీవుడ్ చిత్రాల్లో నటించి, తనకంటూ ఎంతో గుర్తింపు తెచ్చుకున్నారు రాధికా ఆప్టే. రామ్‌గోపాల్ వర్మ దర్శకత్వం వహించిన 'రక్త చరిత్ర' (2010) సినిమాతో తెలుగులో హీరోయిన్‌గా పరిచయమయ్యారామె. అలాగే 'రక్త చరిత్ర 2, లెజెండ్, లయన్' వంటి తెలుగు చిత్రాల్లో నటించిన ఆమె ఆ తర్వాత పూర్తిగా బాలీవుడ్, హాలీవుడ్ చిత్రాలకే పరిమితమయ్యారు. కాగా కెరీర్ పీక్స్‌లో ఉన్న సమయంలోనే బ్రిటిష్ మ్యూజిక్ కంపోజర్ బెనెడిక్ట్ టేలర్‌ను 2012లో వివాహం చేసుకున్నారు రాధికా ఆప్టే. పెళ్లైన దాదాపు 12 ఏళ్ల తర్వాత ఇటీవల ఓ పాపకి జన్మనిచ్చారామె. వారం రోజుల కిందట పాపకు జన్మనిచ్చిన విషయాన్ని చెబుతూ ఇన్‌స్టాగామ్ వేదికగా కొన్ని ఫొటోలను షేర్ చేసి, ప్రసవం తర్వాత ఫస్ట్ వర్క్ మీట్ అంటూ క్యాప్షన్ ఇచ్చారు.

బిజినెస్ రీల్

కొఠారి ఇండస్ట్రియల్‌లో ఎఫ్‌జేకు వాటా

10 శాతం వాటా కొనుగోలుకు రెడీ

Kothari Industrial Corporation Limited

చెన్నై: నాన్‌లెదర్ ఫుట్‌వేర్, డ్రోన్ల తయారీ కంపెనీ కొఠారి ఇండస్ట్రియల్ కార్పొరేషన్‌లో ఖతార్ సంస్థ ఎఫ్‌జే గ్లోబల్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ 10 శాతం వాటాను కొనుగోలు చేయనుంది. కంపెనీ బోర్డు ఇందుకు ఆమోదముద్ర వేసినట్లు కొఠారి ఇండస్ట్రియల్ పేర్కొంది. వెరసి కొఠారి ఇండస్ట్రియల్‌లో దోహా బ్యాంక్, ఖతార్ ఎయిర్‌వేస్ సంస్థల ప్రమోటర్ ఎఫ్‌జే గ్లోబల్ 70,56,000 షేర్లను సొంతం చేసుకోనుంది. రూ. 5 ముఖ విలువగల ఒక్కో షేరునూ రూ. 25 చొప్పున కొనుగోలు చేయనున్నట్లు కొఠారి వెల్లడించింది. మరోపక్క అధీకృత మూలధనాన్ని రూ. 25 కోట్ల నుంచి రూ. 75 కోట్లకు పెంచేందుకు సైతం బోర్డు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు కంపెనీ తెలియజేసింది. అయితే ప్రమోటర్ రఫీఖ్ అహ్మద్ కంపెనీలో 47 శాతం వాటాను నిలుపుకునేందుకుగాను మరిన్ని పెట్టుబడులు చేపట్టనున్నట్లు పేర్కొంది. కాగా.. ఫుట్‌వేర్ తయారీ సంస్థ ఫీనిక్స్ కొఠారి ఫుట్‌వేర్‌లో అహ్మద్ 30 శాతం వాటాను సొంతం చేసుకునేందుకు సైతం బోర్డు అనుమతించినట్లు కొఠారి ఇండస్ట్రియల్ వెల్లడించింది.

బీఎస్ఈలో కొఠారి ఇండస్ట్రియల్ 2% బలపడి రూ. 72.5 వద్ద ముగిసింది.

భారత్‌కు స్విస్ ఎంఎఫ్ఎన్ హోదా రద్దు..



న్యూఢిల్లీ: ద్వంద్వ పన్నుల నివారణ ఒప్పందంలో (డీటీఏఏ) భాగంగా భారత్‌కి అనుకూల దేశంగా ఇచ్చిన హోదా (ఎంఎఫ్ఎన్) నిబంధనను స్విట్జర్లాండ్ ప్రభుత్వం రద్దు చేసింది. భారత్ ట్యాక్స్ ఒప్పందం కుదుర్చుకున్న దేశం ఏదైనా ఓఈసీడీలో (ఆర్థిక సహకారం, అభివృద్ధి సంస్థ) చేరినప్పుడు, ఎంఎఫ్ఎన్ నిబంధన ఆటోమేటిక్‌గా అమల్లోకి రాదంటూ నెస్లే కేసులో భారత సుప్రీంకోర్టు గతేడాది తీర్పునిచ్చిన నేపథ్యంలో స్విస్ ఫైనాన్స్ శాఖ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఇది వచ్చే ఏడాది జనవరి 1 నుంచి అమల్లోకి రానుంది. దీంతో భారత్‌లో స్విస్ పెట్టుబడులపై ప్రభావం పడనుండగా, ఆ దేశంలో కార్యకలాపాలు సాగిస్తున్న భారతీయ కంపెనీలపై అధిక పన్నుల భారం పడనుంది. తమ దేశంలో కార్యకలాపాలు సాగిస్తున్న భారతీయ కంపెనీలు ఆర్జించే డివిడెండ్లపై స్విట్జర్లాండ్ ఇకపై 10 శాతం పన్ను విధించనుంది.

నువామా వెల్త్ చేతికి ఓయో షేర్లు

రూ. 100 కోట్ల పెట్టుబడి



న్యూఢిల్లీ: ట్రావెల్ టెక్ యూనికార్న్ ఒరావెల్ స్టేస్ లిమిటెడ్‌లో నువామా వెల్త్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ రూ. 100 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ఓయో బ్రాండ్ కంపెనీ వాటాను షేరుకి రూ. 53 చొప్పున సొంతం చేసుకున్నట్లు సంబంధిత వర్గాలు తెలియజేశాయి. సెకండరీ మార్కెట్లో లావాదేవీ ద్వారా కంపెనీ తొలి ఇన్వెస్టర్ల నుంచి వీటిని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నాయి. మరోపక్క ఆతిథ్య రంగ కంపెనీలో వాటా కొనుగోలుకి ఇన్‌క్రెడ్ తదితర సంస్థలు సైతం ఆసక్తిగా ఉన్నట్లు వెల్లడించాయి. ఇందుకు షేరుకి రూ. 53-60 మధ్య ధరను చెల్లించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. వెరసి కంపెనీ విలువను 5 బిలియన్ డాలర్లకుపైగా మదింపు చేసినట్లు వివరించాయి. కాగా.. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో టర్న్‌అరౌండ్ ఫలితాలు సాధించినట్లు సంబంధిత వర్గాలు తెలియజేశాయి. వీటి ప్రకారం ఏప్రిల్-జూన్(క్యూ1)లో సుమారు రూ. 132 కోట్ల నికర లాభం ఆర్జించింది. గతేడాది(2023-24) క్యూ1లో రూ. 108 కోట్ల నష్టాలు ప్రకటించింది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

15-12-2024

విశాఖ	620-00
చిత్తూరు	633-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	630-00
విజయవాడ	630-00
రిటైల్ ధర (డజను)	84.00
హైదరాబాద్	620-00
వరంగల్	622-00
రిటైల్ ధర	6.80

కార్ల రేట్లకు రెక్కలు



జనవరి నుంచి పెరగనున్న ధరలు ● మారుతీ సుజుకీ 4 శాతం వరకు, మరికొన్ని 3% దాకా పెంపు ● ముడి వస్తువుల రేట్లు, నిర్వహణ వ్యయాలు పెరగడమే కారణం

న్యూఢిల్లీ: ప్రారంభ స్థాయి కార్ల నుంచి లగ్జరీ వాహనాల వరకు జనవరి నుంచి వివిధ కార్ల రేట్లకు రెక్కలు రానున్నాయి. ముడి వస్తువుల ధరలు, నిర్వహణ వ్యయాలు పెరిగిపోయిన కారణంగా వివిధ మోడల్స్ ధరలను పెంచబోతున్నట్లు పలు కార్ల కంపెనీలు ప్రకటించాయి. మారుతీ సుజుకీ ఇండియా తమ వాహనాల రేట్లను 4 శాతం వరకు పెంచనున్నట్లు తెలిపింది. ఎంట్రీ లెవెల్ ఆల్టో కే10 నుంచి మల్టీ యుటిలిటీ వాహనం ఇన్విక్టో వరకు వివిధ మోడల్స్‌ను మారుతీ విక్రయిస్తోంది. ముడి వస్తువుల ధరలు, నిర్వహణ వ్యయాలను రేట్ల పెంపునకు కారణంగా పేర్కొంది. కస్టమర్లపై భారాన్ని గణనీయంగా తగ్గించేందుకు ప్రయత్నించినప్పటికీ కొంత బదలాయించక తప్పని పరిస్థితి ఉంటోందని వివరించింది. మరోవైపు హ్యుందాయ్ మోటర్ ఇండియా కూడా తమ కార్ల రేట్లను రూ. 25,000 వరకు పెంచడంపై దృష్టి పెట్టింది. మహీంద్రా అండ్ మహీంద్రా ఎస్‌యూవీలు, వాణిజ్య వాహనాలు 3 శాతం వరకు పెరగనున్నాయి. ద్రవ్యోల్బణం, కమోడిటీల ధరల పెరుగుదల ఇందుకు కారణమని కంపెనీ తెలిపింది. అటు, టాటా మోటర్స్ కూడా ఎలక్ట్రిక్ వాహనాలు సహా అన్ని ప్యాసింజర్ వాహనాలపై 3 శాతం మేర, కియా ఇండియా 2 శాతం స్థాయిలో రేట్లను పెంచనున్నట్లు వెల్లడించాయి.

వచ్చే నెల నుంచి తమ మొత్తం వాహనాల శ్రేణి రేట్లను 3 శాతం వరకు పెంచనున్నట్లు జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటర్ ఇండియా వెల్లడించింది. అటు లగ్జరీ కార్ల దిగ్గజం మెర్సిడెస్ బెంజ్ కూడా 3 శాతం పెంచనుంది. కమోడిటీల రేట్లు, లాజిస్టిక్స్ వ్యయాల భారం మొదలైనవి నిర్వహణ వ్యయాలపై ప్రభావం చూపుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. జీఎల్‌సీ మోడల్ ధర రూ. 2 లక్షల వరకు, టాప్ ఎండ్ మెర్సిడెస్-మేబాక్ ఎస్ 680 లగ్జరీ లిమోజిన్ రేటు రూ. 9 లక్షల వరకు పెరగనుంది. ముడి వస్తువులు, రవాణా వ్యయాలు పెరగడంతో ఆడి ఇండియా కూడా తమ వాహనాల శ్రేణి ధరను 3 శాతం వరకు పెంచుతోంది. ఇక బీఎండబ్ల్యూ ఇండియా కూడా 3 శాతం స్థాయిలో పెంచే అవకాశాలను పరిశీలిస్తోంది. హోండా కార్స్ సైతం ఇదే యోచనలో ఉన్నప్పటికీ, పెంపు పరిమాణంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

ఏటా డిసెంబర్‌లో జరిగేదే..

ముడివస్తువుల ధరల ఒత్తిడి మొదలైన అంశాల కారణంగా రేట్లను పెంచుతున్నామని కార్ల కంపెనీలు చెబుతున్నప్పటికీ, ఇది ఏటా డిసెంబర్‌లో జరిగే వ్యవహారమేనని పరిశ్రమ నిపుణులు తెలిపారు. సాధారణంగా కొత్త ఏడాదిలో కొత్త మోడల్‌ను కొనుక్కోవచ్చనే ఉద్దేశంతో డిసెంబర్‌లో కొనుగోలు నిర్ణయాలను వాయిదా వేసుకునే కస్టమర్లను కాస్త తొందరపెట్టేందుకు వాహన కంపెనీలు ఇలాంటి ప్రక్రియ చేపడుతుంటాయని పేర్కొన్నారు. తద్వారా ఏడాది చివర్లో అమ్మకాలను పెంచుకునేందుకు సంస్థలు ప్రయత్నిస్తాయని వివరించారు.

సాధారణంగా క్యాలెండర్ సంవత్సరం, ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఇలా ధరలను పెంచడం కనిపిస్తుంటుందని, కొన్ని కంపెనీలు కొత్త ఉత్పత్తులను ఆవిష్కరించేటప్పుడు కూడా ఇలా చేస్తుంటాయని డెలాయిట్ ఇండియా పార్ట్‌నర్ రజత్ మహాజన్ తెలిపారు. పండుగ సీజన్ సందర్భంగా రేట్లను సవరించలేదు కాబట్టి నాలుగో త్రైమాసికం ప్రారంభంలో పెంచే అవకాశాలు ఉన్నాయని వివరించారు. రెండో త్రైమాసికంలో కొన్ని బడా కంపెనీల లాభదాయకత తగ్గడం కూడా రేట్ల పెంపునకు కారణమని పేర్కొన్నారు. ద్రవ్యోల్బణంపరమైన ఒత్తిళ్ల కారణంగా కంపెనీలు సాధారణంగానే క్యాలెండర్ ఇయర్ ప్రారంభంలో రేట్లను పెంచుతుంటాయని ఇక్రా వైస్ ప్రెసిడెంట్ రోహన్ కన్వర్ గుప్తా తెలిపారు. దానికి అనుగుణంగానే వివిధ కార్ల కంపెనీలు రేట్ల పెంపు నిర్ణయాన్ని ప్రకటించాయని పేర్కొన్నారు.

రైతులకు తనఖా లేకుండా రూ.2 లక్షల రుణం



న్యూఢిల్లీ: రైతులకు తనఖా లేని రుణ పరిమితిని రూ.2 లక్షలకు పెంచుతూ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నిర్ణయం తీసుకుంది. ఇది 2025 జనవరి 1 నుండి అమలులోకి రానుంది. ఈ మేరకు దేశవ్యాప్తంగా ఉన్న బ్యాంకులకు ఆదేశించింది. ఇప్పటి వరకు తనఖా లేని రుణ పరిమితి రూ.1.6 లక్షలు ఉంది. ముడిసరుకు వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో చిన్న, సన్నకారు రైతులను ఆదుకునే లక్ష్యంతో ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయంతో కిసాన్ క్రెడిట్ కార్డ్ (కేసీసీ) రుణాలు సులభంగా రైతులకు చేరేందుకు వీలు కల్పిస్తుందని భావిస్తున్నారు. ఈ చర్య దేశంలోని చిన్న, సన్నకారు భూస్వాములైన 86 శాతం మంది రైతులకు గణనీయంగా ప్రయోజనం చేకూరుస్తుందని వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన తెలిపింది. ఆర్‌బీఐ తాజా మార్గదర్శకాలను వేగంగా అమలు చేయాలని, కొత్త రుణ నిబంధనలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని బ్యాంకులకు ఈ సందర్భంగా సూచించింది. వ్యవసాయ రంగంలో ఆర్థిక సేవలను పెంపొందించడానికి, వ్యవసాయ కార్యకలాపాలలో పెట్టుబడి పెట్టడానికి, వారి జీవనోపాధిని మెరుగుపరచడానికి రైతులకు అవసరమైన ఆర్థిక సౌలభ్యాన్ని అందించడానికి ఈ చొరవ ఒక వ్యూహాత్మక చర్యగా పరిగణిస్తున్నారు. వ్యవసాయ ముడిసరుకు ఖర్చులపై ద్రవ్యోల్బణ ఒత్తిళ్లను పరిష్కరించడం, రుణ లభ్యత పెంచడం, వ్యవసాయ ఆర్థిక వృద్ధికి మద్దతు ఇవ్వడం కోసం ఈ చొరవ కీలక దశగా ఈ రంగ నిపుణులు భావిస్తున్నారు.

అగ్రోకెమికల్స్ ఆదాయంలో వృద్ధి

- 2025-26లో 7-9 శాతం వృద్ధి
- క్రిసిల్ రేటింగ్స్ నివేదిక వెల్లడి



ముంబై: వ్యవసాయ రసాయనాల రంగం ఆదాయం భారత్‌లో 2025-26 ఆర్థిక సంవత్సరంలో 7-9 శాతం వృద్ధి చెందుతుందని రేటింగ్స్ ఏజెన్సీ క్రిసిల్ నివేదిక తెలిపింది. స్థిరంగా దేశీయ డిమాండ్, ఎగుమతుల పరిమాణంలో పునరుద్ధరణ ఇందుకు కారణమని వివరించింది. 'ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పరిశ్రమ స్వల్పంగా 5-6 శాతం వృద్ధిని సాధిస్తుంది. ఆపరేటింగ్ మార్జిన్లు కూడా నెమ్మదిగా కోలుకుంటున్నాయి. ఇవి 100 బేసిస్ పాయింట్లు పెరిగి 12-13 శాతానికి చేరాయి. ఇప్పటికీ కోవిడ్ ముందస్తు స్థాయి 15-16 శాతం కంటే ఇది తక్కువ. ఇది సంస్థలను మూలధన వ్యయం విషయంలో జాగ్రత్తగా ఉంచుతుంది. నగదు ప్రవాహాలు, బ్యాలెన్స్ షీట్లను స్థిరంగా నిర్వహించడానికి వర్కింగ్ క్యాపిటల్ నిర్వహణపై దృష్టి పెట్టేలా చేస్తుంది. ఈ రంగం మొత్తం ఆదాయంలో సగభాగాన్ని కలిగి ఉన్న ఎగుమతుల నుండి వచ్చే ఆదాయంలో మార్పు కనిపిస్తోంది. తక్కువ-ధర కలిగిన చైనా ఉత్పత్తులకు సంబంధించిన అదనపు నిల్వల సమస్యలను గ్లోబల్ సంస్థలు పరిష్కరించాయి. ఇప్పుడు వర్కింగ్ క్యాపిటల్‌ని మెరుగ్గా నిర్వహించడానికి పంటల సీజన్‌కు దగ్గరగా ఆర్డర్ చేస్తున్నాయి' అని నివేదిక వివరించింది.

ధరల ఒత్తిడి ఉన్నా..

'ఈ ఆర్థిక సంవత్సరంలో ఆరోగ్యకరమైన పరిమాణ వృద్ధిని ఆశిస్తున్నప్పటికీ, పోటీ ధర కలిగిన చైనీస్ ఉత్పత్తుల నుండి ధరల ఒత్తిళ్ల మధ్య రాబడి వృద్ధి 3-4 శాతం వద్ద స్వల్పంగా ఉంటుంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఈ ఒత్తిళ్లు తగ్గినందున రాబడి 7 శాతానికి పైగా మెరుగుపడవచ్చు. మంచి రుతుపవనాలు, తగినంత రిజర్వాయర్ల స్థాయిల కారణంగా ఈ ఆర్థిక సంవత్సరంలో దేశీయ ఆదాయం 8-9 శాతం పెరిగింది. తద్వారా వ్యవసాయ ఉత్పత్తిని పెంచుతున్నాయి. చైనాలో అధిక సరఫరా నుండి ధరల ఒత్తిడి ఉన్నా.. గత సంవత్సరం కంటే తీవ్రత తక్కువగా ఉన్నప్పటికీ, ఈ ట్రెండ్ కొనసాగుతుందని అంచనా. ఇన్వెంటరీ రైట్ ఆఫ్‌ల సంఘటనలు తగ్గుతాయి. ఈ రంగం యొక్క ఆపరేటింగ్ మార్జిన్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 12 శాతానికి, వచ్చే ఏడాది 13 శాతానికి కొద్దిగా మెరుగుపడుతుందని ఆశిస్తున్నాం. అధిక విక్రయాల పరిమాణం ఉన్నప్పటికీ కొనసాగుతున్న ధరల ఒత్తిడి ఈ వృద్ధిని పరిమితం చేస్తుంది' అని క్రిసిల్ నివేదిక తెలిపింది.

ఫార్మాలో విదేశీ పెట్టుబడుల వెల్లువ

- ఏప్రిల్-సెప్టెంబర్‌లో 520 మిలియన్ డాలర్లు
- గతేడాదితో పోలిస్తే నాలుగురెట్లకుపైగా వృద్ధి



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: భారత ఫార్మాస్యూటికల్ రంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) వెల్లువెత్తుతున్నాయి. 2024-25 మొదటి అర్ధభాగంలో ఎఫ్‌డీఐలు నాలుగురెట్లకుపైగా దూసుకెళ్లి 520 మిలియన్ డాలర్లు నమోదయ్యాయి. గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-సెప్టెంబర్‌లో ఎఫ్‌డీఐ ఈక్విటీ 117 మిలియన్ డాలర్లు మాత్రమే. 2000 ఏప్రిల్ నుండి 2024 సెప్టెంబర్ వరకు డ్రగ్స్, ఫార్మాస్యూటికల్స్ రంగంలోకి వచ్చిన విదేశీ నిధులు 23.05 బిలియన్ డాలర్లు. ఇది ఈ కాలంలో దేశంలోకి వచ్చిన మొత్తం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో 3.25 శాతానికి సమానం. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 2024 సెప్టెంబరుతో ముగిసిన రెండవ త్రైమాసికంలో విదేశీ నిధులు దాదాపు పది రెట్లు వృద్ధిని నమోదు చేశాయి. 2024 జూలై నుండి సెప్టెంబర్ వరకు 284 మిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు వెల్లువెత్తాయి. 2023 సెప్టెంబర్ త్రైమాసికంలో ఇది కేవలం 27 మిలియన్ డాలర్లు మాత్రమే. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 162 శాతం వృద్ధితో ఎఫ్‌డీఐలు 236 మిలియన్ డాలర్లు నమోదయ్యాయి. గతేడాది ఇదే కాలంలో ఇది 90 మిలియన్ డాలర్లుగా ఉంది.

డీవోపీకి ఆ బాధ్యతలు..

వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారత ఫార్మాస్యూటికల్ రంగంలోకి 1.06 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. ఇది 2022-23 ఆర్థిక సంవత్సరంలో 2.06 బిలియన్ డాలర్లు. 2021-22లో 1.41 బిలియన్ డాలర్లు నమోదైంది. ఫార్మాస్యూటికల్స్ రంగంలో నూతనంగా స్థాపించే ప్రాజెక్టులకు విదేశీ పెట్టుబడులు ఆటోమేటిక్ రూట్‌లో 100 శాతం వరకు అనుమతిస్తారు. ఇప్పటికే ఉన్న ఫార్మాస్యూటికల్ ప్రాజెక్ట్‌లకు 74 శాతం దాటే విదేశీ పెట్టుబడులకు ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. 2017 మే నెలలో ఫారిన్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్‌ను (ఎఫ్ఐపీబీ) రద్దు చేసిన తర్వాత ప్రభుత్వ ఆమోదం మార్గంలో విదేశీ పెట్టుబడుల ప్రతిపాదనలను పరిశీలించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్‌కు (డీవోపీ) ఆ బాధ్యతలను అప్పగించారు. అలాగే వైద్య పరికరాల రంగానికి సంబంధించిన ఎఫ్‌డీఐ ప్రతిపాదనలను సైతం ఈ డిపార్ట్‌మెంట్ పరిశీలిస్తుంది.

ఇంధన పరివర్తనపై జాగ్రత్త అవసరం

సీఈఏ వి. అనంత నాగేశ్వరన్ సూచన



న్యూఢిల్లీ: ఇంధన పరివర్తన విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుందని కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు (సీఈఏ) వి. అనంత నాగేశ్వరన్ వ్యాఖ్యానించారు. వృద్ధి విషయంలో రాజీపడకుండా దీన్ని సాధించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 'ఇంధన పరివర్తన, వాతావరణ పరిరక్షణ లక్ష్యాల సాధన పేరుతో వృద్ధిని పక్కన పడేయకూడదు. వృద్ధి అనేదే లేకపోతే, పర్యావరణ మార్పులను నియంత్రించడం కోసం పెట్టుబడులు పెట్టేందుకు వనరులు కూడా ఉండవు' అని ఆయన చెప్పారు. పరిశ్రమల సమాఖ్య సీఐఐ నిర్వహించిన గ్లోబల్ ఎకనమిక్ పాలసీ ఫోరంలో పాల్గొన్న సందర్భంగా నాగేశ్వరన్ ఈ విషయాలు వివరించారు. పారిశ్రామిక విద్యుత్ ధరలు ఒక్కసారిగా ఎగిసి యూరప్ ఆర్థికంగా సంకట స్థితిలో పడటానికి .. పునరుత్పాదక విద్యుత్, ఇంధన పరివర్తనపైనే పూర్తిగా దృష్టి పెట్టడం కూడా పాక్షికంగా కారణమన్నారు. ఈ అంశం కేవలం రాజకీయంగానే కాకుండా ఆర్థికంగా కూడా పెద్ద సవాలని, భారత్‌తో పాటు ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న దేశాలు, అభివృద్ధికి నోచుకోని దేశాలపైనా ప్రభావం చూపుతోందని నాగేశ్వరన్ చెప్పారు. దేశీయంగా మందగమనం గురించి ఆందోళన చెందనక్కర్లేదని, ఆర్థిక సర్వేలో పేర్కొన్నట్లుగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ 6.5-7 శాతం వృద్ధిని సాధించే దిశగా పురోగమిస్తోందని పేర్కొన్నారు.

రిలయన్స్ హెచ్‌ఆర్ ప్రెసిడెంట్‌గా ఇరా బింద్రా



న్యూఢిల్లీ: రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్ హెచ్‌ఆర్ ప్రెసిడెంట్‌గా ఇరా బింద్రా నియమితులయ్యారు. ఈ విషయాన్ని సంస్థ అధినేత ముఖేష్ అంబానీ స్వయంగా ప్రకటించడం విశేషం. ఇప్పటి వరకు ఆమె యూఎస్‌కు చెందిన మెడ్‌ట్రానిక్ గ్లోబల్ రీజియన్స్ హ్యూమన్ రిసోర్సెస్ హెడ్, వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. 47 ఏళ్ల బింద్రా.. అంబానీ కుటుంబం నుంచి కాకుండా ఎగ్జిక్యూటివ్ కమిటీలో చేరిన మొదటి బయటి మహిళ. అలాగే అతి పిన్న వయస్కురాలు. 'ప్రజలు, సంస్కృతి, నాయకత్వం కోసం మా కంపెనీలో పరివర్తనను తీసుకురావడానికి నాతోపాటు ఇషా, ఆకాష్, అనంత్, ఈసీతో కలిసి ఆమె పని చేస్తారు' అని అంబానీ తెలిపారు.

7 శాతం వరకూ వృద్ధి

- 2024-25పై ఫిక్కీ అంచనా
- ద్రవ్యోల్బణం దిగివస్తుందనీ విశ్లేషణ



న్యూఢిల్లీ: భారత్ ఎకానమీ రెండవ త్రైమాసికంలో 5.4 శాతం స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటును నమోదుచేయడాన్ని ''తాత్కాలిక ధోరణి''గా ఫిక్కీ ప్రెసిడెంట్, ఇమామీ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ హర్ష వర్ధన్ అగర్వాల్ పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారతదేశం 6.5 నుంచి 7 శాతం ఆర్థిక వృద్ధిని సాధిస్తుందని పరిశ్రమ సంఘం అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు పెట్టుబడులూ పుంజుకుంటాయన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఒక ఇంటర్వ్యూలో అగర్వాల్ పేర్కొన్న ముఖ్యాంశాలు...

- రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ద్రవ్యోల్బణం -ఆర్థిక వృద్ధికి మధ్య చక్కటి సమన్వయాన్ని సాధించాల్సి ఉంది. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాల విషయంలో ఆర్‌బీఐ పూర్తి పరిపక్వతతో వ్యవహరిస్తోంది.
- వచ్చే నెలలో అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని పరిపాలన బాధ్యతలు స్వీకరించిన తర్వాత, భారతదేశానికి భారీ సవాళ్లు వస్తాయని నేను భావించడం లేదు.
- భౌగోళికంగా-రాజకీయంగా ఇప్పుడు ప్రతి దేశం వాటి ప్రయోజనాలపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నాయి. అయితే, ట్రంప్ పాలనా కాలంలో భారత్‌కు భారీ సవాళ్లు ఉంటాయని నేను భావించడం లేదు. ముఖ్యంగా మెక్సికో, చైనా తదితర దేశాలకు టారిఫ్‌లు ఎక్కువగా ఉండవచ్చు.
- ట్రంప్ పాలనా కాలంలో కొన్ని సమస్యలను ఎదుర్కోవచ్చు, కానీ స్థూలంగా చూస్తే, భారత్ పరిశ్రమలకు అవకాశాలు లభించే అనేక అంశాలు ఉన్నాయి.
- భారత్ ప్రైవేట్ రంగ మూలధన పెట్టుబడి వ్యయాలు మరింత పెరగాలి. సామర్థ్య వినియోగ స్థాయిలు 75 శాతానికి చేరాలి. ఇది సాధ్యమయ్యే విషయమేనని మేము విశ్వసిస్తున్నాం.
- వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం తన మూలధన వ్యయాలను 15 శాతం పెంచాలని ఛాంబర్ బడ్జెట్ ముందస్తు సిఫార్సు చేసింది.
- టీడీఎస్ (మూలం వద్ద పన్ను మినహాయింపు) సరళీకరణ, పర్యావరణ పరిరక్షణ వ్యవస్థ పురోగతికి బడ్జెటరీ కేటాయింపులు వంటి అంశాలనూ ఫిక్కీ సిఫారసు చేసింది.

మీషో యూజర్లు 17.5 కోట్లు

- ఆర్డర్లలో 35 శాతం వృద్ధి
- బలంగా వినియోగ సెంటిమెంట్
- చిన్న పట్టణాల్లోనూ ఈ కామర్స్‌కు ఆదరణ



న్యూఢిల్లీ: ఈ-కామర్స్ సంస్థ 'మీషో' ఈ ఏడాది ఆర్డర్లలో 35 శాతం వృద్ధిని సాధించినట్లు ప్రకటించింది. తమ ప్లాట్‌ఫామ్‌లపై వినియోగదారులు (యూజర్లు) 25 శాతం పెరిగి 17.5 కోట్లకు చేరినట్లు తెలిపింది. వినియోగం పుంజుకోవడం, టైర్-2 నగరాలు, చిన్న పట్టణాల్లో ఈ-కామర్స్ సేవలను వినియోగించుకునే వారు పెరగడం సౌందర్య, వ్యక్తిగత రక్షణ (బీపీసీ), హోమ్, కిచెన్ విభాగాల్లో వార్షికంగా ఆర్డర్లు 70 శాతం పెరగడం వృద్ధికి సాయపడినట్లు పేర్కొంది. ''మొత్తం ఆర్డర్లు వార్షికంగా 35 శాతం పెరగడం అన్నది బలమైన వినియోగ సెంటిమెంట్‌కు నిదర్శనం. దేశవ్యాప్తంగా ఈ-కామర్స్ వినియోగం శరవేగంగా విస్తరిస్తోంది. పెడుతున్న వ్యయానికి తగిన విలువ కోరుకునే కస్టమర్లతో ఈ వృద్ధి సాధ్యమవుతోంది. ఫ్యాషన్, బ్యూటీ, పర్సనల్ కేర్, గృహోపకరణాల్లో అందుబాటు ధరల్లో ఉత్పత్తులను వారు కోరుకుంటున్నారు''అని మీషో తన ప్రకటనలో వివరించింది. ఎన్నో సవాళ్లతో కూడిన పరిస్థితుల్లోనూ వృద్ధి పథాన్ని కొనసాగించామని, లావాదేవీలు నిర్వహించే యాక్టివ్ యూజర్ల సంఖ్య 17.5 కోట్లకు పెరిగినట్టు వెల్లడించింది. 2023 చివరికి సంస్థ యూజర్లు 14 కోట్లుగా ఉన్నారు. నాయుడుపేట (ఆంధ్రప్రదేశ్), షేర్గటి (బీహార్), హర్పణహళ్లి (కర్ణాటక) తదితర టైర్-4, అంతకంటే చిన్న పట్టణాల నుంచే సగం యూజర్లు ఉన్నట్టు మీషో తెలిపింది. 21 కోట్ల డౌన్‌లోడ్‌లతో వరుసగా నాలుగో ఏడాది ఎక్కువ మంది డౌన్‌లోడ్ చేసుకున్న షాపింగ్ యాప్‌గా తమ స్థానాన్ని కాపాడుకున్నట్టు పేర్కొంది.

ఒక వంతు జెన్ జెడ్ నుంచే..

తమ మొత్తం యూజర్లలో మూడింత ఒక వంతు మంది జెనరేషన్ జెడ్ (1996-2009 మధ్య జన్మించిన వారు) వారేనని మీషో తెలిపింది. కార్యకలాపాల ఆదాయం 33 శాతం వృద్ధితో రూ.7,615 కోట్లకు చేరిందని వెల్లడించింది. ప్రస్తుత యూజర్ల నుంచి ఆర్డర్లకుతోడు, యాక్టివ్ యూజర్ల పెరుగుదల ఇందుకు అనుకూలించినట్టు వివరించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.232 కోట్ల ఆపరేటింగ్ క్యాష్‌ఫ్లో సాధించిన మొదటి ఈ-కామర్స్ సంస్థ మీషో అని తెలిపింది. మీషో మాల్‌పై ప్రముఖ బ్రాండ్లు అయిన లోటస్ ఆరు రెట్లు, జోయ్ 5.5 రెట్లు, రెనీ 3.5 రెట్లు, డాలర్ 1.8 రెట్లు చొప్పున వృద్ధి సాధించినట్టు పేర్కొంది. 2024లో 2.2 కోట్ల మోసపూరిత లావాదేవీలను నివారించినట్టు మీషో తెలిపింది. 77 లక్షల స్కామ్ దాడులను అడ్డుకున్నట్టు వివరించింది. శాంతి భద్రతల ఏజెన్సీల సహకారంతో మోసాలను నివారించడంలో 98 శాతం మేర విజయం సాధించినట్టు తెలిపింది.


చివరి టెస్టు ఆడుతున్న న్యూజిలాండ్ పేసర్ సౌథీకి ఇంగ్లండ్ ఆటగాళ్ల అభినందన

న్యూజిలాండ్ 315/9

ఇంగ్లండ్‌తో మూడో టెస్టు

హామిల్టన్: ఇంగ్లండ్‌తో తొలి రెండు టెస్టుల్లో ఓడి సిరీస్ కోల్పోయిన న్యూజిలాండ్ జట్టు... మూడో టెస్టును మెరుగైన రీతిలో మొదలు పెట్టింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్‌తో శనివారం తొలి రోజు ఆట ముగిసే సమయానికి 82 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 315 పరుగులు చేసింది. కెప్టెన్ టామ్ లాథమ్ (135 బంతుల్లో 63; 9 ఫోర్లు), మిచెల్ సాంట్నర్ (54 బంతుల్లో 50 నాటౌట్; 7 ఫోర్లు, 2 సిక్సలు) అర్ధ శతకాలతో ఆకట్టుకోగా... మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ (44; 9 ఫోర్లు), విల్ యంగ్ (42; 10 ఫోర్లు) రాణించారు. ఒక దశలో 172/2తో పటిష్టంగా కనిపించిన న్యూజిలాండ్... మిడిలార్డర్ వైఫల్యంతో 231/7కు పరిమితమైంది. రచిన్ రవీంద్ర (18), డర్రైన్ మిషెల్ (14), టామ్ బ్లన్‌డెల్ (21), గ్లెన్ ఫిలిప్స్ (5) విఫలమయ్యారు. మరికాసేపట్లో ఇన్నింగ్స్ ముగియడం ఖాయమే అనుకుంటున్న దశలో ఆల్‌రౌండర్ సాంట్నర్ చెలరేగాడు. ఈ మ్యాచ్‌తో టెస్టు ఫార్మాట్‌కు వీడ్కోలు పలుకనున్న టిమ్ సౌతీ (10 బంతుల్లో 23; 1 ఫోర్, 3 సిక్సలు) కూడా దుమ్ము రేపడంతో న్యూజిలాండ్ మూడొందల మార్కు దాటగలిగింది. వీరిద్దరి ధాటికి కివీస్ టి20 తరహాలో చివరి 8 ఓవర్లలో 76 పరుగులు రాబట్టడం విశేషం. ఇంగ్లండ్ బౌలర్లలో మాథ్యూ పాట్స్, అట్కిన్సన్ చెరో 3 వికెట్లు పడగొట్టారు.

గేల్ సరసన సౌథీ

న్యూజిలాండ్ సీనియర్ పేసర్ టిమ్ సౌథీ వెస్టిండీస్ విధ్వంసక వీరుడు క్రిస్ గేల్ సరసన చేరాడు. టెస్టు క్రికెట్‌లో భారీ సిక్సలకు పెట్టింది పేరైన సౌతీ... ఈ మ్యాచ్‌లో మరో మూడు సిక్సలు కొట్టి సుదీర్ఘ ఫార్మాట్‌లో అత్యధిక సిక్సలు కొట్టిన ప్లేయర్ల జాబితాలో... క్రిస్ గేల్ (98 సిక్సలు)తో సమంగా నాలుగో స్థానానికి చేరాడు. న్యూజిలాండ్ తరఫున 107వ టెస్టు మ్యాచ్ ఆడుతున్న సౌథీ... ఇంగ్లండ్‌తో సిరీస్ అనంతరం కెరీర్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. ఈ జాబితాలో ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ (133 సిక్సలు) అగ్ర స్థానంలో ఉండగా... న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ మెక్‌కల్లమ్ (107 సిక్సలు), ఆస్ట్రేలియా మాజీ వికెట్ కీపర్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ (100 సిక్సలు) వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉన్నారు. భారత్ నుంచి వీరేంద్ర సెహ్వాగ్ (91 సిక్సలు), రోహిత్ శర్మ (88 సిక్సలు) ఈ జాబితాలో వరుసగా ఆరో, ఏడో స్థానాల్లో ఉన్నారు.

టైటిల్ వేటలో ముంబై, మధ్యప్రదేశ్

- నేడు సయ్యద్ ముస్తాక్ అలీ టి20 ట్రోఫీ ఫైనల్
- సాయంత్రం గం.4:30 నుంచి జియో సినిమా యాప్‌లో ప్రత్యక్ష ప్రసారం


రజత్ పటిదార్


శ్రేయస్ అయ్యర్

బెంగళూరు: దేశవాళీ టి20 క్రికెట్ టోర్నమెంట్ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఫైనల్లో ముంబై జట్టు ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. ఆదివారం చిన్నస్వామి స్టేడియం వేదికగా జరగనున్న తుది పోరులో మధ్యప్రదేశ్‌తో ముంబై అమీతుమీ తేల్చుకోనుంది. గ్రూప్ దశలో తిరుగులేని ఆధిపత్యం కనబర్చిన ముంబై జట్టు టైటిల్ సాధించాలని పట్టుదలతో ఉంటే... 13 ఏళ్ల తర్వాత తుదిపోరుకు అర్హత సాధించిన మధ్యప్రదేశ్ జట్టు ఇదే జోష్‌లో ట్రోఫీ కైవసం చేసుకోవాలని చూస్తోంది. ముంబై జట్టు స్టార్ ఆటగాళ్లతో కళకళలాడుతుండగా... మధ్యప్రదేశ్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకుంటోంది. శ్రేయస్ అయ్యర్ సారథ్యంలోని ముంబై జట్టులో అజింక్య రహానే, పృథ్వీ షా, సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబే, శార్దుల్ ఠాకూర్ వంటి టీమిండియా ప్లేయర్లు ఉన్నారు. మరోవైపు మధ్యప్రదేశ్ జట్టుకు రజత్ పటిదార్ సారథ్యం వహిస్తుండగా... ఇటీవల ఐపీఎల్ వేలంలో రికార్డు ధర (రూ. 23.75 కోట్లు) దక్కించుకున్న పేస్ ఆల్‌రౌండర్ వెంకటేశ్ అయ్యర్ కీలకం కానున్నాడు. భారత టి20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఈ టోర్నీలో పెద్దగా ఆకట్టుకోలేకపోయినా... సీనియర్ ప్లేయర్ అజింక్య రహానే తన మెరుపులతో అదరగొడుతున్నాడు. సంప్రదాయ ఆటతీరుకు చిరునామా అయిన రహానే... భారీ హిట్టింగ్‌తో విరుచుకుపడుతూ ముంబై జట్టుకు ఒంటి చేత్తో విజయాలు అందించాడు. తాజా టోర్నీలో 8 మ్యాచ్‌లాడిన రహానే 170కి పైగా స్ట్రయిక్‌రేట్‌తో 432 పరుగులు సాధించాడంటే అతడి జోరు ఎలా సాగుతోందో అర్థం చేసుకోవచ్చు. ఇక మూడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగుతున్న శ్రేయస్ అయ్యర్ 189 స్ట్రయిక్ రేట్‌తో 329 పరుగులు సాధించాడు. పృథ్వీ షా అడపాదడపా మెరుగైన ప్రదర్శన చేస్తుండగా... సూర్యకుమార్ రాణించాల్సిన అవసరముంది. మిడిలార్డర్‌లో శివమ్ దూబేతో పాటు స్పిన్ ఆల్‌రౌండర్ సూర్యాన్ష్ షెగ్డే భారీ షాట్లు ఆడగల సమర్థులే. బౌలింగ్‌లో శార్దుల్ ఠాకూర్, మోహిత్ అవస్థి, తనుష్ కోటియాన్, సూర్యాన్ష్, అథర్వ కీలకం కానున్నారు. మరోవైపు సమష్టి ప్రదర్శనతో ఆకట్టుకుంటూ ఫైనల్ చేరిన మధ్యప్రదేశ్ జట్టు... తుది పోరులోనూ అదే కొనసాగించాలని భావిస్తోంది. 'మా జట్టు సామర్థ్యంపై నమ్మకముంది. ఎవరితో తలపడుతున్నామనే విషయాన్ని పెద్దగా ఆలోచించడం లేదు. దీన్ని కూడా మరో మ్యాచ్‌లాగే చూస్తున్నాం. మెరుగైన ప్రదర్శనతో ట్రోఫీ చేజిక్కించుకోవడమే మా లక్ష్యం' అని మధ్యప్రదేశ్ కెప్టెన్ రజత్ పటిదార్ అన్నాడు. ఈ టోర్నీలో పటిదార్ 183 స్ట్రయిక్ రేట్‌తో 347 పరుగులు చేసి మంచి టచ్‌లో ఉన్నాడు. మిడిలార్డర్‌లో వెంకటేశ్ అయ్యర్ హిట్టింగ్ జట్టుకు బలం కానుంది. ఈ టోర్నీలో అతడు 162 స్ట్రయిక్ రేట్‌తో 210 పరుగులు సాధించడంతో పాటు... ఉపయుక్తకరమైన మీడియం పేస్‌తో 6 వికెట్లు పడగొట్టాడు. అవేశ్ ఖాన్, త్రిపురేశ్ సింగ్, కుమార్ కార్తికేయ మధ్యప్రదేశ్ బౌలింగ్ భారం మోయనున్నారు.

నేడు డబ్ల్యూపీఎల్ మినీ వేలం



బెంగళూరు: ఇటీవల ఐపీఎల్ మెగా వేలంలో ప్లేయర్లపై కనకవర్షం కురవగా... ఇప్పుడు మహిళల వంతు వచ్చింది. మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) మినీ వేలానికి రంగం సిద్ధమైంది. ఆదివారం బెంగళూరు వేదికగా డబ్ల్యూపీఎల్ మినీ వేలం జరగనుంది. ఈ మినీ వేలంలో 120 మంది ప్లేయర్లు పాల్గొంటున్నారు. ఐదు ఫ్రాంచైజీలలో కలిపి మొత్తం 19 స్థానాల కోసం భారత్ నుంచి 91 మంది ప్లేయర్లు, విదేశాల నుంచి 29 మంది ప్లేయర్లు బరిలో ఉన్నారు. ఇందులో అసోసియేషన్ దేశాలకు చెందిన ముగ్గురు ప్లేయర్లు ఉన్నారు. గుజరాత్ ఫ్రాంచైజీ వద్ద అత్యధికంగా రూ.4.4 కోట్లు ఉన్నాయి. యూపీ వారియర్స్ జట్టు ముగ్గురు ప్లేయర్లను కొనుగోలు చేసుకోవాల్సి ఉండగా... గుజరాత్ జెయింట్స్, ముంబై ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీలు తలా నలుగురు ప్లేయర్లను కొనుగోలు చేయనున్నాయి. ఇందులో ఢిల్లీ క్యాపిటల్స్ వద్ద అందరికంటే తక్కువగా రూ.2.5 కోట్లు ఉన్నాయి. విదేశీ ప్లేయర్లలో వెస్టిండీస్ ఆల్‌రౌండర్ డాటిన్, ఇంగ్లండ్ కెప్టెన్ హీథర్ నైట్ రూ.50 లక్షల కనీస ధరతో వేలానికి రానున్నారు. భారత ఆటగాళ్లలో ఆల్‌రౌండర్ స్నేహ్ రాణా రూ.30 లక్షల కనీస ధరతో వేలంలో పాల్గొననుంది. ఢిల్లీకి చెందిన లెఫ్టార్మ్ అన్ను నాగర్ 13 ఏళ్ల వయసులోనే వేలం బరిలో నిలిచింది.

దక్షిణాఫ్రికాదే టి20 సిరీస్

- రెండో టి20లో పాక్‌పై 7 వికెట్లతో విజయం
- రీజా హెన్‌డ్రిక్స్ సెంచరీ



రీజా హెన్‌డ్రిక్స్

సెంచూరియన్: ఓపెనర్ రీజా హెన్‌డ్రిక్స్ (63 బంతుల్లో 117; 7 ఫోర్లు, 10 సిక్సలు) సెంచరీతో చెలరేగడంతో పాకిస్తాన్‌తో జరిగిన రెండో టి20లో దక్షిణాఫ్రికా ఘన విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జరిగిన ఈ పోరులో టి20 వరల్డ్ కప్ రన్నరప్ దక్షిణాఫ్రికా 7 వికెట్ల తేడాతో పాక్‌ను చిత్తుచేసి 2–0తో సిరీస్ కైవసం చేసుకుంది. 2022 ఆగస్టు తర్వాత దక్షిణాఫ్రికా జట్టుకు ఇదే తొలి ద్వైపాక్షిక సిరీస్ విజయం కావడం గమనార్హం. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 206 పరుగులు చేసింది. సయీమ్ అయూబ్ (57 బంతుల్లో 98 నాటౌట్; 11 ఫోర్లు, 5 సిక్స్) మెరుపులు మెరిపించగా... ఇర్ఫాన్ ఖాన్ (16 బంతుల్లో 30; 3 ఫోర్లు, 2 సిక్సలు), బాబర్ ఆజమ్ (20 బంతుల్లో 31; 3 ఫోర్లు, 1 సిక్స్) ధాటిగా ఆడారు. ఓపెనర్‌గా బరిలోకి దిగిన అయూబ్ చివరి వరకు అజేయంగా నిలిచి జట్టుకు మంచి స్కోరు అందించాడు. అయూబ్ సెంచరీకి చేరువైనా... ఇన్నింగ్స్ చివరి తొమ్మిది బంతుల్లో అతడికి బ్యాటింగ్ చేసే అవకాశం రాకపోవడంతో మూడంకెల స్కోరుకు రెండు పరుగుల దూరంలో నిలిచిపోయాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో డయాన్ గలైమ్, బార్ట్‌మన్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్యఛేదనలో దక్షిణాఫ్రికా 19.3 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 210 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' హెన్‌డ్రిక్స్ ఈ ఫార్మాట్‌లో తొలి శతకంతో చెలరేగగా...రాసీ వాన్ డర్ డసెన్ (38 బంతుల్లో 66 నాటౌట్; 3 ఫోర్లు, 5 సిక్సలు) మెరుపులు మెరిపించాడు. పాక్ బౌలర్లలో జహాన్‌దాద్ ఖాన్ 2 వికెట్లు పడగొట్టాడు.

అఫ్గాన్ అదరహో...




జింబాబ్వేపై టి20 సిరీస్ కైవసం

హరారే: ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన అఫ్గానిస్తాన్ జట్టు... జింబాబ్వేపై టి20 సిరీస్ కైవసం చేసుకుంది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా శనివారం జరిగిన ఆఖరి టి20లో అఫ్గాన్ 3 వికెట్ల తేడాతో జింబాబ్వేపై విజయం సాధించింది. తద్వారా 2–1తో సిరీస్ కైవసం చేసుకుంది. జింబాబ్వేపై అఫ్గాన్ జట్టుకు ఇది వరుసగా ఆరో టి20 సిరీస్ విజయం కావడం విశేషం. ఈ ఫార్మాట్‌లో జింబాబ్వే జట్టు ఒక్కసారి కూడా అఫ్గాన్‌పై సిరీస్ గెలవలేదు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే 19.5 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌటైంది. బ్రియాన్ బెనెట్ (24 బంతుల్లో 31; 4 ఫోర్లు) టాప్ స్కోరర్ కాగా... కెప్టెన్ సికందర్ రజా (6) సహా మిగిలినవాళ్లు విఫలమయ్యారు. అఫ్గాన్ బౌలర్లలో కెప్టెన్ రషీద్ ఖాన్ 4 వికెట్లు పడగొట్టగా... అజ్మతుల్లా, ముజీబ్, నవీన్ ఉల్ హక్ తలా రెండు వికెట్లు తీశారు. అనంతరం లక్ష్యఛేదనలో అఫ్గాన్ 19.3 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 128 పరుగులు చేసింది. అజ్మతుల్లా (34; 3 ఫోర్లు), గుల్బదీన్ నైబ్ (22), మొహమ్మద్ నబీ (24 నాటౌట్; 3 ఫోర్లు) తలా కొన్ని పరుగులు చేశారు. చక్కటి బౌలింగ్‌తో అఫ్గాన్‌ను కట్టడి చేసినట్లే కనిపించిన జింబాబ్వే... ఎక్స్‌ట్రాల రూపంలో 17 పరుగులు సమర్పించుకొని మూల్యం చెల్లించుకుంది. జింబాబ్వే బౌలర్లలో సికందర్ రజా, ట్రెవర్, ముజరబాని తలా రెండు వికెట్లు పడగొట్టారు. అజ్మతుల్లాకు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్', నవీన్ ఉల్ హక్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డులు దక్కాయి. ఇరు జట్ల మధ్య మంగళవారం తొలి వన్డే జరగనుంది.

ఫైనల్లో రష్మిక



షోలాపూర్ (మహారాష్ట్ర): అంతర్జాతీయ టెన్నిస్ సమాఖ్య (ఐటీఎఫ్) డబ్ల్యూ35 టోర్నమెంట్‌లో తెలంగాణ క్రీడాకారిణి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక ఫైనల్‌కు దూసుకెళ్లింది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీఫైనల్లో ఐదో సీడ్ రష్మిక 6–3, 6–1తో తెలంగాణకే చెందిన రెండో సీడ్ సహజ యామలపల్లిపై విజయం సాధించింది. మ్యాచ్ ఆరంభం నుంచే సంపూర్ణ ఆధిక్యం కనబర్చిన రష్మిక నాలుగు ఏస్‌లు సంధించి, 3 డబుల్ ఫాల్ట్‌లు చేసింది. ఈ టోర్నీలో మెరుగైన ప్రదర్శనతో ఆకట్టుకున్న సహజ... రష్మికను నిలువరించడంలో విఫలమైంది. ఆదివారం జరగనున్న తుదిపోరులో బునయావి థమ్‌చైవాట్ (థాయ్‌లాండ్)తో రష్మిక తలపడనుంది. మహిళల డబుల్స్ సెమీఫైనల్లో సహజ యామలపల్లి–వైష్ణవి (భారత్) ద్వయం 5–7, 4–6తో థసాపోర్ నాక్‌లో–బునయావి థమ్‌చైవాట్ (థాయ్‌లాండ్) జంట చేతిలో ఓటమి పాలైంది.



మోహన్ బగాన్ 'టాప్' షో

కేరళ బ్లాస్టర్స్‌పై ఘనవిజయం

ఇండియన్ సూపర్ లీగ్

బెంగళూరు: ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్ఎల్)లో మోహన్ బగాన్ ఫుట్‌బాల్ క్లబ్ జోరు కొనసాగుతోంది. లీగ్‌లో భాగంగా శనివారం జరిగిన మ్యాచ్‌లో మోహన్ బగాన్ జట్టు 3–2 గోల్స్ తేడాతో కేరళ బ్లాస్టర్స్‌పై విజయం సాధించింది. మొహన్ బగాన్ తరఫున జేమీ మెక్‌లారెన్ (33వ నిమిషంలో), జాసన్ కమింగ్స్ (86వ ని.లో), ఆల్బెర్టో రోడ్రిగ్వేజ్ (90+5వ ని.లో) తలా ఒక గోల్ సాధించారు. కేరళ బ్లాస్టర్స్ తరఫున జెసెస్ జిమెనెజ్ (51వ ని.లో), మిలోస్ డ్రింకిక్ (77వ ని.లో) ఒక్కో గోల్ చేశారు. తాజా సీజన్‌లో 11 మ్యాచ్‌లాడిన మోహన్ బగాన్ జట్టు 8 విజయాలు, ఒక పరాజయం, 2 'డ్రా'లతో 26 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో అగ్ర స్థానంలో కొనసాగుతోంది. కేరళ బ్లాస్టర్స్ 11 మ్యాచ్‌ల్లో 3 విజయాలు, 7 పరాజయాల, 2 'డ్రా'లతో 11 పాయింట్లు సాధించి పట్టిక పదో స్థానంలో కొనసాగుతోంది. బెంగళూరు ఫుట్‌బాల్ క్లబ్, గోవా ఫుట్‌బాల్ క్లబ్ మధ్య శనివారమే జరిగిన మరో మ్యాచ్ 2–2 గోల్స్‌తో 'డ్రా'గా ముగిసింది. బెంగళూరు తరఫున ర్యాన్ విలియమ్స్ (71వ నిమిషంలో), జార్జ్ డియాజ్ (83వ ని.లో) చెరో గోల్ చేయగా... గోవా తరఫున సందేశ్ జింగాన్ (7వ ని.లో), సాహిల్ తవోరా (66వ ని.లో) ఒక్కో గోల్ చేశారు. తొలి సగంలో ప్రత్యర్థికి ఆధిక్యం సమర్పించుకున్న బెంగళూరు జట్టు... ద్వితీయార్ధంలో సత్తా చాటి స్కోరు సమం చేసింది. తాజా సీజన్‌లో 12 మ్యాచ్‌లాడిన బెంగళూరు 7 విజయాలు, 2 పరాజయాలు, 3 'డ్రా'లతో 24 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో రెండో స్థానంలో ఉండగా... గోవా (19 పాయింట్లు) నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

వరల్డ్ అథ్లెటిక్స్ కలెక్షన్స్‌లో నీరజ్ చోప్రా టీషర్ట్



మొనాకో: భారత స్టార్ జావెలియన్ త్రోయర్ నీరజ్ చోప్రాకు అరుదైన గౌరవం దక్కింది. వరల్డ్ అథ్లెటిక్స్ (డబ్ల్యూఏ) హెరిటేజ్ కలెక్షన్స్‌లో అతని టీ షర్ట్ కొలువు తీరనుంది. వరుస ఒలింపిక్స్ (టోక్యో–స్వర్ణం; పారిస్–రజతం)లలో పతకాలు గెలిచిన ఏకైక భారత ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెట్‌గా ఘనత వహించిన చోప్రా టీషర్ట్ ఇప్పుడు మ్యూజియం ఆఫ్ వరల్డ్ అథ్లెటిక్స్ (ఎమ్ఓడబ్ల్యూఏ)లో 'షో పీస్' కానుంది. పారిస్ మెగా ఈవెంట్‌లో రజత ప్రదర్శన సమయంలో వేసుకున్న టీషర్ట్‌ను డబ్ల్యూఏ మ్యూజియంకు విరాళంగా ఇచ్చాడు. ఉక్రెయిన్‌కు చెందిన మహిళా అథ్లెట్లు యరోస్లావా మహుచిక్, థియా లాఫోడ్‌ల టీపిగుర్తులు కూడా ఆ హెరిటేజ్ కలెక్షన్‌లో ప్రముఖంగా కనిపించనున్నాయి. పారిస్‌లో అతను ఈటను 89.45 మీటర్ల దూరం విసిరి రెండో స్థానంతో రజతం గెలుపొందాడు. అర్షద్ నదీమ్ (పాక్; 92.97 మీ.) చాంపియన్‌గా నిలిచాడు. కొన్నేళ్ల పాటు ఈ విజేతల అపురూపాలను ప్రదర్శించాక క్రీడాభిమానులు, ఔత్సాహికులు కోసం సందర్భాన్ని బట్టి వేలం వేస్తారు. ఆ వేలంలో వచ్చిన మొత్తాన్ని సామాజిక సేవల కొరకు వెచ్చించడం తరచూ జరిగేదే!



తెలుగు టైటాన్స్ గెలుపు

- హరియాణా జోరుకు ఢిల్లీ చెక్
- ప్రొ కబడ్డీ లీగ్

పుణే: రెండు వరుస పరాజయాల తర్వాత తెలుగు టైటాన్స్ గెలుపుబాట పట్టింది. ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్–11)లో శనివారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో టైటాన్స్ 36–32తో గుజరాత్ జెయంట్స్‌పై విజయం సాధించింది. స్టార్ రెయిడర్, కెప్టెన్ పవన్ సెహ్రావత్ (12 పాయింట్లు) కూతకెళ్లిన ప్రతీ సారి ప్రత్యర్థుల్ని హడలెత్తించాడు. 18 సార్లు రెయిడింగ్‌కు వెళ్లి 12 పాయింట్లు తెచ్చిపెట్టాడు. సహచర రెయిడర్ ఆశిష్ నర్వాల్ (6) కూడా రాణించాడు. ఆల్‌రౌండర్ విజయ్ మాలిక్ (18) అదరగొట్టాడు. ప్రథమార్ధం ముగిసే ఆఖరి నిమిషంలో గుజరాత్ ఒకసారి తెలుగు టైటాన్స్‌ను ఆలౌట్ చేస్తే... ద్వితీయార్ధంలో పవన్, ఆశిష్, విజయ్‌లు చెలరేగడంతో ప్రత్యర్థి జట్టును స్వల్ప వ్యవధిలో రెండు సార్లు ఆలౌట్ చేసి మ్యాచ్ గెలిచింది. గుజరాత్ జట్టులో కెప్టెన్ గుమన్ సింగ్ (9), రాకేశ్ (10) రెయిడింగ్‌లో ఆకట్టుకున్నారు. అనంతరం జరిగిన మ్యాచ్‌లో హ్యాట్రిక్ విజయాలతో ఇప్పటికే ప్లే ఆఫ్స్‌కు అర్హత సంపాదించిన హరియాణ స్టీలర్స్‌కు దబంగ్ ఢిల్లీ షాకిచ్చింది. ఢిల్లీ జట్టు 44–37తో స్టీలర్స్‌పై గెలుపొందింది. రెయిడర్, ఢిల్లీ కెప్టెన్ అషు మాలిక్ (15) అద్భుతంగా రాణించాడు. అదేపనిగా పాయింట్లు తెచ్చిపెట్టాడు. సహచరుల్లో రెయిడర్ నవీన్ (7), డిఫెండర్లు యోగేశ్ (4), ఆశిష్ (5) రాణించారు. హరియాణా జట్టులో ఆల్‌రౌండర్ మొహమ్మద్ రెజా (9), రెయిడర్ శివమ్ పతారే (6) ఆదుకున్నారు. సంజయ్, నవీన్, వినయ్ తలా 3 పాయింట్లు చేశారు. జైదీప్, రాహుల్ చెరో 2 పాయింట్లు చేశారు. నేడు (ఆదివారం) జరిగే పోటీల్లో తమిళ్ తలైవాస్‌తో జైపూర్ పింక్‌పాంథర్స్... యు ముంబాతో యూపీ యోధాస్ తలపడుతుంది.

సాక్షి ప్లస్
ఆదివారం: 15-12-2024

చెట్టు తొర్రలో ఇరుక్కున్న ఉడత



ఈ ఏడాది నికాన్ కామెడీ వైల్డ్‌లైఫ్ ఫొటోగ్రఫీ అవార్డుల్లో ఈ ఫొటో ఏకంగా 9,000కు పైగా ఎంట్రీలను తోసిరాజని మరీ ఓవరాల్ విన్నర్‌గా నిలిచింది.

నాసాలో క్రిస్మస్ సంబరాలు



నాసా కెనెడీ స్పేస్ సెంటర్‌లో ముందస్తుగా క్రిస్మస్ సంబరాలు జోరందుకున్నాయి. ఈ సందర్భంగా విజిటర్ కాంప్లెక్స్‌లో రాకెట్ల పక్కనే క్రిస్మస్ ట్రీ ఇలా వెలిగిపోతూ కనువిందు చేస్తోంది.

5 కేజీల పుట్టగొడుగు



ఇంగ్లండ్‌లోని బకింగ్‌హాంషైర్ సమీపంలో వాకింగ్‌కు వెళ్లిన మహిళకు ఈ భారీ పుట్టగొడుగు దొరికింది. వారం పాటు ఇంటిల్లిపాదికీ వెరైటీలు వండి పెడతానంటూ మురిసిపోతోందామె.

నదులు ఎండిపోతున్నాయ్!

ఏడాదికి 10% దాకా తగ్గుతున్న ప్రవాహాలు

- మార్పులకు లోనవుతున్న పెద్దా, చిన్న నదులు
- ప్రపంచవ్యాప్తంగా 30 లక్షల నదులకు ముప్పు

నదులు మానవాళి పాలిట జీవనాడులు. నది లేకపోతే జీవమే లేదు. అలాంటి నదులు ప్రస్తుతం తీవ్ర ముప్పును ఎదుర్కొంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 30 లక్షల నదులు విపరీతమైన మార్పులకు లోనవుతున్నాయని తాజా అధ్యయనం వెల్లడించింది. ఈ మార్పులు ఇలాగే కొనసాగితే తాగడానికి నీరు దొరకదని, మరోవైపు విపరీతమైన వరదలను ఎదుర్కోవాల్సి వస్తుందని అధ్యయనకారులు హెచ్చరిస్తున్నారు.

- సాక్షి, నేషనల్ డెస్క్



ఇది చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో ఉన్న యాంగ్ట్జే నది. ఇందులో నీటి ప్రవాహానికి గత 35 ఏళ్ల కాలంలో ఏకంగా 19 శాతం మేరకు గండిపడింది!

ఇవీ ప్రమాదాలు...

మరికొద్ది కాలంలో ప్రపంచంలోని అనేక నదుల్లో అతి స్వల్ప పరిమాణంలో నీరు అందుబాటులో ఉందని నివేదిక పేర్కొంది.

- అవి నెమ్మదిగా దుమ్ము, చిన్న రాళ్ళతో కూడిన అవక్షేపంగా మారిపోతాయని హెచ్చరించింది.
- ఫలితంగా దీంతో తాగడానికి, పంటలకు, పశువులను పోషించడానికి మంచి నీటి కొరత ఏర్పడుతుందని అధ్యయన సారథి, హైడ్రాలజీ ప్రొఫెసర్ డోంగ్మే ఫెంగ్ తెలిపారు.
- నదులు భూమికి రక్తనాళాల వంటివని, అవి ప్రవహించే తీరులో మార్పులు మనపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఫెంగ్ హెచ్చరించారు.

క్షీణిస్తున్న నదులు

భూమిపై నదులు లోనవుతున్న మార్పులపై సిన్సినాటీ విశ్వవిద్యాలయం అధ్యయనం చేసింది. శాటిలైట్ డేటా, కంప్యూటర్ మోడలింగ్ పరిజ్ఞానంతో పలువురు శాస్త్రవేత్తలు 35 ఏళ్లుగా భూమిపై ప్రతి రోజూ ప్రతి నది నీటి ప్రవాహాన్ని మ్యాపింగ్ చేశారు. ఇందులో వెల్లడైన విషయాలు వారిని దిగ్భ్రాంతికి గురి చేశాయి. ప్రపంచంలోని అతి పెద్ద నదుల్లోని సగం నదుల్లో నీటి ప్రవాహం అతి వేగంగా తగ్గుముఖం పడుతోంది! ఈ తగ్గుదల వేగం కొన్నింట్లో ఏటా 5 శాతముంటే మరికొన్నింట్లో ఏకంగా 10 శాతం దాకా ఉన్నట్టు అధ్యయనం తేలి్చంది. ఇది చాలా వేగవంతమైన మార్పని హెచ్చరించింది. ఆఫ్రికాలోని రెండో అతి పెద్ద నది కాంగో, చైనాలో ప్రముఖ నది యాంగ్జీ, దక్షిణ అమెరికాలోని ప్లాటా వంటి నదులైతే ఇప్పటికే గణనీయంగా క్షీణించిపోయాయి.

ముంచుకొస్తున్న వరద ముప్పు

ఇక పర్వత ప్రాంతాల్లోని పలు చిన్న నదుల పరిస్థితి భిన్నంగా ఉంది. వాటిలో ప్రవాహం 17 శాతం పెరిగింది. హిమాలయాల వంటి ప్రాంతాల్లో జలవిద్యుత్ ప్రణాళికలు ఊహించని ప్రమాదాలు తెచ్చి పెడుతున్నాయి. అవక్షేపం దిగువకు రవాణా అవుతోంది. ఇది వరదలను తీవ్రతరం చేస్తోంది. గత 35 ఏళ్ల కాలంలో ఎగువ ప్రాంతాల్లోని ఇలాంటి చిన్నాచితకా నదుల వల్ల భారీ వరదలు ఏకంగా 42 శాతం పెరిగాయని అధ్యయనంలో తేలింది. వాతావరణంలో అధిక మార్పులు, నదీ ప్రవాహాలకు మానవులు అంతరాయం కలిగించడం వంటివే ఇందుకు కారణమని సివిల్ అండ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ కొలిన్ గ్లీసన్ చెప్పారు. ''ఈ వాతావరణ మార్పులు ప్రధానంగా మానవ కార్యకలాపాలు, శిలాజ ఇంధనాల వల్ల ఏర్పడ్డ వాతావరణ సంక్షోభమే. వాటివల్ల వర్షపాత పరిస్థితులు మారుతున్నాయి. మంచు కరిగి రేటు వేగవంతం అవుతోంది. స్తోందని, ఫలితంగా వరదలు ముంచెత్తుతున్నాయి'' అని ఆయన వివరించారు. ''పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రపంచవ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో దుర్భర కరువు, మరికొన్ని ప్రాంతాల్లో కనీవినీ ఎరగని వరదలు పరిపాటిగా మారే రోజు దూరంలో లేదు'' అన్నారు.

ప్రియాంక ప్రసంగంలో పసలేదు: కంగన



న్యూఢిల్లీ: రాజ్యాంగంపై చర్చ సందర్భంగా శుక్రవారం ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా చేసిన ప్రసంగంపై బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ పెదవి విరిచారు. అందులో అస్సలు పస లేదని, ఆమె చేసినవన్నీ నిరాధార ఆరోపణలేనని విమర్శించారు. ఇలాంటి ఆరోపణలు ఎవరైనా చేయగలరన్నారు. ప్రియాంక రాజ్యాంగం గురించి మాట్లాడటం మానేసి కథలల్లుతూ పోయారని ఆరోపించారు. ప్రియాంక మొట్టమొదటి ప్రసంగంపై ఆమె సోదరుడు, ఎంపీ రాహుల్ గాంధీ ప్రశంసలు కురిపించడాన్ని కంగన ప్రస్తావిస్తూ 'వారిద్దరి స్థాయీ ఒక్కటే. అంతకుముందు, వారి తల్లి సోనియాది కూడా ఈ స్థాయే. హిందీలో ఒక్క వాక్యం కూడా సొంతంగా మాట్లాడలేని రాహుల్, ప్రియాంక ఇప్పుడు తమ తల్లి కంటే మెరుగ్గా మాట్లాడినట్లు భావిస్తున్నట్లుంది' అంటూ ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ తనను తాను నిరూపించుకోవాలి: ఒమర్



న్యూఢిల్లీ: ప్రతిపక్ష పార్టీలతో కూడిన ఇండియా కూటమి సారథ్యంపై జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ''కూటమి సారథ్య బాధ్యతలను కాంగ్రెస్ తన హక్కుగా భావించొద్దు. ఆ సామర్థ్యం తనకుందని నిరూపించుకోవాలి'' అని సూచించారు. పార్లమెంట్‌లో అతిపెద్ద పార్టీగా,దేశవ్యాప్తంగా గణనీయ స్థాయిలో ప్రభావం చూపగల శక్తి ఉందంటూనే ఒమర్ ఇలా వ్యాఖ్యానించడం గమనార్హం. కాంగ్రెస్ తనకు నాయకత్వ సత్తా ఉందని నిరూపించుకునే ప్రయత్నం చేయడం లేదనే అసంతృప్తి కూటమి నేతల్లో ఉందన్నారు.

జార్జియా అధ్యక్షుడిగా కవెలష్విలి




తిబిలిసి: జార్జియా అధ్యక్షుడిగా మాజీ ఫుట్‌బాల్ ఆటగాడు మిఖాయిల్ కవెలష్విలి(53) బాధ్యతలు చేపట్టారు. రష్యా అనుకూల, యూరోపియన్ యూనియన్ వ్యతిరేక విధానాలను ప్రకటించిన జార్జియన్ డ్రీమ్ పార్టీ అక్టోబర్‌లో జరిగిన ఎన్నికల్లో పార్లమెంట్‌లో మెజారిటీ సీట్లను కైవసం చేసుకుంది. మాంచెస్టర్ సిటీ తరఫున ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లలో, స్విస్‌సూపర్‌లీగ్‌లో పలు క్లబ్‌లకు స్ట్రైకర్‌గా ఉండే కవెలష్విలి 2016లో మొదటిసారిగా పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు.

ఢిల్లీని నేర రాజధానిగా చేశారు: కేజ్రీవాల్

న్యూఢిల్లీ: దేశ రాజధానిలో శాంతి భద్రతలు క్షీణిస్తుండటంపై శనివారం ఆప్ చీఫ్, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ కేంద్ర హోంమంత్రికి లేఖ రాశారు. ఈ విషయమై కలిసి చర్చిద్దామంటూ అందులో కోరారు. పలు స్కూళ్లతోపాటు విమానాశ్రయం సమీపంలో చోటుచేసుకున్న బాంబు పేలుళ్లను ప్రస్తావిస్తూ ఆయన ఢిల్లీ దేశ నేర రాజధానిగా మారిందంటూ వ్యాఖ్యానించారు. 'శాంతిభద్రతలు కాపాడటంలో విఫలమైనందున మన రాజధాని మీ హయాంలో రేప్ క్యాపిటల్, గ్యాంగ్‌స్టర్ క్యాపిటల్, డ్రగ్ క్యాపిటల్‌గా పేరురావడం సిగ్గుచేటు'అని పేర్కొన్నారు. 'నగర వ్యాప్తంగా మహిళలపై నేరాలు పెరుగుతున్నాయి. బలవంతపు వసూళ్ల గ్యాంగులు రాజ్యమేలుతున్నాయి. డ్రగ్ మాఫియా ప్రతిచోటా ఉంది. చైన్‌స్నాచింగ్, మొబైల్ ఫోన్ల దొంగలతో జనం భీతిల్లుతున్నారు. ఆరు నెలల్లో 600కు పైగా స్కూళ్లు, 100కు పైగా ఆస్పత్రులు, మాల్స్‌లు, ఎయిర్‌పోర్టులకు బాంబు బెదిరింపులొచ్చాయి. ఇందుకు బాధ్యులైన వారిని ఎందుకు అరెస్ట్ చేయలేదు?'అని అందులో ప్రశ్నించారు.

సరదా డీఎన్ఏ పరీక్ష... మర్డర్ మిస్టరీని ఛేదించింది!



జెన్నా

అది 1997. అమెరికాలో మిషిగన్ రాష్ట్రంలో మాకినాక్ కౌంటీ. ఓ డ్రైనేజ్ కాలువలో నవజాత శిశువు మృతదేహం దొరికింది. పోలీసులు ఎంత విచారించినా ఆ చిన్నారిని ఎవరు పొట్టన పెట్టుకున్నారో కనిపెట్టలేకపోయారు. తనకు 'బేబీ గార్నెట్'గా నామకరణం చేసి స్థానిక శ్మశానవాటికలో ఖననం చేశారు. ఫోరెన్సిక్ సైన్స్ పుణ్యమా అని ఏకంగా పాతికేళ్ల తర్వాత ఆ మిస్టరీ వీడింది. ఓ యువతి సరదాగా చేసుకున్న డీఎన్ఏ టెస్ట్ ఈ కేసులో ఆమె అమ్మమ్మను జైలుపాలు చేసింది.

క్రిస్మస్ సందర్భంగా డీఎన్ఏ కిట్లు కానుకగా ఇవ్వడం అమెరికాలో ఆనవాయితీ. అలా మిషిగాన్‌లోని న్యూబెర్రీలో పూల దుకాణంలో పనిచేసే జెన్నా గెర్వాటోవ్‌స్కీకి డీఎన్ఏ కిట్ అందింది. ఆమె సరదాకు టెస్ట్ చేసుకుని అక్కడితో మరిచిపోయింది. అయితే, 'బేబీ గార్నెట్' కేసు గురించి విన్నారా?' అంటూ 2022లో పోలీసుల నుంచి ఆమెకు కాల్ వచ్చింది. అవునని చెప్పింది జెన్నా. తన డీఎన్ఏ బేబీ గార్నెట్ డీఎన్ఏతో సరిపోయిందని వారు చెప్పడంతో ఆశ్చర్యపోయింది. 1997లో చనిపోయిన శిశువుకు, తనకు సంబంధమేమిటో అర్థం కాలేదు. ఇంటికి వెళ్లాక తల్లి కారాకు చెబితే స్పామ్ కాల్ అయి ఉంటుందని కొట్టిపారేసింది. కానీ వారం తరువాత షాప్‌లో ఉండగా అర్జెంటుగా ఇంటికి రమ్మంటూ తల్లి ఫోన్ చేసింది. వెళ్లి చూస్తే ఇంట్లో పోలీసులున్నారు. బేబీ గార్నెట్ తనకు పిన్ని అవుతుందని వారు చెప్పడంతో జెన్నా ఆశ్చర్యపోయింది. పోలీసులు తల్లితో మాట్లాడి ఆమెనూ డీఎన్ఏనూ పరీక్షలకు ఒప్పించారు. కారాకు బేబీ గార్నెట్ స్వయానా సోదరి అని తేలింది. కారాను లోతుగా ప్రశ్నించగా తన తర్వాత తల్లి నాన్సీకి ఓ పాప పుట్టిందని, ఊపిరాడక మరణించిందని చెప్పింది. కానీ ఆ పాపను పుట్టగానే సంచిలో పెట్టి పడేశారన్నది పోలీసుల వాదన. నాన్సీపై నవజాత శిశువు హత్యాభియోగం మోపారు. రుజువైతే ఆమెకు జీవిత ఖైదు పడవచ్చు. **- సాక్షి, నేషనల్ డెస్క్**

కంప్యూటర్‌తో గడపటంపై ఆంక్షలా...
మీ అమ్మానాన్నల్ని చంపెయ్!



- 17 ఏళ్ల కుర్రాడికి చాట్‌బాట్ సలహా
- టెక్సాస్ కోర్టులో తల్లిదండ్రుల దావా

వాషింగ్టన్: కంప్యూటర్‌తో ఎక్కువ సేపు గడపొద్దంటూ ఆంక్షలు పెడుతున్నందుకు తల్లిదండ్రులను చంపేయాలంటూ ఏఐ చాట్‌బాట్ ఓ 17 కుర్రాడికి సలహా ఇచ్చింది! ఇదేం వైపరీత్యమంటూ బాలుడి తల్లిదండ్రులు వాపోయారు. దీనిపై టెక్సాస్ కోర్టులో కేసు వేశారు! క్యారెక్టర్.ఏఐ అనే ఆ చాట్‌బాట్ హింసను ప్రేరేపిస్తూ తమ పిల్లల భవిష్యత్తుకు ప్రమాదకారిగా మారిందని ఆరోపించారు. చాట్‌బాట్ అభివృద్ధిలో కీలకంగా ఉన్న గూగుల్‌ను ప్రతివాదిగా పేర్కొన్నారు. చాట్‌బాట్‌తో కలిగే ప్రమాదకర పరిణామాలకు పరిష్కారం చూపేదాకా దాని వాడకం ఆపేలా ఆదేశాలివ్వాలని కోరారు. బాలునికి, చాట్‌బాట్ మధ్య జరిగిన సంభాషణ స్క్రీన్ షాట్‌ను పిటిషన్‌కు జత చేశారు. కంప్యూటర్‌తో ఎక్కువ సేపు గడిపేందుకు తల్లిదండ్రులు ఒప్పుకోవడం లేదని బాలుడు చెప్పాడు. దానికి చాట్‌బాట్ బదులిస్తూ, 'ఓ బాలుడు తనను దశాబ్ద కాలంగా వేధింపులకు గురి చేస్తున్న తల్లిదండ్రులను చంపేయడం వంటి ఘటనలను చూస్తే నాకేమీ ఆశ్చర్యం కలగడం లేదు. ఇలాంటివి మళ్లీ ఎందుకు జరగవనిపిస్తోంది' అంటూ బదులిచ్చింది. క్యారెక్టర్.ఏఐలో యూజర్లు ఇష్టమొచ్చిన డిజిటల్ వ్యక్తులను సృష్టించుకుని సంభాషణ జరపవచ్చు. చాట్‌బాట్ తన కుమారుని మరణానికి కారణమైందంటూ ఫ్లోరిడా కోర్టులో ఇప్పటికే ఓ మహిళ కేసు వేసింది.

అసద్ టైగర్ ఫోర్స్ అధికారికి బహిరంగ ఉరి

డమాస్కస్: సిరియా పదవీచ్యుత పాలకుడు బషర్ అల్ అసద్ హయాంలో 'టైగర్ ఫోర్స్'కు చెందిన కీలక అధికారిని తిరుగుబాటుదార్లు చంపినట్లు తెలుస్తోంది. పశ్చిమ ప్రాంత హమా నగరంలో టైగర్ ఫోర్స్ సభ్యుడైన తలాల్ దక్కక్‌కు బహిరంగంగా ఉరిశిక్ష విధించినట్లు సమాచారం. శిక్ష ఏర్పాట్లకు సంబంధించిన ఫొటోలు అంతకుముందు సామాజిక మాధ్యమాల్లో ప్రత్యక్షమయ్యాయి. తలాల్ జైళ్లలోని ఖైదీలను బషర్ పెంపుడు సింహానికి ఆహారంగా వేసేవాడు. తలాల్ అనేక అమానుష చర్యలకు పాల్పడినట్లు ఆరోపణలున్నాయి.

కేంద్ర మాజీ మంత్రి ఇళంగోవన్ కన్నుమూత



చెన్నై: కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి ఈవీకేఎస్ ఇళంగోవన్(75)శనివారం ఉదయం కన్నుమూశారు. వయో సంబంధ సమస్యలతో నవంబర్ 11న ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరిన ఇళంగోవన్ పరిస్థితి విషమించి తుదిశ్వాస విడిచారని కుటుంబసభ్యులు తెలిపారు. ఇళంగోవన్ కుమారుడు, ఎమ్మెల్యే తిరుమహాన్ ఈవెరా(46) జనవరిలో గుండెపోటుతో చనిపోయారు. కుమారుడు ప్రాతినిథ్యం వహించిన ఈరోడ్ (తూర్పు) నియోజకవర్గానికి ఫిబ్రవరిలో జరిగిన ఉప ఎన్నికలో ఇళంగోవన్ గెలిచారు. 1980ల్లో రాజకీయాల్లో ప్రవేశించిన ఇళంగోవన్ 1984లో ఈరోడ్ జిల్లా సత్యమంగళం నుంచి మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009లో చెన్నై(నార్త్) లోక్‌సభ నియోజకవర్గం నుంచి గెలుపొందారు. మన్మోహన్ కేబినెట్‌లో కేంద్ర మంత్రిగా పని చేశారు. తమిళనాడు కాంగ్రెస్ చీఫ్‌గానూ వ్యవహరించారు.

డ్రోన్లా..? విమానాలా..?
యూఎఫ్‌వోలా?

- ఆకాశంలో మిస్టరీ వస్తువులపై అమెరికన్లలో కొత్త టెన్షన్
- వాటిలో చాలావరకు విమానాలేనన్న అధికారులు
- ఎటువంటి ప్రమాదం లేదని స్పష్టీకరణ

వాషింగ్టన్: అమెరికా తూర్పు తీర రాష్ట్రాల్లో కొన్ని నెలలుగా రాత్రి వేళల్లో ఆకాశంలో గుర్తు తెలియని వస్తువులు కనిపిస్తుండటం ప్రజలను కలవరానికి గురి చేస్తోంది. అవి శత్రు దేశాల నిఘా డ్రోన్లా, ఫ్లయింగ్ సాసర్లా, లేక మామూలు విమానాలా అన్నది ఓ పట్టాన తేలడం లేదు. దీనిపై రకరకాల వార్తలు ప్రచారంలోకి వస్తున్నాయి. దాంతో రాత్రయితే చాలు జనం ఆకాశం వంక ఆసక్తిగా పరికించి చూస్తున్నారు. తాజాగా న్యూజెర్సీ మీదుగా ఆకాశంలో కనిపిస్తున్న గుర్తు తెలియని వస్తువులపై స్థానిక సోషల్ మీడియాలో చిలువలు పలవలుగా కథనాలు వెలువడుతున్నాయి. వీటి వెనుక వాస్తవాలను ప్రభుత్వం తక్షణం ప్రజల ముందుంచాలని ప్రజాప్రతినిధులు డిమాండ్ చేసేదాకా వెళ్లింది! న్యూజెర్సీ గవర్నర్ ఫిల్ మర్ఫీ అయితే అధ్యక్షుడు జో బైడెన్‌కు ఈ మేరకు లేఖ కూడా రాశారు. గురువారం రాత్రి న్యూజెర్సీ శివారులో కనిపించిన డ్రోన్‌ను వెంటాడినట్లు సెనేటర్ ఆండీ కిమ్ 'ఎక్స్'లో వెల్లడించారు. మోరిస్ కౌంటీలోని ఓ ఇంటి ఆవరణలో గురువారం రాత్రి బుల్లి డ్రోన్ కూలడం మరింత కలకలం రేపింది. అది ది బొమ్మ డ్రోనేనని అధికారులు తేల్చారు.

ఇవీ వదంతులు..

గుర్తు తెలియని వస్తువులపై రకరకాల కథనాలు హల్‌చల్ చేస్తున్నాయి. కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు న్యూజెర్సీ రాష్ట్రంలోని బెడ్ మినిస్టర్‌లో ఉన్న ఆస్తులను కాపాడేందుకే ఈ డ్రోన్లను ప్రయోగించి ఉంటారని కొందరు, నిఘా కోసం ఇరాన్, లేదా చైనా పంపి ఉంటాయని మరికొందరు అంటున్నారు. దీనిపై చర్చకు సోషల్ మీడియాలో గ్రూపులే ఏర్పాటయ్యాయి! ఫేస్‌బుక్‌లో న్యూజెర్సీ మిస్టరీ డ్రోన్స్ పేరుతో పేజీ పుట్టుకొచ్చింది. అందులో సభ్యుల సంఖ్య శనివారానికి 44 వేలకు చేరింది! డ్రోన్లు, ఇతర వస్తువుల ఫొటోలను అందులో పోస్ట్ చేస్తున్నారు. కామెంట్ల వరద కొనసాగుతోంది. డ్రోన్లు కనిపిస్తే పిట్టల్ని కాల్చినట్లు కాల్చి పారేయాలని కొందరు సలహాలిస్తున్నారు. జనం క్రిస్మస్ షాపింగ్ తదితరాలను కూడా మానేసి మరీ ఇంటిల్లిపాదీ వాటినే చూస్తూ కాలక్షేపం చేస్తున్నారట!

కూల్చేయండి: ట్రంప్

మిస్టరీ డ్రోన్లను కనిపించిన వెంటనే కూల్చేయాలని కాబోయే అధ్యక్షుడు ట్రంప్ సూచించారు. ప్రభుత్వానికి తెలియకుండానే ఇవన్నీ యథేచ్ఛగా సంచరిస్తున్నాయా అంటూ సొంత సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో ప్రశ్నించారు. 'అవేంటో ప్రజలకు చెప్పండి. లేదా కూల్చేయండి' అని అధికారులను కోరారు.



చిన్న విమానాలే: వైట్‌హౌస్

ఆకాశంలో ఎగురుతూ కనిపించే డ్రోన్లతో జాతీయ భద్రతకు, ప్రజలకు ముప్పేమీ లేదని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. అవేమిటో, ఎక్కడి నుంచి వస్తున్నాయో తెలుస్తున్నాం. వాటిలో చాలావరకు చిన్న విమానాలే. ఇతర దేశాల నుంచి వచ్చినవి కావు. నిషేధిత ప్రాంతాల మీదుగా ఎగరడం లేదు'' అని తెలిపింది. కానీ జనం మాత్రం దీన్ని నమ్మడం లేదు.

టీజీపీఎస్సీ/ఏపీపీఎస్సీ గ్రూప్–2 స్టడీమెటీరియల్, బిట్‌బ్యాంక్, కరెంట్ అఫైర్స్, ప్రీవియస్ పేపర్స్, సిలబస్, మోడల్ పేపర్స్, గైడెన్స్ మొదలైన వాటి కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. మీకు కావాల్సిన సమాచారం తెలుసుకోండి..

స్థానిక ప్రభుత్వాల పితామహుడు ఎవరు?

స్థానిక పరిపాలనా కార్యకలాపాలను నిర్వహించే ప్రభుత్వాలను స్థానిక ప్రభుత్వాలుగా పేర్కొంటారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ వికాసాన్ని పెంపొందిస్తే.. స్థానిక ప్రభుత్వాలు రాజకీయ వికాసంతోపాటు సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక వికాసానికి తోడ్పడతాయి. వీటి ద్వారా అధికార వికేంద్రీకరణ జరుగుతుంది. ఈ ప్రభుత్వాలు రాజకీయ పరిజ్ఞానాన్ని, భాగస్వామ్యాన్ని పెంపొందిస్తాయి. నాయకులకు రాజకీయంగా ఎదిగేందుకు పునాదుల్లా పనిచేస్తాయి. వీటి ద్వారా గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని నిర్మించవచ్చు.

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

పాలిటీ

స్థానిక ప్రభుత్వాల అభివృద్ధి

భారతదేశంలో స్థానిక ప్రభుత్వాలు చారిత్రక క్రమంలో అభివృద్ధి చెందాయి. వీటిని ప్రవేశపెట్టిన మొదటి రాజవంశం 'మౌర్యులు'. చోళులు స్థానిక ప్రభుత్వాల విషయంలో ఉన్నత మార్పులు ప్రవేశపెట్టారు. వీరి కాలంలో ఈ ప్రభుత్వాలను 'నాడులు' అని పిలిచేవారు. ఢిల్లీ సుల్తాన్ల కాలంలో గ్రామ పంచాయతీలు ఉండేవి. భూమిని కొలిచి దాని ఆధారంగా పన్ను వసూలు చేసే విధానాన్ని షేర్షా ప్రారంభించాడు. మొగలుల కాలంలో 'కొత్వాల్' అనే అధికారి పట్టణ పాలనను చూసుకునేవాడు.

భారతదేశంలో స్థానిక ప్రభుత్వాలు ప్రధానంగా బ్రిటిషర్ల కాలంలోనే అభివృద్ధి చెందాయి. వీరి కాలంలో మొదటగా 1687లో మద్రాస్‌లో మున్సిపాలిటీని ఏర్పాటు చేశారు. వీటి స్థానంలో 1726లో మేయర్ కోర్టులను స్థాపించారు. బ్రిటిషర్లు జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకొని 1772లో కలెక్టర్ పదవిని ప్రవేశ పెట్టారు. 1793 చార్టర్ చట్టం ద్వారా కలకత్తా, మద్రాస్ స్థానిక ప్రభుత్వాలకు చట్టబద్ధత కల్పించారు. 1813 చార్టర్ చట్టం ద్వారా ఈ ప్రభుత్వాలకు పన్ను విధించే, వసూలు చేసుకునే అధికారం కల్పించారు.

ఎల్గిన్ మేయో, లార్డ్ రిప్పన్ స్థానిక ప్రభుత్వాల అభివృద్ధికి బాగా తోడ్పడ్డారు. మేయో 1870లో, రిప్పన్ 1887లో ఈ ప్రభుత్వాలకు సంబంధించి తీర్మానాలను ప్రవేశపెట్టారు. రిప్పన్ తీర్మానాన్ని స్థానిక ప్రభుత్వాల 'మాగ్నాకార్టా'గా పేర్కొంటారు. ఇతడిని 'స్థానిక ప్రభుత్వాల పితామహుడు' అంటారు.

స్థానిక ప్రభుత్వాలు ప్రారంభంలో కొంత కాలంపాటు బాగా పనిచేసి వైఫల్యం చెందాయి. వీటిని సమీక్షించడానికి 1907లో చార్లెస్ హబ్‌హౌస్ అధ్యక్షతన రాయల్ కమిషన్‌ను నియమించారు. ఈ కమిషన్ 1909లో నివేదిక సమర్పించింది. ఈ కమిటీ సిఫారసు మేరకు 1909 మింటోమార్లే సంస్కరణల చట్టం ద్వారా స్థానిక సంస్థలకు ప్రతినిధులను ప్రత్యక్షంగా ఎన్నుకునే పద్ధతిని ప్రవేశపెట్టారు. 1919 మాంటెగ్–చెమ్స్‌ఫర్డ్ సంస్కరణల చట్టం ద్వారా స్థానిక ప్రభుత్వాలను రాష్ట్ర జాబితాలో అయిదో అంశంగా చేర్చారు. 1935 చట్టం ద్వారా ఈ ప్రభుత్వాలకు మరిన్ని అధికారాలు బదలాయించి బలోపేతం చేశారు.

భారత రాజ్యాంగంలో ఈ ప్రభుత్వాలకు సంబంధించి అధికరణ 40, 243లను చేర్చారు. కానీ వీటిని వెంటనే ఏర్పాటు చేయలేదు. ఫలితంగా గ్రామీణ సమస్యలు అధికమయ్యాయి. వీటి పరిష్కారానికి వి.టి. కృష్ణమాచారి కమిషన్ సిఫారసు మేరకు 1952 అక్టోబరు 2న 55 సమితుల్లో 'సమాజ అభివృద్ధి పథకం (CDP)' ప్రవేశపెట్టారు. దీనికి అమెరికాలోని స్వచ్ఛంద సంస్థ 'ఫోర్డు ఫౌండేషన్' సహకారం అందించింది. ఈ పథకాన్ని మూడేళ్ల కాలానికి ప్రవేశపెట్టారు. దీనికి శాశ్వత కొనసాగింపుగా 1953 అక్టోబరు 2న జాతీయ విస్తరణ పథకాన్ని ప్రవేశపెట్టారు.

సమాజ అభివృద్ధి పథకం, జాతీయ విస్తరణ పథకం ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. వీటిని సమీక్షించి సమస్యల పరిష్కారానికి సూచనలు చేయడానికి 1957లో జాతీయ అభివృద్ధి మండలి 'బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ'ని నియమించింది. ఈ కమిటీ 1957 నవంబరులో నివేదిక సమర్పించింది. దీన్ని 1958లో జాతీయ అభివృద్ధి మండలి ఆమోదించింది.

బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సిఫారసులు:
- మూడంచెల పంచాయతీ వ్యవస్థను ఏర్పాటు చేయాలి. అవి:
  1. జిల్లా పరిషత్, 2. పంచాయతీ సమితి
  3. గ్రామ పంచాయతీ
- ప్రతి అయిదేళ్లకోసారి నియమబద్ధంగా ఎన్నికలు నిర్వహించాలి.
- ఎన్నికలను పార్టీ ప్రాతిపదికన కాకుండా స్వతంత్ర ప్రాతిపదికన జరపాలి.
- గ్రామ పంచాయతీకి ప్రత్యక్షంగా, పంచాయతీ సమితి, జిల్లా పరిషత్‌కు పరోక్షంగా ఎన్నికలు నిర్వహించాలి.
- రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 1/6 వంతు నిధులను పంచాయతీలకు కేటాయించాలి.

బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సిఫారసులను మొదటిసారిగా రాజస్థాన్ 1959 అక్టోబరు 2న నాగూర్ జిల్లాలో ప్రవేశపెట్టింది. ఆ తర్వాత 1959 నవంబరు 1న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నేటి రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్‌లో నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ప్రారంభించారు. నాటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి. అనంతరం మరికొన్ని రాష్ట్రాలు వీటిని ప్రవేశ పెట్టాయి. ఇవి కొంతకాలం పాటు ఆశాజనకంగా పనిచేసినా సకాలంలో నిధులు, విధుల పంపిణీ జరగకపోవడం వల్ల లక్ష్య సాధనలో వైఫల్యం చెందాయి.

బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సిఫారసులను అమలు చేసినా స్థానిక ప్రభుత్వాలు లక్ష్యసాధనలో ఆశించిన ప్రగతి సాధించలేదు.వీటిని పునఃసమీక్షించి సమస్యల పరిష్కారానికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వడానికి 1977లో మొరార్జీదేశాయ్ నాయకత్వంలోని జనతా ప్రభుత్వం అశోక్ మెహతా కమిటీని నియమించింది. ఈ కమిటీ 1978లో నివేదిక సమర్పించింది.

అశోక్ మెహతా కమిటీ సూచనలు:
- మూడంచెల పంచాయతీ వ్యవస్థను రద్దు చేసి దాని స్థానంలో రెండంచెల వ్యవస్థను ప్రవేశపెట్టాలి. జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్‌ను, బ్లాక్ స్థాయిలో మండల పంచాయతీని ఏర్పాటు చేయాలి.
- 1500 నుంచి 20,000 మంది జనాభా ఉన్న కొన్ని గ్రామాలను మండల పంచాయతీగా ఏర్పాటు చేయాలి.
- రెండు స్థాయిల్లో పార్టీ ప్రాతిపదికన పరోక్ష ఎన్నికలు నిర్వహించాలి.
- ఎస్సీ, ఎస్టీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి.
- పంచాయతీల కాలపరిమితిని నాలుగేళ్లుగా నిర్ణయించాలి.
- ప్రత్యేక ఆడిటింగ్ అకౌంటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.

ఈ కమిటీ సిఫారసులను మొదటగా 1980లో కర్ణాటక, ఆ తర్వాత 1986లో ఆంధ్రప్రదేశ్, తర్వాత మరికొన్ని రాష్ట్రాలు ప్రవేశపెట్టాయి.

బ్లాక్ స్థాయిలో ప్రణాళికీకరణపై అధ్య యనం చేయడానికి 1978లో దంత్‌వాలా కమిటీని నియమించారు. ఈ కమిటీ సర్పంచ్‌ను ప్రత్యక్షంగా ఎన్నుకోవాలని, మధ్యస్థాయిలోని బ్లాక్ వ్యవస్థకు ప్రాముఖ్యం ఇవ్వాలని, కలెక్టర్ ప్రధాన పాత్ర పోషించాలని సిఫారసు చేసింది.

1984లో సి.హెచ్. హనుమంతరావు కమిటీని నియమించారు. ఇది జిల్లా ప్రణాళిక సంఘాలను ఏర్పాటు చేయాలని, దీని అధ్యక్షునిగా మంత్రి లేదా కలెక్టర్‌ను కొన సాగించాలని సూచించింది.

గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలన, పరిపాలన ఏర్పాట్లు అనే అంశాలను పరిశీలించడానికి రాజీవ్ గాంధీ ప్రభుత్వం 1985లో జి.వి.కె. రావు కమిటీని నియమించింది. ఈ కమిటీ జిల్లా అభివృద్ధికి జిల్లాను యూనిట్‌గా తీసుకోవాలని, బ్లాక్ వ్యవస్థను రద్దు చేసి జిల్లా పరిషత్‌ను పటిష్ఠం చేయాలని సూచించింది.

స్థానిక ప్రభుత్వాలను బలోపేతం చేయడానికి తగిన సిఫారసుల కోసం రాజీవ్ గాంధీ ప్రభుత్వం 1986లో ఎల్.ఎం. సింఘ్వీ కమిటీని నియమించింది. ఈ కమిటీ 1987లో నివేదిక సమర్పించింది.



సింఘ్వీ కమిటీ ప్రధాన సిఫారసులు:
- స్థానిక ప్రభుత్వాలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించాలి.
- న్యాయ పంచాయతీలను ఏర్పాటు చేయాలి.
- సకాలంలో సక్రమంగా ఎన్నికలు నిర్వహించాలి.
- పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన వివాదాల పరిష్కారానికి ట్రిబ్యునళ్లను ఏర్పాటు చేయాలి.

గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ 1988లో పి.కె.తుంగన్ అధ్యక్షతన ఉప కమిటీని నియమించింది. ఈ కమిటీ స్థానిక సంస్థలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించాలని సిఫారసు చేసింది. ఎల్.ఎం. సింఘ్వీ, పి.కె. తుంగన్ కమిటీల సిఫారసుల మేరకు 1989లో రాజీవ్ గాంధీ ప్రభుత్వం 64వ, 65వ రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టింది. 64వ సవరణ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందగా రాజ్యసభలో వీగిపోయింది. 65వ సవరణ బిల్లు చర్చ సమయంలో లోక్‌సభను రద్దు చేశారు.

స్థానిక ప్రభుత్వాలకు రాజ్యాంగ ప్రతిపత్తిని కల్పించే ఉద్దేశంతో 1991లో పి.వి.నరసింహారావు ప్రభుత్వం 73వ, 74వ రాజ్యాంగ సవరణలు ప్రవేశపెట్టింది. ఇవి 1992లో పార్లమెంట్ ఆమోదం పొంది, 1993 నుంచి అమల్లోకి వచ్చాయి.

73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామీణ స్థానిక ప్రభుత్వాలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి 'పంచాయతీ రాజ్ చట్టం'గా అమల్లోకి తీసుకువచ్చారు. ఈ చట్టాన్ని ప్రత్యేకంగా 11వ షెడ్యూల్‌లో చేర్చారు. దీని గురించి అధికరణలు 243 A నుంచి O వరకు తెలియజేస్తాయి. వీటిని ప్రత్యేకంగా IXవ భాగంలో చేర్చారు.

74వ రాజ్యాంగ సవరణ ద్వారా పట్టణ ప్రభుత్వాలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి 'నగర పాలక చట్టం'గా అమల్లోకి తెచ్చారు. దీన్ని ప్రత్యేకంగా 12వ షెడ్యూల్‌లో చేర్చారు. ఈ చట్టం గురించి అధికరణలు 243 P నుంచి Z_G వరకు తెలియజేస్తాయి. వీటిని ప్రత్యేకంగా $IX_{(A)}$వ భాగంలో చేర్చారు.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. జిల్లా పరిషత్ ఛైర్మన్‌ను ఎవరు ఎన్నుకుంటారు?
   ఎ) ప్రత్యక్ష ఎన్నిక ద్వారా ఓటర్లు
   బి) జిల్లా పరిషత్‌కు ఎన్నికైన సభ్యులు
   సి) మండల పరిషత్ అధ్యక్షులు
   డి) జిల్లాలో ఉన్న సర్పంచ్‌లు
2. భారత్‌లో మొదటిసారిగా పంచాయతీరాజ్ వ్యవస్థను 1959 అక్టోబరులో ఎక్కడ ప్రవేశపెట్టారు?
   ఎ) రాజస్థాన్ బి) తమిళనాడు
   సి) కేరళ డి) కర్ణాటక
3. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?
   ఎ) మార్చి–24 బి) అక్టోబరు–24
   సి) ఆగస్టు–24 డి) ఏప్రిల్–24
4. బ్లాక్ లెవల్ ప్లానింగ్ (బ్లాకు స్థాయి ప్రణాళిక)ను ఏ కమిటీ సిఫారసు చేసింది?
   ఎ) జి.వి.కె. రావు కమిటీ
   బి) ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ
   సి) కె. సంతానం కమిటీ
   డి) దంత్‌వాలా కమిటీ
5. స్థానిక ప్రభుత్వాల పితామహుడిగా ఎవరిని పేర్కొంటారు?
   ఎ) మహాత్మా గాంధీ
   బి) సర్దార్ పటేల్
   సి) లార్డ్ రిప్పన్ డి) ఎల్గిన్ మేయో

సమాధానాలు

1) బి; 2) ఎ; 3) డి; 4) డి; 5) సి.

మాదిరి ప్రశ్నలు

1. భారతీయ ప్రముఖుల్లో ఎవరిని స్థానిక ప్రభుత్వాల పితామహుడిగా పేర్కొంటారు?
   ఎ) జవహర్‌లాల్ నెహ్రూ
   బి) మానవేంద్రనాథ్ రాయ్
   సి) మహాత్మా గాంధీ
   డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
2. ఏ కమిటీ సిఫారసు మేరకు స్థానిక ప్రభుత్వాలకు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించారు?
   ఎ) బల్వంత్‌రాయ్ కమిటీ
   బి) అశోక్ మెహతా కమిటీ
   సి) జి.వి.కె. రావు కమిటీ
   డి) ఎల్.ఎం. సింఘ్వీ కమిటీ
3. స్థానిక ప్రభుత్వాలు ప్రస్తుతం ఏ జాబితాలో ఉన్నాయి?
   ఎ) కేంద్ర జాబితా బి) రాష్ట్ర జాబితా
   సి) ఉమ్మడి జాబితా డి) అవశిష్ట అంశం
4. 'గ్రామ స్వరాజ్య సాధనకు స్థానిక ప్రభుత్వాలను ఏర్పాటు చేయాలి' అని ఎన్నో అధికరణంలో పేర్కొన్నారు?
   ఎ) 243 బి) 40
   సి) 44 డి) 73
5. ప్రస్తుత పంచాయతీ రాజ్ వ్యవస్థకు మూలం ఏది?
   ఎ) అశోక్ మెహతా కమిటీ
   బి) బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ
   సి) దంత్‌వాలా కమిటీ
   డి) రాజమన్నార్ కమిటీ
6. రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని నియమించేది ఎవరు?
   ఎ) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
   బి) ప్రధానమంత్రి
   సి) రాష్ట్ర గవర్నర్
   డి) భారత ఆర్థిక సంఘం
7. మండల పంచాయతీ వ్యవస్థను సిఫారసు చేసిన కమిటీ ఏది?
   ఎ) అశోక్ మెహతా కమిటీ
   బి) బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ
   సి) నరసింహన్ కమిటీ
   డి) సర్కారియా కమిటీ
8. భారతదేశ చరిత్రలో స్థానిక ప్రభుత్వాలను ప్రవేశపెట్టిన మొదటి రాజవంశం ఏది?
   ఎ) మౌర్యులు బి) చోళులు
   సి) మొగలులు డి) పల్లవులు
9. బ్రిటిషర్ల కాలంలో మొదటి స్థానిక ప్రభుత్వాన్ని ఎక్కడ ఏర్పాటు చేశారు?
   ఎ) బొంబాయి బి) మద్రాస్
   సి) కలకత్తా డి) మచిలీపట్నం
10. మనదేశంలో స్థానిక ప్రభుత్వాల 'మాగ్నాకార్టా'గా దేన్ని పేర్కొంటారు?
    ఎ) బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ నివేదిక
    బి) అశోక్ మెహతా కమిటీ నివేదిక
    సి) 1887 రిప్పన్ తీర్మానం
    డి) 1870 ఎల్గిన్ మేయో తీర్మానం
11. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం జిల్లా పరిషత్‌ల సంఖ్య ఎంత?
    ఎ) 10 బి) 32
    సి) 22 డి) ఏదీకాదు

సమాధానాలు

1) డి; 2) డి; 3) బి; 4) బి; 5) బి; 6) సి; 7) ఎ; 8) ఎ; 9) బి; 10) సి; 11) బి.

'చూడడమనే కళ' పాఠ్యభాగ రచయిత?



టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

తెలుగు

మాదిరి ప్రశ్నలు

1. నన్నయ ఎవరి ఆస్థాన కవి?
   1) మనుమసిద్ధి
   2) రాజరాజ నరేంద్రుడు
   3) ప్రోలయ వేమారెడ్డి
   4) మాధవ వర్మ
2. నన్నయ రాసిన శాసనం ఏది?
   1) వేంగీ శాసనం
   2) మైదవోలు శాసనం
   3) నందంపూడి శాసనం
   4) కందుకూరి శాసనం
3. భారతాంధ్రీకరణలో నన్నయకు సహకరించిన లేఖకుడు ఎవరు?
   1) గురునాథుడు 2) నారాయణభట్టు
   3) పావులూరి మల్లన
   4) గణపతి
4. దుందుభి పాఠ్య భాగంలోని ఇతివృత్తం?
   1) సంస్కృతి విలువలు
   2) పర్యావరణ ప్రాధాన్యం
   3) నైతిక విలువలు
   4) సామాజిక చైతన్యం
5. మహబూబ్‌నగర్ జిల్లా గంగాపురం ప్రాంతంలో దుందుభి నదిని ఏ పేరుతో పిలుస్తారు?
   1) జయసేన 2) హరిసేన
   3) విజయసేన 4) దేవసేన
6. కిందివాటిలో నన్నయ కవితా గుణం కానిది ఏది?
   1) అక్షర రమ్యత 2) సూక్తి వైచిత్రి
   3) నానారుచిరార్థ సూక్తి నిధిత్వం
   4) ప్రసన్న కథా కలితార్థయుక్తి
7. 'మన సంస్కృతి' పాఠ్యభాగ రచయిత?
   1) నార్ల వేంకటేశ్వరరావు
   2) కాళోజీ
   3) డాక్టర్ బిరుదురాజు రామరాజు
   4) డాక్టర్ పి. యశోరెడ్డి
8. వేంకటేశ శతక కర్త?
   1) తాళ్లపాక అన్నమయ్య
   2) తాళ్లపాక పెద తిరుమలాచార్యులు
   3) చిన తిరుమలాచార్యులు
   4) తరిగొండ వెంగమాంబ
9. 'మిత్ర సాహస్రి' శతక కర్త?
   1) అందె వెంకటరాజం
   2) ఏలూరిపాటి అనంత రామయ్య
   3) కొండూరు వీర రాఘవాచార్యులు
   4) గరికపాటి నరసింహారావు
10. 'దాశరథీ' శతకకర్త ఎవరు?
    1) ధూర్జటి 2) కంచర్ల గోపన్న
    3) దాశరథి కృష్ణమాచార్యులు
    4) రంగాచార్యులు
11. ప్రతిజ్ఞ ఖండిక శ్రీశ్రీ రాసిన ఏ గ్రంథంలోనిది?
    1) మరో ప్రస్థానం 2) ఖడ్గ సృష్టి
    3) సి.ప్రాలి 4) మహా ప్రస్థానం
12. 'హరిశ్చంద్రుడు' పాఠ్యభాగం గౌరన రచించిన ఏ గ్రంథంలోనిది?
    1) నవనాథ చరిత్ర 2) లక్షణ దీపిక
    3) హరిశ్చంద్రోపాఖ్యానం
    4) షట్చక్రవర్తుల కథ
13. గౌరన హరిశ్చంద్రోపాఖ్యానం ఏ ప్రక్రియకు చెందింది?
    1) పద్యం 2) ద్విపద
    3) మంజరీ ద్విపద 4) గేయం
14. 'అజంతా చిత్రాలు' పాఠ్యభాగ రచయిత?
    1) విద్వాన్ విశ్వం
    2) నార్ల వేంకటేశ్వరరావు
    3) సంజీవదేవ్
    4) వట్టికోట ఆళ్వారుస్వామి
15. వట్టికోట ఆళ్వారుస్వామి 'చిన్నప్పుడే' కథానికను ప్రచురించిన పత్రిక ఏది?
    1) గోల్కొండ 2) కాకతీయ
    3) తెలంగాణ 4) మిజాన్
16. ఆంధ్ర మహాభారతంలో తిక్కన రచించిన పర్వాలెన్ని?
    1) 12 2) 14 3) 15 4) 13
17. కిందివాటిలో తిక్కన కవితా గుణం కానిది?
    1) నాటకీయత 2) పాత్ర చిత్రణ
    3) తెనుగుతనం 4) అక్షర రమ్యత
18. 'సర్వేశ్వర' శతకకర్త ఎవరు?
    1) పాల్కురికి సోమన
    2) యథావాక్కుల అన్నమయ్య
    3) కూచిమంచి తిమ్మకవి
    4) బద్దెన
19. 'దుష్ట సంహార నరసింహదురిత దూర' - మకుటంతో నరసింహ శతకం రాసిన కవి?
    1) గోగుల పాటి కూర్మనాథకవి
    2) కాసుల పురుషోత్తమ కవి
    3) కాకుత్సం శేషప్పకవి
    4) మారద వెంకయ్య
20. కుమార శతక కర్త ఎవరు?
    1) బద్దెన 2) కుమార ధూర్జటి
    3) పక్కి అప్పల నరసయ్య
    4) ధూర్జటి
21. శ్రీ భర్గ శతక కర్త?
    1) ధూర్జటి 2) కూచిమంచి తిమ్మకవి
    3) సర్వేశ్వర కవి 4) పాల్కురికి సోమన
22. 'ప్రబోధం' పాఠ్యభాగ రచయిత ఎవరు?
    1) రాయప్రోలు సుబ్బారావు
    2) కాళోజీ
    3) ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ
    4) కనుపర్తి వరలక్ష్మమ్మ
23. కనుపర్తి వరలక్ష్మమ్మ 'ప్రబోధం' పాఠ్యాంశం ఏ గ్రంథంలోనిది?
    1) గాంధీ దండకం 2) శారద లేఖలు
    3) మా చెట్టు నీడ ముచ్చట్లు
    4) ధర్మము నా జీవము
24. 'శారద లేఖలు' మొట్టమొదట ఏ పత్రికలో ప్రచురించారు?
    1) భారతి 2) కృష్ణాపత్రిక
    3) గృహలక్ష్మి 4) వినోదవాణి
25. 'రుబాయీలు' పాఠ్యభాగ రచయిత?
    1) డాక్టర్ దాశరథి
    2) డాక్టర్ సామల సదాశివ
    3) డాక్టర్ సి. నారాయణరెడ్డి
    4) డాక్టర్ నాగభైరవ
26. 'చూడడమనే కళ' పాఠ్యభాగ రచయిత?
    1) సామల సదాశివ
    2) నార్ల వేంకటేశ్వరరావు
    3) జిడ్డు కృష్ణమూర్తి
    4) కనుపర్తి వరలక్ష్మమ్మ
27. 'చూడడమనే కళ' పాఠ్యాంశంలో ఇతివృత్తం ఏది?
    1) సామాజిక చైతన్యం
    2) ప్రకృతి పరిశీలనం
    3) గ్రామీణ జీవనం
    4) సామాజిక స్పృహ
28. జిడ్డు కృష్ణమూర్తి 'ఏ టైమ్ లెస్ స్ప్రింగ్' ఆంగ్ల రచనకు అరుణామోహన్ చేసిన అనువాదం పేరు?
    1) గరుడయానం 2) ధ్యానం
    3) అనాదిస్రోతస్సు 4) నీవే ప్రపంచం
29. కాళోజీ 'ఈప్స' పాఠ్యభాగం ఏ ప్రక్రియకు సంబంధించింది?
    1) గేయ కవిత 2) పద్య కవిత
    3) మినీ కవిత 4) వచన కవిత
30. 'ససేమిరా' పాఠ్యభాగ రచయిత 'కొరవి గోపరాజు' ఏ శతాబ్దికి చెందినవారు?
    1) 14వ శతాబ్దం 2) 15వ శతాబ్దం
    3) 16వ శతాబ్దం 4) 13వ శతాబ్దం
31. కొరవి గోపరాజు బిరుదు ఏది?
    1) కవితా వతంస
    2) బహుభాషా ప్రవీణ
    3) చతుర్విధ కవితా శారదుడు
    4) బహుశాస్త్ర పండితుడు
32. 'బతుకు పుస్తకం' ఎవరి ఆత్మకథ?
    1) ఉప్పల లక్ష్మణరావు
    2) అబ్దుల్ కలాం
    3) నార్ల వేంకటేశ్వరరావు
    4) సావిత్రి
33. దువ్వూరి రామిరెడ్డి రాజు చేతి పాలనా దండం కంటే ఏది గొప్పదని చెప్పారు?
    1) కలం 2) నాగలి
    3) గొడ్డలి 4) గునపం
34. 'ధర్మదీక్ష' పాఠ్యభాగం పిలకా గణపతి శాస్త్రి ఏ గ్రంథంలోనిది?
    1) విశాల నేత్రాలు 2) మణిదీపిక
    3) ప్రాచీన గాథాలహరి
    4) రత్నాపహారం
35. ఎవరి జయంతిని మాతృభాషా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు?
    1) గురజాడ
    2) గిడుగు రామమూర్తి పంతులు
    3) వీరేశలింగం
    4) చిలకమర్తి లక్ష్మీ నరసింహం
36. బళ్లారి రాఘవ నట ప్రతిభకు ముగ్ధుడై 'రాఘవ మహారాజ్‌కీ జై' అని ప్రశంసించిన వారు?
    1) రాజాజీ
    2) రవీంద్రనాథ్ ఠాగూర్
    3) గాంధీజీ 4) నెహ్రూ
37. 'నా సమాజాన్ని, సంస్కృతినీ, దేశాన్ని, ధర్మాన్ని విశ్వయవనిక మీద ఆవిష్కరించడమే నా లక్ష్యం' అని సగర్వంగా చెప్పిన చిత్రకారుడు?
    1) సంజీవదేవ్ 2) గుర్రం మల్లయ్య
    3) కాపు రాజయ్య 4) బాపు
38. మిద్దె రాములు ఒగ్గు కళాకారుడిగా మారేందుకు స్ఫూర్తినిచ్చిందెవరు?
    1) బగ్గం ఓదేలు 2) ఒగ్గరి అయిలయ్య
    3) కంబల్ల అయిలయ్య
    4) బగ్గం ఎంకటిగాడు
39. మిద్దె రాములు పొందిన కళా పురస్కారం?
    1) కళారత్న అవార్డు
    2) రాజీవ్ ప్రతిభా పురస్కారం
    3) తెలుగు విశ్వవిద్యాలయం కళా పురస్కారం
    4) పైవన్నీ
40. ఎర్రన బిరుదులేవి?
    1) కవిబ్రహ్మ, ఉభయ కవిమిత్రుడు
    2) ఆదికవి, శబ్ద శాసనుడు
    3) శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు
    4) సహజ కవి, నవీన గుణసనాథుడు
41. చిన్నయసూరిని 'సూరి' బిరుదుతో సత్కరించినవారు?
    1) సి.పి. బ్రౌన్ 2) అర్బత్‌నాట్
    3) కాల్డ్వెల్ 4) మెకాలే
42. 'బసవేశ్వరుడి పరిణయం' పాఠ్యభాగ రచయిత ఎవరు?
    1) పండితారాధ్యుడు
    2) పాల్కురికి సోమనాథుడు
    3) గౌరన
    4) యథావాక్కుల అన్నమయ్య
43. 'మాతృభావన' పాఠ్యభాగంలో ఇతివృత్తం?
    1) మానవతా విలువలు
    2) శ్రమపట్ల గౌరవం
    3) స్త్రీలపట్ల గౌరవం
    4) భారతీయ సంస్కృతి
44. 'పన్ లక్షత్ కౌన్ ఘతో'- అనే మరాఠీ పుస్తకాన్ని తెలుగులో 'అబలా జీవితం'గా అనువదించిన రచయిత?
    1) గుంటూరి శేషేంద్ర శర్మ
    2) సామల సదాశివ
    3) సి. నారాయణరెడ్డి
    4) పి.వి. నరసింహారావు
45. గత శతాబ్దంలో స్త్రీల పోరాటాలు, ఉద్యమాలు, రాణించిన రంగాల గురించి వివరించిన పాఠ్యభాగం?
    1) ధన్యుడు 2) నగర గీతం
    3) మా ప్రయత్నం 4) ధర్మదీక్ష
46. తొలి తెలుగు శతకమైన వృషాధిప శతకకర్త?
    1) బద్దెన 2) పాల్కురికి సోమన
    3) ఎలకూచి బాల సరస్వతి
    4) పోతన
47. ప్రేరణ పాఠ్యభాగ అనువాద రచయిత?
    1) పి.వి. నరసింహారావు
    2) ధన గోపాల్ ముఖర్జీ
    3) వాడ్రేవు చిన వీరభద్రుడు
    4) అరుణామోహన్
48. ఎ.పి.జె. అబ్దుల్ కలాం పూర్తి పేరేమిటి?
    1) అవుల్ పండిట్ జైనులాబ్దీన్ అబ్దుల్ కలాం
    2) అవుల్ ఫకీర్ జైనులాబ్దీన్ అబ్దుల్ కలాం
    3) అబ్దుల్ ఫకీర్ జైనులాబ్దీన్ కలాం
    4) ఆవుల్ ఫకీర్ జైనులాబ్దీన్ కలాం
49. కాశీఖండం కృతిపతి?
    1) మామిడి సింగన
    2) వల్లభ రాయుడు
    3) వీరభద్రారెడ్డి
    4) అవచి తిప్పయ్య శెట్టి
50. హరిహర బ్రహ్మాదులను తన పాతివ్రత్య మహిమతో చంటి బిడ్డలుగా చేసిన సాధ్వి?
    1) సావిత్రి 2) సుమతి
    3) అనసూయ 4) సీత
51. 'కవిరాజు' బిరుదు ఉన్న శతక రచయిత?
    1) ఉత్పల సత్యనారాయణచార్యులు
    2) నంబి శ్రీధర్‌రావు
    3) వ.సు. రాయకవి
    4) శ్రీపతి భాస్కరకవి
52. ప్రోలయ వేమారెడ్డి ఆస్థాన కవి ఎవరు?
    1) తిక్కన 2) నన్నయ
    3) ఎర్రన 4) పోతన
53. మనుమసిద్ధి మహారాజు ఆస్థాన కవి?
    1) తిక్కన 2) శ్రీనాథుడు
    3) మారన 4) కేతన
54. నృసింహ పురాణ కృతిపతి?
    1) ప్రోలయ వేమారెడ్డి
    2) మల్లారెడ్డి
    3) అహోబిల నృసింహస్వామి
    4) రాజరాజ నరేంద్రుడు

సమాధానాలు

1) 2; 2) 3; 3) 2; 4) 2; 5) 4; 6) 2; 7) 3; 8) 2; 9) 3; 10) 2; 11) 4; 12) 3; 13) 2; 14) 2; 15) 4; 16) 3; 17) 4; 18) 2; 19) 3; 20) 3; 21) 2; 22) 4; 23) 2; 24) 3; 25) 2; 26) 3; 27) 2; 28) 3; 29) 4; 30) 2; 31) 3; 32) 1; 33) 2; 34) 3; 35) 2; 36) 3; 37) 3; 38) 2; 39) 4; 40) 3; 41) 2; 42) 2; 43) 3; 44) 4; 45) 3; 46) 2; 47) 3; 48) 2; 49) 3; 50) 3; 51) 2; 52) 3; 53) 1; 54) 3.

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

తొలిసారిగా జీపీఎస్‌ను అభివృద్ధి చేసిన దేశం?

భారత అంతరిక్ష కార్యక్రమం


1. ఇస్రో ఏ దేశ సౌజన్యంతో సరళ్ అనే ఉపగ్రహాన్ని నిర్మించింది?
ఎ) ఫ్రాన్స్ బి) ఇజ్రాయెల్
సి) స్విట్జర్లాండ్ డి) అమెరికా
2. హబుల్ స్పేస్ టెలిస్కోపు తరహాలో భారత్ అభివృద్ధి చేసిన ఖగోళశాస్త్ర పరిశోధన ఉపగ్రహం ఏది?
ఎ) ఆదిత్య బి) ఏస్ట్రోశాట్
సి) గెలీలియో డి) ఏదీకాదు
3. పీఎస్ఎల్‌వీ, జీఎస్ఎల్‌వీ రాకెట్లను నిర్మించే కేంద్రం ఏది?
ఎ) విక్రం సారాభాయ్ అంతరిక్ష కేంద్రం
బి) సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం
సి) స్పేస్ అప్లికేషన్స్ సెంటర్
డి) ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ & టెక్నాలజీ
4. సుదూర రోదసిలోకి ప్రయోగించే చంద్రయాన్, మంగళ్‌యాన్ లాంటి ఉపగ్రహాల నుంచి సమాచారాన్ని తీసుకోవడానికి ఉద్దేశించిన ఇండియా డీప్ స్పేస్ నెట్‌వర్క్ (IDSN) అనే గ్రౌండ్ వ్యవస్థను ఎక్కడ ఏర్పాటు చేశారు ?
ఎ) గాదంకి, తిరుపతి
బి) బైలాలు, బెంగళూరు
సి) తిరువనంతపురం డి) హైదరాబాద్
5. మంగళ్‌యాన్ బరువు ఎంత?
ఎ) 2562 కిలోలు బి) 3333 కిలోలు
సి) 1337 కిలోలు డి) 5555 కిలోలు
6. ఇండియన్ రీజినల్ నేవిగేషనల్ శాటిలైట్ సిస్టమ్ ఇప్పటివరకు ఎన్ని ఉపగ్రహాలను ప్రయోగించింది?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 7
7. భారత్ తొలిసారిగా రాకెట్‌ను ఎప్పుడు ప్రయోగించింది?
ఎ) 1963 నవంబర్ 21
బి) 1975 ఏప్రిల్ 1
సి) 1969 ఆగస్టు 15
డి) 1975 ఏప్రిల్ 19
8. ఇస్రో వాణిజ్య విభాగం ఏది?
ఎ) ఇస్రో శాటిలైట్ సెంటర్
బి) స్పేస్ అప్లికేషన్స్ సెంటర్
సి) యాంట్రిక్స్ కార్పొరేషన్
డి) సతీష్ ధావన్ స్పేస్ సెంటర్
9. యురోపియన్ యూనియన్ అభివృద్ధి చేసిన ఉపగ్రహ నావిగేషన్ వ్యవస్థ ?
ఎ) క్వాశీజెనిథ్ బి) బిడే
సి) గెలీలియో డి) గ్లోనాస్
10. నాసా ప్రయోగించిన ఏ ఉపగ్రహం సౌర వ్యవస్థ వెలుపల అంతర నక్షత్ర ప్రాంతానికి చేరింది?
ఎ) క్యూరియాసిటీ బి) మావెన్
సి) అట్లాంటిస్ డి) వాయేజర్
11. ఇండియన్ రీజినల్ నావిగేషనల్ శాటిలైట్ వ్యవస్థ భారత భూభాగ సరిహద్దుల నుంచి ఎంత దూరం వరకు సేవలు అందిస్తుంది?
ఎ) 1500 కి.మీ. బి) 3000 కి.మీ.
సి) 5000 కి.మీ. డి) 6500 కి.మీ.
12. ఉపగ్రహ ఆధారిత నావిగేషన్ వ్యవస్థలో సేవలకు కనీసం ఎన్ని ఉపగ్రహాలు అవసరం?
ఎ) 1 బి) 2 సి) 4 డి) 6
13. ఇస్రో ప్రయోగించిన స్పాట్-6, స్పాట్-7 ఉపగ్రహాలు ఏ దేశానికి చెందినవి?
ఎ) ఫ్రాన్స్ బి) ఆస్ట్రేలియా
సి) జపాన్ డి) జర్మనీ
14. IRNSS-1D ఉపగ్రహం బరువు?
ఎ) 2,500 కిలోలు బి) 1425 కిలోలు
సి) 3,500 కిలోలు డి) 750 కిలోలు
15. దేశీయ క్రయోజనిక్ ఇంజన్‌ను విజయ వంతంగా ప్రయోగించిన నౌక?
ఎ) పీఎస్ఎల్‌వీ సీ 27
బి) పీఎస్ఎల్‌వీ సీ 25
సి) జీఎస్ఎల్‌వీ డీ 3
డి) జీఎస్ఎల్‌వీ డీ 5
16. ఉపగ్రహ ఆధారిత విమానయానానికి ఉద్దేశించిన వ్యవస్థ?
ఎ) ఆకాశ్ బి) గగన్
సి) భువన్ డి) IRNSS
17. తొలిసారిగా జీపీఎస్‌ను అభివృద్ధి చేసిన దేశం?
ఎ) బ్రిటన్ బి) ఫ్రాన్స్
సి) అమెరికా డి) రష్యా
18. 'మార్స్ వన్' కార్యక్రమానికి భారత్ నుంచి ముగ్గురు ఎంపికయ్యారు. కిందివారిలో దీనికి ఎవరు ఎంపిక కాలేదు?
ఎ) రితికా సింఘ్ బి) అవినాష్ సక్సేనా
సి) శ్రద్ధ ప్రసాద్
డి) తరన్‌జిత్ సంఘ్ భాటియా

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

సైన్స్ అండ్ టెక్నాలజీ

19. అమెరికా అభివృద్ధి చేసిన గ్లోబల్ పొజిష నింగ్ సిస్టంలోని ఉపగ్రహాల సంఖ్య?
ఎ) 16 బి) 24 సి) 28 డి) 32
20. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రిమోట్ సెన్సింగ్ ఎక్కడ ఉంది?
ఎ) డెహ్రాడూన్ బి) ముంబై
సి) తిరువనంతపురం డి) బెంగళూరు
21. చంద్రయాన్-1 ప్రయోగాన్ని ఎప్పుడు నిర్వహించారు?
ఎ) 2007 బి) 2008
సి) 2009 డి) 2010
22. చంద్రయాన్-1లో భారత్‌తో భాగస్వామ్యం కాని దేశం ?
ఎ) బ్రిటన్ బి) అమెరికా
సి) యురోపియన్ యూనియన్
డి) బెల్జియం
23. 4500-5000 కిలోల బరువున్న ఉపగ్రహాలను సైతం ప్రయోగించగలిగే భారత అంతరిక్ష నౌక?
ఎ) పీఎస్ఎల్‌వీ - XL
బి) జీఎస్ఎల్‌వీ - మార్క్ I
సి) జీఎస్ఎల్‌వీ - మార్క్ II
డి) జీఎస్ఎల్‌వీ - మార్క్ III
24. పీఎస్ఎల్‌వీ ఇప్పటివరకు వరుసగా ఎన్ని విజయాలను నమోదు చేసుకుంది?
ఎ) 30 బి) 29 సి) 58 డి) 27
25. ఇస్రో ఆధ్వర్యంలో పనిచేసే ఫిజికల్ రీసెర్చ్ లాబొరేటరీ ఎక్కడ ఉంది?
ఎ) అహ్మదాబాద్ బి) పుణే



సి) తిరువనంతపురం డి) శ్రీహరికోట
26. సతీష్‌ధావన్ అంతరిక్ష కేంద్రంలో పూర్తిస్థాయిలో ఎన్ని రాకెట్ లాంచింగ్ పాడ్‌లు ఉన్నాయి?
ఎ) 1 బి) 2 సి) 3 డి) 4
27. ఇప్పటివరకు ఎన్ని జీఎస్ఎల్‌వీ ప్రయోగాలు నిర్వహించారు?
ఎ) 7 బి) 16 సి) 9 డి) 10
28. చుట్టూ స్ట్రాప్-ఆన్ మోటార్లు లేని పీఎస్ఎల్‌వీ కోర్ అలోన్ రూపం లిఫ్ట్-ఆఫ్ సమయంలో బరువు ఎంత?
ఎ) 294 టన్నులు బి) 320 టన్నులు
సి) 230 టన్నులు డి) 630 టన్నులు
29. అత్యధికంగా ఒకేసారి పది ఉపగ్రహాలను ప్రయోగించిన పీఎస్ఎల్‌వీ నౌక ఏది?
ఎ) పీఎస్ఎల్‌వీ సీ 8
బి) పీఎస్ఎల్‌వీ సీ 9
సి) పీఎస్ఎల్‌వీ సీ 10
డి) పీఎస్ఎల్‌వీ సీ 11
30. నేషనల్ అట్మాస్ఫెరిక్ రీసెర్చ్ లాబొరేటరీ ఎక్కడ ఉంది?
ఎ) హైదరాబాద్ బి) తిరుపతి
సి) చెన్నై డి) బెంగళూరు
31. ఇస్రో ప్రయోగించిన జపాన్ ఉపగ్రహం?
ఎ) టెక్సర్ బి) అజైల్
సి) యూనిబ్రైట్ డి) ప్రొ మెటరస్
32. ఇస్రో ఇప్పటివరకు కిందివాటిలో ఏ దేశ ఉపగ్రహాలను ప్రయోగించలేదు?
ఎ) అల్జీరియా బి) లక్సెంబర్గ్
సి) అర్జెంటీనా డి) నైజీరియా
33. భారత వ్యోమగామి అధికారిక పేరు?
ఎ) వ్యోమోనాట్ బి) రోదసీనాట్
సి) ఖగోళనాట్ డి) పైవేవీకావు
34. ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ చైర్మన్ ఎవరు?
ఎ) మాధవన్ నాయర్
బి) కస్తూరి రంగన్ సి) సోమనాథ్
డి) రాధాకృష్ణన్
35. అంగారక కక్ష్యలోకి విజయవంతంగా మంగళ్‌యాన్ చేరినట్లు మొదట గుర్తించింది?
ఎ) ఇండియా డీప్ స్పేస్ నెట్‌వర్క్
బి) కాన్‌బెర్రా డీప్ స్పేస్ నెట్‌వర్క్
సి) నాసా డీప్ స్పేస్ నెట్‌వర్క్
డి) యురోపియన్ డీప్ స్పేస్ నెట్‌వర్క్
36. అంగారకుడిపై ప్రధానంగా ఏ వాయువును గుర్తిస్తే జీవ సంకేతాలకు సమాచారం లభించే అవకాశముంటుంది?
ఎ) అమ్మోనియా బి) మీథేన్
సి) హైడ్రోజన్ డి) ఆక్సిజన్
37. చంద్రయాన్-1లో భాగంగా ఏ దేశానికి చెందిన పరికరం చంద్రునిపై నీటి జాడలను గుర్తించింది?
ఎ) భారత్ బి) అమెరికా
సి) బెల్జియం డి) జర్మనీ
38. ఇస్రో పీఎస్ఎల్‌వీ - సీ 18 ద్వారా ప్రయోగించిన జుగ్ను ఉపగ్రహాన్ని నిర్మించింది?
ఎ) ఐఐటీ, లక్నో బి) ఐఐటీ, చెన్నై
సి) ఐఐటీ, కాన్పూర్ డి) ఐఐటీ, ముంబై
39. ఈశాన్య రాష్ట్రాల్లో అంతరిక్ష సేవలను విస్తరించే లక్ష్యంతో ఏర్పాటైన నార్త్ ఈస్టర్న్ స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ ఎక్కడ ఉంది?
ఎ) యుమియం, మేఘాలయ
బి) పాకియాంగ్, సిక్కిం
సి) దిస్‌పూర్, అసోం డి) అగర్తల, త్రిపుర
40. క్రయోజనిక్ ఇంజన్‌లో వినియోగించే ప్రొపెల్లెంట్?
ఎ) ద్రవ ఆక్సిజన్
బి) డై మిథైల్ హైడ్రోజన్
సి) ద్రవ హైడ్రోజన్
డి) పాలిబ్యుటాడైఈన్
41. ఇస్రో ఇనర్షియల్ సిస్టం యూనిట్ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) అహ్మదాబాద్
సి) తిరువనంతపురం డి) ముంబై
42. జీఎస్ఎల్‌వీ కార్యక్రమం ఎప్పుడు మొదలైంది?
ఎ) 1990 బి) 1993
సి) 1995 డి) 1997

సమాధానాలు

1) ఎ; 2) బి; 3) ఎ; 4) బి;
5) సి; 6) డి; 7) ఎ; 8) సి;
9) సి; 10) డి; 11) ఎ; 12) సి;
13) ఎ; 14) బి; 15) డి; 16) బి;
17) సి; 18) బి; 19) బి; 20) ఎ;
21) బి; 22) ఎ; 23) డి; 24) సి;
25) ఎ; 26) బి; 27) బి; 28) సి;
29) బి; 30) బి; 31) డి; 32) డి;
33) ఎ; 34) సి; 35) బి; 36) బి;
37) బి; 38) సి; 39) ఎ; 40) సి;
41) సి; 42) ఎ.

Few people practice what they...

MODEL QUESTIONS

Directions (Q. No. 1-6): Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in **bold** to help you locate them while answering some of the questions.

It is easy for the government to control state owned companies through nods and winks. So, what really needs to be done as a first step is to put petrol pricing on a **transparent** formula. If the price of crude is x and the exchange rate y, than every month or fortnight, the government announces a **maximum** price of petrol, which anybody can work out from the x and the y. The rule has to be worked out to make sure that the oil-marketing companies can, in general, cover their costs. This will mean that if one company can innovate and cut costs, it will make greater profits. Hence, firms will be more prone to innovate and will be more efficient under this system. Once the rule is announced there should be no **interference** by the government. If, this is done for a while, private companies will reenter this market. And once a sufficient number of them are in **fray**, we can remove the rule based pricing and leave it truly to the market.

1. According to the passage an oil company can make greater profits, if a transparent pricing for petrol pricing is announced every fortnight or month, by
a) Promoting its sales
b) Undertaking innovation
c) Cutting costs
d) Selling its equity shares at higher prices
Which of the statements given above is/are correct?
1) a only 2) b & c
3) c & d 4) a, b, & d 5) c only
2. According to the passage, private oil companies reenter the market if
a) A transparent rule based petrol pricing exists
b) There is no government interference in the oil producing market
c) Subsidies are given by the government
d) Regulations of anti-trust are removed
Which of the statements given above are correct?
1) a & b 2) b & c
3) c & d 4) b & d 5) a & c
3. The synonym of **transparent** is
1) Opaque 2) Visible
3) Obscure 4) Dense
5) Thick
4. The synonym of fray is
1) Scrimmage 2) Amicable
3) Harmony 4) Accord
5) Concord
5. The synonym of interference is
1) Prying 2) Preying
3) Praying 4) Praising
5) Pricking
6. The antonym of maximum is
1) Optimum 2) Zenit
3) Pinnacle 4) Least
5) Summit

Directions (Q. No. 7-10): Choose the word which is wrongly spelt from the five options given.

7. 1) servitude 2) debenture
3) promiscous 4) reminiscence
5) juvenile
8. 1) comitment 2) session
3) garage 4) gargle
5) phlegm
9. 1) rendevous 2) bourgeois
3) repertoire 4) memoir
5) aficionado
10. 1) avalanche 2) bouqet
3) boutique 4) chameleon
5) veracity

Directions (Q.No. 11 - 20): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence. Mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

11. The workweek in the United States (1)/ have steadily increased to the point (2)/ that the average worker now puts in (3)/ an estimated 164 extra hours of paid labor a year. (4)/ No error (5)
12. Astronomers studying (1)/ the newly discovered star (2)/ said that it provides clues (3) / about our galaxy's origin. (4)/ No error (5)
13. Building large new hospitals (1)/ in this area (2)/ would constitute (3)/ the wasteful use of resources. (4)/ No error (5)
14. Corporations will soon be required (1)/ to report to the government (2)/ whether they had the necessary reserves (3)/ to pay the pension benefits. (4)/ No error (5)



BANK EXAMS

GENERAL ENGLISH

15. For most consumers, (1)/ the price of automobile insurance (2)/ continues (3)/ to raise annually. (4)/ No error (5)
16. Geologists believe that the warning signs from a major earthquake (1)/ may include sudden fluctuations (2)/ in local seismic activity, (3)/ tilting and other deformations of the Earth's crust. (4)/ No error (5)
17. Humans have been damaging (1)/ the environment for centuries (2)/ by overcutting trees (3)/ and farming to intensively. (4)/ No error (5)
18. If industrial pollution continues to deplete the ozone layer, (1)/ the result increase in ultraviolet radiation (2)/ will endanger human health, (3)/ causing a rise in the incidence of skin cancer and eye disease. (4)/ No error (5)
19. Ignoring the admonitions of his staff, (1)/ the chief financial officer (2)/ accepted the advice (3)/ if the consulting company. (4)/ No error (5)
20. In a plan to stop the erosion of East Coast beaches, (1)/ the Army Corps of Engineers (2)/ proposed building parallel to shore (3)/ breakwater of rocks. (4)/ No error (5)

Directions: (Q No. 21 -25): Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. When I entered the room, I saw a snake crawling on the ground.
1) On the floor
2) In the ground
3) In the flooring
4) On the land
5) No correction required
22. I get a monthly allowance of hundred rupees.
1) Hundred rupees
2) A hundred rupees
3) For hundred rupee
4) Hundreds rupee
5) No correction required
23. My sister and myself are pleased to accept your invitation to dinner.
1) Ourselves 2) Mine
3) I 4) Me
5) No correction required
24. Harish has read almost each book of the college library.
1) Many books 2) All book
3) Much books 4) Every book
5) No correction required
25. He never has, and never will permit such practices in his office.
1) Permitted nor ever will permit
2) Permitted nor will ever permit
3) And will never permit
4) Nor will permit
5) No correction required

Directions (Q.No. 26 - 35): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

26. I shall acquaint you —— the facts.
1) of 2) about 3) with
4) for 5) from
27. My uncle —— speak five languages.
1) ought 2) might 3) used
4) could 5) will
28. Progressive Muslims were —— when the Prime Minister bought a bill to —— the Muslim fundamentalists.
1) Taken after… appear
2) Taken for… please
3) Taken in… impress
4) Taken back… appease
5) Taken to… amaze
29. In order to keep his position ——, the politician —— his colleague to the wolves.
1) Safely…through
2) Safety…thorough
3) Safe… thrown
4) Secure…threw
5) Safer… made
30. Few people practice what they –——.
1) Urge 2) Preach
3) Lecture 4) Deliver
5) Advocate
31. —— to increase in wage of labourers, many farmers were forcing their children to involve them in—— activities.
1) Owing…farm
2) Because… farming
3) As… agriculture
4) Remaining… subsequent
5) Schedule… prosperous
32. Every day, in some part of our world, a scientific —— happens.
1) Break away 2) Break off
3) Breakthrough 4) Break even
5) Break upon
33. The huge procurement —— all the more necessary with the —— of the food security act.
1) Is becoming…importance
2) Becomes… implementation
3) Became… production
4) Become… prevention
5) Becoming… propulsion
34. The problems that ——higher education in India today are low rates of enrolment and poor —— of infrastructure.
1) Confront… quality
2) Encounter… quantity
3) Belong… property
4) Come… value
5) Pursuit… rate
35. There is a —— control over food supply in India.
1) Deal 2) duel 3) dual
4) drool 5) lot

Directions (Q. 36-40): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) I was the seventh child in a family of four pairs of brothers and sisters.
B) Today perhaps your only association with the word 'polio' is the Sabin Oral Vaccine that protects children from the disease.
C) I was also considered to be the healthiest of the brood.
D) If somebody had predicted, when I was born that this would happen to me, no one would have believed it.
E) The dreaded disease, which mainly affects the brain and the spinal cord, causes stiffening and weakening of the muscles, crippling and paralysis – which is why I am in a wheelchair today.
F) Fifty five years ago, this was not so.

36. What is the FIRST sentence after rearrangement?
1) C 2) B
3) D 4) E 5) F
37. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B
3) D 4) F 5) E
38. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) C
3) D 4) E 5) F
39. What is the FIFTH sentence after rearrangement?
1) B 2) A 3) D
4) E 5) F
40. What is the SECOND sentence after rearrangement?
1) A 2) B 3) D
4) E 5) F

ANSWERS

1) 2 2) 1 3) 2 4) 1 5) 1
6) 4 7) 3 8) 1 9) 1 10) 2
11) 2 12) 3 13) 4 14) 3 15) 4
16) 1 17) 4 18) 2 19) 4 20) 5
21) 1 22) 2 23) 3 24) 4 25) 1
26) 3 27) 4 28) 4 29) 4 30) 2
31) 1 32) 3 33) 2 34) 1 35) 3
36) 2 37) 5 38) 3 39) 2 40) 5